


కీర్తనలు
భక్తి,జ్ఞాన భజనలు,పాటలు
కృష్ణ లీలా తరంగిణి


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలుపైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలుపైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2030020025018

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ కృష్ణలీలాతరఙ్గిణి

మహాకవి నారాయణతీర్థులు

ఆంధ్రీకరణము

తహవ్వర్.ఓ-గలాదర దస్తగిర్ మస్నెసుల్తాన-సాహితీవల్లభ

శ్రీ రాజా వేంకటాద్ర్యప్పారావు బహద్దర్

ఉయ్యూరు సంస్థాన ప్రభువులు

పర్యాలోకనము

శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులవారు

సంస్థాన పండితులు

పబ్లిషర్సు

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

1948

వెల రు ౩—౦—0

కీర్తనల అకారాది క్రమసూచిక

కీర్తనసంఖ్య		పుటసంఖ్య
7	అక్రూరో గమయతి	236
6	అగ్రేసరో మహాత్మనాం	14
1	అద్వయా మఖండిత	168
11	అరణి పాత్ర పాలాశ కుశ	90
21	అవధారయ మా మీశ్వరం	36
6	అవలోకయత శ్రీగోవిందం	256
13	అశేషలోక కారణం	22
9	అసురారణ్య కుఠారో	16
8	ఆయాతి దేవకీ దివ్య	14
11	ఆయాతి చతురాస్య	18
13	ఆయాహి మాధవ	66
3	ఆయాతి శ్రీరుక్మిణీ శనైరిహ	282
1	ఆయాహి వ్రజయువ	128
7	ఆయాతి నాగదారకదంబం	112
16	ఆలోకయే రుక్మిణీ	316
4	ఆలోకయే శ్రీ	78
3	ఆవరణం మమ న హి తే	130
5	ఇతి వదతి హి గోపీ	270
4	ఇంద్రయాగసమారంభ	134
1	ఉత్సాహం సర్వభూతానాం	264
1	ఏకాంతభక్తి సంయుక్తః	224
4	ఏహి ఏహి విజయగోపాల	252
9	ఏహి ముదం దేహి శ్రీ	58
10	ఏహి ముదం మమ దేహి	60
10	కథయ కథయ మాధవం	214
7	కరుణయా వలోకయ మాం	156
9	కలభ గతి కలిత ఘన	210
4	కలయ కల్యాణాని	48
5	కలయత గోపికా కారుణ్య	82
12	కలయత వనభువి కమలేక్షణ	190
5	కలయత వనభువి కామగతిం	108
11	కలయతి సురవనితా	188
12	కలయ యశోదే తవ	54
3	కలయే దేవ మిహ ముకుందం	176
12	కల్యాణం భవతు సదా	308
6	కంసాసుర సంహరణం	272
8	కామమోహిని కథయ	250
7	కాంక్షే తవ ప్రసాదం	290
4	కిము రాజతే రాజసదసి	268
2	కుబ్జాసమాయాతి గోవింద	250
10	కోమలాధరి రుక్మిణి	298
11	కృష్ణం కలయ సఖి	62
8	క్షేమం కురు సతతం	292
10	గోపాల మాకలయ సఖి	188
6	గోపాల మేవ దైవతం భజే	286
3	గోపీజన గోమధ్య చరంతం	266
1	గోపై రనుగతో నిత్యం	44
5	గోవర్ధనగిరి ధర	136
17	గోవింద ఘటయ పర	74
5	గోవింద మిహ గోపికానంద	180
7	జగదీశం పశ్యత	184
9	జయ జయ గోకుల బాల	88
22	జయ జయ దుర్గే జితవైరి	40
4	జయ జయ రమానాథ	10
	ప్రార్థనాతరంగము	
2	జయ జయ వైష్ణవ దుర్గే	4
18	జయ జయ శ్రీనివాస	80
1	జయ జయ స్వామిన్	4
1	జయ మంగళం నిత్య శుభ	322
10	జానే భువన సృష్టి	240
11	తావకం పరభావ మనుస్మర	120
15	దామోదర తావక పర	70
8	దేవ కురు శిక్షాం	112
7	దేవదేవం క్వేతి తం	206
10	దేవదేవ ప్రసీద మే	88
2	ద్రక్ష్యామి గోకులనిలయం	226
3	ధన్యధన్యోహం ధరణీ	228
1	ధీమానిహ శ్రీమానయం	282
6	ధ్రువమండల మండిత	182
7	నందగేహినీ	64
5	నందనందన గోపాల జయ	202
8	నందనందన గోవింద	140
1	నందనందనం నిజభక్తి	248
6	నందముకుందే పరమానందే	204

కీర్తనసంఖ్య		పుటసంఖ్య
12	నాథ నాథ మూకలయ నందనం	213
16	నారాయణ నారాయణ	28
15	నారాయణాయ నమో	24
8	నిత్యానంద మిహ	184
5	నిర్గత మోహ తిమిరో	50
7	పరమకరుణయా మాం పాలయ	86
1	పరమపురుష మను	146
2	పర మిహ పశ్యత పూరుషం	174
4	పల్లవాంగనా మాకల గాత	152
6	పశ్యత పశ్యత భగవంతం	82
4	పాహి పాహి జగన్మోహ	106
7	పాహి పాహి మాం పరమ	258
6	పూరయ మమ కామం	156
6	బంధనాన్మోచయా కృష్ణ	110
13	బాలగోపాల కృష్ణ	94
14	బాలగోపాల మా ముద్ధర	96
11-2	బృందారకాది వినుతో	18
3	బృందావన మధునా	150
15	బ్రహ్మగ్రంథిం కురు కృత్వం (ప్రార్థనా తరంగము)	32
1	బ్రూహి ముకుందేతి	2
1	భావయే సఖి హే	194
4	భావయే హృదయారవిందే	228
8	భూయో భూయో యాచే	158
5	మత్స్య కూర్మ వరాహ	10
18	మదనగోపాల తే మంగళం	324
2	మధుప మధుప గాంతం	264
6	మంగళాని తనోతు	50
9	మంగళాలయ మాధవదేవ	32
4	మాధవం దర్శయ	200
8	మాధవ మాధవ కృష్ణ	56
4	మాధవ మామవ దేవ	178
5	మాధవ మే రతిం దేహి	254
7	మామ కాపరాధ శతం	138
3	మృగయత రాధామాధవం	198
20	రక్ష రక్షా సురశిక్ష	34
12	రామకృష్ణ గోవిందేతి	20
11	రామ మధురానగరీ రమ్యా	242
10	రామ రామ విచరామో	118
9	రామ సఖే కృష్ణ సఖే	116
13	రుక్మిణీకల్యాణం సదా	310
2	రుక్మి రుక్మిణ్యవరజో	282
5	రేరే మానస గోపాలం	286
11-3	లావణ్యమూర్తిర్ధరణీ	18
9	వద కింకరవాణి సఖి	160
10	వనభువి గోపాలం విహరంతం	162
8	వయం ధన్యా	276
2	వల్లవయువతి కదంబం	44
14	వృక్షభావ బంధ ముక్తా	68
9	విజయ గోపాల తే మంగళం	240
4	వీక్షే కదా దేవదేవం	284
7	వేదాద్రిశిఖ నరసింహ	274
7	శత్రో హంతా దధర్మకృత్	14
9	శరణం జగతా మేవ	294
14	శరణం భవ కరుణాం మయి	22
5	శరణం భవ కృష్ణ సంసరతాం	154
2	శంకే శంకరం శారదసమయం	148
17	శంఖీ చక్రీ గదీ పద్మీ	28
2	శ్రీకృష్ణ తావక మహిమా	130
12	శ్రీగోపాలక మేక మేవ	124
2	శ్రీనారాయణ వాహన శ్రిత	6
2	శ్రీనిలయ సఖి శ్రీనిలయం	196
3	శ్రీపతి మిహ నందగోప	46
11	శ్రీవాసుదేవ ప్రభో	306
8	సహచరి సమరస	208
6	సహస్రామర సేవితః	138
9	సురలోక వనితా	186
8	స్వామినం వనమాలినం	238
16	హరి మీడే శ్రీహరి మీడే	72
11	హరి మేకరసాకృతి మధునా	216
3	హలీ బలీ చ ముసలీ	78
10	హే కంసరాజ సుత	16
6	హే రామ హే కృష్ణ	234

శ్రీ

ష్ణలీలాతరఙ్గిణి



పీఠికా నాటిక

శ్రీ వేంకటరమాదేవి

[మహాకాశమున దివ్యహంసలస్వరూపములు దాల్చిన వేదముల రథముపై యానముసేయు బ్రహ్మ, సరస్వతి, సావిత్రి, గాయత్రి సంభాషించుట]

సరస్వతి.— నేడు వాహ్యాళిలో హిరణ్యగర్భులకు ఏకాలక్షేపము సమ్మతమో!

బ్రహ్మ—భూలోకమునుండి మన కందిన గ్రంథముల ప్రతిరూపతేజములలో పావనతమమును, రమ్యమునైనది సేవింతము.

గాయత్రి—అట్టి దే గ్రంథము?

సావిత్రి—భూలోకమున ప్రఖ్యాతి చెందిన శ్రీకృష్ణలీలాతరంగిణి నూతనముగ ఆంధ్రానువాదముతో ప్రకటింపఁబడినది; ఇది సేవింప తగినది.

బ్రహ్మ—అవును. శ్రీమద్భాగవతకథ ననుసరించియు, అందు వర్ణింపఁబడని శ్రీ రాధాకృష్ణ ప్రేమ సంకీర్తనము గలిగిన శ్రీకృష్ణలీలాతరంగిణి పావనతమమైన దృశ్యకావ్యము.

సావిత్రి—స్వామీ శ్రీమద్భాగవతమున శ్రీరాధాదేవియొక్క ప్రశంస లేకపోవుటకు కారణమేమి ?

బ్రహ్మ—ఇతరపురాణములందు శ్రీరాధాదేవి పవిత్రచరిత్ర వేదవ్యాసులు వివరముగా వర్ణించియేయుండిరి. ఆమె ఆదిగోపిక యగుటచేతను, ఆధ్యాత్మిక విచారణమే అందు ప్రధానవిషయమగుటచేతను, శ్రీమద్భాగవతమున గోపీకథాకథనమే శ్రీరాధాదేవియొక్క అవతారసూచనగా నెంచి, వేదవ్యాసులు అందును గూర్చిన ప్రత్యేక ప్రశంస మానిరేమో !

గాయత్రి—ప్రత్యేకముగ, ఇట్లు నామధేయ నిర్వచనములను మానుటవలన, వ్యక్తులయొక్క ప్రత్యేకతనుగూర్చియే సంశయములు ఏర్పడుటకు అవకాశములు కలుగునేమో !

బ్రహ్మ—కలుగును; కలిగినవి. నేను స్వయముగ నొనరించిన శ్రీరాధకృష్ణుల కళ్యాణముయొక్క పవిత్రతకు వ్యత్యస్తమా ధోరణి పురాణములలో వ్యక్తమూటయుఁ గలిగినది.

గాయత్రి—అ దెట్టిది దేవా !

బ్రహ్మ—గోలోకాధిదేవియు, శ్రీకృష్ణానపాయినియు నా శ్రీరాధాదేవి, భూలోకమున - గోకులమున - వృషభానుకళావతులకు పుత్రికగా నవతరించి, శ్రీకృష్ణావతార మహనీయకార్యక్రమమున తనభాగము నెఱవేర్చియుండుట మీ రెఱుగుదురు.

సరస్వతి—ఎఱుంగుదుము.

బ్రహ్మ—బృందావననందగోపునికి ద్వితీయ సోదరియు, సుచంద్ర కీర్తిదేవులకు పుత్రికయు, గోపీనాయికయు, రాయాణు డను గోపీనాయకుని భార్యయు నగు రాధికయను మఱియొకతె - వృషభాను పుత్రికయైన రాధాదేవికంటె వయసున పెద్దది - తత్కాలమున గోకులమున నుండుటయు మీకు తెలియునుగదా !

గాయత్రి—అంత ?

బ్రహ్మ—అంతియేకాదు, శ్రీకృష్ణావతార ప్రథమకాలమున స్వామివారి బాల్యలీలలా గోపికాక్రీడావినోదములకు అనావశ్యకమైన మధురశృంగార రసభావములను కల్పించి, అందులకు లక్షణముగా. కవులు యువతీయువకుల ప్రేమకు తగిన శృంగారరచనలతో శ్రీగోపీకృష్ణబాల్యలీలలను వర్ణించిరి.

దేవులు ముగ్గురు—అకటా!

బ్రహ్మ—కావుననే అట్టి ప్రశంస అంతగా లేనిదియు, నాధ్యాత్మిక భక్తిభావములతో వెలయునదియు నగు ఈ శ్రీకృష్ణలీలాతరంగిణి, ఆంధ్రానువాదముతో మనము సేవింప తగినది.


సరస్వతీ! నీవు శ్లోకములను తదనువాదములను పఠింపుము; గాయత్రీ! నీవు వచనములను తదనువాదములను చదువుము; సావిత్రి! నీవు తరంగ కీర్తనముల గానము చేయుము.

సావిత్రి—ఆంధ్రానువాదముగల ఈశ్రీకృష్ణలీలాతరంగిణీగ్రంథమున, తెనుగు కీర్తనలపై రాగతాళములు ముద్రింపబడలేదేమి ?

గాయత్రి—ఇఁక నిందు, తెనుగుకీర్తనల గమనికలను తెలిసికొనుట యెట్లు ?

సరిస్వతి—ఇందు, సంస్కృతభాగమున, శ్రీనారాయణతీర్థులవారి ప్రతి కీర్తనపై రాగతాళములు వివరింపఁబడియే యున్నవి; మఱి పునరుక్తిగ తెనుగు పాటలపై కూడ ముద్రించుటేల ? అవియు నెదుటి పుటలలోని సంస్కృత కీర్తనల గమనికలు గలవే కదా!

బ్రహ్మ—అవును. శ్రీనారాయణతీర్థులవారిచే సంస్కృతమున గూఢముగ సూచింపఁబడిన మన వేదముల భావములను దేశభాషలో సులభముగఁ దెలుపుచు, ఈయనువాదము, మూలములో వలె అంత్యనియమముల యింపును, యతిప్రాసల సొంపును కూడ కలిగియున్నది. ఇఁక విశేషముగ సంబోధన సమాసములు గల సంస్కృతకీర్తనల ప్రతి చరణభాగమునకు తెనుగుపాటల చరణములలో కర్త కర్మ క్రియలుగల సంపూర్ణవాక్యములు వెలసియున్నవి. ప్రతి శ్లోకమునకు తగినపద్యమునువచనమునకుసరియైనవచనమును అలరుచున్నవి. మూలమును, అనువాదమును - సంఖ్యలక్రమమున - ఎదుటి పుటలలో ముద్రింపఁబడియున్నవి. ఈగ్రంథము ఎల్లరకు ఆనందకరమై, పవిత్రమై వర్ధిల్లుగాక!



శ్రీ నారాయణతీర్థులవారి చరిత్ర

రచయిత : కవి సమ్రాట్టు విశ్వనాథ సత్యనారాయణ

గీ. కోన సీమ భీమేశు నుద్యాన సీమ
సాధు గోదాపయోగర్భ సస్యభూమ
తనరు నాంధ్రీ సతీ గళోద్దామ దామ
కూచిమంచి యనంగ నక్కోనసీమ 1

క. కలదొక్క యగ్రహార
మ్మలఘు సరస్వతికి రత్నహారము దానన్
గలరు జగతీ సుపర్వులు
తెలిసిన దంపతులు పార్వతీ గంధర్వుల్. 2

ఉ. కాయము గన్న భక్తియన గల్గెను వారికిఁ బుత్త్రకుండు నా
రాయణ భక్తితత్పరత నట్టిద పేరును బెట్టి రింతలో
నాయన వేద వేదశిఖరాఖిల మేఖల యైన వాణి సం
ధాయుత భాసమాన రసనానటనంబులఁ దేల్చునట్టిడై. 3

సీ. గొంతెత్తి పాడెనా, కొమ్మలోఁ గోకిల
మసలు వసంతాగమ మ్మటంచు
సివమెత్తి యాడెనా, చెట్టు పంగల నెమ్మి
కడఁగు వర్షాసమాగమ మటంచు
వేదరహస్యముల్ విప్పెనా, ప్రమాన్పాటు
భజియింత్రు త్రయ్యర్థపారిషదులు
నామకీర్తనఁ జేసెనా, బాలకృష్ణుండు
ఘల్లుఘల్లున వచ్చి గంతులిడును
కూడి శివరామతీర్థులన్ గురువు నొద్ద
సాధువయి నేర్చె సర్వశాస్త్రములు తద్ద
నెగడె నింతలో విద్యలన్నింటఁ బెద్ద
గాగ నెంతెంత వారికిఁ గళలు దిద్ద. 4

గీ. మాధవానలు నవతార మహిమఁ జూపు
కాంచె బిల్హణ జయదేవ కవుల రూపు
చదివినది కాదు సంగీత శాస్త్రమందు
నూలుకొని పాడెనేని వీనులకు విందు. 5

చ. చిఱుతతనంబునందె తన శిష్యునిభావము బాలకృష్ణ సుం
దర తర సత్కథాపులకితం బగుచుండఁగఁ జూచి దేశికుం
డురుతరమోదవార్ధి యదియున్ దన భాగ్యమ కాఁ దలంచె నం
దఱదగు భాగ్య మాంధ్రవసుధాస్థలి భాగ్యము గీతియోగ్యమున్ 6

ఆ. వయసువచ్చినంత బ్రహ్మవంశకిశోరుఁ
డెంత భక్తికలఁడో యంత సక్తుఁ
డయ్యెఁ దల్లిదండ్రు లనుకూలవతిఁ దెచ్చి
పెండ్లిఁ జేసినారు పెరిమఁ గ్రుచ్చి. 7

క. వేదాద్రి యొద్దఁ గృష్ణకు
నాదరి బ్రాహ్మణుల యగ్రహారమునందున్
శ్రీ దేవి కుద్ది యయిన త
లోదరి నొక్కర్తు కూర్చి రొగి కను విందున్. 8

క. కూరిమి తలిదండ్రులతోఁ
బాఱుఁడు వేదాద్రియందు భక్తివశత గై
త్యారిని నరసింహేశ్వరుఁ
జేరిక భజియించుచుండె సిరులొలయంగన్. 9

క. ఇలు నొడలెంచక కవితా
విలసనములఁ దిరుగుచుండె విద్వాంసుండై
తలిదండ్రు లిచ్చఁ గలఁగఁగఁ
బాలతుక పుట్టింట విన్నఁబోవుచు నుండన్. 10

గీ. చల్లపల్లి ముక్త్యాల సంస్థానములను
పండితాఖండలుండయి ప్రతిభఁ జూపి
మహితనాట్యప్రబంధ నిర్మాతయగుచుఁ
బారిజాతాపహరణంబు వ్రాసెఁ గృతిని. 11

చ. చిఱుతలు పూని పాదములఁ జెల్వుగ గజ్జెలు కట్టి తంబురా
యుఱుతనుదాల్చి పంచమ సుధాధర మాధురి వొల్చు గొంతుతోఁ
బరము యశోద చిన్నిసుతుఁ బాడినఁ గూడిన వారి కన్నులన్
గిరగిర బాష్పముల్ తిరుగుఁ గృష్ణుఁడు కూడిన లోని మిన్నులన్ 12

క. ఆభక్తుని నాలుకపై
శోభించెను కృష్ణగీతి శుద్ధమహాస్సై
శ్రీభూమి యతని యెడదన్
స్వాభావిక రాగ రేఖ సాగెఁదమస్సై. 13

క. ఇటులుండ నొక్కమేఘో
ద్భటగర్జానినదరేఖఁ బండినవర్ష
చ్ఛటఁబోల్చు శ్రావణం బది
పుటపుటనై వచ్చె దేశములు చిగురింపన్. 14

చ. పరువమువచ్చెఁ జెట్లకును బాటల మొల్చిన పచ్చగడ్డికిన్
విరిసినయొక్కనాటి తుదివేళకు సూర్యుఁడు నస్తమించి యు
ద్ధురమయి పోల్చె వానియెదలోఁడి విచిత్రపురాగరేఖ తాఁ
బరువిడె వానిబుద్ధి సతిపైకి దువారపుపొంగు లెత్తుచున్. 15

గీ. అపుడు తానున్నచోటికి నత్తవారి
యింటికిని మధ్యగా నెదురెక్కెఁ గృష్ణ
వఱదలుగఁ బొంగి చనుచుండి వయసుచేత
నెడద విప్రసూనున కెదురెక్కెఁ దృష్ణ. 16

శా. కాలాంతంబునఁబోలెఁ బొర్లుచుఁ దరంగమ్ముల్ మహాకాశవీ
ధీ లీఢంబులుగాఁ గృష్ణ పొరలెన్ ధీరుండు లోహార్గళో
ల్లీలాబాహుఁడు పీనవక్షుఁడు మనోలీలావశుండై దుమన్
బోలేమాయని బాఱటీతకుఁ బడెన్ బోత్రిప్రభుండోయనన్. 17

ఆ. నడుముకట్టిదూకి నడిమేటఁ బడిపోవు
నతని కాలుసేతు లాడకుండ
నొక్క పెద్దసుడి మహోగ్రంబు ప్రాణాంత
భయము కలుగఁజేసె వాని కపుడు. 18

క. చేతోవీథి నిరాశా
ధూతముగా బ్రతుకునాస తూలఁగఁ గానీ
భీతిల నేటికటంచును
నాతురసన్న్యాసమాత్మ నవలంబించెన్. 19

శా. ప్రేషోచ్చారణ మంత్రమున్నుడివె దుల్పెన్ సర్వబంధంబు ని
శ్శేషంబైన మూర్ధజం బొకడు తీసెన్ ముండనాంకంబుగాన్
ఈషాపద్ధతి వ్రక్కలించి మదినిట్లయ్యె సన్న్యాసిగా
ఘోషల్ వెట్టెడు కృష్ణనీరు తనులోఁగొంచేగు నన్నంతలో. 20

గీ. అతఁడు తనుదానెఱుంగక మృతినిగనక
యొడ్డునకుఁజేరె నద్దియేదో మహాత్తు
తన్నుఁగొనుకీడు తాఁబాసిచన్న వెనుక
మనసు వెనుకటి సంగంబు నిలిచి హాత్తు. 21

మ. జలగండంబు తొలంగె సన్న్యసన మిచ్చన్ జేసితింగాని యు
జ్జ్వలరాగాత్మకమై యెడందసతిపైఁ బాఱెన్ గురుల్ సెప్ప ర
ర్మిలిమై తొయ్యలి యామతింపదు బికారిం బో ల్పరివ్రాట్టునై
తొలగంబోవుట ధర్మమాయనుచు వాదుల్ పోవుచాత్మన్ ద్రుటిన్

ఉ. రాగవిరాగముల్ పయికిరాఁజను పొంగుల నొందునొందు తా
మాగి పరస్పరంబు నెదనాకులపెట్టగ మామయింటికిన్
మూగిన చీకటుల్ ముదురుముల్లఁగఁ గట్టిన యర్ధరాత్రమం
దేగిన నత్తమామ లెదురేగి సపర్యలుసేయు చల్లునిన్. 23

గీ. మానవనిద్రావిభూషితు మదనజనక
మదన తన్మయ భావనా మృదువిభావు
భావమెఱుఁగక తద్భార్యఁ బంపి రతని
యున్నచోటికి సతియును నొదిగి యొదిగి 24

క. తను డాసిన భార్యకుఁ బె
ల్చన గదిలో నతఁడు దివ్యసన్న్యాసివలెన్
గనుపింప నామె వెనుకకుఁ
జని విస్మయమున్ భయంబు సమ్మర్దముగాన్. 25

ఆ. తోయజాక్షి తల్లితోఁ జెప్పె సన్న్యాసి
గారి యతఁడు మగఁడు కాదటంచు
శిరసు బోడి కావి చీరలు దండంబు
వింత తేజు కనుల వెలుగునంచు. 26

ఉ. అచ్చెరువొంది మామయును నల్లుని జూడగ నల్లుడల్లుఁడై
పొచ్చెములేక యుండె సతి బూమె లివేమని సంశయాత్ముఁడై
గ్రుచ్చియు పృచ్ఛసేయగ వికుంఠపతిన్ మదినెంచి యల్లుఁడున్
మచ్చిక సెప్పె నాత్మకథ మంతనమం దుదయద్విరాగుఁడై. 27

ఆ. తెలిసి యాత్మలోనఁ దెలివ జ్ఞానమహత్త్వఁ
గలఁచి యాత్మలోని కలుషమత్త
మలచె నాత్మమెల్ల మాధవ సంవిత్తు
దొలచె బంధమెల్లఁ దోరహత్తు. 28

క. ఆయనఘు డంత నాత్మన్
తోయరుహాసన మహాత్తు త్రోవం జూపన్
ప్రాయశ్చిత్తిని గని నా
రాయణ తీర్థాఖ్యఁ జేర నరిగెఁ దిరుపతిన్. 29

ఉ. శ్రీగిరియందుఁ దీర్థులు ప్రసిద్ధి గడించెను యోగశాస్త్ర వి
ద్యాగురుఁడై యఖండ యతి ధర్మ సదా చరణ ప్రవీణుఁడై
శ్రీగిరినేత భక్తజనసేవధి శ్రీపతి వేంకటేశ్వరుం
డూగెఁ దదీయ గాన విభవోజ్జ్వలకీర్తనలందుఁ జొక్కుచున్. 30

మ. అలబోధేంద్ర సరస్వతీ ప్రముఖులౌ నాచార్యులున్ శిష్యులై
కొలువం బేర్చి సమస్తశాస్త్రముల వాకోవాక్య సిద్ధాంతముల్
సలుపన్ దక్షుఁడు తీవ్రభక్తి కలనార్చా ప్రీతగోవిందుఁడై
విలసన్నామజపై కదీక్షితుఁడు తృప్తింబొంది యుండెన్ గడున్ 31

గీ. శ్రీ సురేశ్వర కృతము పంచీకరణ సు
వార్తికంబునకుఁ వ్రాసెఁ బ్రతిభ మెఱయ
వివరణం బొండు 'దీపిక' పేరు వెలయఁ
దీర్థభూత నారాయణు తీర్థ లెలమి. 32

క. పాదులు గట్టిన శ్రీదా
మోదర భక్తునకు నచట నొక్కప్పుడు తీ
వ్రోదర దుర్వ్యాధి కలిగె
నేదారిని బూర్వజన్మకృత మోటు తప్పున్. 33

క. సేవించిన మందులు సం
భావించిన స్వామి కరుణ పనిసేయక తా
గావించిన పూర్వాఘమె
దేవించెను గడుపులోని తీవ్రత యెల్లన్. 34

మ. అరుదారన్ బిరుదార భక్తజన దీవ్యత్పాలనాదీక్షుఁడౌ
బరమేశుం డొకనాడు తోఁచియనె స్వప్నం బందు నామూర్తిము
న్నరిగెన్ దక్షిణదేశమొక్కడట కీవై యేగు నీబాధయున్
సురుగున్ గొంతకుఁ గొంతగా నుపశమించున్ వింతకున్ వింతగా. 35

గీ. పరముడనుకొన్నది వరాహపురము తీర్థుఁ
డాత్మ ననుకొన్నది తిరువయూరు వ్యాధి
వ్యాధిగా నున్నయది. తోఁచదాయె యతికి,
కలఁగి యట నడుక్కొరణియన్ గ్రామమేగి. 36

క. భజియించున్ మధుసూదను
గజిబిజిపడు పుణ్యమెల్లఁ గాదను దాదృ
జ్ఞిజభక్తి జనితవేదను
రజని నొకట స్వప్నవీధి వ్రజపతి యనియెన్. 37

క. నాయన! వరాహపురికిం
బో! యన, నిటకేగుదెంచి పొగిలెదవన! రే
పే యన! వరాహయుగ్మం
బాయెడకుం దారిఁ జూపు నరుగుమనంగా 38

గీ. అడవిపందులు రెండయి పొడిచినట్టి
విదియ మొదలు నాలుగునాళ్ళ విధుశిశువుల
చెలువుకోఁఅలతోఁడ వేంచేసెనంత
భక్తమణి వానివెంబడిఁ బట్టెఁ బుంత. 39

క. జయజయ వేంకటరమణా!
జయజయ దైత్యేంద్రలోక శౌర్యాక్రమణా!
జయజయ ధ్వస్తభ్రమణా!
జయజయ మత్ప్రాణరమణ! జయజయ యంచున్. 40

క. చేరెను వరాహపురి, చే
కూరెను బో, వ్యాధిశాంతి, కూడిన తద్గ్రా
మారూఢ ద్విజసంఘము
తారఁగ జనుదెంచి స్వాగతము పచరింపన్. 41

చ. కలఁగఁటివేల్పు చెప్పినప్రకారము వచ్చిన యాయతీశ్వరున్
వలఁగొని మ్రొక్కి బ్రాహ్మణులు వారకభక్తిమతుల్ రమేశ్వరున్
నిలువకపాడి, నిన్నుఁగరుణించెను స్వామి యనుగ్రహింపవే
నిలుకడగాఁగ నిందు నిలు నీవు కృపాబ్ధి! మమున్ గ్రహింపవే! 42

క. నారాయణ తీర్థులునున్
వారిట్లన నచట నిలచి వారాహపురిన్
నారాయణనామ కలా
పారాయణుఁడై వసించె భక్తిమతి సిరిన్. 43

శా. ఆనారాయణతీర్థు లంతట సముద్యద్భక్తి యేపార ల
క్ష్మీనారాయణ దైవతంబులకు నిర్మింపించెఁ బెన్గోవెలన్
సానందాత్ముఁడు మూలవిగ్రహప్రతిష్ఠన్ దానుగాఁ జేసియున్
దానై తెచ్చిన పూజయంత్రమును సంస్థాపించె నాకోవెలన్. 44

ఉ. ఆపగవోని భక్తిని మహాత్ముఁడు కృష్ణునిలీలలెల్లఁ దా
నాపగరాని రక్తిని మహా లయ తాళతరంగ రూపకా
వ్యాపదవెట్టు నయ్యుపద యుద్వర భక్తజనాళి పూర్వపు
ణ్యాపగ పొంగివచ్చినటు లయ్యెఁ దరంగ తరంగ గానమై. 45

శా. శిష్యోత్తంసులచే వరాహపురిలో శ్రీకృష్ణలీలా కథా
భాష్యంబుల్ పొనరించెఁ దా నభినవ ప్రస్తావనా నాట్య సం
తుష్యత్సర్వ జగంబుగా విమలసాధుప్రేక్షణీయంబుగా
శుష్యత్పాపుఁడు నవ్యనాటక కలాశోభల్ ప్రపంచించుచున్. 46

క. శిక్షోత్సవ మను పేరిట
వ్యాఖ్యార్థము చేసెఁ గృష్ణు వైభవ లీలా
ధిక్యంబులు కవినట రా
సిక్యంబులు కొల్లగాఁగ సిద్ధాంతములన్. 47

క. ఆనాటినుండి తెలుగుల
కేనాటఁ బ్రసిద్ధమయ్యెఁ గృష్ణుల లీలా
శ్రీనాటకమ్ము తచ్చి
క్ష్యానందోత్సవము నెల్ల రానందపడన్. 48

క. నారాయణ తీర్థుల వా
రా రీతిని మూఁడు వత్సరమ్ముల వఱకున్
వారాహపురి వసించిరి
చేరిరి 'తిరుపుంతురుత్తి' సిద్ధిఁ గనుటకై. 49

సీ. కౌస్తుభరత్నమో కడలి యనుంగు కూ
తురో యెఱ్ఱదనమంత యురమునందు
పున్నమచంద్రుఁడో పొంగారు కరుణార
సంబో యా యంత కంజాయలందు
వనమాలయో లేక పెనవేసికొను జగ
ద్భరమొ వ్రేలాడుకంధరమునందు
తామరపూవో మొత్తని జీవలోకంబొ
యభయముద్రాంక హస్తాగ్రమందు
నా వెలింగెడు కటివేల్పు తావులెల్ల
గుబులుకొని పూవుదోట లాగునను వచ్చి
తెలివి నిగుడు నారాయణతీర్థు తెలివి
లోన దానొక్క తెలివిగాను లీనమయ్యె. 50

ఉ. భక్తిని వేదశాస్త్రచయ భాసురశక్తిని, దివ్యయోగ సం
యుక్తిని, నాట్యచంద్రసమహోదయరక్తిని, నాంధ్రభూమి సం
సక్తిని, దేశదేశములఁజాటి యుదారమహార్ద్ర మూర్తియై
ముక్తినిఁ, బొందెఁ దీర్థు డవిముక్తపదంబున పట్టభద్రుఁడై. 51

SRI NARAYANA THIRTHA

The spiritual Guru of Sri Bodhendra Saraswathi and mentioned by the latter in several of his works :—

From the History of classical Sanskrit Literature by Dr. M. Krishnamachariar (P. 345) in Adyar Theosophical Library.

TOPICAL PARA 301. "Narayana Thirtha is said to be the last incarnation of Madhavanala. (మాధవానల). He calls himself the disciple of Sri Sivaramanadha Thirtha. He lived at Kuchimanchi Agraharam in Godavary District about 1,700 A. D. His Krishna Lila Tarangini embraces the story of Sri Krishna in 12 Tarangas. The Musical modes and rhythmic tunes are specified and explanatory verses are inscribed between the songs. The poem is fit for the lyre and shows sentiments of devotion.

Notes :—

1. Kuchimanchi Agraharam is mentioned in the Inam Register in a grant by *Kolavenu Buchama and Terumannarao* in Fasli 1151.

2. Incarnations : of Madhavanala Kavi.

   2nd............Bilhana.
   3rd............Brihanmangala.
   4th............Jayadeva.
   5th............Sri Narayana Thirtha.

Letter from His Holiness Sri Sankaracharya Swamighal of Kamakotipeetham

Your letter dated 7—8—1944 was received and placed before His Holiness. I am directed to send herewith a copy of the book called "Sikhyotsawam" by Sri Narayana Kavi.

On page 3 of the Sanskrit introduction to the said book a short account is given of Sri Narayana Thirtha. The "Prasthavikam" of the book gives a more detailed account of the life of Sri Narayana Thirtha. In slokas 70 to 94 of the 1st Aswasa of the text reference is made to him again. A picture of Sri Narayana Thirtha is also found in the book. In addition to the references given above, tradition gives the following history of his life. He is said to belong to the Andhra Country. Shortly after he was married and at the time of the incident narrated below,

his wife was living at her parents' house which was on the other side of the river, probably the Krishna at Vedadri. Narayana Thirtha in his Purvasrama wanted to go over to her one day. While attempting to cross the river, which was then in full flood, he was being carried away by the floods. At that time he thought he might die, and wanted to become a Sanyasi. He took "Apath-Sanyasam" and pronounced preshochcharana Mantram. But fortunately he reached the other side safely. He then thought that since no one knew about his having made Preshochcharana, he might as well go to his wife's house. His wife's parents received him and during the night sent his wife to the bed chamber. The girl went near him but returned crying. Though she was pacified and sent back several times, every time she returned crying. He then asked her parents why she was crying like that. When she was asked, she said that when she went to her husband's presence, she saw there not her husband, but a Holy Sanyasi. On hearing this, Sri Narayana Thirtha thought that-though he wanted to hide the fact of his having renounced the world, God was not for it and that it was God's will that he should be a Sanyasi. He then told the people the real facts and renouncing everything, was going on pilgrimage to various places. We may take it that the incidents referred to in the book sent herewith are a continuation of the story given above. He is said to have lived in Varahur, a village on the Southern Bank of the Kudamurutti, a branch of the Cauvery, and to have attained Siddhi in Tiruppunthuruthi, also a village on the Kudamurutti. Both these villages lie on the road leading from Tiruvadi to Tirukkattuppalli in Tanjore Taluq. Every year a festival is held in the latter village on the Anniversary of his Siddhi. He was not one of the pontiffs of the Kamakotti Pitha.

It is Sri Bodhendra Saraswathi that was living at Govindapuram a village about 7 miles East of Kumbakonam. He was a great Advocate of Sri Bhagawan-Nama-Siddhanta and has written several works about Namasiddhanta. Two of the said books have been printed and we are arranging to send copies of the same to you. There is a Mutt at Marudanallur, a village 3 miles South of Kumbakonam called Sri Sadguru Swami Mutt established by Sri Sadguru Swamy, a lineal disciple of Sri Bodhendra. All the works of Sri Bodhendra are found in the Mutt. Most of them are unpublished, and are on palm leaves. They are now being copied so that they may not be lost to the world.

NARAYANA THIRTHA

BY

Prof. P. Sambamoorty

Head of Music Department, Madras

The illustrious author of the 'Krishna Lila Tarangini' lived in the latter part of the 17th century. He is believed to be an incarnation of Jayadev. He was a Telugu Brahmin and belonged to the Tanjore District. His family is evidently one of those Pandit families to come and settle down in the southern Districts during the time of the 'Vijayanagar Kings' His parents were Gandharva and Parvathi. He had Upadesa from Sivaramananda Thirtha. At the end of the first Taranga, he refers to himself as "Sivaramananda Thirtha Pada sevaka." At the end of the song "దేవదేవం కీర్తితం" (Taranga) also he refers to himself as "శివరామ తీర్థపదాంబుజభవరేణ" Narayana Thirtha attained his proficiency in learning early in his life. He studied the Bagavatham and was interested in singing frequently the Astapadis of Jayadeva. He was an expert in Music and Bharatanatya. He was a Grahastas but became a Sanyasi early in his life and the circumstances that led him take to this Asrama are interesting.

His father-in-law's house lay on the other side of the river "Vennar" in Tanjore District. During his occasional visits to his father-in-law's house, a strong man that he was he invariably swam across the river and reached the other bank. Once when his wife was in her parents' house, he left his home to see her. As usual he plunged into the stream to swim across. As he was nearing the midstream a sudden current came and literally swept him off. He tried his best to reach the other bank but his efforts proved of no avail. Giving up hopes of survival and being a spiritual-minded man, he decided to take "Apat Sanyasam." Accordingly he threw away his sacred thread, plucked a hair off from his head (as a token of getting the head shaven) recited the Sanyasa Mantras and virtually became a Sanyasi. A few moments later, he happened providentially to strike against some undergrowths of weeds and catching hold of them, he found some respite. The floods in the meantime began to gradually subside. Relieved of exhaustion he resumed swimming, reached the other bank and dried his clothes. Having taken to Sanyasa Asrama, he was in a dilemma. He began to argue within himself" why not I go back to my father-in-law's house? after all who can possibly know that I have taken to this

Asrama?". After some time he resumed his journey and reached his father-in-law's house. There he was given the usual welcome. When however his wife came to see him, he (who had taken to Sanyasam and attained as it were a new janma) appeared to her (the embodiment of chastity), not as her husband but as a Maha Purusha with a spiritual halo about him. She went back to her parents and narrated her experience Her parents again came and saw him but to them however he appeared as their son-in-law. The parents consoled their daughter and asked her to go to him again. She went and returned back with the same experience once again. The parents of the girl who were conscious of the spiritual greatness of their son-in-law, were now faced with an awkward situation. They came before him and respectfully requested him to clear the mystery. This incident was a revelation to the son-in-law. He did not even dream of this ugly development. He confessed the truth and revealed the incident that led him to take to "Manasika Sanyasam" on the midstream. He realised the greatness of his wife. Subsequently he was initiated into the rituals of Sanyasa Asrama according to the traditional rites. As it was customary for a Sanyasi newly ordained to go to a holy place far away from the place of initiation, he took leave of them and started for the north. After visiting many holy places, he came to the Andhra Desa and stayed there for a number of years. He remained in Chellapalla and Mukthyala Samasthanams in Kistna District and in the latter place had sung in praise of Sri Vadadri Narasimhaswamy, the presiding Deity of the place.

Later in his life, he was seized with a severe stomach ache and went on a pilgrimage to Tirupathi to get cured by the grace of the Lord of the Seven Hills. As he reached the foot of the hills, he heard a devine voice saying "You will not get relief from your ailment here. You must go to a shrine in the south near Tiruvayar where one amsa of mine has already gone". Leaving Tirupathi, the Yatindra started for the south and came to Tiruvayar in the course of time. Prior to his advent to the south, a certain para Sanyasi from Tirupathi with an idol of Venkata Chalapathy and 'Uhhaya Nachehayar' was proceeding to the south on a pilgrimage. This incident was after the battle of Tallikota in 1565. He halted at different places for some years and at last came to the Temple at Varahur. He kept the idol in the shrine, offered puja to the Deity and stayed there for some months. Thinking of the journey he tried to remove the idol but the idol got rooted to the ground and would not move. Latter he heard a divine voice saying "I like to

stay here, do not disturb me". So the idol was kept in the place and this was the one referred to by the Divine Voice at the foot of the Tirupathi Hills, to Narayana Thirtha the present Utsavamurthy of the temple at Varahur is the one from Tirupathi. The Parayathindra at last came to the Naddukkaneri Village and slept in the pillar temple that night. During his sleep he had a dream in which a voice told him" Tomorrow morning after, your customary prayers, two Varahas (wild boars) will appear before you, follow them and the place where they disappear, you will be cured of your chronic ailment.

Next morning the Yatindra woke up, finished his bath and prayers and as per the divine ordain two wild boars suddenly appeared before him. As he offered prayers to God Vigneswara beckoning him to follow the animals, which had already begun to move in the direction of Varahur. Even now the pillar of this temple has the fingers pointed in the direction of Varahur. The Yathindra followed the animals and as they came to the outkilats of Varahur village, they plunged into the Canal Kadungal, swam across, entered the village and stood in front of the local Venkatramana Swamy Temple and disappeared. The Yatindra entered the temple and to his astonishment found that he had obtained instant relief from his dire ailment. He offered thanks to God for having guided him to that place and resolved to spend the rest of his life there. He built a Temple and himself made the Mulasthana Pratishta and Chakra Pratishta. The Mula Vigraham and puja materials are still in the Temple.

Some of the senior inhabitants of the village had a dream that the previous night a holy person was coming to their village on the following day and that they should welcome him. The villagers easily identified Narayana Thirtha as the man referred to in their dreams and welcomed him in a manner befitting his rank. The village which was known as Bhupathirajapuram till that day, came to be called Varahapuri on account of the advent of the holy boars. The village prospered after the advent of the Mahapurusha. This village is 15 miles to the north west of Tanjore. Being a Krishna Bhaktha and a devout student of the Bhagavata, Narayana Thirtha desired to write a work on the Leelas of Sri Krishna. He began the Krishna Leela Tarangini and completed it. He has given the essence of Bhagavata Dasama Skanda in his work. He taught the songs and Abhinaya for them to a number disciples and produced the whole work in front of the deity, himself acting as the Nrityacharya. In the Nata song "Jaya Jaya Ramanatha" in

the first Tarangini he refers to Varahapuri Venkatesha. In the 12th Taranga "Kamakshi Tava Prasadam" again he refers to the fact of his being cured from his ailment. The Yatindra had an idea of writing the Ekadasa Skanda also in the form an opera.' But when he concluded the Krishna Leela Tarangini he was blessed with the darshana of Sri Krishna in the Kalyana Kolam and he therefore did not proceed with the Ekadasa Skandam.

Many miracles are attributed to the Saint. In two of the songs in the Krishna Leela Tarangini the village is referred to with the original name of Bhupathi Rajapuram. After his advent to Varahur he lived only for two or three years. He entered into the state of Samadhi on the Sukla astami day of the Masi month (Krittika star, Thursday). His Samadhi is in Tirupunturutti Village, a holy place immortalised by Tirugnana Sambandar in his Tevaram Hymns.

His is a jiva Samadhi and the mango tree under which he sat for meditation during his last days in the front of the Samadhi and to its north.

The Krishna Jayanti festival is celebrated with great eclat The entire "Krishna Leela Taranginin is faithfully sung by the devotees. Varahur Gopal, a Bhagavatar in recent times did much to popularise the Krishna Leela Tarangani. The portraits of Narayana Thirtha and Gopal Bhagavatar adorn the temple even now. He also composed songs for the temple rituals. Same songs of his relate to the festival of the Shrine at Varahur.

Beside the "Krishna Leela Tarangani" he has also written a Telugu play entitled "Parijatapaharana Natakam". This Nataka bears evidence to the fact that Narayana Thirtha visited Merattur.

Sonti Venkata Subbiah belongs to the Sishya Parampara of Narayana Thirtha. This and the fact that Astapadi and Taranga came to occupy an honoured place in Bhajans from the time of Bodhendra Sadguru Swamy, make us conclude that Narayana Thirtha lived in tha latter part of the 17th Century and earlier part of the 18th Century. The name of Narayana Thirtha in his Purvasrama is not definitely known.

SRI NARAYANA THIRTHA

Dr. V. Raghavan

Sanskrit Dept, University of Madras

Work 1:—KRISHNA LILA TARANGINI

Written at Bhupati Rajapuram *alias* Varahur; the village is referred to in the Tarangini is as also God Venkatesha at the village.

In Madras Government Oriental Manuscripts Library, there is an incomplete commentary on the Krishna Leela Tarangini by one Venkatesha who was assisted by one Govinda Thirtha. The manuscript contains only Tarangas 5-12 and its original came from Nellore District. The number of this Manuscript is R 4064.

2. Haribhakti Sudharnava, a Kavya based on the 10th Skanda of the Bhagavata, even as the Krishna Leela Tarangini. A manuscript, with some chapters missing, is found in the Madras Government, Oriental Manuscripts Library, D No. 12782.

The Mangalasloka of this poem is the verse "He mangini Tumagupatyam" etc., which is sung by all Bhagavatars as part of their preliminary song in their Hari Katha Kalakshepams.

3. In Advita Vedanta, he wrote a commentary called Vivarnadipika on Suresvaracarya's Panchakarana Vartika. A Manuscript of this sastra work is found in the Tanjore Library No. 7306 of the new catalogue of the Sarasvati Mahal Library.

4. The Parijathaharana Nataka, a Yakshagana in Telugu, see my article, an incomplete Manuscript in the Tanjore Library.

The Venkatesa stuti or sloka said to be a work of his in the Sanskrit Introduction of the sikyotsava is not by him. It is a stale composition by one who knows neither grammar nor metre.

There are a number of Narayana Thirtas and their works ought not to be confused as work of our Narayana Thirtha.

The Bhaktimimamsasutra vyakhya is also not by our Narayana Thirtha.

Guru :—

Sivarama thirtha or Siva Ramananda Thirtha, his own full name is Siva Narayana Thirtha; probably he is known as Siva Narayanananda Thirtha.

Life :—

I don't know of any authentic source from which he could get any reliable information about his life. Regarding traditional stories, they are given to you already by H. H. Sankaracharya and Prof. P. Sambamurthy.

In the notes supplied by H. H. Sankaracharya and by Sambamurthy there is reference to Vedadri in Andhradesa and the God Narasimha at that place. I may add that in Tarangini itself a song on the Narasimha at Vedadri is incorporated into the work. This seventh song is the place in Kalani in the eleventh Taranga, "Vedadri etc." this shows that song on Vedadri Narasimha was probably already composed by Narayana Thirtha and that he was in the Andhradesa before he composed the Parijata Nataka at Merattur or the Tarangini at Varahur. The Telugu Parijata Nataka shows that he was an Andhra-Merattur was a centre of music and dance.

Date :—

Merattur is called Achyutabdhi after Achyutappa Nayaka, the son of the founder of the Tanjore Nayaka line. In the last song of his Parijathaharana Nataka he refers to God Varadaraja at Achyutabdhi. Achyutappa's date is 1561--1614 A. D. Narayana Thirtha must be latter to this King's time.

As Thirtha was definitely earlier than Tyagayya we may take him to have flourished between about 1600 and 1750 A. D.

In the Tanjore Library there is a work called Panchakosamanjary written by one who calls himself a pupil of Sivanarayanananda Thirtha. Their manuscript belonged to King Tulaja and of Tanjore, A.D. 1765-1787. If our Narayana Thirtha or Siva Narayana Thirtha and this Siva Narayanananda Thirtha are the same we may take King Tulaja's time as the lower limit of Narayna Thirtha's date. Narayana Thirtha may have flourished between A. D. 1600-1765.

Tyagayya must have been a good student of the Tarangini, (or there are some phrases of Narayana Thirtha which Tyagayya has borrowed for his composition from the Tarangini compositions.

Taranga	*Thyagaraja*
1. Girirajasutasinnuh in the very beginning.	Girirajasutatanaya sadaya, in his simple song on Ganesa.

2. Yaga Yoga Raga Bhoga Thaga in his Bhiravi Taranga (Ramakrishna Govidethi).	Found in Tyagayya's Ragasudharasa.
3. Taranga I song in Sourashtra aditala (Saravanabhava etc.	Vinakasetuvahana in Thyagayya's Hari Kamboji Piece.
4. Taranga I song in Anandabhairavi-Triputa(vayam Thmyah) Nikhilalokanidana.	Nikilalokanidana in Tyagayya's Nevadanyana in Saranga.

The last song in Taranga 7 is mentioned by him as a sitadi.

THE PARIJATHAHARANA NATAKA OF NARAYANA THIRTHA

BY

Dr. V. Raghavan Avergal

Musical Academy Journal

Recently, in the June of this year, I paid my second visit to Merattur near Ayyampet, Tanjore District, the place of Virabhadrayya and Venkatarama Bhagavatar, to see again the traditional dance drama, Prahlada Charita etc., of Venkatarama Bhagavatar, I was happy to note growth of interest in the younger generation in the matter of maintaining their traditional dance-drama. The inspiration of the youngsters in one Brahmasri Balasubramanya Sastrigal, a scholar in Sanskrit and a

musician, who evinced a great enthusiasm for the revival of this drama. I may say that in him is centred our hope to see this drama kept alive at Merattur.

While at Merattur, as well as at Nallur, which was once another centre for these dramas, I was fortunate to come across, two valuable manuscripts. At Nallur I saw with Bharatam Narayanaswami Iyer, a palm-leaf manuscript containing the story pieces of the well-known composer of dance-drama, Merattur Venkatarama Bhagavatar. With Brahmasri Balasubramanya Sastrigal of Merattur, I saw a palm-leaf manuscript of a hitherto unknown composition of Sri Narayana Thirtha.

The only musical work of Sri Narayana Thirtha which we knew till now is the Krishna Leela Tarangini in Sanskrit. Now this manuscript in Merattur reveals to us that Sri Narayana Thirtha visited and stayed in the village of Merattur, that the dance-drama tradition at Merattur is older than the times of Venkatarama Bhagavatar and of the earlier composer Virabhadrayya, and that Narayana Thirtha composed in Telugu also. This newly discovered musical play is called the Parijataharana nataka and takes its name after a well-known theme. Thanks to its owner, I am able to give here the following analysis of the songs in this short play :—

Ist Leaf.	It opens with prayers to Ganesa, Sarasvati, Guru and Siva.
2nd ,,	Missing.
3rd ,,	The story begins here.
4th & 5th Leaves.	Missing.
6th Leaf.	Daru ; Conversation between Krishna and Rukmini. The Raga-nama is missing. The piece bears the more of Narayana Thirtha.

7th Leaf.	Narada arriving and giving the Parijata flower to Bhama.
8th ,,	Missing.
9th ,,	Satyabhama sending a messenger to Krishna, narrating the event.
10th ,,	Missing.
11th ,,	Satyabhama's Duti speaking to Krishna. This is a Daru in Sankarabharana.
12th ,,	Satyabhama's complaint. This is a Daru in Chanta ; it has the composer's Mudra.
13th ,,	Same theme; Same Raga ; with composed signature.
14th ,,	Same theme ; Raga Ahiri ; Tala Capu; with composer's signature.
15th ,,	Same theme, same Raga and Tala. The Duti speaks; Daru in Madhyamavati and Misra.
16th ,,	Satyabhama's words ; Daru in Ahiri and Adi ; with composer's Mudra.
17th ,,	Same theme ; Madhyamavati-Adi ; with the signature of the composer.
18th ,,	Conversation between Rukmini and Bhama ; Daru, Madhyamavati and Adi ; with Mudra.
19th ,,	Bhama's complaint ; Daru ; Raga not given with Mudra.
19th ,,	Krishna goes to Satyabhama's abode.
20th ,,	Krishna consoles her.
21st ,,	Krishna consoles her, Daru ; Punnagavarali.

22nd Leaf. Krishna consoles her.

23rd ,, Dialogue between the two ; Dara.

24th ,, Consoling of Bhama ; Narakasura appears on the way to Indraloka. Naraka's entry in a Daru.

25th ,, Killing of Narakasura ; bringing of the Parijata tree planting it in Bhama's residence ; Indra's Messengers appear at Dvaraka with Indra's message.

26th ,, Indra comes to Dvaraka, Daru.

27th ,, Indra's hymn to Krishna ; Daru in Bauli, Triputa Kamalanayana purana Purusa Kamsa Bhanjana Srinidhe Amaravandita Padapankaja Asritarti Vibhanjana.

❖ ❖ ❖ ❖

Saranam. 'Saranam munindra sannuta' Saranam Kamalanayaka.

Saranam. ACHUTAPUKANTVASA SWAMY VARADARAJA PRABHO.

In this last place in Bauli which is a hymn to Krishna and serves also as Mangala, it may be seen that the deity mentioned, Varadaraja, is the one at Merattur, and that Merattur itself is mentioned with its older name Achuytapure, given to that village after King Achutappa Nayaka of Tanjore (A. D. 1561—1614).

Some of the pieces, as has been noted above, have the composer's signature "Narayana Thirtha Varada," and there is therefore no reason to doubt the authorship of this musical play.

నా రా య ణ తీ ర్థ క వి

(శ్రీరాజా వేంకటాద్ర్యప్పారావు)

సుప్రసిద్ధమైన శ్రీ కృష్ణలీలాతరఙ్గిణి రచియించిన మహనీయులు వీరు. సంస్కృతమున సులభమైన భక్తిసంబోధనల, కీర్తనల, మధురమైన శ్లోకముల, శ్రీకృష్ణకథామృతమును ఈ గ్రంథమున గ్రోలనివా రుండరు.

ఈమహాకవి సంస్కృతమున శ్రీ వేంకటేశ్వర స్తుతిని, హరిభక్తసుధార్ణవమును కూడ రచియించినట్లు తెలియుచున్నది.

ఇక తెనుగునకూడ 'పారిజాతాపహరణమను నాటకమును రచియించినట్లును ఈగ్రంథము "తంజావూరు" సమీపమున "మెరటూరు" గ్రామములో బ్రహ్మశ్రీ బాలసుబ్రహ్మణ్యశాస్త్రిగారివద్ద తాము స్వయముగా చూచినట్లును, వి. రాఘవన్ M. A., Ph. D. వారు, మెడ్రాస్ మ్యూజికల్ ఎకాడమీ యొక్క 1942 సం॥-1 to 4 వ సంచిక - 74-వ పేజీలో - నుదాహరించి యున్నారు.

సంస్కృతాంధ్రములలో కవులైన యీయతీంద్రులు, ఆంధ్రులనియు, కూచిమంచి అగ్రహారము (గోదావరి జిల్లాలో 16-వ శతాబ్దము చివర) నకు చెందినవారనియు, మాధవానల అవతారపరంపరలో జయదేవుని తరువాత అవతార పురుషులనియు డాక్టర్. యం. కృష్ణమాచారియార్ వారి సంస్కృతకవుల చరిత్రలో నుదాహరింపబడెను.

కాని యీ శ్రీనారాయణ తీర్థులవారి పూర్వాశ్రమ నామధేయము ప్రఖ్యాతిగా తెలియదు. తెలిసినవారు గోదావరీ కృష్ణామండల విద్వాంసులు పత్రికాముఖమున లోకమునకు తెల్పెదరుగాక !

మద్రాసు మ్యూజికల్ డిపార్టుమెంటుపై అధికారి ప్రొఫెసరు కె. సాంబమూర్తిగారిపరిశోధనవల్లను, శ్రీ జగద్గురు కంచి కామకోటి పీఠాధిపతి స్వామివారి ఆశీర్వచనమునను, ఎ. రామస్వామి అయ్యర్ వారిచే మైలాపూర్ బాల మనోరమ ముద్రణాలయమున ప్రచురింపఁబడిన "శిక్ష్యోత్సవము" (ఉట్లపండుగ) అనెడి శ్రీ నారాయణకవి (వీరు శ్రీనారాయణతీర్థులవారియొక్క శిష్యపరంపరకు చెందినవారు) యొక్క సంస్కృతప్రబంధమునుండియు వారలఅనుమతిపై కృతజ్ఞతతో గ్రహించిన శ్రీ నారాయణతీర్థులవారి సంగ్రహచరిత్రను ఈదిగువ క్లుప్తముగావివరించుచున్నాము.

వీరి తండ్రి గాంధర్వదేవుడు; తల్లి పార్వతీదేవి; గురువు శివరామానంద తీర్థులు. బాల్యముననే వీరికి విద్యాప్రవీణతయు, అభినయ సంగీతశాస్త్రముల పత్తుతయుఁ గల్గెను.

వీరు వివాహానంతరము వేదాద్రిప్రాంతమున కృష్ణానదీతీరగ్రామమున భార్యతో మామగారి యింట నివసించుచు గ్రామాంతరమునకు, ప్రవాహము తక్కువగానుండిన కృష్ణానదిని మోకాలిలోతు నీళ్ళలో దాటిపోయియుండిరి. తమ పని చూచుకొని మరల వచ్చునప్పటికి పైభాగమున వరదలచే నది పొంగి ప్రవహించుచుండెను. వంచియు తక్కొండైన యీయన ధైర్యముగ నదిలో దిగి దాటుటకు ప్రయత్నింపగ ప్రవాహవేగ మీయనను త్రోసివేసెను. నదిలో కొట్టుకొనిపోయి యీయన జీవితాశ

వదలుకొనెను. కాని మనస్సును స్థిరము చేసికొని సన్న్యాసమున గాని మోక్షము లేదని గురువువల్ల నుపదేశము పొందిన వారగుటచే 'ఆపత్సన్న్యాస' విధానమున ప్రేషోచ్చారణముచేసి ముండనమునకు సూచనగా శిరముపై ప్రేలాడు నొక్క శిరోజమును పెరికివైచి యజ్ఞోపవీతమును త్యజించిరి. కాని అంతలో నీయనచేతికి కొన్ని తుంగలు ఆధారముగా చిక్కగా వానిసహాయమున నదీప్రవాహమును తప్పించుకొని తాము పోదలచినగట్టునకే చేరుకొనగలిగిరి. కాని సన్న్యాసమును జేకొన్న తా నిప్పుడు భార్యవద్దకు పోవచ్చునా యను సంశయము కలిగెను.

తాను సన్న్యసించినట్లు మఱెవ్వరు నెఱుంగరుకదా యని మనస్సును గట్టిపరచుకొని కొంతసేపు గురువును భగవంతుని స్మరించి మామగారియింటికి పోయెను. అల్లునిరాకకు మామగారును సంతసించిరి. ఆరాత్రి యీయనయొద్దకు భార్య రాగా, ఈయన, ఆమె కనులకు నొక దివ్యతేజస్సుగల 'సన్న్యాసి' వలె కాన్పించిరట. ఆమె అంతట తనతల్లిదండ్రులయొద్దకేగి తన భర్త కాని మఱియొక వ్యక్తియొద్దకు పంపిన కారణమడిగెనట. ఆమె తలిదండ్రులు పోయి చూడగా అల్లుడుఅల్లుడుగనే వారికి కాన్పించెను. వారు మరల తమ కుమార్తెకు నచ్చజెప్పి తిరిగి భర్తవద్దకు పంపిరి. మరల ఆమెకు దివ్యపురుషవ్యక్తియే గోచరమయ్యెను. ఆమె మరల వెనుకకు తప్పుకొని తనతల్లిదండ్రులను కఠినముగా మందలింపసాగెను. ఇంతకు వారు ఆశ్చర్యపడి భక్త్యాగ్రేసరునిగా తామిదివఱకే యెఱింగిన అల్లునియొద్దకు పోయి, తమ కుమార్తె యొక్క వింతభ్రమ తెల్పి, కారణమడిగిరి. అంత నారాయణతీర్థులు జరిగినదంతయు వారికి తెల్పి యికముందు తాను సంసారిగా ప్రవర్తించుట గురుశాసనముల ఉద్దేశము కాదని నిశ్చయించి సన్న్యాసాశ్రమమును క్రమవిధానమున స్వీకరించెనట.

అటుపిమ్మట నారాయణతీర్థులు అనేక దివ్యదేశములను సేవించుచుయాత్రలు సల్పుచుండగా వీరికి హృద్రోగ మేర్పడెనట. దానితో బాధపడుచు క్రమముగా తిరుపతినుండి దక్షిణమునకు యాత్రచేయుచో భగవంతుడు వరాహరూపమున ప్రత్యక్షమై, వీరిని తంజావూరుప్రాంతమున 'వరఘూరు' అనెడి గ్రామముఁజేర్చి అక్కడ దేవాలయము నిర్మింపుమనియు, 'శ్రీకృష్ణలీలాతరఙ్గిణి' రచింపు మనియు ఆజ్ఞాపించి అంతర్ధానమయ్యెనట. నారాయణతీర్థులు అచ్చట ఆశ్రమ మేర్పరచుకొని తమ భక్తిసామర్థ్యములచే శిష్యబృందమును జేర్చుకొని దేవాలయమును కట్టించి శ్రీకృష్ణదేవ విగ్రహప్రతిష్ఠలను, తమతో తిరుమలనుండి కొనివచ్చిన శ్రీ వేంకటేశ్వర విగ్రహము స్థాపనలను చేయించిరి. క్రమముగా వీరికి హృద్రోగమును పోయెను. అంతట వీరు భగవదాజ్ఞప్రకారము శ్రీకృష్ణలీలాతరఙ్గిణి రచించి భక్తులచే తరంగ నామావ్రతమును సేవింపఁజేయుచు ప్రతిసంవత్సరము 'శిరోత్సవ' మను ఉట్లపండుగను ప్రారంభించి చేయించుచు 'భోగీంద్రదసావ్రతి' మొదలైన మహనీయులను శిష్యులను తరింపజేసి, అచ్చట వరఘూరునందే జీవసమాధి నొందిరి. ఇచ్చట నిప్పటికిని భాద్రపదమాసమున 'శిరోత్సవము' జరుపుచు భక్తులు కృష్ణలీలాతరంగములను నృత్యగానాభినయములతో కాలక్షేపము చేయుచుందురు. శ్రీ నారాయణతీర్థులవారి చిత్రపటమును భక్తులకు అచ్చట దర్శనీయ మగును.

శ్రీకృష్ణావతార కాలక్రమము

కొవ్వూరు సంస్కృత పాఠశాల కార్యదర్శి శ్రీ శ్రీ చదలవాడ గోపీనాథమువారి యొక్కయు, శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులవారియొక్కయు, S. N. K. బీజార్కన్ వారియొక్కయు,

శ్రీమాన్ నల్లాని చక్రవర్తుల అప్పలాచార్యులవారి శ్రీమన్ మహాభారత సంగ్రహము యొక్కయు అభిప్రాయములను సేకరించి, నూజవీడు హైస్కూలు చరిత్రోపాధ్యాయులు, ధన్యంరాజు అప్పారావుగారు సమకూర్చిన భారత భాగవత కథల కాలనిర్ణయము.

గత ద్వాపరయుగము చివర 126 సంవత్సరములు మిగిలియుండగ, శ్రీకృష్ణ భగవానులవారి అవతారము మధురానగరములో

శ్రీముఖ నామసంవత్సర, శ్రావణ బహుళ అష్టమి అర్ధరాత్రి వృషభ లగ్నమున అని శ్రీమద్భాగవతమునందును,

విజయ నామ సంవత్సర, శ్రావణ బహుళ నవమి మంగళవారము అర్ధరాత్రి రోహిణీ నక్షత్రయుక్త వృషభ లగ్నమున అని హోరానుభవదర్పణమునందును, వచింపబడి యున్నది. అనగా ఇప్పటికి 5044 క్రింద కలి ద్వాపర సంధిలో అని తెలియదగును. స్వామిఅవతారకాలము మొత్తము 125 సం॥ 7 నెలలు 8 రోజులు.

అవతారకాలము ముగియుటయే ఈ కలియుగారంభము అనగా క్రీస్తుపూర్వము 3225 (Bc.)

శ్రీకృష్ణభగవానుల జాతక చక్రములు.

హోరానుభవ దర్పణము ప్రకారము.

	గు	ల చం	రా
			శు బు
			ర శ
కే			కు

S. N. K. బీజార్కన్ వారి ఇంగ్లీషు గ్రంథమునుండి.

కే		ల చం	
			గు
శు			ర
		కు శ	రా బు

(మధురలో దేవకీవసుదేవులకు జననమైనస్వామి కంసకారాగృహమునుండి, నందయశోదలగృహము ప్రవేశపెట్టబడిన తరువాత గోకులమున శ్రీకృష్ణలీలలు.

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు	
128	ప్రజోత్పత్తి ఆ-కు-ని	శతశృంగ పర్వతాశ్రమమున యమధర్మరాజు వరమున, కుంతీపాండురాజులకు ధర్మరాజు జననము.
127	అంగీరస	వాయుదేవునివరమున శతశృంగమున కుంతీపాండురాజులకు భీమసేనునిజననము, హస్తినాపురమున గాంధారీ ధృతరాష్ట్రులకు దుర్యోధనాదులజననము.
126	శ్రీముఖ శ్రా-బ-౮	జననము మధురలో కంసకారాగృహమున దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణజననము స్వామి గోకులమునకు యశోదవద్దకు మార్చబడుట, అక్కడ స్త్రీశిశువుగా నవతరించిన యోగమాయ కంస కారాగృహమునకు తేబడి, కంసుని ధిక్కరించి మాయమగుట (శ్రీ కృష్ణులవారి 3 వ మాసములోపుగ) పూతనకు ముక్తి, శకటాసుర భంజనము, అయినతోడనే యశోదాదేవికి ప్రథమవిశ్వరూపసందర్శనము, గర్గాచార్యులవారివలన బలరామకృష్ణులకు నామకరణము చేయింపబడెను. 6 వ మాసమున బాలకృష్ణునకు అన్నప్రాశనము అయినతరువాత, తృణావర్తహరణము స్వామిచే గావింపఁబడెను. శతశృంగమున కుంతీపాండురాజులకుఇంద్రునివరమున అర్జునునిజననము
125	భావ శ్రా-బ-౮	1 వ సం॥ పూర్తి స్వామి 2 వ సంవత్సరమురాగానే మృత్ భక్షణలీల యశోదాదేవికి ద్వితీయ విశ్వరూప సందర్శనము. అక్కడ శతశృంగాశ్రమమున, మాద్రీ పాండురాజులకు అశ్వినీదేవతల వరమున నకులసహదేవులజననము,
124	యువ శ్రా-బ-౮	2 వ సం॥ పూర్తి ఉలూఖల బంధనము యమళార్జునభంజనము నలకూబరమణిగ్రీవ శాపవిమోచనము, గోకులమునుండి నందాదులు బృందావనమునకు నివాసము మార్చుకొనిరి. ఇంతటినుండి బృందావనలీలలు 3 సం॥ 11 వ సం॥ వరకు.
123	ధాత శ్రా-బ-౮	3 వ సం॥ పూర్తి వత్సాసురవధ, బకాసురవధ, అఘాసురవధ, దేవతలు పుష్పవృష్టి కురిపించి స్తోత్రముచేసిరి.
122	ఈశ్వర శ్రా-బ-౮	4 వ సం॥పూర్తి బ్రహ్మగోవత్సములను, గోపబాలురను అంతర్ధానము ఒక సంవత్సరమువఱకు చేయుట, స్వామిగోపబాలు

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు

రను వత్సరూపములతో నుండి తాము సర్వాంతర్యామియౌట, ప్రకటించిరి [బృందావనమున]

121 బహుధాన్య శా-బ-ు 5 వ సం॥పూర్తి బ్రహ్మ, గోవత్సములను, గోపబాలురను తిరిగి యిచ్చి స్తోత్రముచేసెను. [గోలోకభగవానుని యిపుడు బ్రహ్మ గుర్తించెననియు (S. N. K. బీజార్క్ గారి గ్రంథముప్రకారం) స్వామివారి 16 వ సంవత్సరమున శ్రీరాధాకళ్యాణము తాను స్వయముగ నెఱవేర్చెననియు, తెలియనగు]

చై-కృ-౧౪ ,, శతశృంగాశ్రమమున పాండురాజు నిర్యాణము ఇప్పటికి ధర్మరాజు 7 సం॥ భీముడు 6 సం॥ అర్జునుడు 5 సం॥ నకుల సహదేవులు 4 సం॥ వయసుగలవారైయుండి, తండ్రిగారి మరణానంతరము, హస్తినాపురమునకు గొంపోవంబడి, భీష్మునిప్రాపకమున నుండిరి.

120 ప్రమాది శా-బ-ు 6 వ సం॥ పూర్తి బృందావనమున శ్రీకృష్ణునివల్ల ధేనుకాసురభంజనము, కాళీయమర్దనము, ప్రలంబాసురవధ, గ్రీష్మవర్ష శరదృతువులందు స్వామి బృందావన గోపబాలబాలికలతో గోవులను మేపుచు, ఆడుకొనుట, మురళీగానముచే నెల్లరను రంజింపఁ జేయుట, మార్గశీర్ష మాసమునందు గోపకుమారికల కాత్యాయనీ వ్రతము, గోపకుమారికావస్త్రాపహరణలీల, బాలికలకు వరప్రదానము, బ్రాహ్మణులు అంగీరస యాగముచేయుట, ఆచెంత గోవుల మేపు స్వామికి, గోపబాలురకు, బ్రాహ్మణభార్యలు యజ్ఞప్రసాదము సమర్పించుట.

119 విక్రమ శా-బ-ు 7 వ సం॥ పూర్తి ఇంద్రయాగమును స్వామి మాన్పించుట, గోకులముపై వెల్లువ దేవేంద్రుడు కురిపించుట, స్వామి గోవర్ధనము నెత్తుట, ఇంద్రగర్వభంగము, కామధేనువ క్షీరాభిషేకము స్వామికి చేయుట, వరుణదేవునిచే పట్టుబడిన తన పెంపుడుతండ్రియౌ నందునికై శ్రీకృష్ణుడు వరుణలోకమునకు పోయి, విడిపించి తెచ్చుట, బాల్యరాసక్రీడ, (S. N. K. బీజార్క్ గారి గ్రంథము ప్రకారము) బీసెంటు దొరసానిగారి అభిప్రాయము ప్రకారమును, స్వామివారి 16 వ సంవత్సరమున అవగా మధురానగరమునకు పోవుముందు, మఱియొక రాసక్రీడ సూచింపబడినదని యెంచవలయును. అపుడే శ్రీరాధాకృష్ణ కళ్యాణము బ్రహ్మవల్ల నెఱపఁబడెను.)

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు

118 వృష క్రీ-బ-రా 8 సం॥ పూర్తి సర్పరూపమును ధరించిన సుదర్శనుని శాపమును, స్వామి తొలగించుట

జ్యే-శుద్ధము [పాండురాజు మరణానంతరమున శతశృంగమునుండి హస్తినాపురము గొంపోబడి భీష్ముని అధీనమునందున్న పాండవులకు ఉపనయనసంస్కారము, ధర్మరాజుకు ౧౧ సం॥]

117	చిత్రభాను క్రీ-బ-రా	9 సం॥	శంఖచూడ సంహారము వృషభాసురవధ, కేశిరాక్షససంహారము, వ్యోమాసురసంహారము, బృందావన గోపాలనలీలలు.
116	స్వభాను	10 సం॥	
115	తారణ	11 సం॥	
114	పార్థివ	12 సం॥	
113	వ్యయ	13 సం॥	
112	సర్వజిత్తు	14 సం॥	

111 సర్వధారి క్రీ-బ-రా 15 సం॥ పూర్తి నారదమహర్షి స్వామికి కంస సంహారాది భవిష్యత్కార్యక్రమము వినిపించుట, ఇప్పటికి స్వామికి బాల్యము వదలి అవతారకార్యభారమువహించువయస్సు సమీపించుట చేతనే, నారదమహాముని వచ్చి కార్యమును జ్ఞప్తికి తెచ్చెనని యూహింపవలెను. కాబట్టి స్వామికి వయస్సు ౧౫ సం॥లు అనుటసమంజసము

110 విరోధి క్రీ-బ-రా 16 సం॥ పూర్తి [S. N. K. పిళ్లైగారి ప్రకారం] [11 వ సం॥రం భాగవతము ప్రకారము] కంసునియొద్దనుండి పంపబడిన అక్రూరుడు పిలువగ, బలరామకృష్ణులు బృందావనమునుండి మధురానగరమునకు ధనుర్యాగమునకై, బయలుదేరుట, గోపికలు స్వామిని విడువజాలక క్లేశపడుట, మార్గమధ్యమున యమునాతీరమున అక్రూరునకు విశ్వరూపసందర్శన మనుగ్రహించుట, ఇది స్వామివారి 3 వ విశ్వరూపసందర్శనము స్వామి బలరామునితో మధురాప్రవేశము చేయుట.

మధురా కృష్ణలీలలు

[౧౭ సం॥ నుండి ౩౭ సం॥ వఱకు S. N. K. పిళ్లైగారి ప్రకారం]

శ్రీమద్భాగవతము ప్రకారము 12 నుండి 36 వఱకు

స్వామి అక్రూరుని రథముమీద మధురానగరమున బలరామునితో కూడ ప్రవేశించుట

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు

మఱునాడు వీథులవెంటరథము పైవిహరించుచుండగ రజకనిగ్రహము, తంతువాయకసన్మానము, మాలాకారాసన్మానము, కుబ్జాసంభాషణము.

ఆమఱునాడు ధనుర్యాగశాలా ప్రవేశము, కువలయాపీడమను ఏనుగును జయించుట.

మల్లరంగమున బలరామకృష్ణులు, ముష్టికచాణూరుల గెల్చుట, కంసునితో పోరాడి, శ్రీకృష్ణుడు కంసుని సంహరించుట. కంససహోదరులతో పోరాడి, బలరాముడు వారిని సంహరించుట. బలరామకృష్ణులు తలిదండ్రులైన దేవకీ వసుదేవులను కారాగృహమునుండి విడిపించి, వారిచే లాలింపబడిరి.

కొన్నిదినములతరువాత కంసునితండ్రియైన ఉగ్రసేనునికి శ్రీకృష్ణుడు పట్టాభిషేకము చేయుట, నందాదిబృందావనగోపనాయకులు, ఉగ్రసేన పట్టాభిషేకమునకు రప్పింపబడిరి.

శ్రీకృష్ణుడు నందునికి అధ్యాత్మజ్ఞానమును, దుర్గాదేవిస్తోత్రము ఉపదేశించి, బృందావనమునకు పంపివేయుట.

109 వికృతి శ్రా-బ-రా 17 సం॥ పూర్తి (S. N. K. సీజార్యాన్ గారి అభిప్రాయప్రకారం 18 శ్రీమద్భాగవతము ప్రకారము)

బలరామకృష్ణులకు, గర్గాచార్యులవల్ల ఉపనయనము, బలరామకృష్ణులు, బ్రహ్మచారులై, గురుశుశ్రూష చేయుట, కాశీక్షేత్రములో వసించుచుండిన, సాందీపమహర్షి వద్ద, గురుకులవాసము చేసి, ధనుర్వేదము, ఉపనిషత్తులు అభ్యసించి, విద్యాపరిపూర్తిబడయుట, గురుదక్షిణగ, మృతుడైన గురుపుత్రుని శ్రీకృష్ణుడు సజీవునిగ తెచ్చియిచ్చుటకై ప్రభాసతీర్థమునకు పోయి సముద్రునిచే పూజింపబడి, సముద్రమును ప్రవేశించి, పంచజనాసురుని సంహరించి, పాంచజన్యమను శంఖమును గ్రహించి, యమలోకమునకు పోయి, అచ్చటనుండి గురుపుత్రుని తెచ్చి, గురువునకు కాశిలో సజీవునిగ సమర్పించుట.

108 ఖర శ్రా-బ-రా 18 సం॥ పూర్తి S. N K. పీజార్యాన్ గారి మత ప్రకారం 14 శ్రీమద్భాగవతం ప్రకారం)

శ్రీకృష్ణుడు గోపికలకడకు ఉద్ధవుని పంపుట, గోపికల భ్రమర గీతలు ఉద్ధవుడు మరలివచ్చి గోపికల ప్రేమభక్తి స్వామికి తెల్పుట,

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు

స్వామి కుబ్జకు వరప్రసాదము అనుగ్రహించుట, శ్రీకృష్ణుడు, బలరాముడు, అక్రూరుని ఆతిథ్యమును పూజలను గొని బహూకరించుట.

పాండవుల క్షేమము విచారించుటకై, స్వామి అక్రూరుని హస్తినాపురమునకు పంపుట.

బాల్యమంతయు ప్రచ్ఛన్నముగ స్వామి, బృందావనమున నందగోపుని గృహమున గడపియుండుటచే, కంసవధానంతరమే పాండవులకు, శ్రీకృష్ణునకు ప్రథమపరిచయకాలమని యెంచవలయును.

107 నందన శ్రా-బ-ఐ 19 సం॥పూర్తి (S. N. K. బీజార్కన్ గారి మత ప్రకారం 15 సం॥ శ్రీమద్భాగవతము ప్రకారము)

జరాసంధుడు (కంసుని మామ) మధురానగరముపై మొదటిసారి దండయాత్ర వచ్చుట, యాదవసేనలతో పోరాడి, ఓడి బలరామునిచే పట్టుపడుట, శ్రీకృష్ణుడు జరాసంధుని కరుణించి విడిపించుట.

106 విజయ శ్రా-బ-ఐ 20 సం॥పూర్తి తిరిగి మూడవ మాసమునకే, జరాసంధుడు కృతఘ్నుడై, మధురపై 2వ దాడిచేయుట, మరల ఓడిపోవుట, ఇట్లు జరాసంధుడు పదునెనిమిది సార్లు, మధురానగరముపై స్వామి వారిపై 6 వ సం॥రం వరకు దాడులుచేయుచు, బాధింపుచు వచ్చెను.

105 జయ ఆ-శుద్ధము 21 సం॥ మధురానగరముపై జరాసంధుని తృతీయ దండయాత్ర.

పాండవులకథ

ఇంతవఱకు హస్తినాపురమున ద్రోణునివద్ద విద్య నభ్యసించుచుండిన, పాండవ కౌరవులకు విద్యా, ధనుర్విద్యాభ్యాసపరీక్ష జరిగెను.

మధురానగరముపై జరాసంధుని చతుర్థ దండయాత్ర

104 మన్మథ ఆ-శు-౧౦ 22 సం॥ హస్తినాపురమున ధర్మరాజునకు 24 వ యేట యువరాజ్యపట్టాభిషేకము ధృతరాష్ట్రుడు చేసెను.

103 దుర్ముఖి శ్రా-బ-ఐ 23 సం॥ పూర్తి జరాసంధుడు మధురానగరముపై అయిదవసారి దండెత్తివచ్చుట.

102 హేవళంబి 24 సం॥ జరాసంధుడు మధురానగరముపై ఆఱవ సారి దండెత్తివచ్చుట.

కలిపూర్వ సంవత్సరములు		శ్రీకృష్ణుని వయస్సు

101 విళంబి 25 సం- జరాసంధుడు మధురానగరముపై ఏడవ సారి దండెత్తివచ్చుట,

100 వికారి 26 సం॥ జరాసంధుడు మధురానగరముపై ఎనిమిదవ దండయాత్ర చేయుట.

అక్కడ భారతకథ హస్తినాపురమున పెరుగుచున్న పాండవకౌరవ యువకవీరులకు పరస్పరకల్లోలము లేర్పడగ ధృతరాష్ట్రుడు పాండవులను శార్వరి ఫాల్గుణ శుద్ధ అష్టమికి వారణావతములో నుండ బంపుట.

99 శార్వరి 27 సం॥ జరాసంధుడు మధురానగరముపై తొమ్మిదవ దండయాత్ర చేయుట.

98 ప్లవ 28 సం॥ జరాసంధుడు మధురానగరముపై పదియవ సారి దండయాత్ర చేయుట.

అక్కడ పాండవులు ఫాల్గుణ శుద్ధ చతుర్దశికి లాక్షాగృహ దహనమున తల్లియగు కుంతీదేవితో తప్పుకొనిపోవుట, మార్గమున అరణ్యంలో చైత్ర శుద్ధ పాడ్యమినాడు భీముడు హిడింబుని వధించి, హిడింబను వరించి ఘటోత్కచుని గనుట.

97 శుభకృత్ 29 సం॥ జరాసంధుడు మధురానగరముపై పదకొండవ దండయాత్ర చేయుట,

96 శోభకృత్ 30 సం॥ జరాసంధుడు మధురానగరముపై పండ్రెండవ దండయాత్ర చేయుట.

అక్కడ కుంతీపాండవులు, శాలిహోత్రముని ఆశ్రమమున నుండి, ధర్మములు వినుట.

95 క్రోధి 31 సం॥ జరాసంధుడు మధురానగరముపై పదమూడవ దండయాత్ర చేయుట.

అక్కడ కుంతీపాండవులు శాలిహోత్ర ఆశ్రమమునుండి క్రోధి సంవత్సర వైశాఖ శుక్లపక్షములో ఏకచక్రపురమునకు పోవుట, 1 వ సం॥

94 విశ్వావసు 32 సం॥ జరాసంధుడు మధురానగరముపై పదునాల్గవ దండయాత్ర చేయుట.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపురనివాసులు 2 వ సం॥

కలిపూర్వ సంవత్సరములు | శ్రీకృష్ణుని వయస్సు

93 పరాభవ 33 సం॥ జరాసంధుడు మధురానగరముపై పదునేనవ దండయాత్ర చేయుట.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపురనివాసులు 3 వ సం॥

92 ప్లవంగ 34 సం॥ జరాసంధుడు, మధురానగరముపై పదహారవ దండయాత్ర చేయుట.

జరాసంధుడు మధురానగరముపై పదిహేడవదండయాత్రచేయుట.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపుర నివాసులు 4 వ సం॥

91 కీలక 35 సం॥ జరాసంధుడు మధురానగరముపై తుదిసారి 18 వ దండయాత్ర చేసెను. కాలయవనుడు పారశీకపురాజును జరాసంధునకు సహాయముగ పశ్చిమదిక్కునుండి వచ్చెను. 3 కోట్లసైన్యము శత్రువులదని తెలిసి స్వామిముందుగ, కాలయవనునితో పోరాడి, ఓడిపోయినట్లు నటించి, భయముచే పాఱిపోవునట్లు భ్రమకల్పించి ముచుకుందమహర్షి తపస్సుచేయు గుహలో ప్రవేశించిరి. స్వామిని తఱుముకొనివచ్చి కాలయవనుడు ముచుకుందుని సమాధికి భంగము కలిగించి, ఆయన కోపాగ్నిచే దగ్ధము గావింపబడెను. తమ ప్రభువు దగ్ధమగుట చూచి, యవనసేనలు భయపడి పాఱిపోయెను.

ఆటుపిమ్మట జరాసంధ సేనలతో పోరాడఁజేసి, మధురాపురయాదవులను శ్రమపెట్టుటకు ఇష్టములేక తాములేకున్నమధురను జరాసంధుడు వదలుననియెంచి, శ్రీకృష్ణుడు బలరామునితో ప్రవర్షణగిరి యనుదుర్గమునకు తప్పుకొనిరి. అదివిని జరాసంధుడు మధురను వదలి ప్రవర్షణగిరి ముట్టడివేసి, ఆదుర్గమును కాల్పించినాశనముచేసెను. బలరామకృష్ణులు ఆటనుండి తప్పుకొని కొంతకాలము ప్రచ్ఛన్నముగఁ గడపి, పశ్చిమసముద్రము చేరుకొని,ఆతీరభూమిపైద్వారకానగరనిర్మాణమునుప్రారంభించిరి.

[అక్కడపాండవులుఏకచక్రపురముననే ప్రచ్ఛన్నముగనుండిరి.]5సం॥

[ద్వారకా కృష్ణలీలలు స్వామి 36 వ సం॥నుండి 125 సం॥ వరకు]

90 సౌమ్య 36 సం॥ ద్వారకానగర నిర్మాణము పూర్తియగుట, క్రమముగ శ్రీకృష్ణునిఆనికి తెలిపి యాదవులందరు ద్వారకానగరము చేరుకొనిరి. బృందావనమునుండి నందాది గోపముఖ్యులు, యశోదాది గోపమాతలుమొదలైన భక్తకోటిని క్రమముగా ద్వారకానగరమునకు

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు

స్వామి చేర్పించినట్లు గర్గభాగవతము మొదలగు పురాణములలో రచింపబడె] శ్రీ రుక్మిణీకళ్యాణము స్వామి ద్వారకానగర నిర్మాణమును పూర్తి చేయించినతర్వాత త్వరలో జరిగెను.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపురమునందే ప్రచ్ఛన్నముగ నుండుట 6 వ సంవత్సరము.

89 సాధారణ శ్రా-బ-ర 87 సం॥ పూర్తి జాంబవతీకృష్ణుల వివాహము, సత్యాదేవిశ్రీకృష్ణులవివాహము,శ్యమంతకోపాఖ్యానకథాప్రారంభము.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపురమున ప్రచ్ఛన్నముగ నుండుట 7 వ సం॥

88 విరోధికృత్ ,, ,, 38 సం॥ పూర్తి రుక్మిణీకృష్ణులకు ప్రద్యుమ్నకుమారుడు కలుగుట, పాండవులక్షేమము తెలిసికొనుటకు స్వామి హస్తినాపురమునకు పోగా, ద్వారకలో శతధన్వుడు రాత్రి నిద్రించు సత్రాజిత్తుని చంపి శ్యమంతకమణి నెత్తుకొని పాఱిపోవుట.

అక్కడ కుంతీపాండవుల ఏకచక్రపురనివాసము 8 వ సం॥

87 పరీధావి 39 సం॥పూర్తి తండ్రిగారు హతులైనందుకు సత్యభామాదేవి విచారించి పిలువనంపగ, శ్రీకృష్ణుడు, ద్వారకకు మరలి వచ్చుట విని, శతధన్వుడు శ్యమంతకమణిని అక్రూరునివద్ద దాచి, మిధిలవఱకు పాఱిపోయెను. స్వామి మిధిలచెంతకు తఱిమి శతధన్వుని సంహరించి, మణి ఆయనవద్ద లేనందున, ద్వారకకు మఱలివచ్చిరి. స్వామి వలన భయము కలుగునని మణితో అక్రూరుడు కాశీపురమునకు పాఱిపోయెను. ద్వారకాపురజనుల కోర్కెపై స్వామి అక్రూరుని మరల రప్పించి, ఆయనచేత మణి ప్రజలకు నిరూపించి ఆ శ్యమంతకమణిని అక్రూరునికే యిచ్చివేసెను. మణిప్రభావమున కలిగిన వైభవముచే అక్రూరుడు యజ్ఞములు, పుణ్యకార్యములు చేసెను.

అక్కడ కుంతీపాండవులు ఏకచక్రపురవాసము 9 వ సం॥

ప్రమాదీచ ఆశ్వయుజ బహుళ కృష్ణాష్టమివఱకు.

86 ప్రమాదీచ 40 సం॥ పూర్తి ద్రౌపదీస్వయంవరము, పాంచాలపురములో ప్రకటింపబడగ, తల్లియూ కుంతీదేవితో (ప్రచ్ఛన్న బ్రాహ్మణవేషములో) పంచపాండవులును, సమస్తరాజులును, శ్రీబలరామ

కలిపూర్వ సంవత్సరములు — శ్రీకృష్ణుని వయస్సు

కృష్ణులు సాత్యకి మొదలైనయాదవులు, ద్రుపదనగరమున సమకూడిరి శ్రీకృష్ణుడు స్వయంవరసభలో పాండవులను గుర్తించి, మత్స్యయంత్రమును కొట్టుప్రయత్నమునుండి సాత్యకిని వారించెను. ఇతరు లెవ్వరును కొట్టజాలరైరి. అర్జునుడు మత్స్యయంత్రమును ఛేదించెను.

ప్రమా-శు ౧౩ — ద్రౌపదీ వివాహము నాటికి

ధర్మరాజు వయస్సు	42	సం॥
భీముని ,,	41	,,
అర్జునుడు ,,	40	,,
నకుల సహదేవులు	30	,,

85 ఆనంద మా-బ.౧ 41 సం॥ పూర్తి ద్రౌపది వివాహమైన తరువాత 1 సం॥రం 2 రోజులకు విదురుని పంపి, పాండవులను కుంతీద్రౌపదుల సహా హస్తినాపురమునకు ధృతరాష్ట్రుడు రప్పించుకొనెను. ధర్మరాజును యువరాజుగ గౌరవించి, అతనిచే రాజ్యపరిపాలనము చేయించెను.

స్వామి హస్తినాపురమున పాండవులను జూడనరిగి, అందుండగా అర్జునునితో యమునాతీరమునకు వేట కరిగినపుడు, సూర్యపుత్రియా కాళిందీదేవిని చూచి శ్రీకృష్ణుడు ఆమెను ప్రేమించి, హస్తినాపురమునకు తెచ్చి ద్రౌపదీదేవి సంరక్షణలో నుంచిరి. పిమ్మట స్వామి ద్వారకకు, కాళిందీదేవిని గొంపోయివివాహము చేసికొనిరి. ఈమె స్వామికి 4 వ దేవి.

శ్రీకృష్ణుడు అవంతిరాజ సోదరియైన మిత్రవిందాదేవిని వరించి, వివాహము చేసికొనెను. ఈమె స్వామికి 5 వ దేవి.

84 రాక్షస శ్రా-బ.౮ 42 సం॥ పూర్తి శ్రీకృష్ణుడు కోసలదేశ రాజకుమార్తె అయిన నాగ్నజితీదేవిని వివాహము చేసికొనెను. ఈమె స్వామికి 6వ దేవి.

83 నల 43 సం॥ పూర్తి స్వామి కేకయదేశ రాజకుమార్తె భద్రాదేవిని 7 వ దేవిగ గ్రహించిరి.

82 పింగళ 44 సం॥ పూర్తి శ్రీకృష్ణుడు మద్రదేశ రాజకుమార్తెయైన లక్ష్మణాదేవిని మత్స్యయంత్రమునుకొట్టి, (అర్జునునకు ద్రౌపదీ స్వయంవరమునవలె) 8 వ భార్యగ గ్రహించెను. స్వామికి అష్టమహిషులను వాడుకయున్నను, శ్రీరాధాదేవితో 9 మంది భార్యలని తెలియవలెను. (శ్రీరాధాదేవిని గురించి పీఠికా నాటికలోని యంశములు చూడవలెను.)

కలిపూర్వ సంవత్సరములు — శ్రీకృష్ణుని వయస్సు

81 కాళయుక్తి శ్రా-బ-౮ 45 సం॥ పూర్తి ఈ వత్సరములలో కౌరవ, పాండవ, యాదవ, రాజ్యములలో కల్లోలములు లేక, ప్రశాంతముగ కాలము గడచెనని యూహింపవలసియున్నది.

80 సిద్ధార్థి మాఘ-బ-౧ 46 సం॥ పూర్తి ధృతరాష్ట్రుడు పంచపాండవులను అర్ధరాజ్యము యిచ్చి, ఇంద్రప్రస్థమునకు పంపివేసెను.

79 రౌద్రి శ్రా-బ-౮ 47 సం॥ | అ౧
78 దుర్మతి ,, 48 సం॥ | శ్రీ

77 దుంముఖి ఫాల్గుణములో 49 సం॥ పూర్తి; ధర్మరాజు ననుజ్ఞపై అర్జునుని తీర్థయాత్రా ప్రారంభము. 1 వ సం॥

76 రుధిరోద్గారి శ్రా-బ-౮ 50 సం॥ | కల్లోలములు లేక ఈ కాలమును
75 రక్తాక్షి ,, 51 సం॥ | ప్రశాంతముగ గడపెను. కౌరవ,
74 క్రోధన ,, 52 సం॥ | పాండవ, యాదవాన్వయములు వృద్ధినొందెను.
| అ౧
73 అక్షయ ,, 53 సం॥ | శ్రీ అర్జునుడు తీర్థయాత్రలో, ఉలూపి
72 ప్రభవ ,, 54 సం॥ | అను నాగకన్యను వివాహము చేసికొనెను.
71 విభవ ,, 55 సం॥
70 శుక్ల ,, 56 సం॥ | అర్జునుడు చిత్రాంగదాదేవిని వివా
69 ప్రమోదూత ,, 57 సం॥ | హము చేసికొనెను. తీర్థయాత్ర
68 ప్రజోత్పత్తి ,, 58 సం॥ | అ౧ క్రమముగ చేయుచు ద్వారకానగ
67 అంగీరస ,, 59 సం॥ | శ్రీ రమునకు చేరెను. అర్జునుని తీర్థ
66 శ్రీముఖ ,, 60 సం॥ | యాత్ర మొత్తము 12 సం॥ తీర్థ
65 భావ ,, 61 సం॥ | యాత్రచివర అర్జునుడుద్వారకలో

స్వామిని దర్శించి అచ్చట కొన్నిమాసములుండి స్వామిచే ప్రోత్సాహం పెట్టబడి, సుభద్రను వరించి ఇంద్రప్రస్థమునకు తెచ్చి కళ్యాణము చేసికొనుట.

64 యువ ,, 62 సం॥ | అంత ఇంద్రప్రస్థమున నుండగా
63 ధాత ,, 63 సం॥ | అ౧ కృష్ణార్జునులు మరల యమునాతీర
62 ఈశ్వర ,, 64 సం॥ | శ్రీ మున వనవిహారమునకు విచ్చేసిరి.

ఆ సమయమున అగ్నిదేవుడు వారికి ప్రత్యక్షమై అర్జునునకు గాండీవమును అక్షయతూణీరమును శ్వేతాశ్వముల రథమును యిచ్చెను.

శ్రీకృష్ణార్జునులు అగ్నిప్రీతిగ ఖాండవవనమును, అగ్నిచే దహనము చేయించిరి. ఖాండవదహనమునుండి అర్జునునిచే కాపాడబడి, మయుడు పాండవులకు దివ్యమైన సభను యిచ్చెను. ఇంద్రుడును ప్రీతుడై అర్జునునకు అనేక అస్త్రములిచ్చెను.

కలిపూర్వ సంవత్సరములు			శ్రీకృష్ణుని వయస్సు	
61	బహుధాన్య	శ్రా-బ-౮	65 సం॥	స్వామివారికి ఇంద్రుని వద్దనుండి
60	ప్రమాది	,,	66 సం॥	నరకాసురునివల్ల బాధను గురించి
59	విక్రమ	,,	67 సం॥	సందేశము వచ్చుటయు, స్వామి
58	వృష	,,	68 సం॥	ఆ౧ క్రి సత్యభామాదేవితో ప్రాక్జ్యోతిష
57	చిత్రభాను	,,	69 సం॥	పురముపైకి వేంచేసి నరకాసురుని
56	స్వభాను	,,	70 సం॥	జయించి, అదితికుండలములు మరల
55	తారణ	,,	71 సం॥	నిచ్చుటయు, ఇంద్రునివల్ల స్తోత్ర

ముచేయబడిన అమరావతికి సత్యభామాదేవితోకూడ వేంచేసి, పారిజాతమును తెచ్చుటయు, నరకాసురునిసంహారమువల్ల విముక్తులు కాబడిన రాజకన్యకలలో తనను వరించినవారిని ద్వారకకు పంపి, కొదువవారిని వారివారిదేశములకు పంపివేయుటకు, మొదలైన లీలలు యీకాలమున జరిగినవి. శ్రీకృష్ణుడు పౌండ్రక వాసుదేవుని. కాశీరాజుని జయించిరి.

54	పార్థివ	,,	72 సం॥	ఆ౧ క్రి శ్రీకృష్ణపుత్రుడౌ అనిరుద్ధకుమా
53	వ్యయ	,,	73 సం॥	రుని ఉషాకన్య ప్రేమించి, తన

మేడకు రప్పించుకొనెను. ఆమెతండ్రి బాణాసురుడు అనిరుద్ధుని నిరోధించెను. స్వామి బాణాసురుని జయించి, అనిరుద్ధుని విడిపించి, ఉషానిరుద్ధులను ద్వారకకు తీసికొనివచ్చి వివాహముచేసెను.

52	సర్వజిత్తు	,,	74 సం॥	పూర్తి అభిమన్యుని జననము
51	సర్వధారి	,,	75 సం॥	పూర్తి ఉపపాండవుల జననములు
50	విరోధి	కా-శు-౧ మొదలు శుక్ల-౧౪	76 సం॥	నారదుడు ప్రోత్సాహ పెట్టగ, ధర్మరాజు రాజసూయమును సంకల్పించెను. ముందుగ దిగ్విజయము

చేయుటకై కృష్ణార్జునులు, భీముడు గిరివ్రజమునకు పోయి జరాసంధుని భీమునిచే వధింపజేసిరి.

జరాసంధునిచే బంధింపబడిన రాజులు, కార్తీక-శుక్ల-పౌర్ణమినాడు విడుదల గావింపబడిరి.

కా-శు-౫ జరాసంధుని కుమారుడౌ సహదేవునకు గిరివ్రజ పట్టాభిషేకము శ్రీకృష్ణుడు చేయించిరి.

50 విరోధి 76 సం॥ పూర్తి కురుక్షేత్రసంగ్రామసూచకమైన సూర్య గ్రహణము వచ్చెను. అప్పుడు కురుక్షేత్రమున యాదవ, పాండవ ముఖ్యులు వారి దేవీగణము సమావేశమయ్యెను. అచ్చటకు వచ్చినమహర్షులు సమస్తబంధువులు స్వామివారిని సేవించిరి.

కలిపూర్వ సంవత్సరములు		శ్రీకృష్ణుని వయస్సు

కురుక్షేత్రమునుండి మరలివచ్చినతరువాత తనతల్లి దేవకీదేవి ప్రార్థింపగా ఆమెకు తమకంటె ముందుజన్మించి కంసునిచే చంపబడిన 6 గురు పుత్రులను, సుతలలోకమునుండి, బలిచక్రవర్తిని మెప్పించి తెచ్చి, తల్లిగారికి స్వామి చూపి పంపిరి.

49 వికృతి చై-శుక్లమందు 77 సం॥ ధర్మరాజు రాజసూయము, శిశుపాల వధ, శ్రీకృష్ణునకు అగ్రపూజ ధర్మరాజు చేయుట.

ఆశ్వయుజ శుక్లము రాజసూయానంతరము శ్రీకృష్ణుడు పాండవులతో ఇంద్రప్రస్థమున నుండగ, సాళ్వుడు ద్వారకానగరము ముట్టడించెను. స్వామి ద్వారకానగరమునకు మఱలి సాళ్వుని, పౌండ్రకవాసుదేవుని, దంతవక్త్రుని, సాళ్వుని తమ్ముడైన విధూరథుని యుద్ధములో సంహరించిరి.

ఆశ్వయుజ శు.౧౦ ఇట్లు స్వామి ద్వారకలో శత్రుయుద్ధములో నుండగా పాండవులపై అసూయకలిగిన దుర్యోధనుడు శ్రీకృష్ణుడులేని సమయమున ద్యూతమునకు ధర్మరాజును పురికొల్పి ఓడించెను.

కౌరవులచే ద్రౌపదీవస్త్రాపహరణము యత్నింపబడగా శ్రీకృష్ణునిచే అక్షయవస్త్రప్రదానము ద్రౌపదికిఁ గలిగెను. ద్యూతములో ఓడి ధర్మరాజురాజ్యమును గోల్పోయి తమ్ములతో, ద్రౌపదితోకూడి వనవాసమునకు పోయెను.

48 ఖర 78 సం॥పూర్తి పాండవులు వనవాసము చేయుచుండగా మొదటిసారి శ్రీకృష్ణుడు వారిని చూడవచ్చిరి. ద్రౌపది శ్రీకృష్ణునితో తన పరిభవము చెప్పుకొని ఓరడింపఁబడెను.

47	నందన	79 సం॥	వనవాసమున, కొన్ని సంవత్సరములతరు
46	విజయ	80 సం॥	వాత స్వామి సత్యభామతో పాండవుల
45	జయ	81 సం॥	వద్దకు రెండవసారి వచ్చి ఆదరించిరి.
44	మన్మథ	82 సం॥	ద్రౌపదీదేవి సత్యభామకు పతివ్రతాధర్మ
43	దుర్ముఖి	83 సం॥	ములు తెల్పెను.
42	హేవిళంబి	84 సం॥	వనవాసము ముగియుముందు స్వామి
41	విళంబి	85 సం॥	3 వ సారి పాండవులకు దర్శన మిచ్చి,
40	వికారి	86 సం॥	అభయమిచ్చిరి.
39	శార్వరి	87 సం॥	శ్రీకృష్ణునిచే ననుగ్రహింప బడిన
38	ప్లవ	88 సం॥	ద్రౌపదీదేవి తన భర్తలను దూర్వాసుని
37	శుభకృత్	89 సం॥	పరీక్షలో నుత్తీర్ణులుగా చేసెను.

కలిపూర్వ సంవత్సరములు | శ్రీకృష్ణుని వయస్సు

ఈకాలమున ద్వారకలో కుచేలోపాఖ్యానవృత్తాంతమును, స్వామి మిధిలాపుర రాజైన బహుళాశ్వుని, శ్రుతదేవుని మిథిలానగరవాసులను తరింపజేయును. పాండవ వనవాసము ముగింపగుటయు జరిగెను. మొత్తము 12 సం॥

36 శోభకృత్ ఆ-కృ-౮ వఱకు 90 సం॥ అజ్ఞాతవాసము, విరాటనగరమున, పాండవులు విరాటనగరములో ప్రవేశించిన 10 నెలలతరువాత కీచకవధ, ఉత్తర దక్షిణ గోగ్రహణములు, సంభవించెను.

శ్రా-శుక్లపక్షం ఉత్తరాభిమన్యుల వివాహము స్వామి చేయించిరి.

ఆ-శుక్లపక్షం పాండవులు ఉపప్లావ్యమును ప్రవేశించిరి. స్వామి ద్వారకకు విచ్చేసిరి. కౌరవపాండవులు, సేనల సమకూర్చుకొను సందర్భమున, దుర్యోధనుడు, అర్జునుడు ఏకకాలమున స్వామి సహాయము నడుగుటయు దుర్యోధనునికి తమసైన్యమునిచ్చి, తాము అర్జునసారథ్యమునంగీకరించి అర్జునునితో స్వామి ఉపప్లావ్యమునకు విచ్చేయుటయు జరిగెను.

కా-శు-౧౨ స్వామి కౌరవులయొద్దకు రాయబారము వెళ్లుట. 8 దినములు రాయబారము నడపి, తమను పట్టదలచిన కౌరవులనువిశ్వరూపమున భ్రమపెట్టి విదురుని నుద్ధరించి, మఱలివచ్చుట ఘటిల్లెను. అది స్వామివారి 4 వ విశ్వరూపదర్శనము.

మార్గ-శు-౧౩ పూర్తి 90 సం॥ ఉభయ సైన్యములు కురుక్షేత్రమున తారసిల్లెను. భగవద్గీతోపదేశముచేయుఅర్జునునకు స్వామివిశ్వరూపము చూపిరి. (ఇది స్వామివారి 5 వ విశ్వరూపసందర్శనము) యుద్ధారంభమై (శుద్ధఏకాదశినాడే గీతోపదేశమని గోపీనాథన్ గారిఅభిప్రాయము)

మార్గ-బ-౩౦ అమావాస్య పదునైదు దినములు ఘోరసంగ్రామమై భారతయుద్ధసమాప్తి యయ్యెను.

పు-శు-౧ దుర్యోధన పతనము అశ్వత్థామ ఉపపాండవులను సంహరించుట.

అశ్వత్థామను కృష్ణార్జునులు పట్టితెచ్చి విడుచుట ఈనాడు వాటిల్లెను.

పు-శు-౧౫ పౌర్ణమి ధర్మరాజు పట్టాభిషేకము, శ్రీకృష్ణుడుచేయుట.

మాఘ-శు-౧౧ భీష్ముని స్వచ్ఛందమరణము, భీష్మతేజస్సు శ్రీకృష్ణునిలో కలిసెను.

కలిపూర్వ సంవత్సరములు — శ్రీకృష్ణుని వయస్సు

35 క్రోధి జ్యే-శు-౨ 91 సం॥ పరీక్షిత్తుజననము, అశ్వత్థామ బాణాగ్నిచే నిష్ప్రాణుడై జనించినపరీక్షిత్తుని స్వామి జీవింపజేసి సంరక్షించిరి.

34 విశ్వావసు చైత్ర-శుక్ల-౧౫ పౌర్ణమి 92 సం॥ ధర్మరాజు వ్యాసాజ్ఞవలన అశ్వమేధ దీక్ష పూనెను.

33 పరాభవ చైత్ర-శుక్ల ౧౫ పౌర్ణమి 93 సం॥ అశ్వమేధయాగము పూర్తియయ్యెను. అర్జునుడు అశ్వసంరక్షణకై దిగ్విజయము చేయుచు, తనకు చిత్రాంగదవలన కుమారుడైన బభ్రువాహనునిచే జయింపబడి, సంధిచేసికొని, అశ్వమును తెచ్చెను.

32 ప్లవంగ శ్రా బ ౭ 94 సం॥ పూర్తి శ్రీకృష్ణుడు ఉదంకమహాముని ఆశ్రమమునకు వెళ్ళి, ఆయనకు దర్శనమిచ్చి, విశ్వరూపము తిరిగిచూపి తరింపచేసిరి. (ఇది స్వామివారి 6 వ విశ్వరూప సందర్శనము)

31 కీలక 95 సం॥
30 సౌమ్య 96 సం॥
29 సాధారణ 97 సం॥
28 విరోధికృత్ 98 సం॥
27 పరీధావి 99 సం॥
26 ప్రమాదీచ 100 సం॥
25 ఆనంద 101 సం॥
24 రాక్షస 102 సం॥
23 నల 103 సం॥
22 పింగళ 104 సం॥
21 కాళయుక్తి 105 సం॥
20 సిద్ధార్థి 106 సం॥

(౧౨ సం॥) శ్రీకృష్ణులవారు కురుక్షేత్రమునందు 12 సం॥లు అనేక యాగములు చేయించిరి. ధర్మరాజురాజ్యము చేయుచు సమస్తజనులను పరిపాలించుచుండెను. గాంధారీ ధృతరాష్ట్రులు పుత్రశోకముచే హస్తినాపురములో నుండక, శతయూపాశ్రమములో నుండిరి. వ్యాసులవారచ్చటకు వచ్చి వారిని ఓదార్చి గాంధారీదేవికోరగా యుద్ధమున పోయిన ఆమె కుమారు లందరిని, తమ యోగశక్తిచే ఆమెకు చూపించిరి.

19 రౌద్రి చై శు ౨ 107 సం॥
18 దుర్మతి 108 సం॥
17 దుందుభి శుక్ల॥ప 109 సం॥
16 రుధిరోద్గారి 110 సం॥
15 రక్తాక్షి 111 సం॥

(౫ సం॥) ధర్మరాజు మొదలగు పాండవులు శతయూపాశ్రమమున కొన్నాళ్ళుండి హస్తినాపురమునకు మరలివచ్చిరి. గాంధారీ ధృతరాష్ట్రాది కురువృద్ధులు నిర్యాణము నొందిరి.

14 క్రోధన 112 సం॥
13 అక్షయ 113 సం॥
12 ప్రభవ 114 సం॥
11 విభవ 115 సం॥

(౫ సం॥) శ్రీకృష్ణభగవానుల సంకల్పముచే పిండారక క్షేత్రమందు నారదాదిమహర్షులు సమావేశమైరి. సురాపానమత్తులైన యదుకుమారులు

కలిపూర్వ సంవత్సరములు		శ్రీకృష్ణుని వయస్సు	

వారిని అవమానింపగ, మునులు శాపమిచ్చిరి.

మునులశాపముచే స్త్రీవేషధారియై, ఋషులను హేళనచేసి సాంబునికి ముసలముపుట్టెను, ఆముసలమును చూచి, భీతిల్లి యాదవులు దానిని సముద్రములో కలిపిరి.

10	శుక్ల	116 సం॥	నారదమహర్షి ద్వారకానగరమునకు వచ్చి
9	ప్రమోదూత	117 సం॥	వసుదేవునికి భాగవత ధర్మము లుపదేశించిరి.
8	ప్రజోత్పత్తి	118 సం॥	జనకఋషభ సంవాదమును వివరించిరి.
7	అంగీరస	119 సం॥	శ్రీకృష్ణ భగవానులు బృందావనమునకు
6	శ్రీముఖ	120 సం॥	విచ్చేసి, తమ మహిమచే బాలకృష్ణ రూపము
5	భావ	121 సం॥	ధరించి నందయశోదాదులకు గోపగోపీజన
4	యువ	122 సం॥	మునకు దర్శనమిచ్చి తరింపజేసిరి. ఆధ్యాత్మిక
3	ధాత	123 సం॥	ధర్మముల నుపదేశించిరి.
2	ఈశ్వర	124 సం॥	స్వామి కరుణచే సమస్త గోప గోపీజనములు
1	బహుధాన్య	125 సం॥	గోపవృద్ధులు తమ తమ దివ్యధామములైన,

గోలోక వైకుంఠాది దివ్యధామములఁ గాంచిరి.

స్వామి మరలి ద్వారకానగరము విచ్చేసిరి. బ్రహ్మేంద్రాది దేవతాముఖ్యులు ద్వారకానగరమునకువచ్చి శ్రీకృష్ణభగవానుని సందర్శించి, పరమధామమైన తన గోలోకమునకు విచ్చేయమని ప్రార్థించిరి.

ద్వారకాపట్టణములో మహోత్పాతములు పుట్టెను, స్వామి యాదవులను ప్రభాసతీర్థమునకు పంపిరి. అచ్చట పరస్పరము కలహించి, యాదవులు నశించిరి, బలరాముడు స్వకీయమైన సంకర్షణ భగవానుని యందు లీనమయ్యెను, స్త్రీజనులు దేహత్యాగముచేసిరి.

ప్రమాది చై శు ౧ ద్వాపరయుగము 8 లక్షల 64 వేల సం॥ పూర్తి ద్వారకానగరములోని ఉత్పాతములను గూర్చి విని, అర్జునుడు శ్రీకృష్ణుని సందర్శించ వచ్చెను. కృష్ణార్జునులు సముద్రతీరమునకు వాహ్యాళి విచ్చేసిరి. ముసలముయొక్క ముక్కతో చేయబడిన అగ్రముగల బాణము ఒక బోయడు లేడిచెవి యని భ్రమించివైచిన బాణము స్వామి పాదాంగుష్ఠమున తగులగ స్వామి నిర్యాణమును చెందిరి. ఇప్పటికి స్వామి వయస్సు పూర్తి, 125 సం॥ 7 నె॥ 8 రోజులు అంతకు ముందు గోలోకమునకు విచ్చేసిన శ్రీరాధాదేవి దివ్యగోపక బృందము ప్రత్యుత్థానము చేయగ, స్వామి గోలోకమునకు వేంచేయగా బ్రహ్మాదులు దివ్యవిమానములనుండి చేర్పించిరి.

కలిపూర్వ సంవత్సరములు	శ్రీకృష్ణుని వయస్సు	
1		ప్రమాది చై శు ౧ స్వామి గోలోకమునకు విచ్చేసినతోడనే కలియుగప్రవేశ మగుట తెలిసికొని అర్జునుడు దారుకునితో రథముపై ద్వారకకు మరలి సప్తమివఱకు ద్వారకలో నుండె.

భూకంపములు గలుగగా, మిగిలిన సమస్త యాదవబృందముతోను మిగిలిన యావన్మంది జనులతోను ద్వారకను వీడి, మధురకు వెడలెను. ద్వారకానగరము సముద్రమున గ్రుంగెను. అర్జునుడు యావన్మందితో మధుర చేరుకొని అక్కడ అనిరుద్ధ కుమారుడో, వజ్రునికి యాదవ రాజ్యాభిషేకము చేసెను,

అంతట అర్జునుడు హస్తినాపురమునకువచ్చి, శ్రీకృష్ణుని నిర్యాణము ధర్మరాజునకు తెల్పెను.

వై-శుక్లము పరీక్షితు రాజ్యమును అభిషేకించి పౌర్ణమినాడు మహాప్రస్థానిక దీక్షులై పాంచాలిసహితులైన పాండవులు ఒక సంవత్సరము భూప్రదక్షిణము చేసి, విక్రమ సంవత్సరమున బదరికాశ్రమమును దాటి మేరుపర్వతసమీపమున ఊర్ధ్వలోకములను గాంచిరి.

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీ కృష్ణావతార స్వరూప నిర్ణయము

శ్రీ చదలవాడ గోపీనాథన్ గారు.

కొవ్వూరు సంస్కృత పాఠశాల కార్యదర్శి.

యదువంశం — చంద్రవంశం :—

1. బ్రహ్మదేవుని మానసపుత్రుడైన అత్రిమహర్షి వంశమునకు చంద్రవంశ మని పేరు. ఆచంద్రవంశమందు యదువు అను గొప్పచక్రవర్తి యుండెను. ఆచంద్ర వంశమను ప్రఖ్యాతివహించిన యదువంశము శ్రీకృష్ణావతారకాలమందు ఉగ్రసేను డను రాజుయొక్క పరిపాలనలో నుండెను. ఆరాజు తనకూతురైన దేవకీదేవిని వసు దేవునికిచ్చి వివాహము చేసెను. అట్టి చంద్రవంశ మను యదువంశమందు బ్రహ్మ వునియాజ్ఞచొప్పున దేవతలు తమతమ భార్యలతో అవతరించియుండిరి. వీరందఱు చంద్రవంశపు క్షత్రియులు.

నందగోపుని వంశము :—

2. నందుడు అష్టవసువులలో ప్రధానుడైన ద్రోణుడనే వసువు యశోదాదేవి ఆయన భార్య అయిన ధరాదేవి, వీరిద్దరు బ్రహ్మదేవుని యాజ్ఞచొప్పున నందవ్రజమున పుట్టిరి. నందుని వంశమందు గోలోకవాసులైన గోపగోపికలు పుట్టిరి. మరియు సురభీదేవి వంశసంబంధమైనగోవులు వేలకొలది గోకులబృందావనమందు విజృంభించియుండెను. ఆగోవులయందు బ్రహ్మదేవుని యానతిచొప్పున వేలకొలది ఋషులు తమతమ అంశములతో అవతరించియుండిరి. గోకుల బృందావనవాసులందరు గోసంరక్షణ పరాయణులైన వైశ్యకులసంభూతులు ద్విజులు గోలోకములోని శ్రీకృష్ణభగవానుల మూలప్రకృతియైన రాధామహాదేవి తమ చెలికత్తెలతో సహా వృషభానుడను గోపకునికిన్ని కళావతీయను గోపికకున్ను కన్నకుమార్తెయై ఆవిర్భవించెను. ఈమె ఆయోనిసంభవురాలు. ఈమెయే నందవ్రజవాసులలో ప్రధానురాలు. కాత్యాయనీ వ్రత మాచరించిన గోపికలు యీమెయొక్క చెలికత్తెలు. ఈప్రకారముగా నందవ్రజమంతయు గోలోకమునుండి అవతరించిన గోపగోపికలతో నిండియుండెను. వీరందరు గోసంరక్షణపరాయణులై యుండిరి.

3. ఈనందుడు గోకుల బృందావనములకు చిన్నరాజై మధురాపురరాజైన ఉగ్రసేనునికి కంసునికి కప్పము చెల్లించుచుండేవాడు.

4. ఈప్రకారముగా బ్రహ్మదేవునిఆజ్ఞప్రకారం దేవతాఅంశ సంభూతులై క్షత్రియులతో మధురాపట్టణము నిండియుండెను. నందవ్రజము శ్రీకృష్ణభగవానుల ఆజ్ఞప్రకారం గోలోకమునుంచి అవతరించిన గోలోకవాసులతో నిండియుండెను. మధురాపురితరువాత ద్వారకాపురివాసులైనయదువంశక్షత్రియసమూహమునకున్ను, బృందావనవాసులైన గోలోకవాసులకున్ను యెట్టిసంబంధమున్ను లేదు. ద్వారకాపురివాసులు బ్రహ్మాండాంతర్గతమైన దేవలోకమునుండి అవతరించినవారుబృందారణ్యవాసులు బ్రహ్మాండబహిర్గతమందున్న గోలోకవాసులు బృందారణ్యమందు విహరించినకృష్ణుడు గోలోకద్విభుజకృష్ణుడు, బ్రహ్మదేవుడు వర్ణించినశుద్ధపరబ్రహ్మస్వరూపము బృందారణ్యలీలలు యొనర్చు గోలోకకృష్ణపరబ్రహ్మము గోలోకవాసులైన గోపగోపికలతో ఆచరించిన లీలలు మధురాపురిలోను ద్వారకాపట్టణములోను వ్యవహరించినకృష్ణుడు వైకుంఠవాసియైనచతుర్భుజకృష్ణుడు, క్షీరసాగరశాయియైన శ్వేతద్వీపకృష్ణుడు, బదరికాశ్రమమందు నివసించియుండు బదరికాశ్రమకృష్ణుడు.

5. ఈప్రకారముగా 1. గోలోకవాసియైనద్విభుజకృష్ణుని 2. వైకుంఠవాసియైన చతుర్భుజకృష్ణుని 3. శ్వేతద్వీపనివాసియైన శ్వేతద్వీపకృష్ణుని 4. బదరికాశ్ర

మనినానిర్దైన బదరికాశ్రమకృష్ణుని, యీనలుగురి యంశములతో నవతరించిన శ్రీకృష్ణావతారము.

6. వైకుంఠము బ్రహ్మాండ బహిఃప్రదేశమందు బ్రహ్మాండమునకు ఊర్ధ్వముగా ఒకకోటి యోజనముల దూరముననున్నది. చతుర్భుజములుగలలక్ష్మీనారాయణులు అధిష్ఠించియున్నారు. అట్టివైకుంఠమునకు ఊర్ధ్వముగా 50 కోట్లయోజనముల దూరములో గోలోకమున్నది. ద్విభుజములు ధరించిన శ్రీకృష్ణపరబ్రహ్మస్వరూపం.

గోలోక శ్రీకృష్ణ పరబ్రహ్మం ద్విభుజ స్వరూపం

| 50 కోట్ల యోజనములు

వైకుంఠం శ్రీమన్నారాయణమూర్తి చతుర్భుజ స్వరూపము

| కోటి యోజనములు

బ్రహ్మాండము

|

శ్వేతద్వీపకృష్ణుడు

చతుర్భుజుడు

|

నరనారాయణ ఋషులు

బదరికాశ్రమకృష్ణుడు

1. 1—11 సం॥లు బృందారణ్యలీలలు
2. 12—85 సం॥ వఱకు మధురాపుర కృష్ణలీలలు
3. 86—90 సం॥ వఱకు ద్వారకా కృష్ణలీలలు
4. 91—125—7—8 వఱకు యుద్ధానంతరలీలలు

శ్రీకృష్ణావతారము పూర్తి అయినతోడనే ద్వాపరయుగము 8 లక్షల 64 వేల సం॥ పూర్తిఅయినది. కలియుగప్రారంభము అయినది.

అభినవ కాళిదాసు రచించిన, సంస్కృత చంపూ భాగవతమునకు,
సత్యవోలు సోమసుందర కవిగారు
కొత్తమిల్లివారి ఆంధ్రీకరణమునుండి,

—♦ రాధామాధవ వివాహాది కథావర్ణనము ♦—

గీ. వత్సములదాచు నపరాధ భరముదొలఁగ
రాధయను రమణీమణి రహినొనర్చి
బాలికను బడయఁగఁగోరి పరగు సింహ
ళాధిపతికిచ్చె వరముగా నజుడు మెచ్చి.

వ. తరువాత నట్టి సింహళాఖ్యద్వీపాధిపతియగు విజయవర్మ యనునతండు యౌవనంబుగలిగి వెలయుచున్న తన తనయ కనురూప వల్లభుంగానక దూయమాన మానసుండై యుండుటెఱింగి కమలాస నుం డతనికి స్వప్నదశయం దీరీతిగా నుపదేశించెను.

గీ. రాధికను మురవైరికారాధికగను
జేసినాదగు నిర్మాణ కౌశలంబు
సఫలమగునట్టిదానిగా సలిపి విడప
ధన్యుడవుగమ్ము నృపచంద్ర! ధారుణీంద్ర!

వ. అటుతరువాత నట్టి విజయవర్మయును నదియే సర్వసంప దలకు నిదానంబైన దానిగా దలంచుచున్నవాడై దామోదరుం బిలచి మహోత్సవంబు గావించి యారాధ నతని కర్పించెను.

శ్రీరామచంద్రః శ్రిత పారిజాతః - సమస్త కళ్యాణగుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకః - నిరంతరం మంగళ మాతనోతు!

— శ్రీరామకర్ణామృతము



—♦ శ్రీ రాధాకృష్ణ శబ్దార్థ నిర్వచనము ♦—

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడగు సర్వేశ్వరుని తిరునామములలో సారతరమైన "కృష్ణ" యను తిరునామము స్మరించి సకలవిధములగు కోరికలను పొందవచ్చును. సనకసనందనాది మహర్షులును, పెరియాళ్వారు మొదలగు ఆళ్వారులును, ద్రౌపద్యాది స్త్రీలును, అత్యంతప్రేమతో నామస్మరణచేసి యానందము నొందిరి. కృష్ణునికంటె తన్నామస్మరణము త్వరలో ఫలమిచ్చును. వస్త్రాపహరణసమయమున దేహబంధువులచే రక్షణ గానక "కృష్ణ" యను తిరునామమే తనకు దిక్కని స్మరించి అక్షయ వస్త్రముల లభించిన ద్రుపదపుత్రియే యిందులకు దృష్టాంతము. ఇట్టి తిరునామముయొక్క నిర్వచన మందఱకును తెలిసికొనుట అత్యావశ్యకము.

"కృష్ణ" శబ్ద నిర్వచనము

1. కృష్ణః=క + ఋ + ష + న + అ + ః ॥ కకారఋకారషకార నకార అకార విసర్గములు చేరి "కృష్ణ" శబ్దమైనది. కకారమునకు బ్రహ్మయు, ఋకారమునకు అనంతుడును, షకారమునకు శివుడును, నకారమునకు ధర్ముడును, అకారమునకు శ్వేతద్వీపవాసియగు విష్ణువును, విసర్గమునకు నారాయణ ఋషియు అర్థము లగుదురు. సర్వమూర్తిస్వరూపుడును, సర్వాధారుడును, సర్వకారణుడు నగు ఈ స్వామి దివ్యతేజస్స్వరూపు డగుటచే కృష్ణు డనబడును.

2. కృష్ + న + అః=కృష్ణః ॥ జన్మాంతరకృతములగు కర్మములను బోగొట్టి తనకైంకర్యము నొసగువాడగుటచే కృష్ణు డనబడును.

3. కృష్ + న + అః=కృష్ణః ॥ కృష్ అనుధాతువునకు నిశ్చేష్టతయు, నకారమునకు భక్తియు, అకారమునకు ప్రాప్తియు, నర్థములగుటచే స్వరక్షణమునందు స్వాస్వయము లేనట్టివానికి, తన పదపద్మ

ప్రార్థనాతరంగములు - సంస్కృతము

—♦ భగవన్నామస్మరణము ♦—

1 కల్యాణీరాగము - ఆదితాళము

ప. బ్రూహి ముకుందేతి
హే రసనే! పాహి ముకుందేతి

1. అక్రూరప్రియ చక్రధరేతి
హంస నిరంజన కంసహరేతి

2. రాధారమణ హరే రామేతి
రాజీవాక్ష ఘనశ్యామేతి

3. కేశవ మాధవ గోవిందేతి
కృష్ణానంత సదానందేతి

4. అచ్యుత కృష్ణ హరే రామేతి
హరినారాయణతీర్థప రేతి

భక్తి నిచ్చువాడు కనుక కృష్ణుఁ డనబడును.

4. కృష్ + న + అః=కృష్ణః॥ కృష్ ధాతువునకు నిర్వాణంబును, నకారమునకు మోక్షమును, అకారమునకు దాతయు నర్థంబులగుటచే నిర్వాణసుఖరూపమగు మోక్షం బొసంగెడివా డగుటచే కృష్ణు డనబడును. [మఱికొన్ని అర్థములు వేఱొకచో కానఁగును]

"రాధా" శబ్ద నిర్వచనము

రాధా=ర + ఆ + ధ + ఆ॥

రకారముచే రమాభిధేయ యగు లక్ష్మియు ఆకారముచేత నాదిగోపికయగు నీలయు, ధకారముచేత ధరా శబ్దార్థంబగు భూదేవియు, ఆకారముచేత నాపగ యగు విరజయు గ్రహింపబడును.

రాధాకృష్ణ నామస్మరణముచే కృష్ణుడే లభించు ననగా మోక్షము మాట చెప్పనేల? కాన రాధాకృష్ణ స్మరణము చేసి భక్తులు తరింతురుగాక!

బొమ్మకంటి వీరరాఘవాచార్యాః, ఉయ్యూరు ప్రభువరాస్థాన విద్వాంసః

ప్రార్థనాతరఙ్గములు - తెనుగు

1 కీర్తన

ప. పాహి! ముకుంద! యనే! ఓ జిహ్వా!
పలుకు! గోవిందా! యనే! ఓ జిహ్వా! ॥పాహి॥

1. అక్రూరప్రియ! చక్రధర! యనే
హంస రంజనా! కంసహనన! యనే ॥పాహి॥

2. రాధాపతి! కృష్ణ! రామానుజ! యనే
రాజీవనయన! రమ్యశ్యామ! యనే ॥పాహి॥

3. కేశవ! మాధవ! కిల్బిషహర! యనే
శ్రీశ! లోకేశ! సిద్ధానంద! యనే ॥పాహి॥

4. అచ్యుత! గిరిధర! హరి! రామా! యనే
హరి! నారాయణతీర్థవరదా! యనే ॥పాహి॥

— పరమశివ ప్రార్థన —

2 సౌరాష్ట్రరాగము - ఆదితాళము

ప. శివ! శివ! భవ! భవ! శరణం - మమభవతు సదా తవ స్మరణం
1. ఇంద్రకీలగిరివేశ! జగ దీశ! కనకదుర్గేశ!
2. గంగాధర! చంద్రచూడ! - జగ న్మంగళ! సర్వలోకనీడ!
3. కైలాసాచలవాస! — శివ కర! పురహర దరహాస!
4. భస్మోద్ధూళితదేహ! - శంభో! పరమపురుష! వృషవాహ!
5. పంచానన! ఫణిహేష! - శివ పరమపురుష! మునివేష!
6. ఆనందనటనవినోద! - సచ్చి దానంద! విదళితఖేద!
7. మాన్యవిజయవాటీధామ! శంభో!-మల్లికేశ! శుభనామ!
8. నవవ్యాకరణస్వభావ! - శివ నారాయణతీర్థదేవ!

— బెజవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీదుర్గాంబ స్తవము —

3 అరభీరాగము - ధవళతాళము

ప. జయ జయ వైష్ణవి! దుర్గే! అంబ! జయ జయ కల్పితసర్గే! అంబ!
జయ జయ తోషితభర్గే! అంబ! జయ జయ శ్రీ కనకదుర్గే అంబ!
1. శ్రీకర సద్గుణజాలే! అంబ! సింధూర రంజితఫాలే! అంబ!
పాకశాసనమణినీలే! అంబ! ప్రాలేయభూధరబాలే! అంబ!
2. పాలితకిసలయచాపే! అంబ! పార్వతి లోకైకదీపే! అంబ!
కాళిక! కోమలరూపే! అంబ! ఖండిత త్రిభువనతాపే! అంబ!
3. భక్తజనామరభూజే! అంబ! భాసితలోకసమాజే! అంబ!
రక్తమృదులపాదాంభోజే! అంబ! రంగదుత్తుంగ వక్షోజే! అంబ!
4. శంకరి! సత్కృపాపూరే! అంబ! సంభృత సన్మణిహారే! అంబ!
సాంకవలిప్తశరీరే! అంబ! సంగతాంగకేయూరే! అంబ!
5. వీణావినోదిని! గిరిజే! అంబ! విద్రుమమణిసన్నిభగిరిజే! అంబ!
మానితలోకసమాజే! అంబ! మదనగోపాలకసమాజే! అంబ!

---

2 వ కీర్తన

ప. శివ! శివ! భవ! నీవ శరణము - మాకు - సతత మిమ్ము నీస్మరణము

1. ఇంద్రకీలగిరి నొనరి - జగ - మేలి కనకదుర్గతోఁ దనరి

2. శశిని గంగను తలఁజేర్తువు - సర్వ - జగతికి శుభ మొనగూర్తువు

3. కైలాసగిరి వసింతువు - మేలౌ - లీలనవ్వి, త్రిపురములఁ గ్రుంతువు

4. శంభో! భూతి వెలయు మేన - పరమ - శివ! వెలయుదునంది పైన

5. ఫణిరాజు సింహముఁ దనర - తగెదు - భవ్యముని తేజం బొనర

6. తాండవానంద మొసంగ - భక్తుల - దనరింతువు వెత లడంగ

7. మావిజయవాటికయందు - శంభో - మల్లేశ్వరుం డన నుందు

8. తొమ్మిదివ్యాకరణములొంద - నీసేవ - దొడరి నారాయణతీర్థులంద

3 వ మాలానుకరణముగల అంత్య నియమముల కీర్తన

ప. జయ! విష్ణుసోదరి! దుర్గా! తల్లీ!
జయ! శివు నలరించు దుర్గా! తల్లీ!
జయ! జగము కల్పించు దుర్గా! తల్లీ!
జయ! జయ! శ్రీకనకదుర్గా! తల్లీ!

1. సిరి సుగుణము లుగ్గుపాలే! తల్లీ!
సరి! నీలమణి నిగ్గులజాలే! తల్లీ!
సింధూరపుబొట్టు నుదుట మేలే! తల్లీ!
గిరిరాజు కూర్మి నీపాలే! తల్లీ!

2. చిగురు చాప మలరు నీదాపే! తల్లీ!
తగును కాళి! నీమృదునౌ రూపే! తల్లీ!
జగతి! పార్వతి! నీ పెంపు ప్రాపే! తల్లీ!
తరుగు వెత దయగల నీ చూపే! తల్లీ!

3. భక్తుల కల్పకమా నీపూజే! తల్లీ!
రక్తి నునుపదము తమ్ముల రాజే! తల్లీ!
ప్రబలు లోక మెల్ల నీ తేజే! తల్లీ!
రమ్యమా నీ నిండు మోజే! తల్లీ!

4. శంకరుదేవీ దయ నీతీరే తల్లీ!
సంకుమదము మైపూత చేరే! తల్లీ!
చాల నెనయుమణిహారముల సౌరే! తల్లీ!
స్వర్ణభూష లొనరుకురులఁ బారే! తల్లీ!

5. వీణపాట నలరు నీకై! జే! తల్లీ!
రాణించు ప్రజ నేలు నీకై! జే! తల్లీ!
వెలయు పగడములగిరిజకై! జే! తల్లీ!
రహిఁ కృష్ణుని చెల్లెల నీకై! జే! తల్లీ!

క. నిగమములను గొని జలనిధి
నగపడకయె మెలగు దనుజు నణచుటకొఱకై
సొగ సగు మగవాలుగ నై
పగతు డణగ నిగమములను బ్రహ్మకు నిడవే!





క. సురలకు సుధ నిడఁ గుఱురుగ
గిరి నడుమున నునిచి జలధి క్రింద నిలచియున్
సురలకు నమృతము నొసఁగిన
ధరణిధరణకిణగణాఢ్యుఁ దలతుఁ గమఠమున్

క. కర మరుదుగ కిరి వపుఘను
తిరముగ ధరియించి నీవు దివ్యరదమునం
దిరవుగ ధరను ధరింపగ
హారిణధర నిమగ్నమైన యాంకమయొ హరీ!





క. వరగుతు డని తన మనమున
నిరవుగ మది నించుకైన నిడక కతిసతన్
బిరబిర నిడుములఁ గుడువ న
సురఁ ద్రుంచియు శిశువు గాచు శుభనరసింహా.



క. బలి నిడు మని మూ డడుగుల
నిల నడిగియు వటువు తనువు హెచ్చుగఁ బెం
పొంద, లలితముగ జగముల వడిఁ
గొలిచిన నిను మఱిఁ దలంతు కువలయదేవున్.



క. ఇరువదియొకపరి నృపులను
పొరిఁబొరి వధియించి రుధిరపూరము చేతన్
అరుదుగఁ బితృతర్పణమున్
జరిపించిన పరశుధరుని శరణము గనెదన్.



క. శతముఖ ముఖ సురతతి స.
న్నుతి వేడన్ దశరథునకు మాన్యసుతుడవై
క్షితి తనయకొఱకు రావణు
నతిసునిశిత శరగణముల హరియించితివో.



క. హల ముసలములను గరముల
నలవరచియు రాజరాజు ననుఁగు తనయ
హలహతి నతిభయయుతగను
నల కరిపురిఁ జేసినట్టి హరి! బలరామా!

క. జన్నములఁ బశువధంబును
గ్రన్ననఁ జూపించు శ్రుతిని కరుణారసని
త్రోయ్యన్నతమతి నిందించితి
సన్నుత బుద్ధావతార! సన్నుతిచరితా!





క. తురగము నెక్కియుఁ జాపుల
నురువడిదునుమాడఁ జేత నురుకరవాలం
బరఁగుగ నలవరుచు రమా
వర! వరకల్కి స్వరూప! వరశుభగిరిపా!

కంద ద్వయ రుక్మవతీ విలసిత గర్భ

క్రౌంచవృత్తము

రుక్మవతి — కమలవిలసితము.

కం. శ్రీరమణీలా చిత్త సు - చీరా! - స్థిర శుభ ఫలద! రుచిర శుభ నామా!
సూరిసమాజాత్మైక్యద! - శూరా! - సుర వర విజయద! శుభగిరి ధామా!

కం. సారస మత్స్రగ వృత! - శౌరీ! - సరసిజ భవ భవ సతత సుకామా!
కారణమూలాకార వి - కారా! - కర సరసిజ ధృత ఘన దర భామా!

బొమ్మకంటి వీరరాఘవాచార్యః.
ఉయ్యూరు ప్రభువరాస్థాన విద్వాంసః.



శ్లో॥ "మేఘైర్మేదుర మంబరం వనభువ శ్శ్యామా స్తమాలద్రుమైః
నక్తంభీరు రయమ్ త్వమేవ తదిమం రాధే! గృహం ప్రాపయ"
ఇత్థం నన్ద నిదేశత శ్చలితయోః ప్రత్యధ్వకుంజ ద్రుమమ్
రాధామాధవయో ర్జయంతి యమునాకూలే రహః కేళయః॥

తన్వీవృత్తము.

"శ్రీఁగొను రాధా! ఘనములు నభమున్ జేరె, తమాలములను వనభూముల్
మూఁగె నిరుల్, భీరువు నిశినితఁడో, ముందిలు నేర్పు మితని నీక నీవే"
వేఁ గని నందుండిటులనిపనుపన్ వేడ్కఁగ నా యమున దరిని దారిన్
రాఁ, గరమొప్పెన్ దరువులఁ బొదలన్ రాధకుఁ గృష్ణునకతిశుభలీలల్

శ్రీ

శుభవ్రతస్య తపః ఫలం లక్ష్మ్యంచితోరసం
ప్రహ్లాదచిత్తవసతి మస్మత్కులధనం విభుం (స్మరామి)॥


— { రాజ్యలక్ష్మీ పరిణయమ్
{ శ్రీరాజా వేంకటరంగయ్యాప్పారావు బహద్దరువారు



భుజంగప్రయాతమ్॥ సదా సజ్జనానాం ముదం సందధానం
నిదానం శుభానాం నిధానం గుణానాం
శుభాద్రౌ వసంతం సతాం హృద్వసంతం,
భజే సంతతానందముక్తాంతరంగః॥

సీ. జయ రామచంద్రరాట్ శంసిత శుభధామ! జయ శోభనాద్రిరాట్ చరిత విభవ!
జయ నారయాప్పరాట్ సత్కృత సోపాన! జయ రంగయాప్పరాట్ సౌఖ్యభోగ!
జయ నరసింహరాట్ శస్త హృదయవాస! జయ వేంకటాద్రిరాట్ శంసితాఖ్య!
జయ రాజవీధ్వరీక్ష్మాసాల వందిత! జయ పాపయమ్మరాట్ సారసాధ్వ!
జయ శుభాద్రీంద్ర సంస్థిత సౌధవర్య! జయ నిరంతర సురవంద్య శస్తపాద!
జయ మహాభక్త హృత్పద్మ సౌఖ్య నిలయ! జయ రమాశ్రిత! నరసింహ! సరసరూప!

బొమ్మకంటి వీరరాఘవాచార్యాః,
ఉయ్యూరు ప్రభువరాస్థాన విద్వాంసః.



శ్రీ "కృష్ణ" శబ్దనిర్వచనము.

1. క + ఋ + ష + ణ + అ + ః॥ కకారమునకు లక్ష్మీనాథుడును ఋకారమునకు రాముడును, షకారమునకు షాడ్గుణ్యపరిపూర్ణుడగు శ్వేతద్వీపాధిపతియును, ణకారమునకు నారసింహుండును, అకారమునకు యజ్ఞమూర్తియగు విష్ణువును, విసర్గమునకు నరనారాయణులును వాచ్యులగుదురు. ఈ యార్గురును ఏశబ్దమునందు లీనులై యుండిరో, అట్టి "కృష్ణః" అను శబ్దము పరిపూర్ణతముడైన గోలోకప్రభువును దెల్పుచున్నది

2. కృష్ణః=(నీలమేఘమువలె) నల్లనివాడు॥ తనరూపమును దర్శించునట్టి భక్తుల సకలతాపములను పోగొట్టువాడు.

3. కృష్ణః=భక్తుల పాపములను పోగొట్టువాడు.

4. కృష్ణః=భక్తులను సంసారజలధినుండి పైకి ఆకర్షించువాడు.

5. కృష్ణః=తనరూపసందర్శనముచే భక్తులను వైషయికసుఖములనుండి మరల్చి తనవైపునకు లాగుకొనువాడు.

శ్రీ ర స్తు

శ్రీ కృ ష్ణ లీ లా త ర ఙ్గి ణి



స ర స్వ తీ ప్రా ర్థ న

శ్లో॥ దోర్భిర్యుక్తా చతుర్భి స్స్ఫటికమణిమయీా, మక్షమాలాందధానా
హ స్తేనై కేన పద్మం సితమపిచ శుకం పు స్తకం చాప రేణ
భాసాకుందేందు శంఖ స్ఫటికమణి నిభా భాసమానా సమానా
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా॥

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - సంస్కృతము

ప్రథమ తరఙ్గము



గణేశ ప్రార్థన

శ్లో॥ హిమగిరితనయాపత్యం హేమాచలచాపసముదితం తేజః,
కిమపి మహాత్తమ మారాధ్యం స్మర్తవ్యం విఘ్నతిమిర హారణాయ॥ 1

శ్లో॥ గిరిరాజసుతాసూనుః కరిరాజవరాననః,
పరిపంథిగణధ్వంసీ సురసేవ్యో విరాజతే॥ 2

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - తెనుగు

మొదటి తరఙ్గము



గణేశుని వినుతి

చ. హిమనగ నందనాసుతుని, హేమధరాధర చాపధారికిన్
కొమరుని, దివ్యదీప్తియుతు, కోమలు, నాద్యుని, నెంతయో మహ
త్త్వము నమరేంద్ర సేవ్యు, నరి దారుణవారణునిన్, గజాస్యునిన్
తిమిరములట్లు విఘ్నముల దీర్చెడు సూర్యసమాను, గొల్చెదన్.

1 సౌరాష్ట్ర రాగము-ఆటతాళము (మోహన-చాపు)

ప. జయజయ స్వామిన్ జయజయ
అ. జయజయ జితవైరి వర్గప్రచండ
1. మూషకవాహన మునిజనవంద్య
దోషరహిత దళితాసురబృంద
శేషభూషణ శైవవారిధిచంద్ర
పోషితపరిజన పుణ్యైకకంద
2. అద్రిసుతాసుత అనవద్యసహిత
భద్రభక్తభవ భయహర ముదిత
రుద్రోదిత బుజు మస్తకచరిత
సద్రూపసరసిజ సముదితవినుత
3. లంబోదర ధీర లావణ్యసార
కంబుసుధానిధి కర్పూరగౌర
సాంబ సదాశివ సత్కృతిచతుర
సామవేదగీత సకలాధార
4. శక్రాదిసురగణ సన్నుతచరణ
శాతకుంభమణి దివ్యాభరణ
ధిక్కృతఘనవిఘ్న తిమిరావరణ
ధీరనారాయణ తీర్థసుకరుణ

గరుడ ప్రార్థన

శ్లో॥ అమృతకలశహస్తం శ్రీపతేర్ధ్యానకేతుం
సురరిపుతిమిరారిం సోమసూర్యాదిగీతమ్,
అమితబల మశేషప్రాణినాం ప్రాణభూతం
నిగమమయశుభాంగం భావయామ్యాప్తకామమ్. 3

శ్లో॥ వైనతేయం విరాజంతం విష్ణువాహన ముత్తమమ్,
వైకుంఠాశ్రయ మామ్నాయకాయం గాయామి కామదమ్.

1 వ కీర్తన—శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన

ప. జయ! జయ! స్వామీ! జయ! జయ!

అ. ప. వంపౌ తొండము వైరుల నొంచగ
పెంపౌ కరి మోము, గం భీరత నించగ

1-చ. వరమును లెంచగ వాహన మెలుకగ
దురితము పాయగ దుష్టులు వారగ
ఉరగ భూషలు తగ ఉదధి శైవులు తాను శశిగ
పరిజనుల పుణ్యమను తరువునకు మొదలౌదువుగ

2. గిరిసుత తల్లిగ చరితము గొప్పగ
తరుగ భవ భయము దాసుల మెప్పుగ
శిర మలరారగ శివనందనుడవుగ
వరలెదు వాక్సతి మఱి నిన్ను బొగడగ

3. పొడవౌ నుదరము పొంకము మించగ
ఉడురాజు కర్పూరము ఒనరు సంకు తెల్పుగ
కడు నేర్పుగ శివుని ఘన సేవకు తగ
నడర సామ గానము అఖిలాధారుడవుగ

4. సురలింద్రుడు నీ చరణము లెన్నగ
వరమణి భూషణ వైభవ మెసగగ
తెరలి విఘ్నము లను తిమిరములు తొలగ
వర నారాయణతీర్థు కరుణించి బ్రోవగ

గరుత్మంతుని నుతి

ఆ. వె. అమృతకలశహస్తు హరి యాన కేతుని
నసుర తిమిర శత్రు నమిత బలుని
నాప్త కాము నెంతు, నఖిల జీవాధారు
సోమ సూర్య వినుతు శ్రుతి శరీరు. 3

కం. సేవించెద గానమునన్ పావను వైకుంఠనిలయు, భాస్వరు వరదున్
శ్రీవిష్ణువాహనోత్తమునావినతాసూనుగరుడునామ్నాయతనున్.

2 ముఖారిరాగము - అటతాళము

ప. శ్రీనారాయణవాహన - శ్రిత మునిజనమండలపావన

అ. వినతావరతనయ వేదాంగశుభకాయ
వివిధవిశ్వాలయ వీరమాంసాలయ

1. సకలజగత్ప్రాణదాయక - సుర సన్నుతసర్వవినాయక
వికటాసురరిపువిదారక - విశ్వ విపులకల్యాణవిధాయక
అకళంకసితకంఠ ఆశ్రితవైకుంఠ
వికచకమలతుండ విగతమోహకాండ
శకలితపాషండ శత్రుహరప్రచండ
అధికబలోద్దండ అద్భుతదోర్దండ

2. అశుభతిమిరచండభాస్కర - సామ విశదఘోషపక్షభాసుర
మశకీకృతసకలాసుర - మంజు మణిరశనాశేషశుభకర
అసురభయంకర అమృతకలశహర
కుసుమనిచయభార క్రూరభుజగహార
అసదృశాచలాకార ఆశ్రితశుభకర
లసదరుణాధర లీలామయశరీర

3. నిరవధికామలపరాక్రమ - నిత్య నిర్మల ఖలదురితవిక్రమ
మురరిపుచరణాబ్జసంభ్రమ - ముని నారాయణతీర్థమతిరమ
అరవిందలోచన అఘబంధమోచన
సురరిపుశాసన సోమరవినయన
పరిజనపాలన పామరవిదళన
గురుకృతసేవన గోకులభవన

భక్తవరనుతి

శ్లో॥ ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుక శౌనక భీష్మ దాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వసిష్ఠ విభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి. 5

2వ కీర్తన - గరుడ ప్రార్థన

ప. శ్రీనాథుని వాహనమ! గరుడ! చేసెదు, మునిపాలనము

అ. ప. వినతనందనుడవు వేద మయుండవు
ఘను పలు నెలవుల గొని నను బ్రోతువు

1. జగతి ప్రాణముల నించి – నీవు – ఖగపతి! సురనుతి గాంచి
పొగరుగల ఖలుల ద్రుంచి–ఎల్ల– భువనములకు మేలెంచి
తెగటార్చి శత్రువుల తెలుపౌ మెడ శోభించి
దిగిచి మోహము, తమ్మి తీరౌ ముక్కున మించి
బిగి రెక్కల జిగితో పెంపౌ బల్మి వహించి
తెగడి విమతుల మూకల ధిషణ హరి నాశ్రయించి

2. సెరసులను నిరులకు రవి వన – సామవేద–స్వరఘోషమున రెక్కల జవమున
చిరుతదోమలన దురుసుల్ చన – మణుల – చెన్నె నడుము పట్టి సొంపున
వెరపించి యసురుల వే నమృతము గొని బల్మిన
విరి సరము లన మేటి ఉరగముల పూని లీలన
సరిలేని గిరియో యన సిరు లొసగి నీవారి గన
చిరునవ్వు కెంబెదవిన వర లెదవు మేలౌ రూపున

3. గెర లేదు నీ మేల్ శూరతకు – నెప్పుడు సరియో! ఖలులు నీ ధీరతకు
హరి పద్మాక్షము గొల్చు స్థిరతను తగుదువు– వర నారాయణ తీర్థ పరతకు
విరితమ్మి కనులతో దురితము బాపుటకు
సురరిపుల నణచు చూపు సూర్యచంద్రుల పోలుటకు
పరుషత లుడుగ జేసి భక్తులను గాచుటకు
గురువుల సేవనమున గోకులమున వెలయుటకు

భక్తుల స్తుతి

గీ. పూజితుల దాల్భ్య నారద పుండరీక
శౌనక వ్యాస శుక పరాశర వసిష్ఠ
భీష్మ పార్థాంబరీష విభీషణులను
దలతు ప్రహ్లాద రుక్మాంగదుల హనుమను.

శ్లో॥ నీలాచలవరనిలయం నిఖిలజగన్నాథ మేక మాకలయే,
నీరధివటతరునికటం నిజసేవకబృందహితవిధాతారమ్. 6

3. సౌరాష్ట్రరాగము - త్రిపుటతాళము. (జగన్నాథ స్తవము)

ప. సుభద్రాబలభద్ర	సుదర్శనసహిత
అ. ఇభరాజతారక	ఈశ మామవ దేవ
1. లవణజలధితీర	లలితనీలాచల
నవమణిపరిశోభి	నవ్యదివ్యభవన
2. వటవిటపినికట	వరసింహాసన
నిటలాక్షవిధికృత	నిత్యమంగళాచరణ
3. మార్కండేయజలధి	మధ్యగణేశహిత
దుర్గతిహర అష్ట	దుర్గాపరివేష్టిత
4. పతితజనపావన	పరమదివ్యమంగళ
అతికరుణాకర	అద్భుతమహాప్రసాద
5. జగన్మోహనమంటప	జయశబ్దబహుళ
జగదేకనాయక	జితసురారిమండల
6. వినతాతనయసేవ్య	వినతమంగళకర
విదళితభవబంధ	వేదవనసంచార
7. నారదాదిమునిగేయ	నామధేయ సుఖద
నారాయణానంద	తీర్థభావితానంద

శ్లో॥ సర్వజ్ఞానక్రియాశక్తిం సర్వయోగీశ్వరప్రభుమ్
సర్వవేద మయం విష్ణుం ప్రభవిష్ణు ముపాస్మహే॥ 7

ఆ. నీరధికిని చెంత నీలాచలముపైన
గొప్ప మఱ్ఱి దాపు కోవెల గల
ఘనుని సర్వమయు జగన్నాథు మానాథు
భక్త విహిత కరుని బ్రస్తుతింతు

3 వ కీర్తన - జగన్నాథ ప్రార్థన

ప. వరలు భద్ర హలియు వర చక్రము లెనయు
అ. ప. కరిని గాచినావు వరద! నన్ను బ్రోవు
చ. 1. ఉప్పు కడలి దరిని ఒప్పు నీల గిరిని
గొప్ప మఱ్ఱులోనరు, నీ కోవెలల నగరిని
2. వెలగు వట వనమున సింగపు పీఠమున
అల శివ పద్మజుల యాశీర్వచనమున
3. మార్కండేయ జలధి మధ్య గణేశు గాచి
కోర్కె దీర్చు వష్ట కులదుర్గల బ్రోచి
4. దీనులను మేల్ గాంతు దివ్యశుభము నిడుతు
జానో కృపనెంతు చాల ప్రసాదింతు
5. జగతి కీవె పతివి తగ క్రూరుల నొంతు
జగన్మోహన మంటపమున నొగి జయనుతిగాంతు
6. వినత సుతుడు గొలువ వేద వని చరింతు
జనన బంధముడిపి వినతుల శుభమెంతు
7. నారదాదిమునులు నామ మెన్ని యలర
నారాయణ తీర్థు నందింపుము సార్థు

గీ. సర్వ విజ్ఞాన చేతన శక్తి యగుచు
సర్వయోగీంద్రులకుఁ బ్రభు స్థానమగుచు
సర్వ వేదమయాంతర సారమైన
శ్రీశు వైష్ణవ ప్రభ నుపాసింతు మెపుడు.

4. నాటరాగము - జంపెతాళము

ప. జయజయ రమానాథ జయజయ ధరానాథ

అ. జయజయ వరాహపురి శ్రీవేంకటేశ - జయజయ

1. నిగమగోచర నిత్య నిర్మలానందఘన
విగళితమహామోహ విమలవిజ్ఞాన
ఖగయానసంచార ఖండితాసురనికర
సకలగుణసంపన్న సత్యపరిపూర్ణ

2. మధుసూదనానంత మాయయా కృతభువన
విధుదివాకరనయన వేదాంతభవన
విధిముఖసురేంద్రనుత విపులకల్యాణయుత
విమలయోగిధ్యేయ వివిధమునిగేయ

3. మురనరకసంహార మూఢమతిజనదూర
పరిజనశివంకర పరావరశరీర
నిరవధికకారుణ్య నిఖిలలోకశరణ్య
సరసనారాయణతీర్థ సద్గురువరేణ్య

శ్లో॥ కృష్ణ కృష్ణ కృపాసింధో భక్తసింధుసుధాకర
మాముద్ధర జగన్నాథ మాయామోహమహార్ణవాత్. 8

5. సౌరాష్ట్రరాగము - త్రిపుటతాళము

1. మత్స్యకూర్మవరాహనరమృగ - వామనామరభార్గవ
కుత్సితారివిరామదశరథ - రామబలరామాభవ - కృష్ణకృష్ణ

2. కృష్ణ కృష్ణ కృపాసముద్ర వి - తృష్ణ బుద్ధ గుణాకర
కృష్ణ కల్కిశరీర ఖలజన-కృంత నామర సుఖకర-కృష్ణకృష్ణ

3. నిత్యశుద్ధసుఖానుభూతి - నిరంజ నాఖిలరంజన
ప్రత్యగేకరసైకవిగ్రహ - పరమపావన పావన - కృష్ణకృష్ణ

4. గోపగోపీగోధనావన - గూఢపరతత్త్వామృత
తాపహర నారాయణతీర్థసం-తారకవిజయగోపాలక-కృష్ణకృష్ణ

4 వ కీర్తన - శ్రీవరాహవేంకటేశప్రార్థన

ప. జే! జయ! లక్ష్మీశ! — జే! జయ! ధాత్రీశ!
అ. ప. జే! వరాహ క్షేత్ర — శ్రీ వేంకటేశ
చ. 1. నిగమములు నిను బొగడి — నిర్మలానందు డను
తెగడి భ్రాంతుల నెల్ల — తెలియదగు నిన్నె యను
ఖగచారివై ఖలుల — ఖండించు మేటి వను
సుగుణ సంపద నిజము — చూడ నిను నిండు నను
2. మాయాజగములం దీర్చు — మధురిపు డనంతు డను
నీ యశము లినుడు శశి — నెలవు వేదాంతమను
ఆ యింద్ర విధు లెన్న — అధిక కల్యాణు డను
గాయకులు ముని యోగి — ఘను లెంచు దైవ మను
3. ముర నరకులను గెల్చి — మూఢులను దోలితను
పరిజనుల మేల్ గూర్చు — పరమావతార మను
శరణు భామల కెల్ల — కరుణ కవధివె యను
వరనారాయణతీర్థ — గురుదేవు డీవె యను
కం. కరుణాసాగర! లోకే
శ్వర! వరభక్తాంబురాశి చంద్రా మమ్మున్
గురుమోహజలధి మాయల
కెరలనియక, యుద్ధరింపు కృష్ణా! కృష్ణా! ౮

5 వ కీర్తన - అవతారప్రార్థన

1. మీను కూర్మము ఘోణి నరహరి - మేటి పొట్టియు విప్రుడై
జానకీపతి రుక్మిణీపతి - శాక్యమానియు కల్కియై - కృష్ణ! కృష్ణ!
2. పూని దుష్టుల ద్రుంచి దివ్యుల - బ్రోచి సౌఖ్య మొసంగగా
జ్ఞానమిత్తువు దయకు వార్ధివి-సద్గుణాప్తి యొసంగగా-కృష్ణ! కృష్ణ!
3. మార్చెదవు శాశ్వతముశుభమా - మాన్యభామల మోదమున్
చేర్చెదవుపలుశోభలోకకా-చెల్వులోఅనువాదమున్-కృష్ణ! కృష్ణ!
4. కూర్చె దే ధర గూఢ తత్వమొ! - గోప గోపీ గోతతిన్
తీర్చరా! శివనారాయణ - తీర్థతాపములాఘతిన్-కృష్ణ! కృష్ణ!

—♦ అధికారి నిరూపణము ♦—

శ్లో॥ వాసుదేవే భగవతి భక్తిప్రవణయా ధియా,
వ్యజ్యతే భక్తసారాఢ్యా కృష్ణలీలాతరంగిణీ. 9

—♦ ప్రబంధప్రతిపాద్యకథాసంగ్రహము ♦—


ఆదౌ కృష్ణావతార స్తదను నరహరే ర్బాలలీలావిలాసో
వత్సానాం పాలనంతచ్చరిత మథగవాం పాలనం ప్రౌఢభావః.
గోపీవస్త్రాపహార స్తదను గిరివరోద్ధారణం రాసలీలా
కంసాదీనాం నిరాస స్తదను జలనిధౌ ద్వారకాయాం ప్రవేశః. 10
రౌహిణేయస్య కృష్ణస్య వివాహ స్తదనంతరమ్,
రుక్మిణ్యాద్యష్టమహిషీ సహితో గీయతేఽమరైః. 11
ఇత్యేవం సంగ్రహో నోక్తా కృష్ణలీలాతరఙ్గిణీ,
ఆద్యః కృష్ణావతారోఽయం సంగ్రహేణాభినీయతే. 12
ఉగ్రసేన స్తతః కంసో దేవకీవసుదేవయోః,
తయోః కారాగృహే వాసః కంసేన విహితః కిల 13
బ్రహ్మ సురేంద్రో ధరణీ సనకాద్యా స్తతో హరిః,
భగవత్ప్రార్థనా తేషాం తత్తత్ స్థానని వేశనమ్. 14
నారదస్యోపదేశేన షట్సుతానాం విదారణమ్,
దేవక్యా స్సప్తమో గర్భః సంకర్షణ ఇతీరితః. 15
గోకులే కృష్ణగమనం దుర్గాయా మధురాగమః,
కథాయా స్సంగ్రహ స్త్వేవం చరిత్రేఽస్మి న్నిగద్యతే. 16

గీ. కృష్ణలీలాతరంగిణి విష్ణుభక్తి
సారశోభిత, భగవతి సత్యరూపు
వాసుదేవుని గొల్చి యుపాసన గొను
బుధులమతులకే హ్లాద్యమై బోధపడను. 9

—♦ జోహారులు ♦—

ఆదిని శ్రీకృష్ణావతారమును పరి బాలలీల సొంపున్
ఆదట గోవత్సంబుల పాలన నచ్యుతు ప్రౌఢత పెంపున్.
గోపీవస్త్రాపహరణ లీలయు గోవర్ధన ధారణమున్.
అపయినన్ రాసలీల కంసాద్యసురవరుల మారణమున్ 10
జలధి ద్వారకం గట్టి యేలుటయు బలరాము వివాహమ్మున్
లలి రుక్మిణ్యాద్యష్ట భార్యలతో వెలయు నమర గేయమ్మున్.11
తనరు నిదియు శ్రీకృష్ణలీలాతరంగిణి యనగ నొప్పున్
మును శ్రీకృష్ణావతార మభినయమున గను సుజనుల మెప్పున్.12
ఉగ్రసేనుకథ, కంసుడు భయమున మూర్ఛితుడై ఋజు పథమున్
నిగ్రహించి దేవకిని వసుదేవు నిర్బంధించిన విధమున్. 13
దేవరాజు సనకాది మునులు భూదేవి సురలజుడు చనుటన్
శ్రీవిష్ణుని ప్రార్థించుట ధన్యత చెందుట సుస్థితి మనుటన్. 14
నారదు నుపదేశమ్మును దేవకినందనులన్ గాంచుటయున్
క్రూరుడు కంసుడువారినార్వురన్ గొనిచని హింసించుటయున్. 15
కృష్ణజననమును గోకుల గమనముకెరలు గాఢనిశ యందున్
వైష్ణవీదుర్గమధురాగమమున్ వర్ణింపంబడు నిందున్. 16

కథా ప్రారంభము



అథ తత్రాదా వుగ్రసేనాగమనమ్—

6 దరువు - సౌరాష్ట్రరాగము - ఆదితాళము

అగ్రేసరో మహాత్మనాం   అగ్రగణ్యో౽పిధీమతాం
ఉగ్రశాసనకాగ్రణీ   రుగ్రసేనో విరాజతే

అథ కంసాగమనమ్—

7 దరువు - సౌరాష్ట్రరాగము - ఆదితాళము

శఠో హఠా దధర్మకృ   న్మహామూఢో మహాబలీ
కఠోరహృదయో నిత్యం   కంసాసుర స్సమాయాతి

అథ దేవక్యాగమనమ్—

8 దరువు - నాదనామక్రియారాగము - ఆదితాళము

ఆయాతి దేవకీ దివ్యసుందరీ - విష్ణు
మా యేవ సాక్షా దియ మమరనారీ
నరాధిపవర గేహినీ శ్రీ
నారాయణీయ దివ్యమూర్తి జననీ
ఇందువదనారవిందలోచనా శుభ
కుందరదనా కుటిలకుంతలఘనా

కథాప్రారంభము



వ. అంతట మొదట నుగ్రసేనుని ప్రవేశము—

6 వ కీర్తన - ఉగ్రసేనునిగూర్చి.

గొప్ప యాతడు మహాత్ములన్ కోవిదులన్ ,కోవిదుడున్
తప్పనిశాసనముగల ప్రభువై యొప్పె నుగ్రసేనుడుమున్నన్

వ. అంత కంసుని ప్రవేశము—

7 వ కీర్తన - కంసునిగూర్చి.

విరసుడు మూఢు డధార్మికుడున్ గరువపోతు బలవంతుడై
కరకుమతి నెప్పుడు మెలగున్ కంసుడు రాక్షసు వంశన్

వ. అంత దేవకీదేవి ప్రవేశము—

8 వ కీర్తన - దేవకీదేవినిగూర్చి.

దేవకి విచ్చేయు దివ్యసుందరి - ఈమె
భావింప విష్ణుమాయ దేవనారి;
నరపాలుపీటి కన్నె - శ్రీమన్
నారాయణుని గన్నతల్లి
విరితమ్మి కనులతో - వరలు చందమామ మోము
సరిమొల్ల పల్వరుస యిరుల మించు వంపు కురుల దేవకి

అథ ఉగ్రసేనానుజ్ఞయా వసుదేవాగమనమ్—

9 దరువు - శ్రీరాగము - ఆదితాళము

అసురారణ్యకుఠారో వసుమత్యాం మహామనసా
వసుధాధిపతిలకో వసుదేవో విరాజతే

—♦ అశరీరవాణీశ్రవణము ♦—

౫. అథ దేవకీవసుదేవయోః వివాహోత్సవానంతరం వసుదేవ
గృహప్రవేశసమయే తయో స్సారథ్యం కుర్వతి కంసే దేవ
క్యా స్త్వష్టమో గర్భః కంసమృత్యు రిత్యశరీరవాక్యం శ్రుత్వా
కంసో వసుదేవం ప్రత్యాహ. 17

—♦ కంసప్రతిజ్ఞ ♦—

శ్లో॥ వసుదేవ హనిష్యామి కరిష్యా మ్యాత్మనోహితమ్,
దేవకీం భగినీ మేనాం మృత్యుబీజం మమాప్యహమ్. 18

అథ వసుదేవః కంసం ప్రత్యాహ—

10 మంజరీ - కాంభోజిరాగము - జంపెతాళము.

హే కంసరాజసుత హే నరశ్రేష్ఠ
హే సత్యసంధకుల జలధిభవరత్న
హే సౌమ్యగుణయుక్త హితజనాసక్త
కల్యాణవేద్యాం చ కలితబహుభద్రాం
ముంచ భగినీ మద్య ముహు రధికహృద్యాం
సత్యం వదామి తవ సత్యసంధోఽస్మి
దాస్యామి తజ్జాత వత్సా ననింద్య
మా సాహసం కర్తు మర్హసి సదైవ
తవ భగిన్యైవ సహ సుఖ మధివసామి
భవనే తవైవ వర మస్తు శుభ మద్య

వ. ఉగ్రసేనుని అనుజ్ఞచే వసుదేవుడు వచ్చుట—

9 వ కీర్తన - వసుదేవుని గూర్చి.

రాజిలె భువి యదువరుడు   తేజ మెసగ వసుదేవుడనంగా
ఆజి నసురులను నడవుల నితడు   వే జయించును కుఠార మనంగా

—♦ అశరీరవాక్కు వినిపించుట ♦ —

వ. అంత దేవకీవసుదేవుల పెండ్లి అయిన తరువాత వసుదేవుడు తన మేడకు విచ్చేయునపుడు వధూవరులకు రథసారథ్యము చేయు కంసుడు వినగా "దేవకియొక్క ఎనిమిదవ శిశువు కంసునికి మృత్యు వగును" అని అశరీరవాక్కు మ్రోగెను. కంసుడు అది విని వసుదేవునకు నిట్లనెను.

గీ. చెలియలే యైన దేవకిన్ శీఘ్రముగను
జంపవలయును వసుదేవ చంపు నెడల
నాకు మృత్యుకారణ మీమె లేక తలఁగు
మతి వెరపు లేక నాకింక హితము గలుగు.

వ. అంత వసుదేవు డిట్లు కంసుని బతిమాలెను—

10 వ కీర్తన - వసుదేవుడు కంసుని వేడుట.

ఓ కంస! ప్రభుపుత్ర!   ఓ నరోత్తముడ
నీ కులము సత్యాబ్ధి   నీవు రత్నంబు
సౌమ్యుడవు సుగుణుడవు   స్వజనప్రియుడవు
పెండ్లిభద్రముగూర్చి   ప్రేమఁ జేసితివి
తన్వి నీ చెల్లెను   దయతోడ పంపు
సత్యము పల్కెద   సత్యసంధుండ
ఈమెబిడ్డల నెల్ల   నిత్తు నీకయ్య
ఘాతుకత్వం బేల   గావింతువయ్య
నీ చెల్లెతో నెమ్మి   నివసింతు నయ్య
నీ మేడ మే లెప్పుడు   నెలవొందునయ్య

— దేవకీవసుదేవుల కారాగృహప్రవేశము —

గ. అథ వసుదేవ వాక్యం శ్రుత్వా కంసస్తౌ కారాగృహం ప్రావేశయత్.

అథ బ్రహ్మాగమనమ్—

11-1 దరువు - సాదనామక్రియారాగము - ఆదితాళము.

ఆయాతి చతురాస్యో బ్రహ్మా సదసి
గాయం గాయం ధ్యాయం ధ్యాయం విష్ణుంచేతసి
దండకమండలుధారీ దానవవైరీ
అండబ్రహ్మాండవిధాతా అఖిలజనయితా

అథ దేవేంద్రాగమనమ్—

11-2 దరువు - శ్రీరాగము - ఆదితాళము.

బృందారకాదివినుతో మందం మందం మహీంసుఖం
అంతరంగే విచింతయన్ ఇంద్రో మహాన్ విరాజతే

— భూదేవి భగవంతుని శరణంబు వేడుట —

అథ ధరణ్యాగమనమ్—

11-3 దరువు - మధ్యమావతి - ఆదితాళము.

లావణ్యమూర్తి ర్ధరణీ సమాయాతి లలితభూసురధారిణీ
సర్వలోకహితకారిణీ సదా దేవీ సత్యలోకసంచారిణీ

శ్లో॥ దృష్ట్వా సురేంద్రం బ్రహ్మాణం బ్రహ్మణోఽనుజ్ఞయా సహ,
బ్రహ్మణా చ సురేంద్రేణ విష్ణుం సా శరణం గతా. 20

గ. అథ భగవాన్ అపరిమిత చిదానంద సత్యపరిపూర్ణః పరమాత్మా అనాద్య నిర్వచనీయా చింత్యశక్తిః మాయయా విలసితలోకానుజిఘృక్షయా పరిగృహీత దివ్యమంగళ విగ్రహమూర్తిః శ్రీమన్నారాయణః క్షీరాబ్ధౌ శేషపర్యంక శయనో మహా నసౌ

వ. అంత వసుదేవుని వాక్యము నాలించి కంసుడు ఆ వధూవరులను కారాగృహమున నుంచెను.

వ. అంత బ్రహ్మ ప్రవేశము—

11-1 వ కీర్తన.

నలుమోము లలర   నలువ సభకు విచ్చేసెన్
తలచి తలచి మది చెలగ చెలగ - పాటల - తా విష్ణు నుతించి
దండ కమండలువుల నూని   దనుజుల నొంచి
అండ బ్రహ్మాండముల తీరికల - నన్నిటి నిర్మించి

11-2 వ కీర్తన - ఇంద్రుడు వచ్చుట.

సురలుగొలిచి తను పొగడన్   అరుగుచు మెల్లగ భూగరిమన్
మరిమరి మదిలో నెంచుచున్   సురేంద్రు డచట నె మహిమన్

11-3 వ కీర్తన - భూదేవి వచ్చుట.

సుందరియైన వసుంధర వర భూ   సురులతోడ వచ్చెన్
అందరి మేల్గోరి సత్యలోకసభ   యం దపుడు చొచ్చెన్

గీ. ఇంద్రుడగని తనతో గొనియేగి ధరణి
యజునిదర్శించి, వాగీశు ననుమతమున
నతడు నమరులు మునులు తన్ననుగమింప
సర్వరక్షకు విష్ణుఁ డా శరణు పొందె. 20

వ. అంతట భగవంతుడు, పరిమితి మించిన జ్ఞానము, ఆనందము, సత్యము, నిండినవాడు, మొదలు మించినవాడు, వాక్కును, మనస్సును అతిశయించు శక్తిగలవాడు, మాయచే వెలయు లోకమును అనుగ్రహించుటకొరకు గైకొనబడిన దివ్యమంగళ విగ్రహముగలవాడు, శ్రీమన్నారాయణుడు, క్షీరాబ్ధిపై శేష పాన్పున పరున్నవాడు మహానుభావుడై నిత్యుడై వర్థిల్లెను.

సదాఽఽస్తే. త మేన మసురభార భరాక్రాంతా గోరూప ధారిణీ ధరణీ సురపతిముఖ సురపరివేష్టితా సతీ అనన్య శరణా శరణ మాజగామ. 21

అథ సనకాదీనాం ఋషీణాం భగవన్నామ మాహాత్మ్యం ఖ్యాపయతా మాగమనం గీయతే—

—♦ శ్రీమన్నారాయణుసన్నిధికి సనకాదు లేతెంచుట ♦—

12 భైరవి రాగము - ఆదితాళము.

ప. రామకృష్ణ గోవిందేతి నామసంప్రయోగే
అ. కామ మిహ స్నాతవ్యం సర్వోత్తమ ప్రయాగే
1. దిగ్దేశకాలానపేక్ష సిద్ధసర్వసులభే
సద్గురుకృపాసముద్ర సంగహేతులాభే
2. రామనామగంగా స మ్మిళిత కృష్ణనామ
యామునే గోవింద నామ సరస్వతీప్రథితే
3. యోగిమానసపరమ హంసకులకలితే
వాగీశ విష్ణు రుద్రాది వాగ్లహరీలలితే
4. సర్వలోకాలోక కామ సాంగఫలదానే
నిర్విశేష నిత్యానంద లాభసునిదానే
5. ఋగ్యజుస్సామాది వేద శాఖిమూలవిలసితే
రాగలోభాదిసంతాప శాంతికరచరితే
6. స్నానసంధ్యాజపహోమ తర్పణానపేక్షితే
హానివృద్ధ్యాదిరహి తాఖండసుఖఫలదే
7. స్నానం మానసికం తస్య స్మరణం వాచనికం
కీర్తనం కాయికం తస్య కీర్తనే సునర్తనం
8. యాగయోగరాగభోగ త్యాగసంబంధం వినా
భక్తివిరక్తివిజ్ఞాన ద్వారాముక్తిఫలదే

రాక్షసభారముచే ఆక్రమింపబడ్డ భూదేవి గోరూపము ధరించినదై దేవేంద్రాది దేవతలతో కూడినదై ఇతర శరణు లేనిదై ఆభగవంతుని శరణుఁ జొచ్చెను.

వ. అంత సనకసనందనాది మహామునులు భగవన్నామ ప్రభావమును వివరించుచు, వచ్చుచు, ఇట్లు గానము చేసిరి.

12 వ కీర్తన - భగవన్నామమహిమ.

ప. రామా! కృష్ణా! గోవిందా! యను నామధ్యానగానమే

అ. ప. ప్రేమగొల్వనా ప్రయాగ	పెంపుమించు స్నానమే
చ. 1. ఏకాల దిక్ దేశమైన	నెనయు సులభమోక్షమే
చేకూరు నన్నిట మేలౌ	శ్రీగురుకటాక్షమే
2. రామనామ గంగ కృష్ణ	నామ యమునతోడుగాఁ
ఆమెయిన్ గోవిందాయను	నామమె సరస్వతిగా
3. మునిమానస పరమహంస	లనయము సేవించగా
వనజభవ హరి రుద్ర నామ	వాక్కు లలరై మించగా
4. ఇందునందు కోర్కెలనెల్ల	పొందించునీతీర్థమే
చెందనా సర్వస్వనిత్యా	నందమొందుసార్థమే
5. నాలుగువేదమ్ములశాఖలకిది	మూలమౌనాధారమే
క్రీలగసంతాపమ్ములు, మనసున	విలసిలుశాంతికితీరమే
6. స్నానసంధ్యజపహోమాదుల	సత్ఫలమ్ములువచ్చునే
హానివృద్ధిలేనినిండౌ	యానందమునిచ్చునే
7. మానసస్నానమునామస్మరణే	మరివాక్ స్నానముకీర్తనే
ఆనందంబగు శరీరస్నానము -	హరికీర్తనతోనర్తనే
8. యాగయోగముల, భోగరాగముల	అనుబంధములకు దూరమే
త్యాగము భక్తి విరక్తి విజ్ఞానము	దనరు ముక్తిఫలసారమే

9. బ్రహ్మవిద్యాలక్షణ నిరీక్షణవిచక్షణే
బాధితఘోరసంసార వారణతత్కారణే
10. సర్వపాపౌఘతిమిర చండసూర్యమండలే
సాధునారాయణతీర్థ తీర్థరాజవిమలే

గ. ఏవం సనకాదిభిః ప్రశంస్యమాన దివ్యనామధేయో భగవాన్ శేషశాయీ ఆవిరాసీత్, తదేత దభినీయతే. 22

13 దరువు - శంకరాభరణము - చాపుతాళము.

అశేషలోకకారణం అనాదిమధ్య మవ్యయం
సశేషశయనో విభు ర్విశేషతో విరాజతే
మహాఫణీంద్రశయనో మహామునీంద్రసేవితో
మహాలక్ష్మీమహీయుతో మహావిష్ణు ర్విరాజతే.

గ. ఏవం భగవతి ప్రసన్నే ప్రణీతపూర్వకం మహావిష్ణుం ప్రతి ధరణ్యువాచ. 23

శ్లో॥ శరణముపగతాఽహం త్వాం శరణ్యం జనానాం
నిఖిలభయవియోగం యోగిచింత్యం మహాంతమ్
సురరిపుగణభారం దుస్సహం దుర్భర మ్మే
పరిహర పరమాత్మన్ భక్తిసిద్ధైక మూర్తే. 24

14 సౌరాష్ట్రరాగము - ఆదితాళము

ప. శరణం భవ కరుణాం మయి కురు దీనదయాళో
కరుణారసవరుణాలయ కరిరాజకృపాళో
అ. అధునా ఖలు విధినా మయి సుధియాసురభరితం
మధుసూదన! మధుసూదన! హర మామకదురితం
1. వరనూపురధర సుందర కరశోభితవలయ
సురభూసురభయవారక ధరణీధర కృపయా
త్వరయాహర భర మీశ్వర సురవర్య మదీయం
మధుసూదన! మధుసూదన! హరమామకదురితం

9. అరసిబ్రహ్మవిద్యాలక్షణ మెరుగజేయుమంత్రమే
మరిఘోరసంసారబాధ తరియింపన్ మేల్తంత్రమే
10. దురితములనునిరులనెల్ల తరచుసూర్యుని తేజమే
వరనారాయణతీర్థుబ్రోచు హరినామత్రయరాజమే

వ. ఇట్లు సనకాదులచే ప్రశంసింపబడిన దివ్యనామధేయములు గల భగవంతుడు శేషశయనమునందు నెలయువాడు, ఈరీతి ప్రత్యక్షమగుట అభినయింపబడుచున్నది. 22

13 వ కీర్తన - శ్రీమన్నారాయణుని వర్ణన.

వెలసెనెల్లజగములన్ వెలయజేయునాథుడై
చిలువరేనిపాన్పుపై తొలియు నడిమి కడలపై
అలరిశేషమాన్యుడై గొలుచు మునుల సేవకై
కలిమి యిలల వలపునై ఘనత విష్ణు వెలుగుపై

వ. ఇట్లు భగవంతుడు ప్రసన్నుడుకాగా, సాష్టాంగనమస్కారపూర్వకముగ భూదేవి శ్రీమహావిష్ణువునకు, శరణు విన్నవించుకొనెను. 23

తరళము :—శరణు! జీవులకున్ శరణ్యుడ! సర్వభీతినివారణా!
వర! మహాత్మ! యోగిసేవన! పక్షినాయకవాహనా!
సురవిరోధిసమూహభారము, జూడు! దుర్భరమాగదా!
పరిహరింపుము; దుస్సహంబిది! భక్తమనోరథా!

14 వ కీర్తన - భూదేవి శరణము.

ప. కరుణింపుము శరణంటిని హరి! దీనశరణ్యా
కరిరాజును కృపగాచిన కరుణాబ్ధివగణ్యా
అ. ప. విధిగా నొదవెను నాకదె వికటాసురభరమున్
మధుసూదన! తొలగింపుము మత్పాప నికరమున్
1. నునుపెండెరమున పాదము గొనువిప్రసురాళిన్
గని యిమ్మభయమ్మున్ దయ కరకంకణకేళిన్
విను భూధర! దేవేశ్వర! పెనుభారము జాలిన్
చనజేయుము మధుసూదన! సరగన్ బాపాళిన్

2. ఘృణిమండలమణికుండల ఫణికుండలశయన
అణిమాదిసుగుణభూషణ మణిమంటపసదన
వినతాసుతఘనవాహన మునిమానసభవన
మధుసూదన ! మధుసూదన ! హరమామకదురితం

3. అరిభీకర హలిసోదర పరిపూర్ణసుఖాబ్ధే
నరకాంతక నరపాలక పరిపాలితజలధే
హరిసేవక శివనారా యణతీర్థపరాత్మన్
మధుసూదన ! మధుసూదన ! హరమామకదురితం.

—♦ బ్రహ్మాదులు భగవంతుని స్తుతించుట ♦—

శ్లో॥ ఇతి వివిధవచోభిః ప్రార్థయంత్యాం ధరణ్యా
మఖిలభువనమిత్రం శత్రుసంహారమీశమ్,
విధిముఖసురవర్యాస్తుష్టువుర్విష్ణుమాద్యం
నిఖిలనిగమవేద్యం స్వార్థసంసిద్ధిహేతుమ్. 25

శ్లో॥ క్షీరాబ్ధిమధ్యభుజగేంద్రమహాసనాయ
దేవాయ నాభికమలోదితపద్మజాయ,
యోగీంద్రభావ్యగగనామలనిత్యబోధ
భూమాభిధాయ పురుషాయ నమః పరస్మై. 26

15 శంకరాభరణ (ఆనందభైరవి) రాగము - త్రిపుటతాళము.

ప. నారాయణాయ నమో మాధవాయ

అ. నాగేంద్రశయనాయ నందితాఖిలలోకాయ

1. నాభికమలజనితవిధిముఖాయ - నూతనజలధరాభాయ
నానాచరాచరనారీనరరూపాయ
నారదాదిమునివర్యనందితఘనమాయాయ

2. అగణితగుణగణాయ ఆగమగేయాయ - విగళితభయశోకాయ
గగననిర్మలబోధగంభీరభావాయ
భగవద్భక్తహృదయపద్మభానురూపాయ

2. మణికుండలములు శోభిల ఫణి కుండలి పైనన్
అణిమాదికశుభసిద్ధుల గుణధామములోనన్
క్షణమాఖగపతిపై ముని మునిజనముల్ ముదమూనన్
రణధీరత మధుసూదన రారమ్ము బిరానన్
3. అరివర్గము నణగింపగ గురుసౌఖ్యము జేర్పన్
నరకంబును నరులొందని పరిపాలనఁ దీర్పన్
వరనారాయణతీర్థుని పరమార్థము గూర్పన్
హరి! పూనుము రామానుజు నవతార మెలర్పన్

గీ. సకలభువనావనుని శ్రీశు శత్రునాశు
చాలగా నిల్చు భూదేవి సన్నుతింప
బ్రహ్మదేవతల్ పొగడిరి, పరమపురుషు
ఆద్యు వేదవేద్యుని పరమార్థసాధ్యు. 25

సుగంధివృత్తము

క్షీరవార్ధిమధ్యవెల్గు శేషతల్పశాయికై
సూరిభావ్య భూమనామ శుద్ధలోకయాయికై
సారసాత్మనాభిజాత సర్గసంవిధాయికై
శౌరికై నమశ్శతాళి సర్వభద్రదాయికై ?

15 వ కీర్తన - దేవతలు శ్రీమన్నారాయణుని వేడుట.

ప. నారాయణుని మ్రొక్కెదన్ - శ్రీరమణుని

అ. ప. న[illegible] జగములెల్ల నా[illegible] [illegible]యు

1. నలువ మున్నొదవిన నాభికమలము[illegible] [illegible]
పలుతీర్ల వస్తుజీవులు నాలుమగలన
నలరు మాయ దీర్పు నారదాది మునులే బొగడువాని

2. బహుసద్గుణముల నీ-పాటల వేదముల్ భయశోకములను దోల
మహనీయ భావనిర్మలత గగనము బోల
విహితభక్తహృదయ కమలవిశ్వసూర్యుడౌ వాని

3. కరధృత రథచరణ కంబుపంకజ – కౌమోదకీ శార్ఙ్గాయ
నిరవద్యగళశోభి నిజకౌస్తుభ భూషాయ
పరిహృత పరపక్ష పక్షిరాజ వాహాయ

4. జగదేకనాథాయ జాతమదనాయ – జితవైరిమండలాయ
నిగమ నిశ్శ్వాసాయ నిత్యానంద రూపాయ
నిరుపమ గోకుల నీత నవనీతాయ

5. ఆమయాదివిరహితాయాఖిలమాయాయ – కామకోటి సుంద
నామరూపరహితాయ భూమస్వరూపాయ [రాయ
సోమసూర్యనయనాయ సామగానగేయాయ

6. వారిజలోచనాయ వాసుదేవాయ – వరమునిపారిజాతాయ
కరుణాకరభక్తకారుణ్యసారాయ
నారాయణతీర్థ నత చరణాబ్జాయ

శ్లో॥ ఇతి స్తుత్వా జగన్నాథం కృతాంజలిపుటాస్సురాః,
ముహుర్ముహు ర్నమంతస్త మూచు శ్శాత్మహితం వచః. 27
శ్లో॥ భగవా నపి తా నాహ భక్తినమ్రా నసౌ సురాన్,
అవతీర్య యదో ర్వంశే కరిష్యామి హితం తు వః. 28

ర. ఇత్యేవం భగవతో వాసుదేవస్య వదన సుధానిధిగళితాం స్ఫుటతర పదరసమనోహారాం వచనసుధాధారాం సురభూసుర బలాధారాం శ్రవణాంజలిపుటైః పాయంపాయం – శనైః శనైః స్వస్వభవనాభిముఖాః – తచ్చరణస్మరణ చంద్రికాపనోదితశోక మోహాంధకారాః – చతురాననాద్యాః సర్వే

3. కమలంబు శంఖచక్రములు-కత్తియు విల్లుగదహస్తముల దనర
రమణీయ కౌస్తుభ రత్నంబు మెడనొనర
వినుతులెల్లరు పాఱ విహగేంద్రుపై వాని

4. జగతికెల్ల విభుడై స్మరునిగన్నవాడై శత్రులపై విజయుడై
నిగమంబులే శ్వాస నిత్యానందమే రూపు
నెగడ గోకుల నవనీతంబు గొనువాని

5. కలకలేక మాయ నెలసి-మన్మథకోటి గెలుచు నందముతోడ
నెలవు పేరు రూపు కొలమీరు భామతోడ
జలజారియు రవియు కనులౌ సామగాన వినుతివాని

6. వారిజనేత్రుడవై వాసుదేవుడనై ముని - వరుల పారిజాతమై
సారమౌ కృప భక్తజనుల నేలనౌవాని
నారాయణతీర్థు లెంచు నవ్యపాదాబ్జములవాని

కం. అని సురలు జగన్నాథున్
వినుతింపుచు నంజలులను వేమరునిడుచున్
వినతులు సల్పుచు తమతమ
మనవు లొనరజేసికొనిరి మాధవు నెదుటన్. 27

కం. సురలన్ భక్తివినమ్రుల
నరయుచు భగవంతు డనియె నవతారమునే
ధరపై యదువంశంబున
బరపి, యొనర్చెదను మీకు భద్రము హితమున్. 28

వ. ఇట్లు భగవంతుడౌ వాసుదేవుని వదనమను అమృతంపు నెలవు నుండి స్రవించునదై వివరమైనమాటలరుచిచే మనోహరమైన దైన వాక్సుధాధారను దేవతలకు బ్రాహ్మణులకు బల మొసంగుదానిని చెవులను దోసిళ్లచే గ్రోలిగ్రోలి నెమ్మదిగ నెమ్మదిగ తమ తమ గృహములకు అభిముఖులై, ఆస్వామి యొక్క పాదములస్మరణయను వెన్నెలచే శోకము, మోహము అను చీకట్లు తొలంగినవారై బ్రహ్మ మొదలు సర్వదేవతలు

గీర్వాణాః - కరతలకలిత కపిత్థోపమం స్వకార్యం మన్వానా
స్సంపూర్ణమనోరథాః - స్వస్వభవన మావివిశుః. 29

మథురానగర వృత్తాంతమ్

శ్లో॥ దదౌ కంసాయ దేవక్యాశ్శిశుం ప్రథమజం నృపః
అష్టమం స రిపుం మత్వా దదౌ కంసఃపున శ్శిశుమ్. 30

శ్లో॥ తద్వృత్తం నారదో జ్ఞాత్వా త్వరయా కంసమందిరమ్,
సమాగతో నిమిత్తజ్ఞ శ్శిశూనాం నిధనం ప్రతి. 31

అథ నారదాగమనమ్—

16 దరువు - పంతువరాళిరాగము - రూపకతాళము.

నారాయణ నారాయణ నారాయణేతి సతతం
వారంవారం గాయన్ భక్త్యా నారదోఽయం విరాజతే

అథ కంసంప్రతినారదవచనమ్—

శ్లో॥ అష్టానా మష్టమత్వే తు న విశేషోస్తి కశ్చన,
ఉపేక్షసే కథం మూఢ యత్కర్తవ్యం కురుష్వ తత్. 32
ఏవ ముక్తో నారదేన షట్సుతా నవధీ త్ఖలః,
సంకర్షణస్తు రోహిణ్యా మానీతో యోగమాయయా. 33

—♦ శ్రీకృష్ణావతారఘట్టము ♦—

అథ భగవదావిర్భావః—

17 దరువు - మధ్యమావతీరాగము - ఆదితాళము

శంఖీ చక్రీ గదీ పద్మీ శార్ఙ్గీ కిరీట కుండలీ
శ్రీవత్సకౌస్తుభీదివ్య - పీతాంబరో విరాజతే

అరచేత లభించిన వెలగపండువలె తమ కార్యములు సిద్ధించినట్లు తలంచి సంపూర్ణమైన మనోరథముకలవారై తమ తమ లోకములకుఁ జనిరి.

—♦ ఇంతలో మథురాపురములో జరిగిన వృత్తాంతము ♦—

కం. తొలి గలిగిన తమ శిశువున్
తొలకక వసుదేవుఁడొసగ, తోడనె కంసుం
డల శిశువు నిచ్చె క్రమ్మర
యలుగక, "యెన్మిదవ శిశువె యరి నా" కనుచున్. 30

కం. నారదు డిది గని వడిగా
చేరుకొనుచు కంసునగరు "శిశువుల వధచే
దీరును పూర్వనిమిత్తం
బీరహి" నని లోకహితము నెంచి విధిగతిన్ 31

16 వ కీర్తన - నారదమహాముని వచ్చుట.

నారాయణ! నారాయణ! నారాయణ! యని యేతతిన్
తీరా తీరా పాటలభక్తిన్ - నారదుఁడు వచ్చె నీతతిన్

వ. అంత కంసునితో నారదు డిట్లు పల్కెను.

మ. "ఎనమండ్రందున పిన్నవాని నొకనిన్ హింసించినన్ లాభముం
డునె? కర్తవ్యము నిట్లుపేక్షఁ గనుచున్యోధుండవౌదు వే?" యన్నమా
ని నియుక్తిన్ గొని, కంసుడాతనయు, వానిన్ బోలె నాదేవకీ
తనయాళిన్ మరినైదుమందినట నిర్దాక్షిణ్యుడై చంపగన్. 32

గీ. ఘనత దేవకీ సప్తమ గర్భమందు
నొనరు సంకర్షణాంశను యోగమాయ
మార్చె, దేవకి సవతియున్ మాన్యయైన
రోహిణికి, తా యశోదలో రూఢి నెనసె. 33

—♦ శ్రీకృష్ణుడు అవతరించుట ♦—

వ. అంత అవతరించిన భగవంతుడు ఇట్లు వెలసె—

17 వ కీర్తన.

లలిపీతాంబర కిరీటకుండల - ములు, గద, శంఖము చక్రముతో
జలజకౌస్తుభ శ్రీవత్సములతో - వెలసెను శ్రీహరి శార్ఙ్గముతో

శ్లో॥ హరి రథ నిజశక్త్యా మూర్తి మాస్థాయ దేవః
ప్రకటిత నిజరూపః ప్రాదురాసీ న్ముకుందః,
యదుకులవర గేహే దేవకీ గర్భవాసా
న్నుదిత మమరబృందం దేవమస్తౌ దనంతమ్. 34

—♦ బ్రాహ్మణులు కృష్ణు నుతించుట ♦—

శ్లో॥ కల్యాణం వితనోతు కౌస్తుభమణిం కంఠే దధాన శ్శిశుః
కల్యాణీ మపి మే కరోతు శుభదాం వాణీం ప్రవీణాం ధియం
దేవక్యా వసుదేవ యాదవపతే శ్శంఖీ రథాంగీ గదీ
పద్మీ నందక శార్ఙ్గ చాపమకుటీ పీతాంబరః కుండలీ. 35

18 కల్యాణిరాగము - ఆదితాళము.

ప. జయ జయ శ్రీనివాస జయ జీమూతాభ - జయ జయ

అ. భయ కారణ వినాశ భక్తమానస నివాస

1. కమల దళ నయన కనకమయ వసన
రమణీయ చంద్రానన రంజిత భువన
కమలావల్లభ దీన కామిత ఫల నిదాన
కామకోటిసమ మోహన
మంజులకంజవదన మహామోహామథన
మంగళఫలదాన మానీంద్రబృందాధీన

మత్తకోకిల : అంత శ్రీహరి దేవదేవుడు నాత్మశక్తి సుమూర్తియై
ఎంతో తేజమునన్ ముకుందుడు నిర్ధరూపున దేవకీ
కాంతగర్భము పండ యాదవకాంతు లోగిట నుండగా
సంతసంబున దేవబృందము సంస్తుతించి రనంతునిన్ .34

సీ. వరకిరీటమ్ము మేల్ శిరముపై నలరార
కుండలమ్ములు కర్ణకోటి దనర
కంఠహారమునందు కౌస్తుభ శ్రీ వెల్గ
శంఖ చక్రాంబుజ శార్ఙ్గచాప
కౌమోదకీ నందక ప్రముఖాయుధ
వర్గలక్షణహస్త వైభవమున
నవ్యపీతాంబర నైగనిగ్యమ్మున
క్రమ నీలశరీర కాంతు లొనర
మాన్యతమమైన తన మహా మహిమ నెన్న
మాకు శుభవాణి, కల్యాణి, ధీకళాప్తి
దేవకీ వసుదేవుల దివ్యశిశువు
శిష్టకల్యాణనిధి దయసేయుఁగాక.

18 వ కీర్తన – శ్రీనివాసస్తుతి.

ప. జయ! జయ! శ్రీనివాస! జయ మేఘభాస– జయ! జయ!

అ. ప. భయములు నశించుగ భక్తులు నిన్నెంచగ

1. కనుదమ్ములు దనరగా కనకవసన మొనరగా
మనుశశి మోమెనయగా జనులు దనియగా
వనజాలయ దేవిగా వరములొసగె దీవెగా
మనోజుని నెంతో మింతుగా
ఎనయు మోము తమ్మిగా హెచ్చుమోహ మణగగా
మొనయు ఫలము లిత్తుగా మునులు నీకు పొత్తుగా

2. సుందరచరణార వింద మణినూపుర
మంజులముక్తాహార మందరధర
కుందరదన సుర వందిత మనోహర
చంద్రికాసమస్మెర బాల
నీరద ఘననీల పారా వార విహార పర
పాలిత భూరాది లోక నికర

3. విపులపుండరీకాక్ష విశ్వ సంత్రాణ దక్ష
అపహృతాసురపక్ష ఆర్తసంరక్ష
తాపసజనరక్ష తారణాధ్వరదీక్ష
ఆపదుద్ధార కటాక్ష
అశేషదుష్టశిక్ష నానానిగమలక్ష
నారాయణతీర్థ పక్ష శ్రీగోకుల సంరక్ష

శ్లో॥ దేవక్యాశ్శిశుభావ మేత్యభగవాన్ నారాయణః శ్రీపతిః
సర్వజ్ఞానమహాలభూతి సహిత స్సత్రాప్యర్ణైః కర్మభిః,
ఆదిత్యేందుసహస్రకోటిసదృశా భాసా గృహం భాసయన్
పిత్రో స్స్నేహసుధామహోదధిశశాంకోఽయం హరిర్దీయతే.

—♦ దేవకీవసుదేవులు కృష్ణు స్తుతించుట ♦—

19 కేదారగౌళరాగము – ఆదితాళము.

ప. మంగళాలయ మాం మవ దేవ పంకజాసనభావితభావ

1. దేవకీవసుదేవ తనూజ దివ్యకిరీట దళిత భవబీజ
సర్వయోగి విచింత్య పదాబ్జ సంగతాఖిల సాధుసమాజ

2. అపరిమితానంద బోధస్వరూప అతికరుణాకర కర ధృతచాప
కపటదైత్యహార ఖండితపాప కనకాంబరధర కలిత కలాప

3. మకరకుండల కేయూర విభూష మనసిజశతకోటిమంజులవేష
వికచ కమలసన్నిభ విపులాక్ష విమలహృదయ గోపాలక రక్ష

4. కలిత శ్రీకౌస్తుభ కమనీయకంఠ కరుణారస భర మిళిత వైకుంఠ
పరిపాలయ భువి భాగ్య వితరణ గురుభక్తనారాయణతీర్థశరణ

2. వెలయు పాద పద్మముల కల మణుల యందెల
తెలిము_త్తెపు సరముల తేల్చి మంథరముల
లలి మొల్ల పల్ వరుసల నలరు సురల వినతుల
నెల కల చిరునవ్వు దేల బాలా
నలుపు మబ్బులవిగ్గల పాల దొలకు జలధి నోలి లీల
మెలగు నెల్ల భువన జాల ముల నేలు చాల

3. విరితామర కనుల మించి విశ్వసంత్రాణ మెంచి
అరుతా రాక్షసుల నొంచి ఆర్తుల రక్షించి
అరసి మునుల మంచి అధ్వరముగ గాంచి
కరుణ నాపన్నుల కటాక్షించి
దురుసుల శిక్షించి తొలివిద్యల లక్షించి
వరనారాయణతీర్థుల సిరి గోకులమున పెంచి

శా. జ్ఞానాధిక్య విభూతులన్నిగల యానర్వాత్మ లక్ష్మీశుడా
శ్రీనారాయణమూర్తి సచ్చరితచే శిష్టార్తిచే ప్రీతుడై
తా నా దేవకిసూనుడై జనక వాత్సల్యాబ్ధి శీతాంశుడై
పూనెన్ కోటి సహస్రచంద్రరవులై పుట్టింట సారూప్యమున్.

19 వ కీర్తన - దేవకీవసుదేవులు స్వామిని దీవించుట.

ప. మేలా నెలనై-ఏలుమా దైవమై-హేలనలువనిను-నెంచును సేవమై

1. భవ్యమునులు నీపదముల నెంచగ - భక్తులసంగతి భవదళితుడవై
దివ్యకిరీటపుదీప్తిని వెలసెదు - దేవకీవసుదేవ సుతుడవై

2. కనకాంబరమున దనరుపింఛమున - కరుణానందాఖండుడవీవై
దనుజుల దుష్టుల దండించుటకా? - కనుపించెను ఘనకరచాపుడవై

3. గురుకుండలముల నెరిభూషణములసురుచిర వేషముమరుమరిమించన్
విరితమ్మికనుల సరసహృదయమున-వర లెదుగోకులపరతవహించన్

4. కరుణాఖండవు కలుములొ... గెదవు-వరకౌస్తుభగళ! వైకుంఠపతివి
హరిభక్తు నారాయణతీర్థు నేలగ-ధర పాలింపగ పరమమా గతివి.

శ్లో॥ అలౌకిక మిదం రూప మాలోక్యానకదుందుభిః,
హారే స్వభార్యః ప్రోవాచ కంసా ద్భీత స్తనన్యధీః. 36

శ్లో॥ సర్వాధార రమాంపతేఽథ భవతా తచ్చింతనీయం విభో
యత్క ర్తవ్య మశేష శేషవిభునా బ్రహ్మణ్యరక్షావిధౌ,
ఏవం రూప మమానుషం మునివరధ్యేయం సమాచ్ఛాదయ
స్వామిన్ మానుషబాలభావ మధునాస్సందర్శయాస్మాన్ ప్రతి.

20 ముఖారిరాగము - ఆటతాళము.

ప. రక్ష రక్షాసురశిక్ష	రాజీవదళాయతాక్ష
అ. అక్షీణకృపాకటాక్ష	ఆశ్రితపక్ష సంరక్ష
1. సర్వమనోరథాధ్యక్ష	సర్వలోకావనదక్ష
సర్వవేదాంతకలక్ష	సర్వయోగీంద్రసంరక్ష
2. అప్రమేయ బలవీర్య	అనుపమ మహౌదార్య
అపరిమిత గాంభీర్య	అవ్యయాఖండైశ్వర్య
3. అచ్యుతానంత గోవింద	అత్యంతనిర్మలానంద
విచ్యుతసంసారకంద	విశ్వమంగళ ముకుంద
4. పతితజనపావన	పంకజసుందరానన
పతగపతివాహన	పండితపరిపాలన
5. తానకరూప ముదారం	ధారయ శాంతసంసారం
దర్శయ మానుషాకారం	దేవ బాలకశరీరం
6. చింత యాథ యద్విధేయం	చేతసా చిర మనుభావ్య
అంతరాయోమాభూదద్య	ఆగమబృందసంవేద్య
7. అద్యమే జన్మసాఫల్యం	అద్యమే వంశ నైర్మల్యం
సద్య ఏవ సమజని	సంభూతే త్వయి భూమని
8. కలి కల్మష నాశనం	కామితఫలనిదానం
నారాయణీయచరితం	నారాయణతీర్థగీతం

ఆ. వె. లోక గరిమమించు శ్రీకాంతు తేజంబు
దివ్యరూపము వసుదేవుడు గని
కంసువలన భయముగలిగి దేవకిగూడి
నిశ్చలంపు భక్తి నెగడి వేడె. 37

మత్తకోకిల: మాయెడం దయదాల్చు తండ్రి! సమస్తచేతన నాయకా
చేయనోపని యార్యరక్షణ, చిత్తగింపు రమాపతీ!
ఈ యమానుష దివ్యతేజము నింక దాచుము; సన్ముని
ధ్యేయ! మానుష బాలలీలలఁ దేలి, దర్శన మీఁగదే! 38

20 వ కీర్తన - దేవకీవసుదేవులు తమకు జనియించిన స్వామిని ప్రార్థించుట.

ప. కావు! కావు! ఖలులద్రుంచి కంజదళనేత్రముల గాంచి

అ. ప. బ్రోవుమమ్మ కటాక్షించి నీవారిపక్షము వహించి

1. మనోరథములకెల్ల పతివి మరి లోకముల గాచు ధృతివి
ఘనవేదముల లక్ష్యోన్నతివి మునులకెల్ల నీవే గతివి

2. అనితరము నీబలశౌర్యమ్ము అపరిమితమా గాంభీర్యమ్ము
అనుపమము నీయౌదార్యమ్ము అవ్యయము పూర్ణైశ్వర్యమ్ము

3. తరుగుకోనలేకే శుభమంద వరలగ నానందము గోవింద
మరిసంసృతిమూలముతుదిజెంద నెరపెదు మేల్జగములకు ముకుంద

4. దీనుల సముద్ధరింతువు తేజరిలు మోమున మింతువు
వైనతేయు నారోహింతువు జ్ఞానుల పరిపాలింతువు

5. ఈయుదారాద్భుతమారూపు ఎటులగన మాకన్నులోపు
నీయవతారము మాకు ప్రాపు నెగడింపనె నరబాలురూపు

6. వేదమెరిగి వెలయుచుందు వేదిచిరమను భవమునందు
భేదమొందక మదికి చెందు ప్రేమతో సెల వీదగునందు

7. నేడే మా జన్మము సఫలము నేడే మావంశము నిర్మలము
నేడు నీ యవతారమున ఫలము నెగడె, భూమా! శుభములకూలమున

8. దూరమా కలియుగదురితము కోరికల మేల్గూర్చు నిరతము
నారాయణుని జన్మచరితము నారాయణతీర్థ విరచితము

—♦ వసుదేవుడు భగవత్ప్రేరేపణచేఁ గృష్ణుని గోకులమునకుఁ జేర్చుట ♦—

శ్లో॥ ఇతి నిగదతి తస్మిన్ యాదవేంద్రే సభార్యే
భవభయతిమిరారి ర్దేవకీభాగధేయమ్,
సకలనిగమగుహ్యం దర్శయన్ స్వీయభావం
పరమకరుణయాతౌ సాంత్వయ న్నేత దాహ.

21 వ పూరికల్యాణీరాగము (సావేరి) - ఆదితాళము.

ప. అవధారయ మా మీశ్వరం దేవాదిదేవం – అవధారయ

అ. తవ తాత తపసా సంతోషితో౽హం
తావకతనయాత్మనావనౌ సమవతీర్ణాఖిలసారం

1. ఆగమాంతైకమానక మనన్యభావం
అగణితలోకనాయకం
విగళితమోహ మేకం విమలయోగితారకం
గగనాకారక మేకం గతాగతనివారకం

2. మధురాపురం సమానయ మామక యోగ
మాయా మిహ నిధాపయ
అథ గోకులే నయమామ – నవద్యానందాలయం
విధినా కృతనిలయం వివిధయోగిసుగేయం

3. సంకర్షణాఖ్య మవ్యయం సాధువిధేయం
సంభూత మాశ్రితాభయం
శృంగారాదినిలయం శ్రీరామనామధేయం
సంగతం మత్సహాయం సర్వలోకాభ్యుదయం

4. సురవైరిభూరిసంకులం ధరణీతల మిద మ
సురహారణోద్యమం
పరిభావయ మామితి పరమాత్మగీత మిహ
వరనారాయణతీర్థవిరచిత మేత దితి

శ్లో॥ సుప్తేషు కంసదూతేషు ద్వారే షూద్ఘాటితేషు చ,
మదాజ్ఞయా యమునయా దత్తమార్గేణ మాం నయ. 40

కం. యాదవ ముఖ్యు సతనిసతి
నాదరమున భవభయాపహారి గని కృపన్
వేదరహస్యము దేవకి
మోదమునొ తనసురూపమును జూపి యనున్. 39

21 వ కీర్తన - అవతరించిన భగవంతుని ఆజ్ఞ.

ప. దేవాధిదేవు నీశు - నను - భావించి తండ్రి! విను
అ. ప. నీవిమల తపమును - నిండె నామెప్పును
నేవిశ్వరూపుడను - భువి - మీ వరతనయుడను
1. ఎల్లవేదాంతముల - నేకభావము నేను
ఎల్లజగముల పతినేను -
ఎల్లభ్రాంతులదీర్చి - హితము యోగుల కిత్తు నేను
ఎల్లయాకాశ మేను - ఏకర్మజన్మరాసీను
2. యోగులెల్ల కీర్తించు - నా గోకులమందు మించు
బాగా నందునింటికి ననుగొంచు
నేగు మది నా నెలవంచు - నేర్పాటు, సన్నుటపెంచు
వేగ నిట మధురను నా - యోగమాయను దెచ్చియుంచు.
3. వెలసె సంకర్షణుడు - బలరాము ప రసికుడు
చలింపని నాసహాయుడు -
కలిమి లోకములకెల్ల - కలిగించు ధీరుడు
లలి సాధుపరుడాశ్రి - తుల కభయాధారుడు
4. ధరయెల్ల రక్కసుల - కిరవై గడు కలతల
దొరకొంట హరింతు ఖలుల
పరమాత్మ నేనంచు - నరయుడీ గీతముల
వరనారాయణతీర్థు - సరసమా రచనల
ఆ. వె. గాఢనిద్రవోవు కంసదూతల దాటి
ప్రీలుఘనకవాట వితతి దాటి
తగ మదాజ్ఞ దొరకు దారి యమున దాటి
గొనుము మము నయింపు, గోపవాటి. 40

శ్లో॥ ఇతి కథితవ తీశ్వరే లక్ష్త్వైవ
ప్రణయవశా దకరో ద్యదుప్రవీరః,
సుఖ మధివ సతిస్మ గోకులాఖ్యాం
హరి రఖిలాంతరచిత్రభోపి మాయాం. 41

—♦ గు ర్గ్ వి లా స ము ♦—

అథ మధురాయాం య ద్వృత్తం త దుపవర్ణ్యతే—

గ. స ఖలు నరపతే దుగ్రసేన స్యాగ్రిమసూనుః – సమధిగతాసుర ప్రకృతికః – కంసాసురనామా – అవినయ దుర్విభావ్య గర్వమ దాంధకార పరిభూత వివేకదర్శనః – పరిహృత కాలనేమి కళేబ రోప్యపరిహృత తద్వాసనాజాల పరివేష్టితః – నిజపరిజనై స్సత్వర మవబోధిత స్సన్ – అతిమందగతి ర ప్యమందగతిః – దేవక్యా స్త్వష్టమో గర్భః కంసమృత్యు రిత్యశరీరవాక్యం శ్రుత మనుసం దధానో – వేపమానో వసుదేవ మందిర మిందిరా సుందర మా జగామ. 42

శ్లో॥ భాగినేయీం మసౌ దృష్ట్వా దుష్టాత్మా తత్ర మందిరే,
గృహీత్వా పాద మేతస్యాః క్షేప్తుం భూమౌ మనో దధే. 43

శ్లో॥ పదా సంతాడ్య కంసం సా యోగమాయా సుదుర్జయమ్,
అంతరిక్షం గతా విష్ణో ర్దుర్గా భూత్వా స్తుతామరైః. 44

దు ర్గా స్త వ మ్

శ్లో॥ దుర్గే దుర్గతహారిణి త్రిజగతాం సర్గాదిసిద్ధార్థకే
స్వర్గాదీష్టఫలప్రదాననిపుణే త్రాయస్వ నశ్శాంకరి,
సా త్వం సర్వజనాంతరాంతరచిదంశానన్యసిద్ధాత్మికా
సారాసారవివేకదృష్టివిదితా సర్వైకసాక్ష్యాత్మనా. 45

కం. భగవంతు నాజ్ఞ భంగిగ
నెగడించె యదుప్రవీరనిధి ప్రేమమునన్,
జగదంతర్యామియు సుఖ
ముగ గోకులమందు గోప్యముగ వసియించెన్. 41

వ. అంత మధురానగరములో జరిగిన వృత్తాంతము వర్ణింపబడును. ఆమధురానగరమునకు రాజు ఉగ్రసేనుడు. అతని పెద్దకుమారుడు, రాక్షసాంశగలవాడు, కంసాసురుడనుపేరు గలవాడు, అవినయము మిగుల గర్వము అను అంధకారముచే కప్పబడి వివేకదృష్టిలేని వాడు, వెనుకటికాలనేమి కళేబరము పోయినను ఆ జన్మయొక్క దుష్టవాసనలచే చుట్టబడ్డవాడు, తన పరిజనులచే (శ్రీకృష్ణజన్మ గురించి) వెంటనే తెల్పబడ్డవాడై తొట్రుపాటున తీవ్రముగా నడచుచు మరల మందముగా నడచుచు ("దేవకీదేవి యొక్క ఎనిమిదవ కాన్పు కంసునికి మృత్యు వగును") అను అశరీర వాక్కును మరల మరల జ్ఞప్తికి తెచ్చుకొనుచు, కలఁగుచు వసుదేవుని మందిరమును సిరులచే నలరుదానిని సమీపించెను. 42

ఆ. వె. పురిటి యింటిలోన వరలు బాలను గని
భాగినేయి యనక పదములూని
కఠినకర్ముడైన కంసుండు భువిపైని
నురిమి చంపఁదలచె కరుణమాని. 43

తరళము: అదియు విష్ణు యోగమాయ, యనఘదుర్గ కంసునిన్
పదముఁబెం. కూలదన్ని, భవ్యతేజ మొప్పగా
నొదవె నంతరిక్షమందు నుర్వి ఖలులు బెగడగా
ముదముతోడ నమరులెల్ల మొనసి సన్నుతింపగా. 44

శా. దుర్గా! దుర్గతి బాపి కావుము మమున్, తోడన్ త్రిలోకాళికిన్
సర్గక్షేమలయాధిదేవివగుచున్ సర్వాంతర వ్యాప్తిమై
స్వర్గాతీతములౌ ఫలంబులొసగన్, సారార్థ విజ్ఞాన సం
సర్గా! శాంకరి! సర్వసాక్షివిగదా! సానందభక్తిప్రదా! 45

22 ఆహిరీ (కాంభోజి) రాగము - చాపు (అట) తాళము.

ప. జయ జయ దుర్గే ధృతదైవవర్గే

అ. వియదనిలాదివిచిత్రసర్గే

1. సుందరతరచరణారవిందే
సుఖపరిపాలితలోకబృందే
నందసునందాది యోగివంద్యే
నారాయణసోదరి పరానందే

2. సరసమణినూపురసంగతపాదే
సమధిగతాఖిలసాంగవేదే
నరకిన్నరవరసుర బహుగీతే
నందసుతే నిఖిలానందభరితే

3. కనకపటావృత ఘనతరజఘనే
కల్యాణదాయిని కమనీయవదనే
ఇనకోటి సంకాశదివ్యాభరణే
ఇష్టజనాభీష్టదాననిపుణే

4. అనుదయ లయ సచ్చిదానంద లతికే
ఆలోల మణిమయ తాటంక ధనికే
నానారూపాది కార్యసాధనికే
నారాయణతీర్థ భావిత ఫలకే

శ్లో॥ ఇత్యాది గీర్భిర్గీర్వాణగణైర్గీతా ప్రసాద్యతాన్,
సా వైష్ణవీతి విఖ్యాతా త్రిషు లోకేషు పూజ్యతే. 46

శ్లో॥ దురంతచింతాగ్రాహేణ గ్రస్తోదయం కంసకుంజరః,
అలబ్ధశరణోస్వస్థ స్సదనం స్వీయ మాగతః. 47

ఇతి శివరామానందతీర్థపాదసేవక శ్రీ నారాయణతీర్థ విరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం-శ్రీకృష్ణ ప్రాదుర్భావ వర్ణనం నామ ప్రథమతరఙ్గ స్సమాప్తః.

22 వ కీర్తన - దుర్గాస్తవము.

ప. జయమా! శ్రీకనకదుర్గా! శాత్రవులపై జయమా!
అ. ప. దయత త్త్వములగూర్చు తల్లీ! జయమా.

1. అందమౌ పాదారవింద యుగముతో
అలరెడు కృపనేలి అఖిల లోకముతో
నంద సునందులను నత యోగి గమితో
నారాయణుని చెలియలౌ నవ్యానందముతో

2. లలిపాదముల మణు లలరు నందెలతో
వెలయుదు సినుగొల్చు వేదమ్ములతో
చెలగు నర సుర కిన్నరుల గానములతో
అల నందు తనయవై పలువేడుకలతో

3. సరిగె పట్టుచీరె వరలు జఘనముతో
సిరులొల్కు మోముతో చికురభారముతో
మరి సూర్యమించు నగల మహిత తేజముతో
వరము లిత్తువు భక్తపరమౌ ప్రేమముతో

4. జనన లయముల మించి యొనయు మోదముతో
దనరు మణులవెల్గు తాటంకముతో
పనుల దీర్చగదమ్మా! బహు రూపార్థముతో
కను నారాయణతీర్థ కడువాత్సల్యముతో

కం. ఈరీతి సన్నుతించిరి
సారవచోరచనలెసగ శాంకరి నమరుల్,
పేరున వైష్ణవి, యామెకు
శ్రీరహిని త్రిలోకపూజ చెందు ననయమున్. 46


కం. భయపడి మొసలికి లోనై
నయమెఱుగక శరణులేక నవయు కరివలెన్
పయిఁజూడ వెఱచి కంసుడు
మయిమయి తన నగరుసొచ్చె మదిఁ జింతిలుచున్. 47

ఇది శ్రీ శివరామానంద తీర్థులను గురువుల పాదముల సేవించు శ్రీ నారాయణ తీర్థయతీశ్వరులచే రచింపబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి యందు శ్రీకృష్ణావతారవర్ణనము అను ప్రథమతరంగము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి-సంస్కృతము

ద్వితీయతరఙ్గము



—♦ బాలలీలాకథాసంగ్రహము ♦—

శ్లో॥ నందగోపశ్చ గోప్యశ్చ యశోదారోహిణీసుతౌ,
రామకృష్ణౌ తయోస్సమ్యగ్లాలనం రామకృష్ణయోః. 1
గర్గాచార్యాభిగమనం తయోర్నామకృతిస్తతః,
పూతనాశకటాదీనాం మర్దనం తదనంతరమ్. 2
నవనీతాదిచౌర్యం చ యశోదాయై నివేదనమ్,
యశోదయా కృతం కృష్ణస్యాహ్వానం ప్రణయాన్ముహుః. 3
ఉలూఖలే దామబన్ధో యమళార్జునభంజనమ్,
యశోదాయాం చ కృతం స్తోత్రం విశ్వరూపప్రదర్శనమ్. 4
య[illegible] ప్రదర్శనమ్,
ఇత్యేవం బాలలీలాయాః కథాసంగ్రహ ఈరితః. 5

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ - తెనుగు

ద్వితీయ తరఙ్గము.



—♦ తోహారలు ♦—

నందగోపుడున్ యశోద రోహిణి నందనులన్ బెంచుటయున్
సుందరులౌ గోపికలౌ బాలుర శుభలాలన గాంచుటయున్ 1
ఆచార్యుడు గర్గుడు వేంచేయుట, అభిధానము లుంచుటయున్
ఏచికృష్ణుడట పూతననొంచుట హెచ్చి శకటముఁ ద్రుంచుటయున్ 2
వెన్నపాలు దొంగిలుట యశోదకు కన్నులు చెప్పించుటయున్
సన్నిధికిన్ శ్రీకృష్ణుని యశోద సారెకు రప్పించుటయున్ 3
అచ్యుతు రోటికి యశోదగట్టుట, యమళార్జున భంజనమున్
విచ్యుతులౌ నాయకుల ప్రార్థన, విశ్వరూప దర్శనమున్ 4
లీలాకృష్ణుని మహిమల యశోద చాల నుతించిన విధమున్
మేలుగ వర్ణింపంబడు నీకథ బాలక్రీడాపథమున్ 5

—♦ నందయశోదాదులు రామకృష్ణుల లాలించుట ♦—

నందస్యాగమనమ్—

1 భైరవిరాగము - ఆదితాళము.

గోపై రనుగతో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహాన్ విరాజతే

2 మధ్యమావతీరాగము - ఆదితాళము

వల్లవయువతీకదంబం ఆయాతి వర మరుణాధరబింబం
శృంగారవిలసిత పృథులనితంబం విఖ్యాతవివిధవిలాసవిడంబం
కరధృత దధి దుగ్ధ కమనీయఫలజాత
నిరుపమ సంతోష నీలకుంతలమిహ

శ్లో॥ పరం పరస్మా దసిపా ఙ్గకర్మ
క్రమేణవేద్యం కరణైరవేద్యమ్
నిజేచ్ఛయా ప్రాప్తమనుష్యవేషం
సుతం యశోదా సుఖ మాప దృష్ట్వా. 6

శ్లో॥ ప్రభాతే గోకులే నందగేహే గోకులవాసినః,
అవిర్భావం హరే శ్శ్రుత్వా వివిశు ర్నందమందిరమ్. 7

గ. అవతీర్ణే భగవతి గోకులభూమి భాగే తత్రత్య చందన మందార నాగపున్నాగ చంపకాశోక పనస రసాల ప్రముఖాః కుసుమఫల సంపదో దివ్యసౌగంధ గంధిత దిఙ్మండలాః విగళిత మాధ్వీఝరీ సంచరన్మత్త మధువ్రత ఝుంకారాలంకార రమణీయ కుసుమఫల భారానతశాఖాభిః అవనీగతాభిః అత్యంతభక్తినమ్రా ఇవ భగవతో వాసుదేవస్య సాష్టాంగలక్షణం ప్రణామం కుర్వాణాః.

వ. నందుని ప్రవేశము—

1 వ కీర్తన - నందుని వర్ణన.

మందలు మందలు గోవులపై   బృందావన గోపాలురపై
నందగోపు డధినాయకుడై   పొందుగ నేలును మహితుండై

2 వ కీర్తన - గోపికల వర్ణన.

గొల్లమిటారులగుంపుల్ వచ్చిరి   గొనబౌ కెంబెదవుల సొంపుల్
మొల్లంపు పిరుదులముద్దైన పెంపుల్   వెల్లనౌ యొయ్యారంపు సిగుఁగాలుక్రాలింపుల్
పెల్లుగ పంప్ల పాలు   పెరుగు పాత్రల పాణుల్!
ఉల్లాస మెనయంగ   నొప్పు నీలవేణుల్!

కం. తొలిచేత ఫలము క్రమముగ
తెలియు పరంపరగ, తొలుత తెలియంబడునే?
ఇల, మనుజుడై, నిజేచ్ఛన్
వెలసిన సుతుఁగని యశోద వేడుకపడదే! 6

ఆ. వె. తెల్లవారగానె తెలిసె వ్రేపల్లెలో
నందునింట కలిగె నందనుడని
అచట బాలు మాత నరసి సేమమెఱుంగ
జానపదులు చనిరి సంతసమున. 7

వ. భగవంతుడు అవతరించగా, గోకులమున అన్నిభూములలో అచ్చటచ్చటనుండు చందనము, మందారము, నాగము, పున్నాగము, చంపకము, అశోకము, పనస, రసాలము మొదలైన వృక్షములు కుసుమ ఫలసంపదలతో దివ్యమైన పరిమళము దిక్కులయందు వ్యాపించగా, స్రవించుచున్న తేనెల గ్రోలి చరించు తుమ్మెదలు ఝుంకారము సొంపుగా చేయుచుండగ, ఫలముల బరువుతో కొమ్మలు వంగగా భక్తిచేత భూమిని ఆనుకొని భగవంతుడౌ వాసుదేవునికి సాష్టాంగ లక్షణమైన ప్రణామము చేయు చున్నట్లుండెను.

తత్రత్య మాధవీ జాతీ మల్లికాదిలతాః సంతతమందపవనస్పందనవిగళితకుసుమభారైః అవతీర్ణస్య శ్రీభగవతో నారాయణస్య పరమప్రేమలక్షణాం భక్తి మాతన్వంత్యః పుష్పాంజలిం సమర్పయంత్యఇవ స్వకీయప్రార్థనయా సురభూసురకార్యార్థం క్షీరమహోదధేః గోకులమవతీర్ణస్య శ్రీనివాసస్య సంతోషాయాంతరానీత క్షీరసాగర పయోధరాధరేయం అసంఖ్యాత గోరూపధరేతి సాధుభి రుత్ప్రేక్షితా గావః ఖగమృగనారీనరాదయః సర్వే చ జనాః సంప్రాప్తస్వస్వసంపదో బభూవుః. 8

శ్లో॥ అన్యోన్యం వ్రజనార్యో నందస్యాంతఃపురే శిశుం దృష్ట్వా,
ఇతి జగు రావిర్భూతం లక్షణతస్తద్ధి వైష్ణవం తేజః. 9

3 కాంభోజి రాగము - ఆదితాళము.

ప. శ్రీపతి మిహ నందగోపగృహే పర
అ. మాగత మాకలయే - అయే సఖి - ఆగత మాకలయే

1. పరమపురుషచిహ్నం భద్రద మవధారయ
పద్మాంకుశాదిరేఖం - అయే సఖి - పద్మాంకుశాదిరేఖం
పరిపూర్ణభావం ప్రకటీకరోతి దివ్య
పాణిపదాబ్జగతం భజదార్తిహర మమోఘం

2. పశ్య పశ్యాధునా పాదపబృందాని
విశ్వస్య మే వచనం - అయే సఖి - విశ్వస్య మే వచనం
భృశ మివ భూమహా దిశిదిశి సఫలాని
భవ్యసుగంధికుసుమై రతినిబిడాని జాయంతే

అక్కడక్కడ మాధవి, జాజి, మల్లిక మొదలైన పూదీవెలు ఎల్లపుడు మందమారుతముచే జారువట్టి పుష్పములసమూహముగలవై యుండె. అవి యవతరించిన శ్రీభగవంతుడౌ నారాయణునియెడల, పరమప్రేమగల భక్తితో గూడినవై పుష్పాంజలి సమర్పించు నట్లుండెను. వారలప్రార్థనపై, దేవభూసుర కార్యార్థమై పాలసముద్రము నుండి గోకులమునకు అవతరించిన శ్రీనివాసునియొక్క సంతోషము కొఱకు అచ్చటనుండి వచ్చిరా! అనునట్లు సంఖ్యలకు మించినగోవులు పాలసముద్రమువంటి పొదుగులతో వచ్చిన భూమియా అని సాధువులచే నుత్ప్రేక్షింపబడగా, పక్షులు, మృగములు, స్త్రీపురుషాది సర్వజనులు సర్వవిధములైన సంపదలతో వర్ధిల్లుచుండిరి. 8

సుగంధి : గోపకాంత లంత చెంతగూడి నందు లోగిటన్
దీపదీప్తి మించు విష్ణు దివ్యతేజు బాలకున్
జూపికొంచు నొండొరుల్ సుశోభితాస్య హాసముల్
ప్రాపుగల్గ, లక్షణాంగు బాడి యాడి రందఱున్. 9

౪వ కీర్తన - గోపికలు, యశోదాకృష్ణుని జూచి మెచ్చుట.

ప. నంద గోపుని యింట - నారాయణుడు కల్గె

అ. ప. అందేగి కనరమ్మ - ఓచెలులార - అందేగి కనరమ్మ

1. వినరమ్మ మేల్నించు - వీని కచ్యుతు లీల
దనరు శుభ రేఖలమ్మ - ఓచెలులార - దనరు శుభ రేఖలమ్మ
తన హస్తపద పద్మ తలముల పరిపూర్ణ
తను వీనిగొల్తుమమ్మ - కష్టములెల్ల - తలగు నిశ్చయమమ్మ

2. రమ్మి రమ్మదె చూడు - రాజిల్లు వృక్షముల్
నమ్ముడీ మాటలమ్మ - ఓచెలులార నమ్ముడీ మాటలమ్మ
కమ్మనౌ వాసనల్ గ్రమ్మ నల్దిక్కుల
ఇమ్మహి నించెనమ్మ - పూలపండ్ల - కొమ్మను నట్లమ్మ

3. అరవిందలోచనే ఆవిర్భవతి జగ
దతితరా మిహ రమతే – అయేసఖి – అతితరా మిహ రమతే
నిరుపమానంద నిత్యబోధ స్వరూపం
పర మనుగీత మిదం నారాయణ తీర్థయతినా

శ్లో॥ కరిష్యామ శ్శిశోరస్య మంగళాచరణం వయమ్,
స్మరిష్యామః పరం దైవం లక్ష్మీనారాయణం ముదా. 10

4 కేదారగౌళరాగము - ఆదితాళము.

ప. కలయ కల్యాణాని	నారాయణ
అ. బలభద్రావరజాయ	నారాయణ
1. సరసిజ నయనాయ	సకల లోక హితాయ
నరలోకసంభవాయ	నారాయణ
శరదిందు వదనాయ	శతమన్మథ సమాయ
నిరవధి కరుణాయ	నారాయణ
2. నందగోప సుతాయ	నగరాజధీరాయ
సుందరచరణాయ	నారాయణ
ఇందిరామందిరాయ	ఈప్సితఫలదాయ
చందనాదిగంధితాయ	నారాయణ
3. గురుతర కరుణాయ	గోకుల భూషణాయ
పరిజనపాలనాయ	నారాయణ
నిరుపమసుందరాయ	నీలమేఘ నిభాయ
పరమపురుష లక్షణాయ	నారాయణ
4. నవపల్లవ కరాయ	నవమణిభూషితాయ
కవిజననాయకాయ	నారాయణ
అవనీవల్లభాయ	ఆశ్రిత వత్సలాయ
శివనారాయణతీర్థ	సంసేవితాయ

3. అరవిందాక్షు డీత - డవతరింపగ జగతి
వరలె మరిమరి అమ్మ - ఓ చెలులార - వరలె మరి మరి అమ్మ
వరనారాయణతీర్థ - గురుయోగి గానంబు
సరిలేని రుచుల దమ్మ - శాశ్వతమైన - పరమానంద మమ్మ

కం. కోరెద మలరుచు లక్ష్మి
నారాయణు భవ్యకీర్తనము పాటలలో
దీరగ లాస్యము సల్పుచు
నారీమణులార! శిశువునకు మేలొసగన్. 10

4 వ కీర్తన - గోపికలు బాలకృష్ణుని స్తుతించుట.

ప. అలరారుమయ్య! శుభముల నారాయణా!
అ. బలరామునితమ్ముడవై నారాయణా!

1. నీ కన్నుదమ్ముల చూపు లోకములకు మేలుగూర్ప
గైకొంటి విహలోక జన్మ నారాయణా!
రాకేందు బోలుమోము రతీపతుల కోట్లనేలు
నీకరుణకు మేరగలదె నారాయణా!

2. అందమైన పాదముల ఆ మేరుగిరి ధీరతల
నందగోప నందనుండవై నారాయణా!
చందనపరిమళవక్ష మిందిరాదేవికి నెలవు
చెందజేతువు మేలికోర్కుల నారాయణా!

3. కరుణ నెంతెంతో నింప పరిజనులను పాలింప
వరలెదా గా గోకులమున నారాయణా!
పరమపూరుష లక్షణముల నెరనీలి మబ్బుం బోలెదు
సరిగలదె నీసొంపులకు నారాయణా!

4. నునుచిగుళ్ళ బోలుచేతుల నొనరు మణుల నగలు శోభిల
నిను నుతించు కవుల నేలెదు నారాయణా!
కనికరించి భూమి నోముము వినతులందు వత్సలుడవౌ
గొను నారాయణ తీర్థసేవ నారాయణా!

గ. ఇత్యేవం గోకులపురవరనార్యః వాసుదేవ మశేషజగతా మాది కర్తారం నారాయణ మవతీర్ణ మజానంత్యః విష్ణుమాయయా విమోహితాః మానుషశిశు మివ మత్వా తస్యాయురారోగ్యైశ్వర్యాభివృద్ధయే కృతస్వస్త్యయనాః తతోఽన్య మివ నారాయణం ప్రార్థయామాసుః. ప్రాగేవ వాసుదేవ సంకర్షణాఖ్యౌ రౌహిణేయౌ గోపీభి స్సంవర్ధిత స్తత్ర విహరతిస్మ.

—♦ గర్గాచార్యుడు బాలురకు నామకరణము సేయుట ♦—

అథ గర్గాచార్యాగమనమ్—

5 మధ్యమావతీరాగము - ఆదితాళము.

నిర్గతమోహతిమిరో నిర్మలమానసోనిత్యం
స్వర్గాపవర్గాధికారీ గర్గాచార్యో విరాజతే

గ. గర్గోపి నిర్గతమోహ తిమిరపటలో దివ్యదృష్టి స్తయో ర్బలభద్ర కృష్ణనామనీ నందేన కిల కారయామాస. 12

—♦ పూతనాగమనమ్—

శ్లో॥ కంసేన ప్రేరితా కాచి త్పూతనా శిశుఘాతినీ,
కృష్ణం స్తనంధయం మత్వా తస్మై స్తన్యవిషం దదౌ. 13
తద్భావం సర్వవిద్ జ్ఞాత్వా స్తన్యపానమిషేణ తామ్,
జఘాన సా పత ద్భూమౌ దర్శయం త్యాసురీం తనుమ్. 14
తతో దృష్ట్వా జగన్నాథం గోపబాల మివ స్థితమ్,
చక్రు స్స్వస్త్యయనం తస్య గోపగోప్యోపి తం జగుః. 15

6 శహన నాదనామక్రియారాగము - జంపెతాళము.

ప. మంగళాని తనోతు మధుసూదన స్సదా
గంగాధరోపి తవ సోపి గంగా

అ. శృంగారవారిధే శ్రీవత్సకౌస్తుభా
లంకార శిశుభావ భయవిభంగ

వ. ఇక నిట్లు, గోకుల పురములో నారీమణులు వాసుదేవుని సకల జగములకు ఆదికర్తను శ్రీమన్నారాయణుని అవతరించినవానిగా, తెలిసికొనక విష్ణుమాయచే భ్రాంతికి లోనై ఆస్వామిని మనుష్య శిశువనియే భావించి ఆయనయొక్క ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధికొఱకు మంగళాచరణములు చేయుచు, శ్రీమన్నారాయణుని వేఱుగ ప్రార్థించిరి. అంతకుముందే సంకర్షణ భగవానుడు వాసు దేవుడు, రోహిణీదేవికి జనించి గోరికలచే పెంపఁబడి ఆగోకులము నందే వెలయుచుండెనుగదా!

అంతట గర్గాచార్యునిప్రవేశము—

5 వ కీర్తన.

అజ్ఞాన మను నిరుల నడచు విమల నిత్యచర్యులు
విజ్ఞాన స్వర్గమోక్షము వెలయించు గర్గాచార్యులు

వ. ఆ గర్గాచార్యులును అజ్ఞానమనుతిమిరపటలమును జోగొట్టువారై దివ్యదృష్టిగలవారై ఆ శిశువులకు పాలకజనకుడౌ నందునిచే బల రాముడు, కృష్ణుడు అను నామకరణములు చేయించిరి. 12

తోహరలు: కంసుడు పంపగ పూతనయనుశిశుఘాతినియొక్క తెవచ్చెన్
శంసలేక కృష్ణునకు పాలొసగుసాకున విషకుచమిచ్చెన్ 13
సర్వజ్ఞుడు తద్భావము గనుగొని స్తన్యపాన మిష దానిన్
ఉర్వీగూల్చె, రాక్షసి పడిచూపెనుఉగ్రమైనతనమేనిన్ 14
దానికడన్ శిశులీల జగత్పతి దనరియాడఁ గని దరికిన్
జానపదులు చనిభయపడి సల్పిరిచాలదీవనలు హరికిన్. 15

6 వ కీర్తన - పూతనను సంహరించిన కృష్ణుని గోకులవాసులు దీవించుట.

ప. గంగాభవాని యూ గంగాధరుడు శౌరి
మంగళము నీ కెపుడొసంగెదరు గాక

అ. శృంగారముల కడలి! శ్రీవత్స కౌస్తుభ శు
భాంగ! వర్ధిలు బాల యలఁత లేక

1. అస్తు తే భద్ర మిహ దుస్తరభవాంభోధి
విస్తరభయాపహార వస్తుసుఖద
కస్తూరికాతిలక విస్తీర్ణఫాల జగ
దస్తితాపాదక సదాస్తరహిత

2. అక్షీణసంప దిహ రక్షతు ధరేయ మధ
శిక్షతు హరి స్తవ విపక్షనిచయం
దక్షిణామూర్తిరపి దాక్షిణ్య మావహతు
వీక్షతాం త్వాం సకలసాక్షీ సదయం

3. దుర్గాణి వారయతు దుర్గా సరస్వతీ తే
భర్గోపి భర్జయతు పాపవర్గం
సర్గాది సకలసంసర్గ సాధక మిహ
మార్గస్సదావతు త వాపవర్గం

4. పరిపూర్ణ బోధరస పరిపంధిహర సరస
నిరవధిక సంపదం దిశతు భూమా
విరచిత మిదంతు శివ నారాయణానంద
తీర్థేన పరమపురుషార్థ ఫలినా

౫. సా ఖలు నంద గోప మహిషీ యశోదాఖ్యా సకలలోకాధార మనాధార మపరిమిత మహిమాన మప్యాత్త మహిమాన మవకల్ప్య స్వాంక మారోప్య విద్యుత్పుంజమధ్యాభి వ్యక్త నూతన జలధరవద్విద్యోతమానం శ్రీకృష్ణం కరకమలాభ్యాం ముఖాభి మర్శనం కృత్వా భూతి తిలక కరణాదినా ప్యాశీర్భి స్సంవర్ధయామాస.

—♦ శకటాసుర తృణావర్త మర్దనమ్ ♦—

శ్లో॥ నిహతే శకటే పద్భ్యాం తృణావర్తే చ మర్దితే,
కృష్ణేన విష్ణునా సోఽద్యం స్వస్థః క్రీడతి బాలవత్, 17

1. ఈడ సాధ్యముగాని దీ జన్మమను కడలి
మీద భయములు లేక మేలౌనుగాక
ప్రోదిమై కస్తూరిబొట్టు నుదుటను వెలయు
నీదయను జగమెల్ల నెమ్మి మను గాక
2. స్థిరసంపదలను భూదేవి గూర్చును గాక
హరి నీ రిపులనెల్ల నణగించు గాక
మరి దక్షిణామూర్తి కరుణ నించును గాక
గురుజగత్సాక్షి రవి వరమిచ్చు గాక
3. వాక్కు శక్తియు నష్ట వారించెదరుగాక
చిక్కులను ముక్కంటి ఛేదించుగాక
పెక్కులౌ ధర్మముల పెంపౌ సుసాధనల
నిక్కమౌ నీచరిత నెలకొల్పుగాక.
4. అరుల నొంచగ బోధ పరిపూర్ణమౌ గాక
నెరవైన కలిమి శ్రీవరు డొసగుగాక
పరమపురుషార్థమౌ ఫలము గలుగునుగాక
హరి నారాయణతీర్థ పరుడౌనుగాక.

వ. ఆమె వెలయుగదా! నందగోపాలుని దేవియైనాయశోద, సకల లోకములకు ఆధారమైనవానిని, తన కాధారావశ్యకత లేనివానిని పరిమితికిమించిన మహిమగలవానిని, (ఆమె) మహిమ లేనివా డనుకొని, (అనగా సామాన్య బాలు డనుకొని) తన తొడపై నిడుకొని, మెరపులతో ప్రకాశించుక్రొత్తమబ్బువలె వెలయువానిని, శ్రీకృష్ణుని, తన హస్త పద్మములచే ముఖము తుడిచి విభూతి తిలకమునుంచుట మొదలగు ఆశీర్వచన రక్షక క్రియలను ఆయనకు సల్పెను.

ఆ. వె. పాదముననె శకటుఁ బడదన్ని, యా తృణా
వర్తు మింటినుండి వసుధఁ గూల్చి,
విష్ణుతేజుడైన కృష్ణుండు బాలుండు
చిన్నిగోపికలను చేరి యాడె.

౫. అథ జానుచరాభ్యాం రామకృష్ణాభ్యాం సహ యశోదాయా
ఆగమనం గీయతే—

7 ద్విజావంతీరాగము - ఆదితాళము.

1. నందగేహినీ మందగామినీ
సుందరాననా యశోదా సురమోహినీ
2. నందితామరీ నీలకబరీ మందం
మంద మాయాంతి మధుర భాషిణీ
3. లోకనాయకం యోగితారకం
బాలక మథ యాంతి భగవంతంకృష్ణం
4. అంబుజాసనం అబ్జలోచనం
కంబుకర్ణమపి శ్రీ రామనామానం

అథ యశోదా సుతమాహ—

ద్వి. 1. సకల లోకాధార చిద్విదాకార
ప్రకటితాగమజాల పద్మావిలోల
2. అగణిత గుణగ్రామ ఆత్మాభిరామ
మృగమదాంకిత ఫాల మిత్రానుకూల
3. ఖగరాజ వాహ ని ర్గత భవమోహ
నగరాజ వరధీర నానా విహార
4. వికచ వారిజనేత్ర విస్ఫురద్గాత్ర
శకలితాసురజాల శాంత్యేకమూల
5. భగవన్ భయాపహర భక్తమందార
నిగమ శీర్షారామ నిత్యాప్తకామ
6. సకల సన్నుత గుణ సాధుసంత్రాణ
మకరధ్వజాకార మంజుళహార
7. కలిత కౌస్తుభశోభ కాలమేఘాభ
బలభద్రకృతఖేల బాలగోపాల

వ. అంతట మోకాళ్ళచే దోగాడు బాలురౌ బలరామకృష్ణులతో గూడ విచ్చేయు యశోదా దేవియొక్క ఆగమనము గానము చేయఁబడును.

7 వ కీర్తన - యశోద బలరామకృష్ణుల లాలించుట.

1. నందుని యిల్లాలు మందగతుల వచ్చె
సుందరాస్య యశోద సురలగమి మెచ్చె
2. అందమైన వేణి నచ్చరలే పొగడ
పొందుగ మెల్లమెల్ల పొలుపు పలుకు నెగడ
3. మొనసి జగము గాచి ఘనయోగుల బ్రోచి
తనరు బాలకృష్ణు దైవతాంశు జిష్ణు
4. నోమియాడు శంఖ మొనరు తెల్పువాడు
రాము డగ్రజాతుండు రాజిలు మోమువాడు

అంత యశోద తన కుమారు నిట్లు లాలించెను—

ద్వి. 1. ఇందిరాపతివను నెల్ల లోకములు
అందిందు వాడవను నఖిల వేదములు
2. అభిరాముడాత్మకను నతులగుణములు
శుభతిలకుండను సుహృదుల గములు
3. ఖగవాహనుండను గగన చారములు
నగధీరుడను వీడు నతవిమోహములు
4. శాంతికి నెలవను సౌమ్యనేత్రములు
దాంతుండవను నోడు దనుజ సంఘములు
5. భయముడుపు దైవమను భక్త కూటములు
దయ వరదుడను వేదముల సూత్రములు
6. సుగుణమ్ములన్ సాధు శుభనుతిఁ గాంచి
నెగడు భూపల మరునిన్ గడున్ మించి
7. లలి కౌస్తుభమున నీలపు మబ్బులీల
బలభద్రుతో నాడు బాల గోపాల

8. మదనగోపాల సన్ | మానిత శీల
ముద మేహి దేహి సుత | మునిబృంద వంద్య

9. సారసాక్ష ముకుంద | సచ్చిదానంద
ధీరనారాయణ | తీర్థసుగీత

శ్లో॥ జానుభ్యాం పాణిపద్మాభ్యాం వ్రజంతం నందనందనమ్,
ఆనందయంత మబలా స్స్వబలం పరమం జగుః. 19

8 మోహన (నవరోజ్) రాగము - చాపుతాళము.

ప. మాధవ మాధవ కృష్ణ | మంగళాలయ శ్రీకృష్ణ

అ. సాధక ఫలద కృష్ణ | సబల శ్రీకృష్ణ

1. నందనందన ముకుంద | సుందరముఖారవింద
నందితగోపికాబృంద | నతజనానంద
ఇందిరా హృదయానంద | ఇందువదన గోవింద
మందరధర సునంద | వంద్య సానంద

2. దివ్య కస్తూరీ తిలక | దీనజన పరిపాలక
భవ్యయోగి భయవారక | భక్తోద్ధారక
అవ్యయ భూతిదాయక | అగణిత లోకనాయక
నవ్య నవనీత రసిక | నందబాలక

3. చారు నూపుర కోమల | చరణ బాలచాపలం
సరస సద్గుణజాల | సంగీతలోల
నీరదనీల నిర్మల | నిత్య శుద్ధాగమమూల
నారాయణతీర్థపాల | నతజనాలోల

శ్లో॥ ఇత స్తత స్సంచరంతం జగన్మోహన విగ్రహమ్,
కరాభ్యా మథ జానుభ్యాం లాలయంతి వ్రజాంగనాః. 20

8. మునులకందని శీలమును జూపు లీల
మనసు రంజిలు నాన్న మదన గోపాల
9. తీరుచూపుల నెల్లఁ దెలియుమాటలను
ధీరనారాయణ తీర్థ పాటలను

మత్తకోకిల: అల్ల నల్లన చిన్ని చేతుల నందు నిందును వ్రాయుచున్
మెల్ల మెల్లన జానువుల్ భువిమీద మోపుచు నానుచున్
చల్ల చల్లని నవ్వువెన్నెల చాలగా వెదజల్లుచున్
గొల్లతల్లుల నల్లపిల్లడు గూడె వేడుక లల్లుచున్. 19

8 వ కీర్తన - గోపికలు కృష్ణుని లాలించుట.

ప. మాధవా! శ్రీధవా! కృష్ణ! మహిమశుభుడవై వెలయు టెల్ల
అ. సాధకులకు రాముని గూడి సఫల మొసంగుటకో
1. గిరిని దాల్చినావు నందు వరతనయుడవౌటల
వరలుమోముతమ్మి గోపీ తరుణు లెంచుటకో
సిరి యురమున వెలయ ముక్తు లరయు రూపములరు నీవు
ధర గోవిందుడౌట దాసపరత మించుటకో
2. ఎన్నో లోకము లేలునీవు హితయోగుల కభయమీవు
చిన్ని కృష్ణుడౌట దీనుల మన్నించుటకో
చెన్నైన కస్తూరిబొట్టు చెలగ నిత్యపదవు లిత్తువు
వెన్నల రసము గొనుట భక్తుల వేడ్క దీర్చుటకో
3. చదువుల మొదలైన నీవు సరస గుణ రాశివీవు
మృదుల శ్యామలుడౌట వినతుల మేలొనగూర్చుటకో
పదములందెల మ్రోగగనాడు బాలుడు సంగీత లోలుడౌట
ముదమున నారాయణతీర్థుని మొనసి యేలుటకో

సుగంధి: అప్ప పప్పయంచు తల్లి నందు నిందు ద్రిప్పుచున్
తప్పటడ్గు కాలచేత తాకి దోగిగ్రాలుచున్
చెప్పుమన్న "నత్త తాత" చిన్నిమాటలాడుచున్
ఒప్పులయ్య లాలనంబు లొందె గోపికాళిచే. 20

9 యదుకులకాంభోజిరాగము - ఆదితాళము.

ప. ఏహి ముదం దేహి శ్రీ కృష్ణ కృష్ణ - మాం
పాహి గో పాలబాల కృష్ణ కృష్ణ

1. నందగోప నందన శ్రీ కృష్ణ కృష్ణ - యదు
నందన భక్తచందన కృష్ణ కృష్ణ

2. కలభగతిం దర్శయ శ్రీ కృష్ణ కృష్ణ - తవ
కర్ణా చలయ శ్రీ కృష్ణ కృష్ణ

3. ధావ ధావ మాధవ శ్రీ కృష్ణ కృష్ణ - నవ్య
నవనీత మాహార శ్రీ కృష్ణ కృష్ణ

4. విక్రమబలం దర్శయ శ్రీ కృష్ణ కృష్ణ - విధి
శక్రాది సన్నుత శ్రీ కృష్ణ కృష్ణ

5. భవ్య నట నం కురు శ్రీ కృష్ణ కృష్ణ - బల
భద్ర స హోదర శ్రీ కృష్ణ కృష్ణ

6. చంచల మణి కుండల శ్రీ కృష్ణ కృష్ణ - చారు
చంపకనాసా మౌక్తిక శ్రీ కృష్ణ కృష్ణ

7. కుంకుమ పం కిలదేహ శ్రీ కృష్ణ కృష్ణ - భక్త
శంకర చరణ శ్రీ కృష్ణ కృష్ణ

8. సాధు సాధు కృతి మిహ కృష్ణ కృష్ణ - లోక
సాధక హితాయ శ్రీ కృష్ణ కృష్ణ

9. నారదాది మునిగేయ కృష్ణ కృష్ణ - శివ
నారాయణ తీర్థ వరద కృష్ణ కృష్ణ

శ్లో॥ విన్యస్యైకం భువి భువనభృత్పాద మేకం చ హస్తం
మాత్రా చానుప్రణిహిత మథ స్వాదు హైయఙ్గవీనమ్,
హస్తే గృహ్ణాన్ సకలజగతాం సారభోక్తాహ మాత్మే
త్యాచక్షాణో విహరతి జగన్మోహనో నందసూనుః. 21

9 వ కీర్తన - యశోద కృష్ణుని లాలించుట.

ప. రారా! మోద! మీరా! శ్రీ కృష్ణా! కృష్ణా! - నన్ను
అ. ఏర! గోప బాల! యేలర! కృష్ణా! కృష్ణా!
1. కొడుకై నంద గోపు గావవె! కృష్ణా! కృష్ణా! - యదుకుల
మడరఁ జల్లగ భక్తులఁ బ్రోవవె! కృష్ణా! కృష్ణా!
2. ఆడవో వేణుంగుగున్నె కృష్ణా! కృష్ణా! - ఏదీ
చూడనీ చెవు లూర్పునేర్పు కృష్ణా! కృష్ణా!
3. పరుగు పరుగు లెత్తర! మాధవ! కృష్ణా! కృష్ణా! - క్రొత్తా
నెరవా వెన్న నీ కిచ్చెదరా! కృష్ణా! కృష్ణా!
4. సత్తువెంతో నాపైఁ జూపు! కృష్ణా! కృష్ణా! - చాల
మెత్తురా బ్ర హ్మేంద్రులు నిన్ను! కృష్ణా! కృష్ణా!
5. ఆడరా మే లైన యాట! కృష్ణా! కృష్ణా! - హెచ్చి
కూడరా బలరాముతోడ! కృష్ణా! కృష్ణా!
6. అలరు మణుల ప్రోవులూచు! కృష్ణా! కృష్ణా! - బంగరు
బులాకిపై ముత్తముగూర్తుర! కృష్ణా! కృష్ణా!
7. కుంకుమ లేపము పూయనీరా! కృష్ణా! కృష్ణా! - ప్రేమ
కూర్తువుసౌఖ్యము పదభక్తులకు! కృష్ణా! కృష్ణా!
8. మేలు మేలు మేలయ్యెనిట! కృష్ణా! కృష్ణా! - నీకే
పోలుజగతి సాధులమెప్పు! కృష్ణా! కృష్ణా!
9. నారదాదుల పాటవినరా! కృష్ణా! కృష్ణా! - శివ
నారాయణ తీర్థుఁ గనరా! కృష్ణా! కృష్ణా!

మత్తకోకిల: ఒక్కపాదము నొక్కజానువు నొక్కహస్తము భూమిపై
చక్కమోపి మరొక్కహస్తముచాచి కమ్మని వెన్నలన్
మక్కువం దన తల్లిచేఁగొనె, మాన్యలోక సుసార మే
నొక్కటన్ గొనుదైవమన్నటులొప్పుకృష్ణుడుముద్దుగా.21

గ. తథావిధ మిహ గోపరమణీ చిత్తమత్త మాతంగ మహనీయాలానభూతం శ్రీకృష్ణం నందగోప మహిషీ స్వసుత మివలాలయం తీద మాహ.

10 ఆనందభైరవి (తోడి) రాగము - చాపు (ఆది) తాళము.

ప. ఏహి ముదం మమ దేహి - జగ - న్మోహనకృష్ణ మాం పాహి
అ. ఏహి సమాహితదీనజనావనమోహరహితమునిముక్తివితరణ
1. కమనీయకౌస్తుభ శోభ - కర - కలితనవనీత ఘనాభ
సముదితగోకులకలభ - సర్వ - సహమానయతివర్యసులభ
అమరేంద్రవల్లభఅసురసుదుర్లభ - విమతమదవిభంగవీరపద్మనాభ
2. చరజానుకరైరలంతే - బహు - సంచరణేన గోపాల
కరధృతనవనీతకబళం - తవ - కర్దమంమాకురువిమలం
పరిపూర్ణ నిజకామ పాతకగణభీమ-వరనూపురాభరణవసుధాభరణ
3. కంకణకేయూరభూష - కనక - కింకిణీకృత బహుఘోష
కుంకుమపంకిలవేష - కుటిల - కుంతల గోకులభూష
కింకరహితకర కీర్తిసుధాకర - మంగళకర నారాయణతీర్థతోష

శ్లో॥ లాలయంతీ యశోదా సా నందస్య మహిషీ సుతమ్,
చరంతం కర్దమభువి త్వరయా జగృహే హరిమ్. 23

గ. అయం హి పరమాత్మా పరమ ప్రేమాస్పదతయా పరమానంద ఘనః - స్వభక్తానుగ్రహచికీర్షయా స్వేచ్ఛయా ప్రాప్తగోపబాలక విగ్రహః - శనైశ్శనైః గోపబాలైస్సహ పద్భ్యామేవ సంచరన్ - అనంతకల్యాణగుణరత్న లీలాకల్లోలాస్పదతయా అత్యంత సౌందర్య రసజలనిధి రపార కరుణాసుధానిధి రిహ జయతి భగవాన్ నందకుమారః. తస్య నవనీత చౌర్యాదిలీలాసక్తస్య సబలస్య చోరశిఖామణేః ఆగమనం గీయతే. 24

వ. ఇట్టి విధముల, ఇచ్చట గోపకాంతలయొక్క మనస్సులను మదించిన ఆడసనుంగులకు కట్టు స్తంభమువంటి శ్రీకృష్ణుని, నందగోపాలుని దేవియగు యశోద తన సుతునిగా లాలించుచు ఇట్లు పలికెను.

10 వ కీర్తన - యశోద కృష్ణుని లాలించుట.

ప. రారా! జగన్మోహనాకారా! కృష్ణా! రక్షించి ముదమునాకీర

అ. ప. [illegible]

1. [illegible] చేత - [illegible]
[illegible]
[illegible]

2. [illegible]
[illegible] వెన్నముద్ద [illegible] చేత - [illegible], [illegible]
[illegible], [illegible]

3. [illegible] - [illegible] కింకిణ [illegible]
వరలు [illegible] - [illegible]
సరిగా [illegible] వర్ణనల్ వినరా

కం. పసువ్రులిడి బురద చోటుల
పసులకు దొరకక చరించు బాలుని కృష్ణున్
వర వాత్సల్యముచే గొని
త్వరగా లాలించి తల్లి ధామము చేర్చెన్ 23

వ. ఇతడే కదా పరమాత్మ, పరప్రేమకు తావు, పరమానందముచే ఘనుడు-తనభక్తులను అనుగ్రహించుకొరకై, స్వేచ్ఛగా గోపబాలుని రూపముగొనెను. నెమ్మది నెమ్మదిగా గోపబాలకులతో కూడి నడచువాడై, అనంతములైన కళ్యాణగుణ రత్నములను అలల విలాసమునకు నెలవై, అపారమైన సౌందర్యరసమనునీటితో నిండిన సముద్రమై, దరిలేని కృపయను అమృతమునకు నిధియై, విలసిల్లు భగవంతుడే నందకుమారుడు. ఆయనయొక్క నవనీత చౌర్యము మొదలా వేడ్కలయందు దాసక్తియు ఆయన బలరామునితో కూడి చోరశిఖామణియై ప్రవర్తించుటయు గానము చేయబడును. 24

11 ముఖారిరాగము - ఆదితాళము.

ప. కృష్ణం కలయ సఖి! సుందరం - బాల

అ. కృష్ణం గతవిషయ తృష్ణం జగత్ప్రభ
విష్ణుం సురారిగణ జిష్ణుం సదా - బాల

1. నృత్యంత మిహ ముహు రత్యంత మపరిమిత
భృత్యానుకూల మఖిల సత్యం సదా - బాల

2. ధీరం భవజలధి పారం సకలవేద
సారం సమస్తయోగి తారం సదా - బాల

3. శృంగారరసభర సంగీతసాహిత్య
గంగాలహరీఖేల సంగం సదా - బాల

4. రామేణ జగదభి రామేణ బలభద్ర
రామేణ సహావాప్త కామేన సదా - బాల

5. రాధారుణాధర సుధాపం సచ్చిదానంద
రూపం జగత్త్రయ భూపం సదా - బాల

6. దామోదర మఖిల కామాకరం ఘన
శ్యామాకృతి మసుర భీమం సదా - బాల

7. అర్థం శిథిలీకృతా నర్థం శ్రీనారాయణ
తీర్థం పరమపురు షార్థం సదా - బాల

గ. స ఖలు మహానుభావో లీలయా పరికలితాఖిలాండకోటి బ్రహ్మాండనాయకో మధుసూదననామా వ్రజపురవనసుందరీ పరివేష్టితో వశీకృతమహామాయోపి మాయాపరవశో బాలక ఇవ లీలావినోదం దర్శయన్ - కలభగమనకలభాషణ కమలేక్షణ మృదు మంద హాసాది విలాసైః నిజపరిజనానానందయన్ - సకలలోకసంరక్షణే జాగరూక స్సన్ స్వకీయ పరబ్రహ్మభావ మనుసందధానో నంద గోపమందిరే నందసూను రివ విహరతిస్మ. 25

11 వ కీర్తన

ప. అలరు చిన్నికృష్ణుడు — అడుగో చెలియ!
అ. తొలగించు భ్రాంతుల — వెలయించు జగముల
పొలియించు నసురుల — గెలుచు నెప్పుడు, చెలియ!
1. నృత్యమ్ము మరి సల్పు — నెమ్మి దాసుల గెల్పు
సత్యంబె చట నిల్పు — నిత్యమ్ము మేల్ దెల్పు
2. సంసారమను కడలి — సాధుల్ గడవ బల్కు
శంసల్ దీర వేద — సారమ్ము ధృతి జిల్కు
3. సరసుడౌను చాల — చదువు పాటల దేల
సురలు గంగను బోల — వరలు కేళి లీల
4. ఎనయు సొంపుల యతడు — ఎల్ల జగతి మహితుడు
ఘనుడ వాప్తకాముడౌ — తనయున్న రాముని తోడు
5. రేడై యేలు జగమ్ము — ఆశ నందిందు సుమ్ము
రాడు చూడమమ్ము — రాధకు కెంబెదవి సొమ్ము
6. ఎనయు బొజ్జ త్రాడు — ఎన్నో కొర్కెలం గోడు
తనువు మబ్బుకు నీడు — దనుజుల వెఱపించు చూడు
7. పారమే శుభార్థములకు — దూరమే యనర్థములకు
సారమే పరమార్థములకు — నారాయణతీర్థులకు

వ. అతడేకదా మహానుభావుడై లీలచే కల్పింపబడు సకల బ్రహ్మాండములకు నాయకుడై, మధుసూదనుడను పేరుకలవాడై, గోకుల కాంతలచే చుట్టబడి, తనకుం గోనా మాయగలవాడైనను, మాయకు పరవశుడై, బాలునివలె, లీలావినోదము చూపుచుండె. ఏనుగు, గున్నవలె నడచుట, మృదువుగా మాటలాడుట, తామరలవంటి కనులతో చూచుట, మృదువుగ మందహాసము చేయుట మొదలౌ విలాసములచే తన పరిజనులను సంతోషపెట్టుచుండె. సకల లోకములను సంరక్షించుటందు, జాగ్రత్త గలవాడయ్యును, తనయొక్క పరబ్రహ్మభావము తనలో తాను మఱువక, అనుసంధించుకొనుచు నందగోపాలుని మందిరమందు, నందకుమారుడై విహరించుచుండెనుగదా!

శ్లో॥ వ్రజభువినందకుమారే వ్రజ బాలబృందకుముదపూర్ణేన్దౌ
విహరతి తస్య చరిత్రం వ్రజపురనార్యో జగుర్యశోదాగ్రే. 26

12 కేదారగౌళరాగము - ఆటతాళము.

ప. కలయ యశోదే తవ బాలం ఖలబాలకఖేలనలోలం

1. అపహృతబహుతరనవనీతం అనుపమలీలానటనవినీతం
కపటమానుషబాలకచరితం కనకకందుకఖేలననిరతం

2. పథిపథిఘటితదధిభాండం హాసితమునిజనమానసఖండం
అధికబలోద్ధృతజగదండం ఆనందబోధరసముఖండం

3. మల్లబాలకఖేలనచతురం మనసిజకోటిలావణ్యాధరం
కల్యాణగుణానవమణినికరం కమనీయకౌస్తుభమణిశేఖరం

4. నవనీతచోరబాలకచరితం నందాదివ్రజపుణ్యతరుఫలితం
ధ్రువపదఫలమేతదతిలలితం భువినారాయణతీర్థయతిభణితం

గ. అయి సఖి యశోదే - తవ తు యశోదాత్మ మన్వర్థయన్ -
భగవాన్ గోపబాలపరివేష్టితో-బలభద్రసహాయః - తత్ర తత్రా
శక్యసంస్పర్శోన్నత గృహనిబద్ధేషు శిక్యేషు సంచిత గోరసగ్రహ
ణోపాయానభిజ్ఞాన్ గోపబాలాన్ ప్రతితదుపాయనిచయ మాచా
రత శ్శిక్షయన్ - ఆరురుక్షూ ని వారూఢ యోగీ - తత్రత్యదధి
దుగ్ధనవనీతాదిక మాకంఠ మాపీయాన్యా నపి పాయయన్ -
తత్రత్యగోపబాలబిడాలాదిభ్యోనిక్షిపన్ - క్వాపి క్వాపి కరపల్లవ
కలితవేత్రాదినా విరచితశిక్య భాండవివరా న్నిస్సరంతీ ర్దుగ్ధదధి
ధారాః - స్వయంపిబ న్నన్యానపి పాయయన్ - భాండాని చా
స్ఫోటయన్ - విశ్వాత్మా నిత్యసిద్ధవిపులతర పరానంద రసతృప్తోపి
స్వేచ్ఛయా పరిగృహీతమూర్తిమత్తయా గోరసపరితృప్తః; స్వయ

ఆ. వె. గోకులమ్మునందు గోపబాలకులందు
సరస కుముద పూర్ణచంద్రుఁ బోలి
వేడ్కఁ మెలఁగు కృష్ణు వింతలీలల నెంచి
తల్లి కనిరి గోప తరుణు లిట్లు. 26

12 వ కీర్తన - గోపికలు యశోదతో కృష్ణునిగూర్చి చెప్పుట.

ప. కనవే యశోదా నీ కొడుకున్ చనియాడు పలుకులతో నీ దుడుకున్

1. కల్ల పోకడలెన్నొ గడియించున్ చల్లగా మా వెన్న సంగ్రహించున్
తల్లీ! దొంగలౌ కుఱ్ఱల తగఁబెంచున్ పెల్లుగ బంతులయాటను ప్రేమించున్
2. పాపముచీకట్ల ప్రొద్దున మేలాంచున్ ప్రతివీధి పెరుగుకుండల పగుల్చున్
ప్రాపై జగముల నుద్ధరించున్ బ్రహ్మానందమున సంచరించున్
3. మరి కౌస్తుభము దిద్ది కనుచుందువే మా వాడే సుగుణముల మణియందువే
మరు మించు కోటీర ట్లనుకొందువే మల్లుల పై పోరు నేర్పు వినుచుందువే
4. వెన్నదొంగని చర్య లెన్నగలమే వ్రేపల్లె నందాదుల పుణ్యఫలమే
విన్న శాశ్వతగతికి తావలమే చెన్నొ నారాయణతీర్థ వాక్జాలమే

వ. ఓచెలీ! యశోదా! నీయొక్క యశోదాత్వము తగియున్నది. భగవంతుని లక్షణములు గలిగిన నీ కుమారుడు గోపబాలకులచే చుట్టుకొనబడ్డవాడై, బలరాముని సహాయముతో, అక్కడక్కడ చేతి కందనంత ఎత్తైన యిండ్లలో కట్టబడిన ఉట్లలో నుంచఁబడిన పెరుగుపాలను సంగ్రహించు నుపాయములను బాగుగా తెలిసిన వాడై, గోపబాలురకుఁ గూడ ఆ యుపాయములను తాను చేయుటచే నేర్పుచు, ముముక్షువులను పైకి ప్రాకించుటలో నేర్పరియా యోగివంటివాడై, అచ్చటచ్చట పెరుగు, పాలు, వెన్న మొదలైనవి కంఠమువఱకు తాను గ్రోలువాడై, యితరులచేత త్రావించుచు, అక్కడనున్న గోపబాలురకు, పిల్లులు మొదలైన జంతువులకును పోయుచు, ఒక్కొక్కచోట చిగురువంటి చేతులలోనున్న బెత్తములచే నుట్లలోని కుండలకు రంధ్రములు చేసి, వానినుండి కారుచున్నపాలు, పెరుగు ధారలను, తాను త్రాగుచు యితరుల చేత త్రాగించును. మఱియు భాండముల పగుల్చును. ప్రపంచ మంతట వ్యాపించి నిత్యము, సిద్ధము, విపులతరముఅయిన, పరమా

మన్యాంశ్చ తర్పయన్; ముఖ్యప్రాణ ఇవ వాగాదీ నశ్రాంతో విశ్రాంతిస్థాన మితరేషాం నిజానుచరైస్సహ సానంద మిహా విహరతి నందసూనుః. 27

శ్లో॥ వీథ్యాం వీథ్యాం వ్రజభువి సుఖం సంచరంతం ముకుందం
మధ్యే మధ్యే ఘృతదధిపయః పాయయంతం పిబంతమ్,
బుద్ధ్వా బుద్ధ్వా వహ మిహ మితి స్వాంత మాభాసయంతం
భూయోభూయః సుత మనునయం త్యాహచేదం యశోదా. 28

13 కాంభోజిరాగము - చాపుతాళము.

ప. ఆయాహి మాధవ కృష్ణ - హేకృష్ణ - ఆయాహి

1. సంగవసమయేఽతీతే సవితరి మధ్య మాగతే
మంగళా చారోచితే త్వయి
అంగజ సలిలావృతే అధిక శ్రమసంయుతే
అంగజ! ఖేలనై రలంతే - హేకృష్ణ

2. చంద్రమండల సమాన చారు దధిఖండ ఫేన
సాంద్ర నవనీతాద్యాహారం.
మందిరే మమగృహాణ మంజునూపురాభరణ
సుందర సుఖయ సాదరం - హేకృష్ణ

3. పల్లవవ దతికోమలపాద పంకజయుగళ
మల్లికా జాజి సుగంధిత
ఫుల్లపంకేరుహ దళభూరినేత్ర సుకపోల
పల్లవీ మానసాలంకార - హేకృష్ణ

4. ఆలోలమణికుండల అనవద్యమౌక్తిక జాల
బాలభావ! ఖేలనలోల!
నళినసుందరనాభ నవనీతాహారవిలోభ
నారాయణతీర్థసులభ - హేకృష్ణ

నందరసముచే తృప్తుడైనను, స్వేచ్ఛగా గ్రహించిన మూర్తి గల వాడగుటచే ఈ పెరుగు, పాలచే తృప్తతను, పొంది ఇతరులచేత పొందఁ జేయుచున్నాడు. ముఖ్యప్రాణము, వాక్కు మొదలైన ఇంద్రియములకువలె తాను ఇతరులకు విశ్రాంతిస్థానముగా నుండి విశ్రాంతిలేని ఆనందముతో అనుచరులతో నందుని కుమారుడు విహరించుచున్నాడు. 27

ఉత్సాహ :— వెడలి హితులు తాను పల్లెవీథివీథిఁ దిర్గుచున్
తడవ తడవ పాలు పెరుగు త్రావి త్రావఁ జేయుచున్
కడకు బుద్ధి బుద్ధి తానె గాఁగ నిండి వెల్గుచున్
అడరుసుతు యశోద యిట్టు లనునయించె మఱిమఱిన్ .28

13 వ కీర్తన - యశోద కృష్ణుని పిలుచుట.

ప. రావోయి! నాకన్నకృష్ణా! రావోయి నాముద్దులకృష్ణా! రావోయిరావోయి శ్రీకృష్ణా

1. ప్రొద్దున చల్లనివేళ గతించె ప్రొద్దు మధ్యాహ్నమును గాంచె
కొద్దిగ విశ్రాంతి సమయమే తెంచె
నిద్దపుమేను చెమటనించె నిండుగా నలసట వహించె
వద్దిఁక యాటకు తఱియు మించె - నాచిన్నికృష్ణా!

2. చందమామ నిగ్గులజాలు చక్కని పెరుగు నురుగులఁ దేలు
పొందా కమ్మని వెన్నను గ్రోలు
మందిరమున నీకు మేలు మణులనగలఁ గూర్తు తాళు
అందముగ నిదురింపవోలు - నాచిన్నికృష్ణా!

3. పల్లవములలీల మెత్తన, పదములు నీవి నొప్పిగొనెన?
మల్లి జాజి పూల నద్దెదన?
చెల్లు! నీవిరితమ్మికనులన చిన్నిబుగ్గల నిగ్గులన
గొల్లపడంతుల మెప్పులం గొన - నాచిన్నికృష్ణా!

4. తీరా మణుల కుండలముల తేటా ముత్తెపు హారముల
చేరు బాలుర నాట సాయముల
కోరు నవనీత ఖండముల కొందు పద్మనాభ! విమల
నారాయణతీర్థ గానముల - నాచిన్నికృష్ణా!

శ్లో॥ ఇత్యేవం ప్రార్థయంతీ సా గోవిందం నందనందనమ్,
యశసా పూరయంత్యేషా యశోదా సా నయద్గృహమ్. 29

శ్లో॥ ఆనీయ స్వగృహం బాలం సబలం బాలవత్సలా,
నీలమేఘనిభాకారం యశోదా సమతోషయత్. 30

— యమళార్జున భంజనము —

శ్లో॥ కదాచి దాద్ధత్య మనంతవీర్యే
హారా విలోక్యాప్రతిమం యశోదా,
బబంధ దామ్నా త మశేషబంధు
ములూఖలే బాలవిలాసలోలమ్. 31

శ్లో॥ ఆకృష్యోలూఖలం తస్మాద్యమళార్జునమధ్యగః,
బభంజ బలవాన్ కృష్ణ స్తౌ వర్జునతరూ హరిః. 32

శ్లో॥ నారదమునివరశాపా ద్యమళార్జునవృక్షభావ మాపన్నౌ,
యక్షసుతౌ సవిచిత్రందామ్నా బద్ధోప్యమోచయద్బంధాత్. 33

అథ శాపవిముక్తయో ర్యక్షసుతయో రాగమనం
గీయతే—

14 కాంభోజి రాగము - అటతాళము.

వృక్షభావబంధముక్తౌ కృష్ణేన	యక్షసుతా వనురక్తౌ
లక్షితవిషయవిరక్తౌ సతతం	లక్ష్మీపతిపాదభక్తౌ
ప్రక్షీణకల్మష భారతయా హరి	భక్తిసుధారసగిర ముద్గిరన్తౌ

శ్లో॥ తం తుష్టువతు రత్యంత సంతుష్టౌ దివ్యసుందరౌ
కుబేరతనయా యక్షౌ దామోదర మరిందమమ్. 34

కం. ఈరీతి కృష్ణు లాలన
హరించి యశోద చనవు సల్పుచు మైమై
చేరిచె గేహము; నంద కు
మారుడు గోవిందుడనసె మాతృహితోక్తిన్. 29

కం. తనయుని హితులన్ రాముని
తనయింట యశోద తన్పఁ దనియించె సుతున్
ఘననీలవర్ణు, భక్తులఁ
దనుపన్ తృప్తుండుగాడె దాసవరదుడున్. 30

గీ. అతిశయోత్సాహియౌ కృష్ణు నమితమైన
దుండగము నొక్కటింగని దుడుకుతనము
నాప, బాలఖేల విలాసు నఖిల బంధుఁ
బట్టి త్రాటితో రోటికిఁ గట్టె తల్లి. 31

సుగంధి: తల్లి రోటఁగట్టి యేగ! తానుఁ దాని లాగుచున్
దొల్లఁద్రోసి, నవ్వుతో, నటుల్ నిటుల్ పెనంగుచున్
మెల్లమెల్ల మద్దిచెట్ల మేటిజంట సందునన్
అల్లఁదాపి, యీడ్వ చెట్లు లంతఁ గూలె నార్భటిన్. 32

కం. బంధమ్మున దానుండియు
బంధము విడిపించె వృక్షభావగతులకున్
సంధిల నారద శాపము
నంధులౌ యన మహిమ విడిన యక్షసుతులకున్. 33

వ. ఇక శాపము తీరిన యక్షకుమారులయొక్క ఆగమనము గానము చేయఁబడును.

14 వ కీర్తన

చెట్లజన్మమువదలి శ్రీకృష్ణుదయప్రేమ చెంది రా యక్షసుతులు
పాట్లులోట్లులేని పదవినిగని శ్రీహరికి భక్తి పాద ప్రణతులు
కోట్లుసమర్పించి కోమలవాక్యముల నిట్లుగానముసేసిరింపైననన్నుతులు
కం. వారలుయక్షోత్తములుకుబేరుసుతులుదివ్యరూపవిభవులు, శ్రీశున్
జేరిముదముననుతించిరుదారులురిపుదమనుకృష్ణుదామోదరునిన్.

15 కళ్యాణిరాగము - ఆదితాళము.

ప. దామోదర తావక పర భావ మహం సదా జానే

అ. శ్యామధామన్ భూమన్ సామాదిసర్వనిగమవాసంజానే

1. పుండరీకపురమధ్య పురుషభావేనసిద్ధం
చండభానుకోటిప్రకాశం చిద్ఘనాకాశం
పండితపరిభావితం పాపసంఘవివర్జితం
ఖండితమాయావిలాసం కారణమఖండరసం

2. సత్యకామాదిగుణకం సర్వహృదయాభాసకం
నిత్యమంగళనివహం నిర్గతమోహం
ప్రత్యయబాధితశోకం ప్రతిభాతసర్వలోకం
మృత్యుజన్మాదివిరహం సత్యలోకాది సర్వదేహం

3. కమలాసనాదిగీతం కామయానాదిఫలితం
శ్రీమదశేషవిభవం ధీరానుభావ్యం
సమరసతయా నిత్యం విమలయోగి విదితం
అమరరమ్య శ్రీగోకుల కమనీయ గోపాలశరీరం

4. నరకభయవారకం నామరూప నిర్వాహకం
పరిపూర్ణానందదాయకం భక్తతారకం
సురగురుగీతమేకం సూదితాసురనాయకం
నరనారాయణతీర్థ వందితపాదపద్మకం

శ్లో॥ దేవం బ్రహ్మపురాంతస్థం పుండరీకాంతరస్థితమ్,
చిదాకాశం జగద్బీజం వాసుదేవం త మాశ్రయే. 35

శ్లో॥ భగవతి యమళార్జునస్య భంగం
కృతవతి గోకులవాసిభి ర్యశోదా,
సపది నిజకృపావిముక్తబంధం
హృది పరిరభ్య చకార మంగళాని. 36

15 వ కీర్తన - యక్షకుమారులు శ్రీకృష్ణుని స్తుతించుట.

ప. దామోదర ! పరమాత్ముడవని   మేమెఱుగుదు మెప్పుడైన
అ. ప. శ్యామలకాంతులమహిమని   సామగానముల వేదమంత్రముల
1. పురుషోత్తమ నీసేవదొరకున్   పుండరీకపురమునన్
వరలుసూర్యులకోటిప్రైమదిన్   వరవిజ్ఞానమునన్
నెరసులన్నిటిఁ బాపెదవుగా   నెరివిజ్ఞానుల భావనన్
విరియ జేయుదుమాయ నెచటన్   పరిపూర్ణమా పెంపునన్
2. తలపులెల్లను సుఫలమొసగన్   వెలిగెదెల్లర మనసు లెసగన్
నెలవుగా మేలెందుఁ బెరగన్   నెఱయు మోహము తఱుగన్
అలఘుధిషణన్ వెతలుతొలగన్   అఖిల జగములు దీప్తి వెలగన్
పొలసి పుట్టుట లేకయుండన్   పుణ్యలోకములెల్ల నిండన్
3. కోరుగ మనము భక్తులొందన్   కొలుచు బ్రహ్మపాటలందున్
శ్రీరహిన్ పూర్ణశుభములన్   ధీరుల భావములన్
తీరైన సమరీతులొనరన్ '   తెలిసి యోగులు దనరన్
చేరి సురలు మ్రొక్కగోకుల   శ్రీరమణున్ గోపాలదేవున్
4. నరకభయము తీర్చుటకే కద   నామరూపము లొందితౌగద
పరిపూర్ణానందమొసగుట   భక్తుల నేలుటకే కద
గురువుగానము నీకొనర్చుట   క్రూరముఖ్యుల నణచుటకు గద
సరసమా పాదమునఁ దనరుట   వరనారాయణతీర్థునకై గద

ఆ. వె. అఖిలలోకబీజమైన చక్రమునందు
ఘనచిదాత్మజఠర గగనమందు
హృదయపుండరీక సదమల స్థలమందు
బ్రహ్మపురిని వెల్గు ప్రభుఁ గొలుతుము. 35

కం. దొరలించె కృష్ణుఁ డర్జున
తరువుల నని యచటివారు తన కెరిగింపన్
త్వరఁజని కట్లూడ్చి కృపన్
మరి సుతు నెద హత్తి సల్పె మాత శుభవిధుల్. 36

గ. అథ కదాచి దరవిందలోచనే భగవతి వాసుదేవే సబలే గోప బాలబృంద పరానంద సుధామహోదధిపూర్ణ శశాంక బింబే స్వకుక్షిపరిరక్షితానేకకోటి బ్రహ్మాండనాయకే కృత్రిమమానుష బాలచాపలేన సందర్శితమృద్భక్షణాదిచరితే సుచరితే విహరతి - తదీయలీలావిలసిత తచ్చరితం - బలభద్రముఖా దాకర్ణ్య స్వకీయ బాలహితైషిణీ దండోద్యతకరా సంతాడయంతీవ తత్సవిధమాగతా యశోదాభయా దివ ముఖవిదారణం కుర్వతి తస్మిన్-సకల మపి జగదండ మాత్మానం సవిస్మయ మాలోకయామాస. 37

శ్లో॥ కర్తారం సర్వలోకానాం మాయామానుష బాలకమ్
కుక్షౌ సంరక్షితాశేష ముచ్చైః స్తౌతీతి సాదరమ్. 38

16 శంకరాభరణరాగము - త్రిపుటతాళము.

ప. హరి మీడే శ్రీహరి మీడే - దేవం - హరి మీడే

అ. గురుతరాసుర భారహర మహ మీడే

1. అఖిలాండకోటిబ్రహ్మాండనాయక మిహ నిఖిలభువనకర్తారం
ప్రకటితనిజవిశ్వరూప మనామయ మఘటితఘటనాకారం

2. స్వర్ధామమస్తకసూర్యచంద్ర నయనవిధ్వస్తమోహ మహం
వర్ధితాఖిలవేదవాచ మాశాశ్రుతి మనిలాసు మఖిలదేహం

3. విశ్వహృదయ దేశవిపులమహీచరణశాశ్వతానందఘనం
నిశ్వసితాగమనిర్మలవిజ్ఞాననిత్యకల్యాణనిదానం

4. భక్తజనసమూహ భద్రదదం భవభయముక్తమమరమృదుగీతం
ముక్తసంగమునీంద్రముక్తిదాననిపుణమూలమాగమబోధితం

5. తరణిశశిమండలకోటికోటిభాస్వర మరవిందభవకారణం
హరిభక్తిశివనారాయణతీర్థకృత మిద మఖిలపాతకహారణం

వ. అంతట నొకనాడు, పద్మాక్షుడు భగవంతుడు అగు వాసుదేవుడు, బలరామునితో, గోపబాలురసమూహముతో, పరమానందమను సముద్రమునకు పూర్ణచంద్రుడై వెలయుచు తన కుక్షిలో రక్షింపబడు, అనేకములైన బ్రహ్మాండములకు ప్రభువై, కల్పించుకొనిన, మానవ బాల్యచాపల్యము చూపుచు మన్ను భక్షించుట మొదలైన, శుభలీలలతో విహరించుచుండెను. ఇట్టి లీలలచే నొప్పువిధమును, బలభద్రుని మాటవలన విన్నదై, యశోద తన కుమారునకు మేలు కోరునదై, బెత్తమును చేతబూని కొట్టఁబోవునట్లు, భయపెట్టి శ్రీకృష్ణుని నోరు తెఱపించెను. అపుడు తన కుమారుని నోటియందు సమస్తమైన బ్రహ్మాండమును, తన్నుకూడ ఆశ్చర్యముతో చూచెను.

ఆ. వె. సర్వలోకకరుని సర్వంబునుం దన
కుక్షిలోన దాచు రక్షకు, పరు
మాయమించు సుతుని మనుజబాలక రూపు
సన్నుతించె తల్లి సాదరమున. 28

16 వ కీర్తన - యశోద కృష్ణుని స్తుతించుట.

12 కాంభోజీరాగము - ఆదితాళము.

ప. శ్రీగోపాలక మేక మేవ దైవతం హృదయే
అ. ఆగమారవింద బృందహంస మాకలయే

1. సర్వలోకైకశరణ్యచరణారవిందం
దుర్వినీతమదభంగదోర్దండబృందం
నిర్విశేషనిరంతరనిర్మలానందం
గీర్వాణగంధర్వకోటిగీతగోవిందం

2. నిజజనస్వర్గాపవర్గనిత్యదాతారం
అజ మవ్యయ మాదిదేవ మనుపమాచారం
విజయసారథి సుశేషవిదుషా మాధారం
భుజబలనిర్జితవైరిభూపాలశూరం

3. లక్షితసర్వభువనలక్షణ మేకం
పక్షిరాజవాహనం విపక్షశిక్షకం
కుక్షిగతజగదండకోటిధారకం
అక్షీణగోకులనివాసలక్ష్మీనాయకం

4. నారదాదిమునిగేయనామధేయకం
నామరూపనిర్వాహక మామ్నాయమానకం
వారిజాసనాదివినుతవారితశోకం
నారాయణానందతీర్థానందదాయకం

శ్లో॥ ఇత్థం గోపాలకైర్గీతో భగవాన్ భక్తకామదః,
గోభిర్గోపాలకైః కృష్ణో గోకులం పునరాగతః. 27

ఇతి శ్రీ నారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపాలనవర్ణనం నామ - చతుర్థతరఙ్గః.

12 వ కీర్తన - గోపబాలకులు శ్రీకృష్ణుని స్తోత్రము చేయుట.

ప. శ్రీగోపాలునే దేవుచిత్తమున గొలుతుఁ

అ. ప. ఆగమములను పద్మముల హంసను దలతుఁ

1. సకలజగముల నోము చరణాబ్జములవానిఁ
వికలుల మద మడంచు వేయిచేతులవానిఁ
అకలంకముగ నిండు ఆనందమువానిఁ
ప్రకటగీతగోవిందమును పల్కు సురగంధర్వులవానిఁ

2. దాసులకు స్వర్గము మోక్షము దయచేయువానిఁ
వాసి, తరుగు, మొదలు లేని వరచరితవానిఁ
భాసిలి పార్థసారథిగ భక్తవిదులఁ గాచువానిఁ
తా సకల శత్రురాజుల దండింపగలవానిఁ

3. లక్షించి జగతి కోరు లక్షణములవానిఁ
పక్షిరాజు నెక్కి వైరుల శిక్షించువానిఁ
కుక్షిలో లోకముల నెన్నికోట్ల దాచువానిఁ
రక్షించి గోకులమున పెంపౌరవు నేలువానిఁ

4. నారదాది మునులు పొగడు నామధేయమువానిఁ
పేరు పెంపుల దాల్చి శ్రుతులఁ పేర్కొనబడువానిఁ
భారతీపతి పొగడ, వెతలఁ బాపుచున్నవానిఁ
నారాయణతీర్థునకు, నానంద మొసగువానిఁ

కం. నుతియించు గోపబాలుర
నతిదయఁ గని కృష్ణుఁ డేగ నావులగమితో
హితులును గోపికలును స
మ్మతితో గోకులమునందు మన్ననసేయఁ. 27

ఇది శ్రీ నారాయణతీర్థులవారిచే రచింపబడిన, శ్రీకృష్ణలీలాతరంగిణి
యందు శ్రీకృష్ణగోపాలనవర్ణన మను నాల్గవ తరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి-సంస్కృతము

పఞ్చమతరఙ్గము.



—♦ కథాసంగ్రహము ♦—

శ్లో॥ గోపీవస్త్రాపహారాఖ్యం చరిత్ర మభినీయతే,
గోవర్ధనాద్రే రుద్ధార శ్చరితం హరిణా కృతమ్. 1
పాత్రప్రవేశ స్తు పున ర్నందో గోప్య స్తతః పరమ్,
బలకృష్ణౌ తతః కృష్ణకృతం వస్త్రాపహారణమ్. 2
ఉద్ధృత్య రక్షితే చాస్మిన్ గోకులేద్రిం కృతా స్తుతిః,
ఇంద్రేణ కామధేన్వా చ కృష్ణస్యాత్రైవ సంగ్రహః. 3

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - తెనుగు

పఞ్చమతరఙ్గము.



—♦ దోహరలు ♦—

గోపీవస్త్రాపహారణ మనబడు గూఢార్థ కథన మిందున్
శ్రీపతి గోవర్ధనగిరిఁ దాల్చిన చిత్రనాటకము నందున్. 1
పాత్రలుగా నందుడు గోపాలురు ప్రవేశమాదురు మరలన్
సూత్రధారి శ్రీకృష్ణు డన్నతో శుభవిలాసములు వరలన్
చిన్నిగోపికల చీరల దాచును; చేరి మ్రొక్క మని యిచ్చున్
ఉన్నతగిరి పైకెత్తును, రక్షణమొగి గోకులమున కిచ్చున్. 2

గోకులమెల్ల నుతింతురింద్రుడును కోరి కృష్ణుదయఁ బొందున్
శ్రీకృష్ణునకున్ సురగవి సేయును క్షీరాభిషేక మిందున్. 3

— గోపీవస్త్రాపహరణము —

శ్లో॥ నితంబినీగణం హ్రదే దిగంబరం విలోక్య తత్
వరాంబరం బహిఃస్థితం కరాంబుజే సముద్వహన్
బహూన్నతే తటద్రుమే మహోన్నతో హరిః స్థితో
వదన్ విచిత్రనర్మ తం హస న్ననాయతే దృశమ్. 4

శ్లో॥ బధ్వా దుకూలం శాఖాగ్రే కుతూహలతయా హరిః,
వల్లవీవల్లభః కృష్ణో హస న్నిద మువాచ తాః. 5

1 కేదారగౌళరాగము - త్రిపుటతాళము.

ప. ఆయాహి వ్రజయువతిబృంద త్వరయా
మాయాహి సలిలే దూరం

అ. ఆయాసో మా భవతు అల మధునా తవ
తోయక్రీడయా వరయా

1. సరిణామవిరసఫలోదయకర్మణి - పాటవ మతివితథం
పరిణామవిరహితపరమపురుష మేవ - భజ జగదేకనాథం

2. పరిగృహాణ భువనబాహ్యాదృగావరణం - పరిహరసి వృథాకథం
పరమబాంధవ స్తవ ప్రకట మేవ వదతి - పరిహారఖేలనబంధం

3. ఆనందమయభువనే తవ జననీ - సానంద మనుసరతి
మాయాతీతవపుషం మాధవమేవజనకం - మానయమానయసతి

4. హరివిరచితపరిహాసకథారసగౌరవసంస్మరణం
గురుభక్త శివనారాయణతీర్థకృతమిదం - గోవిందజనభూషణం.

శ్లో॥ గోవిందం గోపికానందం వదంతం నర్మశర్మదమ్
పున్నాగవిటపాగ్రస్థం పుణ్యపుంజఫలోదయమ్. 6
భక్తానుగ్రహసువ్యగ్రగృహీతాద్భుతవిగ్రహమ్,
ఇత్థం గోప్యో జగుః కృష్ణం కంఠదఘ్నజలే స్థితాః. 7

—♦ మత్తకోకిల ♦—

చాటుచెర్వున వట్టిఘేనుల చానలీమట గాంచి తా
వాటుగా గొని, గట్టునన్ గల వారి చీరెల నన్నిటన్
మేటిచెట్టున కెక్కి కృష్ణుడు మేలమాడుచు పిల్వగా
బోటు లాతనిఁ జూచి సిగ్గును బొంది దాగిరి నీటిలో. 4

ఆ. వె. వేడ్క గొమ్మకొనల వ్రేలఁ జీరెలఁ గట్టి
వల్లవీ మనోజ్ఞ వల్లభుండు
కృష్ణు డింత నవ్వి కీరవాణులతోడ
సరసవచనరచన వరలఁ బలికె. 5

1 వ కీర్తన – జలక్రీడలు సేయు గోపకలను శ్రీకృష్ణుడు హెచ్చరించుట.

ప. నారీమణులార! రండు! తీరమింక గలదు
దూరాన లోతౌ నీరుండు! పోవలదు

అ. నీరునం దాడుట! మీరు శ్రమలఁ గూడుట
నేడు చాలు! తడియు టింక తగదు!

1. విరసమౌ ఫలమే పరిణామమౌ పనుల నెరప నేర్పు గొనిన మేలేమి
పరమాత్ము జగదీశు భజియించి పర్వ్వేని పదవిగోరుట కింకు రారేమి
2. పయివారు చూతురేమో! పడఁతుల్ వీడనాడె పయిచేలముల,నిట్లు దూరమునన్
దయతో చనువుతోడ తరుణులార! పలుకుచుంటి తాళుఁడాట చాలు నీరమునన్
3. సంతోషమింట వెలయు జననీ మాతల్లులు కరియాని మిమ్మనుసరింపన్
కాంతలార! మాధవుని భ్రాంతులన్నిటిమించువాని గడులెస్స మీరు సేవింపన్
4. పరిహాసముగ, గోపతరుణులకు నీతి తెల్పు సరసమౌ శ్రీకృష్ణవచనముల్
గురుభక్తు లలరారు వరనారాయణతీర్థ హరిపరమౌ రచనముల్.

—♦ మత్తకోకిల ♦—

అన్నమిన్నలు గొంతులోతగు నా జలమ్ముల దాగుచున్
సన్నుతించిరి, భక్తచంద్రకు సంతసంబగు చెన్నులన్
పున్నమన్నిట వన్నెమిన్నగ పొందునంద మిదానవన్
పొన్నచెట్టున కల్కి-పల్కుల, పూలరంగని కృష్ణునిన్. 6, 7

2 పున్నాగవరాళిరాగము - ఆటతాళము.

ప. శ్రీకృష్ణ తావకమహిమా కేన వర్ణ్యతే
అ. లోకాలోకనావరణం లోకేశ దేహి నౌమి తే

1. పున్నాగ రాజాధిరూఢ పురుషోత్తమ
ఉన్నత వంశవిస్తార ఛిన్న పాపాఖండిత
2. శాఖాగ్రలక్ష్యసద్విగ్రహ శం విధేహి భో
శోకసాగరా దుద్ధర మాం శుద్ధభావం సందర్శయ భో
3. నందయశోదా నందన నళిననాభ
సుందర హాసవిలాస సూచిస్త్రైరఖిలం విమలాభ
4. సర్వకామాది గుణాకర సర్వపాలక
శర్వరీనా యకానన శాతకుంభవర్ణవసన
5. గోవింద కింకరవామ గోపబాలక
నవ్యగోపీ గీతమిదం నారాయణతీర్థరచితం

—♦ శ్రీకృష్ణ గోపీసంవాదము ♦—

శ్లో॥ గోపీభిః ప్రార్థితః కృష్ణో గోవిందో భూర్యనుగ్రహమ్,
కుర్వాణ స్తాసు సంవాదం భూయోప్యకృత సాదరమ్. ౬

3 ధన్యాసీరాగము - ఆటతాళము.

1. కృష్ణః. ఆవరణం మమ న హి తే దాతుం
భావయ గోపవధూజన బృంద
2. గోప్యః. దేవ య దావరణం మమ నీతం
దేహి విభో భవతా త దనంత
3. కృష్ణః. నీతం నైవ మయా పరకీయం
నైవ మ యా వరణం నిజదృష్ట్యా
4. గోప్యః. ఆహ గృహాణ భ్రీపా నితి పూర్వం
దేహి త దావరణం మమ బంధో

2 వ కీర్తన - గోపికల నర్మోక్తి.

ప. శ్రీకృష్ణ! నీమహిమవర్ణనము   సేయనేర్తుమే
అ. లోకులకు చాటౌ నావరణము   లోకేశ! యీయవోర్తుమె
1. ఉన్నతవంశమువారు లోపముల   మన్నింపకుంట మేలా?
అన్నిటపూర్ణులు పురుషసత్తములు   పొన్నను బ్రాకుటేలా?
2. నమ్మిన మావెత బాపి సుఖమ్మొడ   నాయకులాగెదరే?
సమ్మతితో శుభరూపము జూపక   కొమ్మల డాగెదరే?
3. నలిననాభు లిల వెలయుట మహిమ్మ   నవ్వుల దెప్పుటకా?
అల యశోదనున్ నందు మప్పుట   మమ్ములనిక ద్రిప్పుటకా?
4. అన్నిటి నేలు గుణాఢ్యులు నెన్నగ   సన్నియు గోరెదరా?
చెన్నగుమోమున పీతవస్త్రమ్మున   చెల్వల జేరెదరా?
5. గోవిందులు గోపాలురు మమ్మున్   గొని నియమించెదరా?
భావింపుచు నారాయణతీర్థుల   పాటల మించెదరా?

కం. వల్లవకుమారికలు తను
నుల్లాసముతోడ బ్రార్థనోక్తుల వేడన్
పల్లవపాణుల వేడ్కకు
సల్లాపము కృష్ణు డిట్లు సలిపెను దయతోన్. 8

3 వ కీర్తన.

1. కృష్ణుడు. మీ యావరణము - మాయలా చీరలా
మాయొద్ద నీవే - మానినులార
2. గోపికలు. మా యావరణము - మంచిచీరలే
మాధవ! కొంటి వీవే దయవార
3. కృష్ణుడు. పరుల యావరణ నెరి చీరల గొన
అరయ మాయ నా కావరణ మగున?
4. గోపికలు హరి! కొమ్మంటివి - యావరణములన
కరుణ నిమ్మ నీ - సరస నవె పయిన

5. కృష్ణః. అక్షినిమీలన మేవ మయోక్తం
సాత్విహ తు గృహాణావరణం

6. గోప్యః. లోకాలోకనవిహితావరణం
లోకేశ్వర మమ దేహి సముదితం

7. కృష్ణః. లోక స్యావరణం న విధాతుం
లోకే కోపి సమర్థః పురుషః

8. గోప్యః. కశ్చన నాలోకయతి యథాస్మాన్
కలయ తథా విధ మే వావరణం

9. కృష్ణః. లోకో నాలోకయతి హి లోకే
లోకం కశ్చన క మపి విరోధాత్

10. గోప్యః. లోక్యా ఏవ వయం పరభోగ్యాః
లోకే శావరణం తు విదేహి

11. కృష్ణః. తర్హి తదావరణైరల మల్పైః
తస్య న కించి దలోక్య మిహాస్తి

12. గోప్యః. కి మిద మలౌకికసిద్ధావరణం
కే వా వయ మిహ లజ్జాభరణాః

13. కృష్ణః. యుక్తిసహం నహి భవదావరణం
యోగిభి రత్ర మీమాంసిత మబలాః

14. గోప్యః. అస్మాభి ర్న విధేయం కి మపి
హ్యావగత మచ్యుత త ద్వద భగవన్

శివనారాయణతీర్థసుగీతం
శ్రీహరిగోపీజనసంవాదం

శ్లో॥ ఆబాల్య మేత ద్వ్యస్మాక మబలాః కేవలం మతమ్,
ఉభాభ్యామేవ హస్తాభ్యాం గృహ్ణంతు వసనాని వః. 9

5. కృష్ణుడు. కన్నులు మూసిన - కాంతల కగునే
చెన్నౌ నావరణం బిది తగునే
6. గోపికలు. ఎన్నగ సతులకు నీయగఁ దగునే
ఇతరులు చాటగు నావరణగనే
7. కృష్ణుడు. పరుడెరుగని యా - వరణము నెసగన్
పురుషుం డెవ డొప్పును మీ కొసగన్
8. గోపికలు. ఒరు లెఱుగని యావరణము నసిగన్
విరచింపుము మా కిరవై పొసగన్
9. కృష్ణుడు. లోకులు గాంచరు లోకమును సరిగన్
లోకము వేర్వేరా క్రమ మొసగున్
10. గోపికలు. లోకుల కగపడ మా కహిత మగున్
లోకేశ యావరణ మా కీయం దగున్
11. కృష్ణుడు. వరచేలము లావరణము లౌనే
పరుని యెరుకలకు తెర లవియౌనే
12. గోపికలు. పరమమైన విట పల్కౌగ నౌనే
వరలు లజ్జగతుల తరుణుల కౌనే
13. కృష్ణుడు. సరిగ యుక్తికిది సమ్మతి గాదే
సరి! యోగుల సాక్ష్యము గొనరాదే
14. గోపికలు. సరియుక్తుల మేమరయము! వాదే
హరి! విధేయులకు నానతి యేదే

వర గోపీకృష్ణ సం - వాద వచనములే
గురునారాయణతీర్థ సరస రచనములే.

ఆ. వె. అబలలైన మీకు ననుమత మౌగదా
చిన్ననాటనుండి కన్నెలార!
ఎత్తి రెండు చేతు లీవస్త్రముల గొంచు
సిరియు వరశుభాళి సిద్ధ మగును.

శ్లో॥ ఇత్యుక్త్వా వసనాన్యాసాం దత్వా గోపాలకైస్సహ,
అవరుహ్య తరోః కృష్ణః ప్రయయౌ స్వగృహం ముదా. 10

— గోవర్ధనోద్ధరణము —

శ్లో॥ ఇంద్రయాగ సమారంభం నందాదీనాం విలోక్య సః,
ఐశ్వర్యం ఖ్యాపయన్ స్వీయం నంద మాహేద మచ్యుతః. 11

4 యదుకులకాంభోజీరాగము - అటతాళము.

ప. ఇంద్రయాగ సమారంభ సంభ్రమ - మిహతు ముధా మన్యే
అ. చంద్రరవిపావక ముఖసురవర - పరిగణిత విభూతిరయంహితాత
1. సకలలోకజనకం సకలాగమ-సంబోధితమహి మానమనింద్రం
ప్రకటిత జగదణ్డ కోటివదనమిహ-సాక్షాదేవవిహాయ మహేంద్రం
2. వనచరాహివయం వనపర్వత-వర్ధితభువి వనమేత దధునా [ధినా
అనుపమాన్నరసాదిభిచర చలేంద్ర-మనుపమమారాధయామోవి
3. గిరివనసరి దమర నరఖగాదిషు-పరిపూర్ణబోధరస మాగమవిదితం
హరిమిహగోవర్ధనగిరియుత-మచ్యుతమేవ భజామోనిరతం
4. నందనందన గీత మిదం భువినందగోపహితం మహు రధునా
నందయోగివి చింతితమనుశివ-నారాయణతీర్థ కృతమితి విధినా

శ్లో॥ గోవర్ధనగిరేః పూజాం గోవిందవచనాదరాత్,
చక్రు ర్నందాదయ స్తూర్ణం సవనస్య గవాం తథా. 12

శ్లో॥ క్రుద్ధస్య తస్మాదింద్రస్య వవృషు స్సతతం ఘనాః,
గోకులం వ్యాకులం తస్మా ద్విలోక్య ధృతవాన్గిరిమ్. 13

శ్లో॥ ఛత్రీకృతగిరిరాజే రక్షితగోపాల గోధనసమాజే,
గోవిందేతమనంతం భక్త్యా గోప్యో జగుః పరం తుష్టాః. 14

ఆ. వె. ఇటుల సెలవొసంగి, యింతుల రంజించి
చీరెలిచ్చి వారి నూరి కనిపి
ఆక్ష వెంట దూరమందు గోవులమేపు
హితులతోడ కృష్ణు డింటికేగె. 10

గీ. ఇంద్రయాగవార్షికమున కెల్లవారు
నుత్సవారంభులౌట నచ్యుతుఁడు చూచి
శక్రుపై నీశ్వరత్వంబు చాటఁ దలఁచి
పలికె నిట్లని నందగోపాలునొద్ద. 11

4 వ కీర్తన.

ప. ఇంద్రయాగము సేయు! నీసంభ్రమము తండ్రీ!-యెల్ల వృథయని యెంచరే
అ. చంద్రసూర్యులగ్ని సర్వసురతతి జగతి-సకల మాతడే యెంచు సత్యమ్ముగాంచరే
1. వెలయించి లోకముల వేదములబోధించి-విభులందఱను మించి శుభ మెంతొ నించి
లలివాస్తున నెజగముల నెన్నింటినో గాంచి-యేలెడువాని నెంచరే! అమరేశునట్లుంచి
2. మనమిగా గోవులు దిరిగి దనరు గిరులు కొలకులు వనములు వర్ధిల్లు నీవసుధపై గాదా
మనకోషధుల పంటలను పచ్చికలనిచ్చు ఘనమౌ నీగిరి కారాధన సేయరాదా
3. గిరుల నదుల నడవుల సురల ఖగముల వరలునని శ్రుతి పొగడు పరమానందున్
హరి నీ గోవర్ధన గిరిలోఁ గనఁగలము కాన హరికై గిరికే పూజలర్పింతమిందున్
4. నందగోపాదులు నమ్మఁ బల్కిన గోవిందుని వాక్యము లానందమున వినుచున్
సందాదియోగులు నతులై మతినుతి సేసిరి-నారాయణతీర్థుని నవ్యరచన యనుచున్

కం. గోవిందు వచనవాదము
భావించు సురేంద్రుపూజ బదులుగ నంతన్
గోవులు మేయు నిరవుగల
గోవర్ధనగిరిని గోపకులు పూజింపన్. 12

గీ. అందులకు వజ్రి కోపింప నంబుదములు
ధారగా నిరంతరవృష్టి ధరణి నింప
గోకుల మ్మాకులత ముంపుగొనుట జూచి
కృష్ణు డెత్తె గోవర్ధన గిరివరమును. 13

కం. గిరి గొడుగు నట్లు పట్టుచు
హరి గోకులగోధనముల నట రక్షింపన్
పరితుష్టి వినుతి సేసిరి
పరమున్ గోవిందు కృష్ణు భక్తిన్ వ్రేతల్. 14

5 ముఖారీరాగము - అటతాళము.

ప. గోవర్ధనగిరిధర గోవింద
గోకులపాలక పరమానంద

అ. శ్రీవత్సాంకిత శ్రీకౌస్తుభధర
భావకభయహర పాహి ముకుంద

1. పురుహూతముఖవి ఘాతసుచతుర
పురుషోత్తమ పూరితజగదుదర
మేరుభూరిధై ర్యాఘవిదూర
మీనకేతుశత కోటిశరీర

2. అమితకల్యాణగుణ అగణితలీల
అపరిమితానంద ఘననందబాల
శమితదైత్యదంభ శాంత్యాదిమూల
విమలమానసవృత్తి విలసితశాల

3. వహతోజగదండ కోటీస్త వేదం
వరద కిమద్భుత మచలేంద్రవహనం
మహనీయకీర్తి మా వహసి దేహి ముదం
మాఘవనం మద మపనయసికథం

4. ఆనందామృత వారిధిఖేల
అలఘుపరాక్రమ అనుపమలీల
శ్రీనందాత్మజ శ్రితజనపాల
శ్రీకరకిసలయ లాలనలోల

5. పాటితసురరిపు పాదపబృంద
పావనచరిత పరామృతకంద
నాట్యరసోత్కట నానాభరణ
నారాయణతీ ర్థార్చితచరణ

5 వ కీర్తన.

ప. గోవర్ధన మెత్తినావు! గోవింద!
గోకుల మోమితి, వెల్లరు కూడిముద మొంద

అ. ప. శ్రీవత్స మలరార శ్రీకౌస్తుభ మొప్పార
భావించు భక్తుల భవ భయముఁ దీర్తువౌ ముకుంద

1. నిలిపినా వింద్రయాగము నేర్పు మీరంగ
బలు నీ మగటిమి, జగ ములు నిండంగ
కలుష మెడల బంగరు గట్టుదిట్టము పొంగ
వలరాజుల కోట్ల మింతువు లలి మే నెనయంగ

2. సుగుణంబు లెన్నన్నో శో[illegible]
నెగడి యానందమున నీ [illegible]ల
తెగడి క్రూరుల శాంతి ధీరత నేల
తగు నెలవౌదువు శుభమా ధ్యానముల పాల

3. వరదా! జగములకోట్ల వహియింపలేద?
బరువే! యీగిరియునీ బాహువుమీద
పురరాజుగర్వమును నుక్కడఁపఁ గాద
వరలింతువు నీకీర్తి కరుణ మము నేద

4. ఆనందమా కేళి నమృతాబ్ధిపైన
జానౌ గాంభీర్య మెసగు లీలలోన
శ్రీ నిన్ను చేచివురుల సేవించు పతిపైన
మా నందు సుతుడవౌట మమ్ము నేలుట కేన?

5. క్రూరులను నడవుల కుదిలించివైవ
నీ రమ్యకథ సుధయా నిత్యభూతికి త్రోవ
తీరౌ నగలూని నృత్యము తీర్చెదము రావ?
నారాయణతీర్థుల నతిగైకొను మీవ

—♦ ఇంద్రకామధేనువులు శ్రీకృష్ణుని మతించుట ♦—

అథ దేవేంద్రాగమనం—

6 నాదనామక్రియారాగము - ఆదితాళము.

సహస్రామరసేవిత స్సహస్రాక్ష శ్శతక్రతుః
సహస్రగోత్రభి ద్వజ్రీ శచీనాథో విరాజతే

శ్లో॥ రక్షితే గోకులజనే హరిణా గిరిధారిణా,
లజ్జాభరానతశిరా స్సురరాజోఽభవత్తదా. 15

శ్లో॥ నివృత్తే మేఘసంఘాతే స్వస్థే గోకులవాసిని,
స్థాపితే చ గిరౌ కృష్ణ మింద్రః స్తౌతీతి సాదరమ్. 16

శ్లో॥ శ్రీగోపాల కృపానిధే కరుణయా స్వామి న్మయానుష్ఠితం
క్షంతవ్యం భవతాపరాధశతకం యద్యత్ క్షణే తత్తదా,
ఆదిత్యాదిసమస్తదేవనివహో యస్యాజ్ఞయా వర్తతే
సత్వం సాత్వతపుంగవః శ్రుతిశిరోవాగ్గోపికావల్లభః. 17

7 తోడి (శంకరాభరణ) రాగము - ఆదితాళము.

ప. మామకాపరాధశతం క్షమ్యతాం త్వయా

అ. మామకాపరాధశతం మాగణయాధ వాయుతం
శ్యామవర్ణ శమాన్విత శాశ్వతానందసందోహ

1. అత్యంతకృపాసాగర ఆదిపురుషానాధార
నిత్యద జగదాధార నిహ్నుతాసుర
శ్రుత్యంతవన సంచార శోభనఫల దాచార
భృత్యదయాధృతాకార భ్రమకారణ విదార

వ. అంత ఇంద్రుని ప్రవేశము—

6 వ కీర్తన.

ప. చాల గిరుల వజ్రమ్మున గెలఁచన్ జాలి నూర్ల యజ్ఞము లొనరించెన్
అ. వేలకొలది సురవీరులు గొలువన్ వేయికనుల శచీవిభు డరుదెంచెన్

కం. గిరిధరుడౌ కృష్ణునిచే
పరిరక్షణ గోజనాళి బడయుటఁ గనుచున్
సురరాజు గర్వముడిగిన
శిరమును గడు వంచి నయము సిగ్గును గాంచెన్, 15

ఆ. వె. మబ్బు పట్టువదలి మాయ మై పోయెను
గోకులమ్ము వారు కుదురుకొనిరి
గిరిని తొలుతచోట కృష్ణుండు నెలకొల్పె
స్వామి నింద్రు డిట్లు సన్నుతించె. 16

శా. శ్రీగోపాల! దయామయా! కరుణతో శిక్షార్హు మన్నింపవే
రాఁగా నెప్పటితప్పు లాక్షణమె నూర్లక్ష్ సైచి రక్షింపవే
యోగుల్ సాత్వతు లెంచలేరు నిను వేదోక్తాళినీయాజ్ఞలే
వాగీశార్క సురాళి వర్తనలు నీవాల్లభ్యముల్ మాధవా. 17

7 వ కీర్తన - ఇంద్రుని క్షమార్పణ.

ప. మాయపరాధములు నూఱు మన్నన గోరు
అ. మా యపరాధములు నూఱు మఱి పదివేలైన మీఱు
సేయుమా క్షమ; శ్యామలుధీరు శ్రీశు నినుగన ముద మొప్పారు

1. తొలి నీవై నెలవు మించవ జలధి యన కల్పమాపై నించవ?
కొలిపి మోక్షము భువి భరించవ ఖలుల నొంచవ
అల వేదవని చరించవ? ఫలముశుభ మిప్పించవ?
లలిదయన్ మము మన్నించవ? కలిగిన భ్రమ తొలగించవ?

2. కామశతకోటివేష ఖండితనిఖిలదోష
దామోదరో దారభాష దాసపోష
కమలాకృతాభిలాష కామనాకలితాశేష
సామగీతా శ్రితాశేష సాధుజన సంతోష

3. ఆదిత్యచంద్రమండలా ద్యంత రాధార నిర్మల
బోధరూపా నందాచల పోషితాఖిల
వేదపురాణాదిమూల వేణుగానక్రీడాలోల
సుందరతరగోకుల శ్రీధర నాథ గోపాల

4. ధారాధరాకార ధీర ఘోరారిసంహార శూర
నీరజనాభ నిరుపమ నిర్మలానంద
పారావార శ్రీవిహార పాపతిమిరభాస్కర
నారాయణతీర్థసంతార నానాగమాంతసంచార

౫. ఇంద్రసహాయార్థ మాగతా కామధేనుః స్వకీయ క్షీరాభి షేకపూర్వకం శ్రీకృష్ణమిత్థ మాహ.

శ్లో॥ నందకుమారక మనఘం నౌమి పరానందఘన మఖిలవంద్యమ్,
సుందరసరసిజనేత్రం మందస్మితసాంద్ర చంద్రికాచంద్రమ్

8 సావేరీరాగము - త్రిపుటతాళము.

ప. నందనందన గోవింద నౌమి తే పదం
అ. మందరభూధరోద్ధార మధురగోపాలకృష్ణ

1. సరససుందరహాస సముదితనిజభాస
నిరసితాంధతమస నిత్యానందరస

2. అపరిమితకరుణ అసురబృందనిర్వారణ
తపనీయాంబరాభరణ దాసపోషణ

3. కలితకస్తూరీతిలక కమనీయఫాలఫలక
లలితత్రివళీపులక లక్ష్మీపాలక

2. స్మరుల నూర్లకోట్లఁ బోలవ? దురితమెల్లను బాపజాలవ?
హరి! దామోదర భక్తిఁ గ్రోలవ? వరభావ లోలవ?
సిరికూరిమి పరతఁ దేలవ? మరికోర్కెలఁ దీర్చి యేలవ?
సరససామము వినుచు తాళవ? సాధులన గరుడుపై వ్రాలవ?
3. భానుచంద్రుల మండలమున లోన పై నాధారశుభముల
జ్ఞానబోధల రూపముదముల సకలత్రాణముల
పూని వేదపురాణముల పొగడఁబడు వేణుగానముల
జానుగా గోకులభూముల శ్రీనిధవి! ప్రభు! గోగణముల
4. నీరదమువలె గర్జించి ధీరతఁ వైరుల నొంచి
సారసము నాభి ధరించి సరిలేని ముదము నించి
శ్రీరవిగ పాల్కడలిమించి చీకటుల పాపములద్రుంచి
నారాయణతీర్థు నెంచి నన్నేలుము శ్రుతి నలరించి

వ. ఇంద్రునికి సహాయముగా వచ్చిన కామధేనువు తనయొక్క క్షీరాభిషేకపూర్వకముగా శ్రీకృష్ణస్వామివారికి ఇట్లు విన్నవించెను.

కం. నందునినందనుని పరా
నందు ననఘు మోముకళల నగవులచంద్రున్
సుందరసరసిజనేత్రున్
వందన మిడి కొలుతు నఖిలవంద్యు ముకుందున్. 19

8 వ కీర్తన.

ప. నందనందను గోవిందు నతిసేతు పదములందు
అ. మందర మెత్తితివి ముందు మధురగోపాలకృష్ణ!
1. చిరునవ్వు నేర్పు యింపు హరి నీతేజంపు సొంపు
ఇరుల తామసముదింపు నెరి నానందంపు పెంపు
2. సరిగె సేల్వ నగల తోడ వరలి యెంతో కరుణ తోడ
సురల భక్తుల గాపాడ తరిమెదా రక్కసుల పీడ
3. లలి కస్తురి బొట్టు వెలయ అలరు నుదుటి సొబగు దెలియ
పులకలు మెయి వళుల నొలయ పొందుగ సిరి నిన్నె కలియ

4. కౌస్తుభశోభితకంఠ కలితశ్రీవైకుంఠ
విస్తీర్ణదయోత్కంఠ వినతశ్రీకంఠ
5. హారిహాయమణినీల హాటకమణికుండల
నరనారాయణలీల నందితాఖిల
6. గోపరమణీనయన కుముదచంద్రవదన
తాపసమానసాయన తాపనాశన
7. శరణాగతహితార్థ శంసితనతపార్థ
వరనారాయణతీర్థ వర్యపురుషార్థ

శ్లో॥ స్తుత్వా సురేంద్ర శ్రీకృష్ణంవిజ్ఞాస్య జ్ఞాతకౌశలమ్,
ఆజ్ఞాతో లోకగురుణా ధేన్వా సహ దివం గతః. 20

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపీవస్త్రాపహారగోవర్ధనోద్ధారవర్ణనం నామ
పఞ్చమ తరఙ్గః.

4. కౌస్తుభము మెడశోభిల్ల కాంతులను వైకుంఠ మొల్ల
విస్తరిల దయ వెదజల్ల వేడు నీశుఁడు ప్రేమ చెల్ల

5. హారినీలతనువు వెలుగ మరి కుండలములు చెలగ
వరనారాయణ సేవగలుగ వరలెడా భక్తులు మెలగ

6. గోపకాంతల కన్నులను కుముదములకు మోముశశియన
తాపసుల మది నిలయమన దనరెడా తాపము చన

7. శరణన్న మేలుగూర్చి పురుషార్థముల నెలర్చి
నరుని నతి నుతిగొందుచేర్చి నారాయణ యతినలర్చి

కం. లోకగురువైన కృష్ణుమ
హా కౌశల మెఱిగి యింద్రు డాజ్ఞ బడసి తా
నాకమునకు సెలవుం గొని
నా కామగవియును సురలు ననువర్తింపన్. 20

ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి
యందు శ్రీకృష్ణస్వామివారిచే జరుపబడిన గోపీవస్త్రాపహారము
యొక్కయు గోవర్ధనోద్ధరణముయొక్కయు వర్ణనమును

అ యి ద వ త రం గ ము

శ్రీరస్తు

శ్రీ కృష్ణలీలాతరఙ్గిణి-సంస్కృతము

షష్ఠ తరఙ్గము



—♦ కథాసంగ్రహము ♦—

శ్లో॥ బృందావనేథ శ్రీకృష్ణగోపీసంగోభినీయతే,
ఆదౌ గోప్యస్తతః కృష్ణో గోపీనాం కృష్ణసంగమః.
గోపీ శ్రీకృష్ణసంవాదస్తతో గోపీపరిగ్రహః,
షష్ఠేస్మిన్ సంగ్రహేణైవం రాసారంభో నిగద్యతే.

—♦ శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనమ్ ♦—

శ్లో॥ శారదేవ శరదాగతా స్వయం తారకోదయవిశేషభాసురా
వారితేషు సలిలేషు ధీమతాం స్మారితార్థమవభాసయంత్యసౌ.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - తెనుగు

షష్ఠతరఙ్గము.



—♦ తోహరలు

ఇది శ్రీగోపీకృష్ణసమాగమ మెనయున్ శుభ నాట్యమునన్
ముదమొసగున్ బృందావన రంగాస్పద షష్ఠతరంగమునన్. 1
ఆదిని గోపిక లట్టుపై కృష్ణుడు నరుదెంతురు వనమునకున్
వాదము సరసోక్తుల నగు హరిగొను వనితలనుల్లాసమునకున్. 2

—♦ శరత్ కాలవర్ణన ♦—

గీ. వాహినుల చెరువుల నింపి వానలాగె
రమ్యతరముగ మింట తారకలు వెలసె
నర్థచింత సుధీవర్గ మందుకొనియె
శారదాగమ మలరారె శారదవలె 3

౪. తత్ర భగవతి శ్రీనివాసే పరిపాలితనిజదాసే సంతతానంత కల్యాణ గుణగణనవరత్నరత్నాకరే సరళమురళీనాదసముదంచిత వివిధగీత సముద్ఘోష మందగమనోల్లాస వివిధవిలాసబహుతర కల్లోలజాలే భువనసుందరే శ్రీకృష్ణే విహరతి తస్మిన్ వ్రజయువతీమనోనద్యః స్యందమానాః సమభివ్యక్త శారదవిమలీకృత వృత్తివిశేషానుభవ రసాఢ్యాః తద్దైకరస్య మభిలషం త్యస్సత్వర మావివిశుః, ఇత్థంచ తాసాం వచోవిలాసాః ప్రాదుర్బభూవుః. 4

1 కేదారగౌళ (తోడి) రాగము - ఆదితాళము.

ప. పరమపురుష మనుయామవయంసఖి–పరమపురుషమనుయామ

అ. సురుచిరహాసం సుందరనాసం తరుణారుణకిరణాధరసరసం

1. నందకుమారం నగవరధీరం బృందావనభువి వివిధవిహారం
బృందారకగణవందితచరణార విందమిళితమణి మధుకరనికరం
2. భావుకచరణం భవసంతరణం భవ్యసేవకజనభాగ్యవితరణం
అవ్యయవిమలవి భూతివిజృంభిత దివ్యమణిరచిత వివిధాభరణం
3. పరమోదారం పాపవిదూరం స్మరసాయకస్రగ్ధరమతిచతురం
విరచితమురళీగీతరసామృత భరితఘనంఘన కౌస్తుభహారం
4. యువతీ[illegible]ంగిసులలితం కవిజనమానస కమలవిలసితం
శివనారాయణతీర్థవిరచితం శ్రీగోపాలదయారసమిళితం.

శ్లో॥ భోభో వ్రజపుర[illegible]ార్యః శారదసమయం పరం శివం మత్వా,
కృపయా [illegible]జామోగోవిందం ప్రాహురితి సదాన్యోన్యమ్. 5

వ. అప్పుట భగవంతుడును, శ్రీనివాసుడును, పరిపాలింపబడిన తనయొక్క భక్తులు గలవాడును, ఎల్లప్పుడును అనేకశుభగుణములను నవరత్నములకు సముద్రుఁడును, మృదువైన వేణుగానముతో మిగుల నొప్పుచున్న వివిధములౌ పాటలయొక్క చాలమంచిధ్వనియు, నెమ్మదియైన గమనమును, సంతోషముతో కూడిన అనేక రీతుల విలాసములును, అను చాలచాల తరగల సమూహములు గలవాడును, లోకములకన్నిటికి సౌందర్యవంతుఁడును, అగుశ్రీకృష్ణుడు, అనేసముద్రుఁడు విహరించుచుండగా,

అందు (ఆసముద్రమునందు) గోపయువతుల మనస్సులను నదులు ప్రవహించుచున్నవై, బాగుగా వ్యక్తమైన శరత్కాలముచే స్వచ్ఛముగాఁజేయబడిన, తమ ప్రవృత్తివిశేషముయొక్క అనుభవమును రసముచే నొప్పినవై ఆ శ్రీకృష్ణసముద్రమునందు ఐక్యమును కోరుచనవై వేగముగా ప్రవేశించెను. అంత ఈప్రకారముగా ఆ గోపికల వాగ్విలాసములు ప్రభవిల్లెను. 4

1 వ కీర్తన.

ప. పరమపురుషు ననుసరింతమే చెలీ! పరమాత్ముని సేవించి తరింతమే

అ. చిరునగ వెనయన్ వరనాస మొనయన్ సురుచులమ్రుగువౌ న ధరరసమువానిన్

1. నందుముద్దులపట్టిని నగరాజంతజెట్టిని-బృందావనిన్ మనసో ప్రేమ నాడువానిన్
వందనములుసేయుసురలవరలుకిరీటముల-యంచునీలములకు లైయానుపాదాబ్జముల వానిన్

2. చరణములు మేల్ నింప జన్మలెల్లతరింప - వరమిచ్చిభక్తుల కునిరుఁగాసగువానిన్
సిరమూ శుభమూపదవి చేకూర్పగా నొదవి-వరమణుల నగలొప్పు వైభవమువానిన్

3. ఔదార్యమునకొల్ల అణచు పాపులనెల్ల-అతనుశరములమాల నతి నేర్పుగలవానిన్
మోదమ్ముదొలకంగ మురళీనాదముపొంగ-ముస్తాబుతో మెడను కౌస్తుభమువానిన్

4. గోపతరుణులపాటగురుయోగులకు తేటగొనికవులమనోజ్ఞములౌ ననుమాటలవానిన్
గోపాలుదయారసమునగూడినరచనమున-ప్రాపౌ నారాయణతీర్థుభక్తు నేలువానిన్

కం. నారీమణులారా! యిదె
శారదసమయమ్ము తగ నెసగె శివసమ్మమై
గోరి భజింతము కృష్ణుని
నారయుద మటంచు వనిత లన్యోన్యముగన్. 5

— శరదృతువర్ణనమ్ —

2 కల్యాణి (సారంగ) రాగము - త్రిపుటతాళము.

ప. శంకే శంకరం శారదసమయం

అ. ప. పంకేరుహపరాగ విభూతిధవళం

1. పాపపంకశోషణ పటుతరరవికిరణం
పరిహృతాపరిమిత ఘనావరణం
కపటకేతకకుసుమభారవిరహిణం
కలితతారకగణ స్ఫటికాభరణం

2. పరపురుషసురతిపతి కామవిదూరం
పండితమండలపరమాహ్లాదకరం
వరహంసగతివిఘ్న పాటనచతురం
వాంఛితసముదితఫలవిధాతారం

3. నిర్మలరసపూరనిరుపమగంగం
నిఖిలమానినీజనమానవిభంగం
శర్మదశశిధరసరసోత్తమాంగం
సముదితగోవిందకృత బహుసంగం

4. ఇతి గోపవధూగీత మిద మతిలలితం
ఈశోపమశారదసమయవిలసితం
యతివరశివనారాయణతీర్థ ఫణితం
యాదవాబ్ధిజరత్న రత్నసమ్మిళితం

శ్లో॥ ఇతి ప్రలపతి వ్రజే శరది గోపికామండలే
సుధాకిరణమండలే పరిహృతాంధకారే నిశి,
పరాక్పవణమానసా స్సఖలు కృష్ణ సారాః స్ఫుటం
మురారిమురళీరవ స్సపది తా స్సమాకర్షతి. 6

శ్లో॥ కాపి గోపీ పరం కాంతం కామచారఫలోదయమ్,
గంతుకామేతరాం గోపీం గోపీం త్వరయం తీద మాహ తామ్.

2 వ కీర్తన

ప. శంకరుడే యననౌనే శారదవేళనే

అ. ప. అంకిలియే తమ్మిపాడి అదే భూతితెల్పుతోనే

1. పాపమను బురద నంత భానుకరమన నింకించున్
పైపై మబ్బుల నెల్ల పటాపంచలు గావించున్
ఏపున మొగలిపూల హెచ్చనీయక డించున్
ప్రాపుగ నక్షత్రముల స్ఫటికమాల ధరించున్

2. పెరవారి యాస లుడుగ తరుణుల భర్తలఁ గూర్చున్
పరమా మోదమ్మున పండితులఁ దేర్చున్
పరమహంసల విఘ్నఘణితిం బోకార్చున్
సరియైన కోరికల సఫలముగ సమకూర్చున్

3. గంగపోలు నదుల తేట గంగతోడ నింపున్
పొంగు కోపముగల్గు సతుల పొలయల్కల దింపున్
సంగడించు తలమీఁద శశికళల సొంపున్
చెంగలించు గోవిందు చేరు నాట పెంపున్

4. ఇది గోపికలపాట మృదువై యొప్పారున్
అదను శరత్తు శివుడో! యనగా నలరారున్
మది నారాయణతీర్థు ముదమై చేకూరున్
యదువంశాబ్ధిరత్న మలర దనరారున్.

శా. ప్రేమాలాపము నిండు శారద నిశాప్తిన్ గోపికామండలిన్
సోముం డాత్మసుధాంశుమండలముచే గ్రుక్కించె చీకట్ల, భ
వ్యామోదాత్మల నీలలోచనల కర్ణాకర్షణంబయ్యె ది
గ్వ్యామోహంబగు కృష్ణదేవమురళీగానంబు ప్రేవల్లెకున్. 6

కం. కామార్థశుభఫలోదయు
స్వామిన్ పరమాత్మ కృష్ణు సందర్శింపన్
తా మది వేగిరపడుచున్
భామ యొకతె తోడిచెలిని పదపద మనియెన్. 7

—♦ గోపిక లన్యోన్య ము సరససల్లాపంబు లాడుట

3. ముఖారీ [పున్నాగవరాళీ] రాగము - త్రిపుటతాళము.

ప. బృందావన మధు నా మన్యే సఖి
బృహదారణ్య మహం

అ. సుందరతరవంశనాద సంసూచిత స్వా
నందబోధామృత మయపురుషం

1. ఉన్నత శాఖాగ్ర పరానంద
నిర్ణయ రసపూర రఫలభారం
పుణ్యావతామతి రమణీయ మమరేంద్ర
వర్ణితభూమ పదంభవపారం

2. మునివరపరిసేవితం మోహవిరామ
మూల మశేష విశేషాస్పదం
అనికేతనికేతన మఖలశోకహర
మనుదయలయపర తరసిద్ధఫలదం

3. సకృ దిదమవలోకితం సమ్యగిహ
స్వసుతకళత్రాదికృత ధనవిరసం
ప్రకటయతిపరమ హంసనమాకుల
మమలమానసవృత్తి విలసితసరసం

4. పరిహృతరిపువర్గం పరమయోగి
పరిపూర్ణ భావ విశేషోదయం
హరిపర భావన యాగోపికాగీత
మితిభణితం నారాయణతీర్థయతినా.

గ. ఇత్థమన్యోన్యస్నేహ దయారసస్యందన ద్రవీకృత చిత్తవృత్తివిలా
సోల్లాసితవాగ్విలాసవత్యోగోకుల పురవరయువత్యోగోవిందం బృం
దావనసముదంచిత విపులతరలక్ష్మీవిలాసలాస్య రంగస్థలా యమా
నరమ్య వక్షో విశాలఫాలాదిసుందరసర్వాంగరం స్వకాంతిమాలక్ష్య

3 వ కీర్తన.

ప. బృహదారణ్యోపనిషత్తన చెలి!
బృందావని తగునే

అ. మహనీయులు వేణుగాన, మాధుర్యము సూచించుచున్
మానాథు నానందమయుఁ దలపించున్

1. ఉన్నతశాఖలం దొనరు నానంద మిచ్చున్
వన్నెల రసమైన ఫలముల హెచ్చున్
పున్నముల వెలయునని పొగడి సురరాజు మెచ్చున్
ఎన్న హరినెలవు జన్మ కిది తారక మనవచ్చున్

2. మునులు సంసేవింప మోహమును డింపన్
మునుకొన్న విజ్ఞానమును నెంతో పెంపన్
తనకై తానిందు శోకతాపము లుడిగింపన్
ఎనసి తగ్గని ఫలముగను పర మిప్పింపన్

3. అగుదుగనే గన నాలుబిడ్డలన్
మరి ధనాశలన్ బరపు మఱపులన్
పరమహంసలున్ బ్రబలు యిరవులన్
వరలున్ మానస సరసులఁ దరులన్

4. వెలి లోవైరులు దొలగన్ మునులన్
తలపుల ధ్యానో దయవర్ధనలన్
అలరించు గోపికల హరికీర్తనలన్
అల నారాయణతీర్థయతి విరచనలన్

వ. ఇట్లు, ఒకరిపై నొకరికిగల స్నేహము, దయారసము, జిలుకుటవల్ల, ద్రవించినమనస్సుల ప్రవృత్తిసొంపుచే నుల్లాసముతోకూడిన మాటల సొంపునింపుచు వ్రేపల్లెగోపికలు, శ్రీకృష్ణుని, బృందావనము యొక్క అతిశయమైన వైభవమును లక్ష్మీదేవియొక్క సొంపగు లాస్యమునకు రంగస్థలమౌ రమ్యమైనవక్షమును విశాలమైన నుదురును మొదలగు సర్వావయవముల శోభగలవాని, తమకాంతుని,

మదనమహీపతికార్ముక మహామేఘ సముద్గళితశతవర్ష ధారా ఇవ నిబిడతరబృందారణ్యానిగూఢం నవనీతముషం స మాసాద్య సకల లోకాభీష్టఫలం ఫలయుతం విశ్వంభరా ప్రదేశమివ వర్షధారా స్రుతయఇవ శ్రోత్రియం సమధిగతా స్సత్వర మాజగ్ముః. నయ నోత్పలాని చ తస్మిన్ శ్రీనివాసే ప్రసారయాంమాసుః 8

శ్లో॥ జ్ఞాత్వా హరిః స్థిరం భావం పరస్మిన్ పుంసి యోషితాం,
అవిష్కరిష్యన్ గోవింద స్తాసాం ప్రాహేద మాదరాత్. 9

—♦ కృష్ణుఁడు గోపికలకు నీతిమార్గ ముపదేశించుట ♦—

4 శంకరాభరణరాగము - అటతాళము

ప. వల్లవాంగనా మా కలయత ధర్మోల్లంఘనం

అ. వల్లవాంగనా నిజ వల్లభపదయుగ
పల్లవసేవన మేవ పరోఽధర్మో

1. కులశీలకర్మాది కుళీరాదిజాలం
కోపసంతాపాది నిబిడకల్లోలం
అల మిహ సంసార జలధి మాగమకృత
కులధర్మసేతు రథ తారయతి బహుళం

2. రహసి నిశి వనే కిం రమణీయచరణం
మహనీయగృహపతి మపహాయ తరుణం
సహసా పరపురుషానుసరణే నాలమిహ
గృహపతి మిహ యాత గృహిణీశరణం

3. గురుబంధుజనావజ్ఞా కుత్సితాచారం
పరిహరత కురుత పరపరిహారం
త్వరయైవ గృహ మను యాతపాతకబుద్ధి
మరివర్గ మపి పరి హరత నిస్సారం

దర్శించి మన్మథుడను రాజుయొక్క విల్లుఅను గొప్పమేఘమునుండి వెడలు జడివానవలె (గోపికలు) దట్టమగు బృందావనమున దాగియున్న నవనీతచోరుని సమీపించినవారై సకలలోకముల కోర్కెలనే ఫలముల నిచ్చుటకై, భూమిపై జారు వర్షధారలవలె, శ్రోత్రియునియందు చెందు వేదములవలె, త్వరితముగ స్వామిని సేవించిరి. ఈ గోపికలు తమకనులనేకలువలనుఆశ్రీనివాసునియందుప్రసరింపచేసిరి. 8

ఆ. వె. పరమపురుషుడైన హరియైన తనయందు
మతుల నిల్పుకొన్న సతుల నెఱిగి
వారి భక్తిభావ వరసుస్థిరత్వంబు
వెలువరింపఁగోరి పలికె శౌరి. 9

4 వ కీర్తన

ప. పల్లవాంగనలార! వలదు ధర్మమువీాఱ
అ. ఎల్లరకు మీమీ వల్లభుల పాదములే
పల్లవము లని ప్రేమ భక్తి సేవించవలె
1. కులము శీలము కర్మ అలలౌ సంసారజలధి
కలఁగు కోపసంతాప కల్లోలములుగలది,
చెలులార! ఇదిదాట అల వేదము పల్కునది
కులధర్మ మనునది కల దొకటే సేతు వది
2. మహనీయుల గృహపతుల మఱపి యిట రానేల?
విహితమ్మా? వని రేయి విహరించుటమేల?
నహి, తగవు పరునికై మీా నడక లెవ్వియు చాల
గృహముల కేగుఁడు, పతులే గృహిణుల దిక్కెవేళ
3. కూడని దీపని యంచు కులమెల్ల నిందించు
పీడనౌ, మీామతుల వెగటిది యనుకొంచు
తోడనేయింద్రియపొందు తొలగుడిదిపెడబుద్ధియంచు
చేడెలార! యరివర్గముఁ నిస్సారమును పెంచు

4. పరిపూర్ణ బోధైక రస మఖిలసారం
పరమపురుష మను సరత బాలగోపాలం
గురువరకరుణా సుధాసముదంచిత
శివనారాయణతీర్థ యతిగీత మతులం.

శ్లో॥ శ్రవణాంజలిభి ర్గోప్యో గోవిందవచనామృతమ్,
పీత్వాపి జాతిస్వాభావ్యా ల్లజ్జాభారతరైః స్థితాః. 10

శ్లో॥ పునఃపునర్బోధయంతం ధర్మసారగిరా హరిమ్,
ఊచు ర్గోప్యో హరేస్తత్త్వం వ్యంజయంత్యోయథాగమాః. 11

— గోపికలు కృష్ణుని నుతించుట —

5 తుంగళకాపీరాగము - అటతాళము

ప. శరణం భవ కృష్ణ! సంసరతాం భవకృష్ణ!
అ. కరుణా తవ సంసరణపయోధి సం
తరణీతి వరముని ఫణితి రస్మాకం

1. ఆరంభణ మథ జగతి ఫలావధి
ధీరమునిభి రిహ నిశ్చిత మఖిలం
భూరికృపాలయ ముహురి హాగమ
సారం త్వా మఖిలాత్మక మమలం

2. నూనం త్రిభువనగృహిణీపతి రితి
గానం మహతా మనుసంవిదితం
శ్రీనందాత్మజ శ్రీవసుధాధవా
నందం త్వాం మనుతామో నిరతం

3. కామినీజనసకలకామదుహం పరమ
కారుణికం ప్రాహు రేవ భవంతం
కోమలగిరా గోపికాగణగీతం
గోవింద మితి నారాయణతీర్థఫణితం

4. పరిశుద్ధము నీతిసారము పడతులకు పూర్ణముగ
పరుడౌ బాలగోపాలుడు మరి తెల్పె తెల్లముగ
గురువరుల కరుణయే పరమామృతముగ
నరసి శివనారాయణ యతి గూర్చె నతులముగ

కం. వివరించి కృష్ణుడిట్లను
సువచనముల యమృతధార సుందరులెల్లన్
శ్రవణములను నంజలులన్
చవిఁ గ్రోలియు వినతలైరి సహజవ్రీడన్. 10

కం. సారంబై ధర్మార్థక
పూరితమౌ కృష్ణవాక్యబోధ మతిమతిన్
కూరిమి వేదాంతమువలె
నారీమణు లెంచి యనిరి నందసుతునకున్. 11

5 వ కీర్తన

ప. శరణ మిమ్ము కృష్ణ! జన్మ తరణమిమ్ము కృష్ణ!
అ. వరదా! నీ కరుణ సంసరణ మను కడలిని
తరింపఁ జేయునని వరమును లనిరి మముఁ గని

1. హరి! తొలినుండి సృష్టి అంత్యఫల మందు దనుక
నెరయింతువని మునివరు లందురు గనుక
మరి మరి శ్రుతులు నీకరుణకు మేర గనక
పరిశుద్ధు నఖిలాత్మ ప్రణుతు లిడు, నిది చాలు నవక

2. ముల్లోకముల గృహముల సంపదల పతివన
ఎల్లమహితుల నుతుల నెనయు గానము విన
వల్లభుండవు శ్రీ వసుధా నీలలకన
చెల్లు [illegible]మారు సేవింతు మెప్పుడు నినుగన

3. మంచికోర్కుల నెల్లమగువలకు తీర్చెదవని
మించె డెంతో దయానిధిమిము పెద్దలు కొల్తురని
యెంచి, యింతవో మాటలెనయ గోపికలు భక్తిని
గాంచి నారాయణతీర్థ కరణి వేడిరి గోవిందుని

శ్లో॥ జన్మాంతరసహస్రేషు కృతపుణ్యఫలోదయా
ఇదమాహాపరా కాంతం కుర్వంతీ ప్రణతిర్ముహుః 12

6 బిలహరి (మోహన) రాగము - ఆదితాళము.

ప. పూరయ మమ కామం గోపాల పూరయ మమ కామం

అ. వారంవారం వందనం మస్తు తే-వారిజదళనయన గోపాల

1. మన్యే త్వా మిహ మాధవ దైవం -
మాయాస్వీకృత మానుషభావం
ధన్యైరాదృత తత్త్వస్వభావం -
దాతారం జగ తామతివిభవం

2. బృందావనచర బర్హావతంస -
బద్ధకుంజవన బహులవిలాస
సాంద్రానందన ముద్గీర్ణహాస -
సంగత కేయూర సముదితభూష

3. మత్స్యకూర్మాదిదశ మహితావతార -
మదనుగ్రహ దవ మదనగోపాల
వాత్సల్యపాలితవర యోగిబృంద -
వరనారాయణతీర్థ వర్ధితమోద

శ్లో॥ నృణాం బంధహతిం కుర్వన్ నృసింహోసి దయాఘన
ఇతి సంబోధ్య గోవిందం సానందం ప్రాహ గోపికా. 13

7 సావేరిరాగము - త్రిపుటతాళము.

ప. కరుణయాఽవ లోకయ మాం శ్రీనృసింహ

అ. శూరా సురసంహార శోభనాద్రి శ్రీనృసింహ

1. పరిపూర్ణ దయారస పాథోధిబృంహణ
ప్రహ్లాదచంద్రోదయ శ్రీనృసింహ
నిరసిత తామస నిర్విశేషమానస
గురుతరవీర శ్రీ గూఢసుగుణాలయ

గీ. వేయి జన్మాంతరములందు వెలయు కర్మ
పుణ్యరాశి ఫలించిన పోలతి యొకతె
పరమపూరుషునకు మఱి ప్రణతి సేసి
చిత్తతన్మయ గానంబు చేసె నిట్లు. 12

6 వ కీర్తన.

ప. తీర్చవో నాకోరికన్ గోపాల! తీర్చవో నాకోరికన్!
అ. అర్చింతు మఱిమఱి ఆర్తి వందనము లుంచి అల తమ్మికనులఁ గాంచవో? గోపాల
1. మాయ నేలు నిను మానవరూపుని
మాధవుని దైవమని మదిధన్యులుగని
నీ యాధిక్యము జగముల నిర్మించునదని
నెమ్మిఁ గొల్చెద రెపుడు నీ తత్వమహాతిని.
2. నెమలి పింఛమున నెరి విలాసమున
నెనరౌ బృందావని పొదల కొలనున
తమి నిండు నవ్వున దాసురాంద్రు విన
తనరారవో నగల నెనయు నెమ్మేనున
3. మీను కర్మ మను పదిమేటి రూపు లొందినావు
పూని మద్నగోపాల పూజ్యలీల నన్నుఁ బ్రోవు
మానులకు వాత్సల్యమున జ్ఞాన మొనగూర్చినావు
శ్రీనారాయణతీర్థు సేవ లందుము నీవు.

కం. ''నరులకు భవబంధములన్
హరియించు నృసింహదేవ! అచ్యుత! కృష్ణా!
పరమగురువర్య! కావుము
కరుణ'' నని మఱొక్క గోపికామణిపలికెన్. 13

7 వ కీర్తన

ప. కరుణతోడ నన్ను గాంచుమా శ్రీనారసింహా!
అ. శూరులౌ ఖలుల ద్రుంచిన శోభనాచల శ్రీనరసింహా
1. నెరి నీదయ కడలి ససిగ వరలు ప్రహ్లాదుడు శశిగ
మరి పొంగు నిండెసగ శ్రీనాగసింహా!
సరగ తామస మడగ సరిసమత మది మొప్పగ
ఇరవుగ సుగుణములు తగ నెరయు శౌర్య మొప్పగ!

2. పాతకమహాటవీ పఙ్క్తికోపావల
భక్తచందనశీతల శ్రీనృసింహా
ఉత్తుంగసుకిరీట ఉన్నతకేయూర
మత్తచిత్తమాతంగ మర్దనమహాబల

3. త్రైగుణ్యఫలాతీత తత్త్వఫలాత్మక
తాపజలధితారక శ్రీనృసింహా
శ్రీగురుకరుణయా శ్రితభక్తిసుధారస
శ్రీనారాయణతీర్థ శ్రేయోవిధాయక

శ్లో॥ అన్యాపి యువతీ కాచి దన్యాదృశగిరా హరిమ్,
ధన్యా సంబోధయం త్యద్ధా నన్యాయం ప్రాహ సాదరమ్. 14

8 పున్నాగవరాళీరాగము — ఆటతాళము

ప. భూయో భూయో యాచేఽఞ్జలినా
భూమన్ త్వయి మే దాస్యం దేహి

1. నిమిషార్ధ మపి తవ దర్శనవిధురా
నింద్యా హి తను రేషా
తామరసేక్షణ తనపాదకమలే
తనుతాం తనుతాం మమ తనో రతులాం

2. కాంతం కాంతార మపి తవ యోగే
కమలేక్షణ మన్యే
కాంతారం గృహ మపి తు వియోగే
కరుణా తరుణీ మయి తవ భవతు

3. వర[illegible]గోపాలవల్లభ మధునా
త్వరయావహ [illegible]
సరస[illegible]గో[illegible] కథిత మితి
క[illegible] నారాయణతీర్థ ఫణితం

2. పాపంపు పనుల కెల్ల పటుకోపాగ్నివై చెల్ల
ప్రాపౌ భక్తులకు చల్ల నౌ శ్రీనృసింహా
దీపించు మేల్ కిరీటమున దివ్యాలంకారమున
కోపింతువు పెనుబలమున క్రూరుల మదగజము లన

3. సత్వము రజస్సు తమము సమకూర్చు ఫలము మించు
తత్వమై తాపార్థిఁ మాన్చు శ్రీనృసింహా
స్వత్వమౌ భక్తి సుధనించు సౌమ్యమౌ గురుదయఁ గొంచు
సత్వరము శ్రేయస్సు గాంచు సాధునారాయణుని విన్చు

ఆ. వె. అన్యయువతి యొకతె హరిని సంబోధించి
మాన్యముగను వేరు మాటలొనర
ధన్య గణ్యయౌట సన్యాయ విజ్ఞప్తి
సాదరముగ గానసరణిఁ నెరపె. 14

8 వ కీర్తన

ప. మరి! మరి! నంజలినేఁ జేసి వేడెద-
పరమేశ! నీసేవ! అరుదయ్యెనుగద

1. నీ దర్శన మర నిమిషమైన లేక
నిష్ఫల మీతను వెంతదాక
పాదాబ్జములు నీవి ప్రభు! నాపై సోకసోక
పద్మాక్షు! ధన్యనౌ భాగ్య మబ్బును గాక

2. కాంతారమే మైన కడు ప్రియమౌ నీవున్న
కన్నదమ్ముల నన్నుఁ గన్న
కాంతారమౌ గృహమే గన నీవు లేకున్న
కరుణింపవలె నీవే తరి నన్ను గన్న విన్న

3. వరియింతు గోపాల వల్లభుని నిన్ను గడు
త్వర బాపు గురువై మాయ గడు
సరసవాక్కుల గోపతరుణుల పాట పొగడు
వరనారాయణతీర్థ పరమాప్తి నించి నెగడు

శ్లో॥ మురారివచనావ్యగ్రా వల్లవీ కాపి తత్పరా
సంబోధయిత్వా స్వసఖీమితి గాయతి సాదరమ్. 15

9 కల్యాణీరాగము—అటతాళము

ప. వద కిం కరవాణి సఖి హే
వద కోకిలశుకవాణి

అ. బత వనభువి బర్హి బర్హావతంసో
వదతి కి మపి వక్రతయాలం

1. నిమిషార్ధమపి యుగ సహస్రసమతయా
నీతం మయా దిన మాసాయం
అమితకృపానిధి రయ మితి సహసా
అధునా గత మిహ త్యజతి కథమయం

2. గృహ పతిపుత్రధనాదిషు మమతా
గ్రహపరిగృహీతాం తరంగం
మహనీయమురళీ సరళగీత మంత్రేణ
మోచిత మపి రచ యతి గృహసంగం

3. తపసా కిల మహ తా భువి కల్పక
తరు ముపలభ్య కోపి కామితదం
సఫ లేయ మితి గోపికాగణగీతం
విపులం శివనారా యణతీర్థే నేదం

—♦ శ్రీకృష్ణుడు గోపికల బరిగ్రహించుట ♦—

శ్లో॥ మధ్యే కృష్ణం మరకతమణిచ్ఛాయ మిచ్ఛావిహారం
కృత్వా గోప్యః కువలయదృశో నాయకం వేష్టయంత్యః,
గాయంత్యస్తం సరసవచసా దాస్యభావం భజంత్యో
బృందారణ్యే మణయ ఇవ తాః పద్మరాగా ఇవాసన్. 16

శ్లో॥ నిగమబృందసరోరుహసంగతం నిఖిలలోక మధుస్వసుఖాత్మకం
మధురిపుం ప్రతిలభ్యచ వల్లవీమధుకరా స్సకరంజగురిత్యలమ్ 17

ఆ. వె. కృష్ణపరవరాత్మ విష్ణుతత్వజ్ఞాత
మైన గోపియొకతె హరివచనము
విని మనంబులోన వినతాప్తి గానమ్ము
సలిపి చెలియ నిట్లు పలుకరించె. 15

9 వ కీర్తన.

ప. చెలి! పల్కవే శుకవాణీ! ఏమి
సేయనే వాని పికవాణీ!

అ. అల నెమ్మి పింఛమున నడవి నంతట వెలయు
పలుకు నేమేమో కలికిమై రాక నొలయు

1. నిమిషార్ధ మొక్కొకటి నే వేయి యుగములుగ
తమిమై పగలంతయు తరలించి రేయి డాయగ
అమితదయగలవాడని ఆతనికై యిందరుగ
అకటా! మెట్లోర్తునే అగుపడకనే పోయెగ

2. గృహపతి సంతతి యని గృహమని ధనమని
గ్రహములఁ జిక్కిన నా సహనంపు మతిని
మహామురళీమంత్రమున మతి దక్కిన దనుకొంటిని
గృహముల గ్రహముల మించిన కీలకమ్మున జిక్కికొంటిని

3. ఘనమౌ తపమునగాని కనబడని యీ కల్పతరువును
గనునదియే సఫల మొం దినదౌ సీధరను
అని గోపకామిను లలరించిన పాటను
విని శివనారాయణ ముని గూర్చె కీర్తనను

సీ. మధ్య నాయకముగా మరకతమణి వెల్గ చుట్టు కెంపులసొంపు శోభిలంగ
నిచ్ఛాంచితవిహారు నిందీవరశ్యాముఁ గదియ సంవేష్టించి సుదతులెల్ల
కువలయ లోచన ప్రవిమల వీక్షలన్ భక్తి దాస్యప్రేమ భావ మెనయ
సరసవచోరాగ సంగీతనృత్యముల్ భజన బృందావనిన్ బరిఢవిల్ల

గీ. వేదకమలాలయుండగు విశ్వసేవ్యు మధురిపుని మధురంబైన మహితసేవ,
లంబ రోలంబ కచపాళి లలి నటింప, సుకరముగ సల్పి గోపికల్ శుభము గనిరి.

10 కేదారగౌళ (కాంభోజీ) రాగము - అటతాళము

ప. వనభువిగోపాల మిహ విహరంతం

అ. వల్లవయువతిజన వలయభాస్వంతం

1. నిగమసరోరుహ నిత్యసంగతమధు
మధుహారాత్మత యేహ సముదితం
అగణితగోధన మపరిమితానందం
ఆనందకర మమ రేశితు రపి తం

2. ఇనశశిపావక తారకాభాసక
మీక్షణసముదితజగదేక నాథం
మునిజనమానససారసవరహంస
మహనీయదైవత మఖిలదేహరథం

3. లావణ్యసరిదేక నాయక మఖిలసం
రక్షణ మమరసంరక్షణ మధునా
సేవకశివనారాయణతీర్థభావిత
శ్రేయోవిధాయక మిహ వేదవిధినా

శ్లో॥ గాయంత్యో ననృతు శ్చేత్థం గాయంతం నందనందనమ్,
వేణునాదసుధాధారా ముద్గిరంతం ముహుర్ముహుః. 18

ఇతి నారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనం నామ షష్ఠతరఙ్గః.

10 వ కీర్తన

ప. వనినిండే కృష్ణుండు వరలి విహరించెన్

అ. తనచుట్టు గోపికలు తనరి సేవించగ

1. వేదములే పద్మముల్ వెలయు భృంగము దారి
పూఁదేనె సార మెప్పుడు గ్రోలు నన శౌరి
మోదమునన్ గోగణముల నేలె, భక్తిఁ జేరి
ప్రోది సురరాజైన పొగడు నట్లలరారి

2. రవి చంద్రులగ్ని తార లెవనివల్ల వెలుఁగు
ఎవని కటాక్షమున నీజగము లన్ని కలుగు
ఎవడు మానసహంసగ హృదయముల మానులకు మెలఁగు
ఉవిద! మేమలను రథములు నొకడె దేవుం డితడు చెలఁగు

3. లావణ్యముల నదులా లలనల సముద్రు డితడు
దేవతల నెల్లర దీనుల బ్రోచు నితడు
సేవించి భావించు శివనారాయణతీర్థ
శ్రేయమున వేదవిధి రక్షించు మాస్వామి యితడు


గీ. వేణునాదసుధాధార వెలయ గురిసి
యనువుగా పాట మఱిమఱి నందగించు
నందనందను సేవించి రిందుముఖులు
గాన నృత్యాభినయ కళాఘనతఁ దనరి. 18

ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపఁబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి యందు శ్రీకృష్ణగోపీసమాగమవర్ణన మను ఆరవతరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి-సంస్కృతము

సప్తమతరఙ్గము



—♦ కథా సంగ్రహము ♦—

శ్లో॥ అథాభినీయతే రాసక్రీడాఖ్యం చరితం ప రేః
గోపీకదంబసహిత శ్రీకృష్ణా గమనం వనే.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - తెనుగు

సప్తమతరఙ్గము.



—♦ తోహరలు ♦—

రాసక్రీడ యనఁగ హరిచరితము రమ్యముగా నభినయమున్
జేసెదమిదె, సల్పెదరు గోపికలు శ్రీకృష్ణుని యనునయమున్ । 1

తాసాం తత్త్వోపదేశశ్చ తాభి రానందతాండవమ్,
తత్కృతం హరిణా సర్వం పుష్పవృష్టి స్సురైః కృతా. 2
లాస్యతాండవసంగీతైః గోపీనాం చిత్తరంజనమ్,
సంగ్రహః కథిత స్త్వేవం సప్తమేఽస్మిన్ తరంగకే. 3

—♦ శ్రీకృష్ణుఁడు గోపికలకు తత్త్వోపదేశము సేయుట ♦—

శ్లో॥ అనేకజన్మసాహస్ర తపసా పరితోషితః,
అవిర్భూతి స్స భగవాన్ తాసు గోపీషు జన్మని. 4

గ. తత్ర ఖలు బృందావనే, మందారపారిజాత సంతానకల్పకహరి చందనాదితరుబృందానందిత శుకపికశారికాది బృందవినిందిత నందనోద్యానే, సముత్ఫుల్లశారదమల్లికాదిమకరందపరిమళ లాలసతయాసంచర చ్చంచరీకఝుణఝుణాత్కార నూపుర రవైః విచిత్రపతత్రివర్గోద్గళిత నానావిధవినోదనినాదతాళమృదంగ సంగీతాది కలావిశేషైః, అలంకృతానేకకోటి వనదేవతా నాట్యరసోత్కటే కళిందనందినీ పుళిందసముల్లసిత లవఙ్గలతాది వివిధలతాభవనే, క్వాపిక్వాపిశారదసాంద్రచంద్రికాసంగవిలసితమణివాలుకా మౌక్తిక సితసికతా సుధా రమణీయవేదికాజాలే, దివ్యవిమాన సమారూఢసురకిన్నరాది వరవనితానేకేషు పశ్యత్సు వర్షత్సు చ ముహుర్ముహుః పారిజాతాది దివ్యసుగంధికుసుమాని భక్తసంకల్ప సిద్ధి మాతన్వానో గోపరమణీనయనోత్పలారాధిత మదనగోపాల మూర్తి ర్వాసుదేవో గోపీభి స్సహ రాసక్రీడా మహోత్సవారంభ సంభ్రమ చేతాః గోపీభిః సార్థ మాత్మతత్త్వ ముపదిశ న్నిద మాహ. 5

శ్లో॥ బ్రహ్మసుధూతిరసికానాం శారే ర్వాగ్లతికానాం సుధాఖ్యమ్,
గోప్యః పిబంత్యో మోదంతే కృష్ణబ్రహ్మణి తాః స్థితాః. 6

పాలతులకున్ హరి వనమున తత్త్వముబోధించు దయాదృష్టిన్
అలరు వారి తాండవమున గురియుదురమరులు పుష్ప సువృష్టిన్.
గాన లాస్య తాండవముల గోపీగణము లెనయ వర్ధిల్లున్
మానిత సప్తమ తరఙ్గ సంగ్రహా మహిత కథన మిది చెల్లున్. 3

కం. ఎన్నో వేల సుజన్మల
సన్నియమము తపము సల్ప సంతుష్టుండై
పెన్నిధియై గోపికలకు
వెన్నుఁడు జన్మించె వారి విమలకులమునన్. 4

వ. ఆ బృందావనమున మందారము, సంతానము, కల్పకము, హరి చందనము మొదలైన దివ్య వృక్షముల సమూహముపై నలరు చిలుకలు కోయిలలు గోరువంకలు మొదలౌ పక్షులసమూహముచే నందనవనమును మించునట్లుండగా, డగా, వికసించిన శరత్కాలపు జాజి మల్లిక మొదలగు పూవుల తేనెలచేతను, సువాసనలచేతను మిక్కిలి సంతోషపడి తిరుగు తుమ్మెదలయొక్క ఝంకారముచే ఝుణ ఝుణ యను అందెల సందడిని పోలగా, విచిత్రములౌ పక్షుల కంఠముల వెడలు అనేకవిధములైన వినోదధ్వనులే, తాళములు మృదంగములు సంగీతము మొదలౌ కళలుకాగా, చూడబడు అనేకకోట్ల వనదేవతల నాట్యమే రసమును సంపాదింపగా, కాళిందీనది చెంత వసించు పుళిందులు వెలయు లవంగములు మొదలౌ పెక్కుపాదరింప్ల యందును, అచ్చటచ్చట శరత్కాలపు వెన్నెలనిగ్గుల వెలయు మణుల యిసుకల ముత్తెముల తెల్లని సున్నపుతిన్నెలపై నుండియు, విమానములపైనుండియు, దేవతలు, కిన్నరులు, దేవతాస్త్రీలు, గుంపులుగకూడి చూడగా, మరియు సురియు వారు గురిపించు పారిజాతములు మొదలైన దివ్యపుష్పములు జారగా, భక్తులయొక్క కోర్కెలు తీర్చువాడై, గోపికల కనులనే కలువలచే పూజింపబడు, ఆనుదనగోపాలస్వామి వాసుదేవుడు గోపికలతో రాసక్రీడామహోత్సవము ప్రారంభింప నుత్సాహపడుచు, వారికి లనయొక్క పరమాత్మతత్త్వము నుపదేశించుటకై ఈరీతిగా సెలవిచ్చెను. 5

ఆ. వె. అమృతసమములైన హరిలక్షణోక్తుల
బ్రహ్మ ననుభవించు భావరసము
మురమముతోడ గోపముగ్ధ లెంతయుఁ గ్రోలి
బ్రహ్మమైన కృష్ణు భక్తిఁ గనిరి. 6

శ్లో॥ నృత్యంత్యస్తేన తద్గీతం గాయంత్యో రాసమండలే,
తే నోపదిష్ట మద్వైత మనుకుర్వంతి మానతః. 7

1 ముఖారీరాగము - ఆదితాళము.

1. అద్వయ మఖండిత మ శేషజగదాదిం
యత్ర చ జగత్త్రితయ మాశ్రిత మనంతే
యత్ర విలయం పున రుపైతి మృది కుంభో
యద్వ దవధారయత సత్య మితి మా మోం

2. యచ్చ నిజశక్తియుత మైక్షత పురస్తాత్
యత్పున రభూ ద్వికృత మైక్షత సుతేజః
యచ్చ కమభూ త్పున రుదైక్షత యదన్నం
జాత మవధారయత సత్య మితి మా మోం

3. యత్పున రభూ త్త్రివిధపూరుషశరీరం
యత్త దను విశ్వ మఖిలం త్రివృత మాసీత్
జీవకలయా సకలసా త్క్యవికృతం సత్
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

4. అన్నసలిలే అభవతా మసితపీతే
ప్రాణమానసపరిణతే పరమసూక్ష్మే
వా గభవ దప్యసిత మల్పపరిణామి
జ్యోతి రవధారయత సత్య మితి మా మోం

5. షోడశకలః పురుష ఏష పరిశిష్టః
తాసు విలయం పరిగతాసు న చ వేద
తాసు తు సమస్త మనుపశ్యతి తదిత్థం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

6. యేన పురుష స్సమరసత్వ ముపలభ్య
స్వాపసమయే స్వపితినామక ఇతి స్యాత్
యత్ర విలయం సమనుయాతి మన ఆది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

ఆ. వె. అతనితోడ నృత్య మాతనిగానమ్ము
నంది, రాసమండలానువృత్తి
నలరి యతనిబోధ నద్వైతసంసిద్ధి
నభినయించి రబల లాత్మశుద్ధి. 7

1 వ కీర్తన - స్వామి గోపికలకు తత్త్వోపదేశముఁ జేయుట.

1. అంతమై విడదీనిదై జగతి కాదియై
అందె ముల్లోకములు నలర తుది లేనిదై
అందు లయ ముదయమగా ఆ మన్ను కుండ వలె
ఆ నిజమె 'ఓంకార' మన న న్నెఱుఁగనా
2. ఏది తనలో శక్తి నెఱిగి క్రమముగ పెంప
ఆదివలె నాకసము ననిల మగ్ని జనింప
ఆదటన్ జలము భువి, యం దోషధుల నింప
అన్నమగా "ఓం" సత్యమని నన్నెఱుగనా
3. అదె బయలు గాలి నిప్పును దేవతలునై
అదె విభజనం బొంది యఖిల విశ్వమునై
అదె జీవకళ వికృతి నందని సాక్షియై
ఒదవు సత్యము నేనె "ఓమ్" అనియు నెఱుఁగనా
4. ఆహార పానముల అన్న సలిలములన్
అదె ప్రాణమై మనసునై సూక్ష్మతమమై
అగ్నియై మార్పునం దల్పమై వాక్కునై
అలరు నిజమే "ఓమ్" యన న న్నెఱుఁగనా
5. పదునారు తత్త్వముల బరగు జీవుండున్
పదునైదు విడి తాను ప్రాణమై మిగులన్
ఎది నెఱుగకే యెఱిగనెల్లగొని మఱలక
అదె నిజముగ 'ఓంకార' మని న న్నెఱుఁగనా
6. నిదుర జవుడు పరమునిన్ బొంది జగతిన్
ఎదియు నెఱుగని లయము మది నొందు సుగతిక
అదె సమరసత్వంబు నాత్మకును నాకౌ
అదె నిజము "ఓంకార' మని న న్నెఱుఁగనా

7. యత్రతమధుపాహృతమధూపమితి మేతత్
చిత్రరస మేకరసతాం సమధిగమ్య
నైవ రసభేద మిహ వేద జగదాది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
8. యత్ర జలధౌ సమరసత్వ మనుయాతాః
త త్పృథ గ శేషసరితో న విదు రేవం
బ్రహ్మణి జనా అనుదినం సమనుయాతాః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
9. యస్య కల యాయ మఖిలస్య స హి భోక్తా
త త్పరిహృతో మృత ఇతి ప్రతివదంతి
యచ్చ భవమృత్యురహితః సకలసాక్షీ
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
10. యత్ర చ విజృంభిత మిదం స్వగతశక్త్యా
స్యా త్పృథ గవస్థిత మశేషజడజాతం
య చ్చ వటబీజసదృశం పరమసూక్ష్మం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
11. సింధుజనితం సలిలమిశ్రిత మివాత్మా
సగ్వగత ఏకరసతా మనుగతో యః
వేదశిరసాం పరిచయేన సువివిక్తః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
12. బద్ధనయనో వనభువి ప్రతివిముక్తః
ప్రశ్న ముపలభ్య నగరం పున రవాప
యద్గురుమతం పున రవాప నిజబుద్ధ్యా
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం
13. యత్రి లయ మేతి మన ఆది పరమాత్మ
నన్య దనుపశ్యతి స బంధుజన ఏషః
సర్వవిలయో హ్యవిలయం య దవశిష్టం
తత్త్వం మవధారయత సత్య మితి మామోహం

7. చెట్టుకొక పూఁదేన చేర్చి మధుపములున్
తెట్టెలో నొకటిగా బెట్టియున్ తామే
ఎట్టు విడదీయగా నెఱుఁగవో మఱలన్
అట్టి నిజమే "ఓమ్" యన న న్నెఱుఁగనో

8. జలధిలో బహునదులు గలిసియున్ తమవౌ
జలములన్ వేర్వేర తెలుపవో మఱలన్
తెలియ రట్లు సుదినము గలిసి నను జీవుల్
అల నిజము 'ఓంకార' మని న న్నెఱుఁగనో

9. ఎవనికళ గలజీవు లెల్ల ననుభవముల్
దవిలి, యదిచన మృతుడు తా నౌనో? అదియే,
భవము మృతి లేనిదౌ పరమసాక్షియునౌ
వివరింప నేనె "ఓమ్" విని నిజ మెఱుఁగనో

10. జడపదార్థము లెల్ల నడఁగి యొందుండున్
అడరి యెవ్వని శక్తి నంతటన్ నిండున్
కడు సూక్ష్మ మౌ గింజ నిడుద మఱ్ఱియునౌ
కడ నిజమొ "ఓమ్" అనంగా న న్నెఱుఁగనో

11. కడలిలో నుప్పు యేకడ రుచిని నొకటౌ
వడువునన్ పరమాత్మ వర్ధిల్లు నెచటన్
బడయనౌ నుపనిషద్భాష నీనిజమున్
అడరు నిదె "ఓంకార" మని న న్నెఱుఁగనో

12. కనులు మూయఁగఁ గట్టి గహనమున విడువన్
జనుల నడుగుచు పురికి జనువాని రీతిన్
తనధిషణ గురుమతము గను ముముక్షువు ఏ
ఘనసత్య మదియె 'ఓ' మ్మన న న్నెఱుఁగనో

13. పరమాత్మలో లయము బడయు తన మదిచే
నరయ డేజీవుండు అన్య బంధువులన్
నెరి సర్వవిలయమున నిలుచు తత్వంబై
వరలు 'ఓం' సత్యమౌ గురుని న న్నెఱుఁగనో

14. అక్రియతయా సకలవిక్రియదృశిత్వా
న్నైవ హాననాదివిషయో య దవశిష్టం
తప్తపరశుస్పృ గివ సత్యపరిగుప్తః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

15. కిన్ను కథనీయ మబలా య దనుభూతం
సర్వ మనుభూతి మపహాయ న తు తత్త్వం
నిత్య మనుభూతి సుఖవిగ్రహ మచింత్యం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం

16. స చ్చి దితి సర్వవిషయే ష్వనుగతం యత్
భాసకతయా ప్రియతయా చ పరిశిష్టం
మానమితి మేయమితి హీనమతిరిక్తం
విద్వ దనుభూత మవధారయత సత్యం

17. నిశ్చిత మశేషనిగమాంతవచనై ర్యత్
తత్త్వమయ మి త్యఖిలసార మనుభూతేః
తర్కశతకై రపి దృగేకరస మాద్యం
ధీరమతిగమ్య మవధారయత సత్యం

18 పర్యవసితం నిగమవాక్యతతి మీళే
లక్షకత యాస్య విషయే పరిసమాప్తేః
సర్వవిషయస్య చ తదాత్మకతయా తం
శిష్ట మవధారయత సత్య మితి మా మోం

19. శ్రీమురరిపో ర్వదనపద్మమకరందం
బ్రహ్మసుఖసారవచనం బహు పిబంతః
గోకులవధూమధుకరాస్తు పరితృప్తాః
రాసభువి మండలకృతో బహు రమంతే

20. సామనిగమాంతవచనార్థ ముపలభ్య
స్వానుభవ మేక మఖిలైకరసభూతం
ఏతదమృతం భవభయాపహరమాద్యం
నారాయణానందతీర్థపరిగీతం

14. కను కర్మలన్ బడని మనసు నిష్కర్మన్
గొని, సత్వరతుడు ముట్టునో? కాలునినుముఁ
గొన డక్లై మృత్యాదులను, మిగులువాడౌ
నన, సత్య మదియె 'ఓ' మ్మన వ న్నెఱుఁగనో
15. అనుట కేమున్న దిఁక అబలలారా! మీ
అనుభవములన్ బడక ఆత్మ తత్త్వమునే
గన, తలపు మించు సౌఖ్యము నిత్యరూపున్
గొననో నిజమె 'ఓమ్' అన న న్నెఱుఁగనో
16. ఎది సత్తు చిత్తు వెలు గెది? ప్రేమమయమౌ
ఎది జ్ఞానము ప్రమాణ మెల్లెడల మిగులున్
ఎదియు విద్వారిసుల మహితసేవ నెసగున్
అదియె నిజ మోంకార మన న న్నెఱుఁగనో
17. వేదాంత వాక్యలన్ విపుల వాదములన్
ఏది యనుభవమునం దేకమై స్థిరమై
ఆదియై సాక్షిగ్రఁ అర్థింపం దగినదై
మీదిదౌ సత్య మని మీరు న న్నెఱుఁగనో
18. కాదు కాదిది యంచు కడు పోల్చి తలచన్
వేద వాఙ్నిర్ణయం బేది తుద గెలుచున్
ఏది అన్నిటి కాత్మ యిదె యనగ దలుచున్
ఆది దదె ఓమ్ 'సత్య' మన న న్నెఱుఁగనో
19. శ్రీకృష్ణు వాక్యమల సీధువౌ మధువున్
శ్రీకరము బ్రహ్మసుఖసేవ గొను విధముఁ
గోకుల వధూటు లటఁ గ్రోలు భృంగములై
చేకొనిరి రాస కేళీ కళావతులై
20. ఛాందోగ్య ముపనిషత్ సామ వేదమునన్
చెందు ననుభవ మంతచెలువౌ రసములఁ
ఇందు. భవ భయ ముడుగు నెనయు సుధ తేటన్
అందమౌ నారాయణతీర్థపాటన్

—♦ రాసక్రీడావర్ణనము ♦—

శ్లో॥ సంసారరోగసంతప్తాః కృష్ణబ్రహ్మ రసాయనమ్,
గోప్యః పిబంత్య స్తన్ముక్తాః రమంతే హ్యాభయం గతాః. 8

శ్లో॥ ఆత్మారామాః పరానందనిత్యతృప్తాః పునఃపునః,
ఆత్మానుభూతిం గాయంత్యః కృష్ణైకరసతాం గతాః 9

శ్లో॥ రమంతే పరమానందే కృష్ణబ్రహ్మణి తా భృశమ్,
ద్యక్త దేహాద్యహంమానా నిర్విశేషసుఖే స్థితా. 10

2 వ భైరవి (ఘంటా) రాగము - అటతాళము

ప. పర మిహ పశ్యత పూరుషం స్వీకృతమాయికమానుషం
1. నిజపరభేదరహితదృశ మక్షర మీక్షణకృతభువనం విభుం
ఉపనిష దేకసమధిగత మద్వయ బోధసుఖైకరసం ప్రభుం
2. ఇదమిదమి త్యఖిలేషు సమనుగత సత్యచిదద్వయవిగ్రహం
శ్రుతిశిరసి ప్రవివిక్త మసక్త మభక్తజనై రతిదుర్గ్రహం
3. గగనమరుమ్ముఖభూతసముదిత సమస్తజగత్ప్రతిభాసకం
తదను తదన్తరసమయ మశేష విశేష మఖండసుఖాత్మకం
4. అధిగతమన్నమయాదిషుయోగిభి రాంతరమాంతరమవ్యయం
హరి మఖిలైకరసం జననాది వికారవిహీన మనామయం
5. విదురిహయంనిగమాంతవచోభి రపోహ్యపరాంచమఖండితం
అఘటితసంఘటనాఘటితాకృతి మద్భుతకుండలమండితం
6. స్వజనదయాధృత దేహమదేహాత యావిహరంతమిహాభూతలే
వనభువిరాస సమయరస పండితం గోపవధూకృత మండలే
7. అతను మశేషతనుం జగతా మభయంభయకారణకారణం
నిజకలయా పరిబృంహితసర్వ జనాత్మతయాఘ నివారణం

ఆ. వె. భవరుజార్తి నొంది పటు రసాయన మంది
విడుపు గొన్నయట్లు వ్రేతలెల్ల
సంసరణమునుండి సర్వేశు వాక్సుధఁ
గ్రోలి భయము వీడి మేలుగొనిరి. 8

కం. తమను తమలోని దేవుని
తమ లో వెలి నిండు పరమధామునిఁ గనుచున్
తమ నిత్యానందానుభ
వముగని రా కృష్ణు పాట వలన మరిమరిన్. 9

కం. పరమానందము గోపీ
తరుణులు గని కృష్ణు బ్రహ్మతత్త్వ మరయుచున్
గురు దేహాహంకృతి విడి
నిరవధిక సుఖానుభూతి నెగడిరి. మిగులన్. 10

2 వ కీర్తన.

ప. పరమపురుషు నిటఁ గాంచరే   నరుడౌ మాయ నుతించరే

1. మాపున నే జగములఁ గల్పించును   శుభముగ సమదయ నెపుడేలున్
ఔపనిషద్విధ బోధన సేయును   అద్వయ మహిమములో నేలున్
2. అన్నిటిలో "నిదియది" యనబడి తా   నలరు చిత్ప్రతిభతో నెసగున్
క్రన్నన శ్రుతినుతి నొకడై భక్తులు   గానివారలకు దూరమగున్
3. ఆకస మనిల మ్మగ్ని జలము భువి   ఆపయి నోషధు లన్న మనన్
చేకూర్చున్ జగమంతయు వర్ధిల   చెలగును పూర్ణానందమునన్
4. అన్నమయుడు మొదలైదు కోశముల   కన్నింటికి లోలో తా నిండున్
అన్నిరసంబుల గ్రోలి జనన మిను   అలఁత వికారము లేకుండున్
5. వీడి యహోహం జ్ఞానులం, గొల్వగ   వేదాంతము లెవ్వని పొగడున్
సోడిమి నఘులన్ ఘటించు నతడిదె   పొలుపౌ కుండలముల నెగడున్
6. తనువేలేశ? మనకై తనువును గొని   వనభుని దయతో విహరించున్
వనితలార! మన రాసమండలము   గొనజా సేర్పున నెనయించున్
7. తనువునఁ జిక్కక తనువు లన్నిటన్   దనరి జగతి కథయును గూర్చున్
తనకల లాత్మల నన్నిట వెలుగన్   జనుల మతుల కలుషముఁ దీర్చునా

8. సకృదవలోకనిరాకృతగోప వధూజనతాప మరిందమం
నవజలదాభతనుం తటిదాభ పటం నటవేషధరం సమం

9. హరిచరణస్మరణైకపరాయణ జనసుఖదం పరదైవతం
మునినారాయణతీర్థసువిరచిత గీతమిదం నిగమాన్వితం

శ్లో॥ జగదుదయలయాదే స్సాదరం సాధకై ర్య
చ్ఛ్రుతిగురుదృఢభక్త్యా లబ్ధ మద్వైతతత్త్వమ్,
శ్రుతిశిరసివివిక్తం పంచకోశా న్తరస్థం
నరభువి విహరన్తం తం తు పశ్యంతి గోప్యః. 11

శ్లో॥ ఏవం కృష్ణాత్మతత్త్వజ్ఞాః కృష్ణబ్రహ్మాత్మనా స్థితాః,
సర్వోపనిషదాం సారం గాయంత్యః కృష్ణ మానసే. 12

శ్లో॥ హృదయనిహితం కాంతం కాచిత్కళిందసుతాతటే
ప్రియతమ మథాలింగ త్యద్ధా నిరంకుశతృప్తితః,
నిజపరభిదాతీతం ధైర్యా చ్ఛ్రితే శ్శిరసాం బలాత్
ముహురపి భృశంగాయం త్యేనం చిరం సహ మోదతే. 13

3 కాంభోజీ (పున్నాగవరాళీ) రాగము - ఆదితాళము

ప. కలయే దేవ మిహ సుఖకందం–కలయే దేవం

అ. నిగమనిగూఢ మఖిలదృశ మేకరసం ప్రజానందముకుందం

1. య దశనయావికారవిహీన మశేష మజరదురంతం
ఇహమున యోమ్యగయంతిశమాదిభి–రాంతరమేన మనంతమిం

2. ఇహ పరభోగ మసురపదమపి యదధిగమేన భజంతే
విష మివ ధీరధియో మరమ్యగ్య పరైకసుఖే విహరందే

3. నిఖిలతపస్సృతయో సుపతంతి య మవధితయా పరదేవం
అఖిలషితం మునిభి స్సుతపోభి రశేషభవాంబుధినావం

4. సకలసుధర్మ విధస్త్రకృతాకృత భూతభవిష్యదతీతం
నిజపరిబృంహితజగదనుకూల తయా సతతం సువిభాతం

8. తొలకరిమబ్బు మెయిన్ మెఱపులజిగి వలువల నృత్యము చెలగించున్
లలిచూపువ మనతాపము బాపును వెలి లో వైరులఁ దొలగించున్
9. హరిచరణమ్ముల కర్పణగా జను లలర పరాత్పరు భావనన్
విరచన యగు వేదార్థము తగు నిది వర నారాయణుచే వినన్

—♦ తరళము ♦—

ఉదయ సంస్థ లయంబు లెట్లగునో! జగంబని సాధకుల్
కుదురుగా గురు వేదభక్తిగ కోశపంచక శోధనన్
ఎది శ్రుతుల్ వివరింపఁ గాంతురో! యేది యద్వయతత్త్వమో
ముదిత లయ్యెడ చెంత రాజిల మోదముంగొని కాంచిరో.

గీ. ఇటుల కృష్ణాత్మ తత్త్వంబు నెఱిఁగి సతులు
కృష్ణు బ్రహ్మాత్మలో స్థితిక్షేమము గొని
ఉపనిషత్ఫలసారమై యొప్పు కృష్ణుఁ
జెంది గానము నాసక్తిఁ జేసి రపుడు. 12

చ. నిజ పర భేదరీతిపయి నిర్మలుడౌనని వేదసారముల్
నిజము వచింప ధైర్యమున నెమ్మికమై మదినిల్పి కృష్ణు, సూ
ర్యజతటి నొక్కగోపిక నిరంకుశతృప్తిగఁ గాగిలింపుచున్
భజనయొనర్చి మోదమున పాటల నిమ్మయి సన్నుతింపుచున్.

3 వ కీర్తన

ప. కాంతున్ హాయిగూర్చు కాంతున్ నాదేవున్, కాంతున్ నా ప్రాణకాంతున్
అ. అంతర్యమై శ్రుతికి అఖిల మెఱిగి జన సంతోష మొనరించు శ్రీకృష్ణు కాంతున్
1. అలఁతయు కలఁతయు ఆఁకలి ముదిమియు అంతమే లేనివాని భక్తిన్
తలచి యోగులు మది తరచి శమాదుల తాము గొందురు సన్ముక్తిన్
2. ఏ దెఱింగినవారు యెంతో మించునని ఇహ స్వర్గసౌఖ్యముల నెదలో
నాదరింపరు విషమట్లు, ఇక హరి ప్రేమ అమరులకు దుర్లభమా మదిలో
3. ఏ పరమాత్ము శ్రుతు లెల్లతపంబులు ప్రాపింప నవధి యని యెంచున్
ఆ పరాత్పరు జన్మ యును కడలి నోడ యని అఖిల మునిగణము ధ్యానించున్
4. సమ విశేష ధర్మసమితి కారణకార్య సరణి గతాగతముల పైనన్
సముడై తా నెగడించు జగతి కనుకూలముగ స్వప్రకాశము నెపుడైనన్

5. ప్రణవతురీయసులక్షిత మక్షర మాత్మతయా య దనన్యం
యదయమనుస్మరతిస్వయమవ్యయ మాశు స విందతి ధన్యం
6. యదధిగమాదిహజన్మమృతీహననాదిభయాని తరంతి
పునరిహ మోహవిజృంభిత మేత దతో మునయో న భజంతి
7. విరతిశమాదివిహీనదురాప మబోధసుబోధసమానం
యదవగతి ప్రతిషిద్ధ మబోధ విజృంభిత మాహురిహైనం
8. విభు మశరీర మశేషశరీర గుహాసు నివిష్టచిదంశం
వ్రజయువతీజనవల్లభ మాత్మతయా పరిశిష్టమధీశం
9. ఫణిత మనంతపరాయణశివ నారాయణతీర్థే నేదం
నిగమశిరోరసభావనయా గతమత్సరహృదయవినోదం

శ్లో॥ నిర్విశేషచిదానంద మావిర్భూతం నిజేచ్ఛయా,
కృష్ణభావేన బుద్ధ్యాదిత త్త్వభూషం జగుశ్శ్రుతాః. 14

శ్లో॥ బుద్ధ్యాదితత్త్వపరిచిహ్నితగోపవేషం
సిద్ధానుభావిత మశేషజగన్నిదానమ్,
నాసాగ్రలగ్ననవమౌక్తికచంద్రబింబం
బింబాధరం భవభయప్రశమం నమామి. 15

4 కేదారగౌళ (నీలాంబరీ) రాగము - అటతాళము

ప. మాధవ మా మవ దేవ	యాదవకృష్ణ యదుకులకృష్ణ
అ. సాధుజనాధార సర్వభావ	మాధవ మా మవ దేవ
1. అంబుజలోచన కంబుశుభగ్రీవ	బింబాధర చంద్రబింబానన
చాంపేయనాసాగ్రలగ్నసుమౌక్తిక	శారదచంద్రజనితమదన
2. కపటమానుషదేహ కల్పితజగదణ్డ	కోటిమోహితభారతీరమణ
అపగతమోహతదుద్భవనిజజన	కరుణయాధృతదేహసులక్షణ
3. తరళకుండలరవిమండలవికసిత	నిజజనమానస పంకేరుహ
కరుణాహాససుధానిధికిరణ	శమితభవతాపసజనమోహ

5. మునుల తురీయస్థితిని ప్రణవముపైన దనరు యీ నిత్యాత్మ కలియన్
యనుసరించు నెప్పు డవ్యయు తా నెవ్వడతడే ధన్యతముడు తెలియన్
6. ఇతని మహిమ నొంది యీ జన్మ మృతి బాధలీ ప్రాణ వెఱపులు విడవన్
యతులు మునులు మోహ మతుల గతుల మఱి నందకుందురు కర్మగడవన్
7. భగవత్ప్రీతి శాంతి బడయకున్న బోధ బడసిన లేకున్న సమమే
యగుదు రీతనిదృష్టి; అజ్ఞాన మధికమైన అవగతిగా పెరుగు నక్రమమే
8. అశరీరియై గుహల నట్లు శరీరముల నన్నింట చిత్ కాంతి వెలగన్
విశదమా బ్రహ్మగా వేరువేరై మిగులు విభుడై గోపికలతో చెలగన్
9. సరస హృదయులౌ సౌమ్యులౌనన వేదసారమై యీ పాట మొనయున్
సిరి యెల్లరకు నిండ శివనారాయణతీర్థ శ్రీహరిపరమై యొనయున్

గీ. భేద మను విశేషము లేని యాది లేని
సచ్చిదానందమయు డుర్వి జన్మ గొనియె
స్వేచ్ఛమై; కృష్ణుడై కళాశ్రీల దనరు
నట్టి కళ్యాణగుణు నెన్ని రతివ లంత. 14

—♦ మత్తకోకిల ♦—

సోమబింబము బోలు మోమున సొంపుమీఱునాసతో
గోముకెంబెదవిన్ జగత్త్రియ కోటి కాదినిదానమై
శేముషీముఖచిహ్నలొప్పవిశేషు గోపసువేషునిన్
స్వామి నెంతుము సిద్ధతారణు జన్మభీతినివారణున్. 15

4 వ కీర్తన

ప. మాధవా! మమ్మేలు; దేవ! యాదవకులము బ్రోవ యగుకృష్ణుడవుగావ?
అ. సాధులౌ జనముల సర్వస్వము నీవ మాధవా! కృష్ణ మమ్మేలుదేవ!
1. శశిబింబమా మోము శంఖమా కంఠమ్ము జలజమ్ములా కనులు శారదచంద్రుడవా?
ప్రశస్తనాసచంపకమా అటనుత్తేమ్మా భవ్యాధగము దొండపండా మన్మథుడవా?
2. బాలలీల నోట బ్రహ్మాండములు జూపవ భారతీరమణుని భ్రాంతిని దీర్చవా?
మేలౌ లక్షణముల మేనిసొంపునమించి మా లోపములు దీర మన్ననఁ గూర్చవా?
3. రవిదీప్తి కుండల రత్నకాంతులు జిమ్మ ప్రభు! మా హృత్పద్మముల రంజింపవా
చివురుమోవినినవ్వు చెలువు వెన్నెలగాయ చిత్తశాంతి మునులు చెంద మన్నింపవా?

4. మురళీగానరసామృతపూరిత వ్రజయువతీమానసార్ణవభో
సరసగుణార్ణవతీర్ణభవార్ణవ సతతగీతకీర్తిమండల భో
5. శంఖచక్రపద్మ శార్ఙ్గగదాఖడ్గ వైజయంతీకౌస్తుభాదిభూష
స్వీకృతబుద్ధ్యాదితత్త్వసమన్విత దివ్యమంగళగోపబాలకవేష
6. ఆగమగిరిశిఖరోదితసత్యచి దద్వయలక్షణసుఖభానో
భోగికులోత్తమభోగశయనదుగ్ధ సాగరజాలక్షణాఢ్యతనో
7. ఇందిరయా సహ సుందరకృష్ణ పురందరాదిపంద్యపదకమల
నందనందన యోగివర్యధురంధర నారాయణతీర్థమతివిహార

శ్లో॥ సానందంనందసూనుంసకలజనిమతాంసారమారాదుపాస్యం
దాస్యోల్లాస్యంరసాఢ్యాఃకరతలకలితస్వాళ వాద్యైస్సుగీతైః,
కుర్వంత్యోనిర్విశంకాః కువలయసదృశో దివ్యతాటంకవత్యః
బృందారణ్యే భజంతే సురవరవనితా స్తంజగుస్స్యందనస్థాః. 16

5 మధ్యమావతీ (భైరవీ) రాగము - ఆది [జంపె] తాళము.

ప. గోవింద మిహ గోపికానందకందం
సానంద మవలోక యామో। ముకుందం
1. గోపికాగణనయనకుముదపూర్ణేందుం
గోపాలకులతిలక మఖిలజనబంధుం
శ్రీపతి మనింద్యహరిచందనసుగంధిం
శ్రేయోవిధాయి కరుణారససింధుం
2. సంగీత రస రసిక సరస సల్లాపం
సరళమురళీగళితసాధుసంతాపం
శృంగారరసపూర శ్రీమదనగోపం
శ్రితజనానంద మఖిలానందరూపం
3. అంగనాముఖపద్మ సంగిభృంగాక్షం
ఆలోల మకరకుండలనటనదక్షం
మంగళాకర మఖిలలోకసంరక్షం
మాధవ మశేషసురరిపుగణవిపక్షం

4. మురళీగానామృతమును గోపరమణుల నెరిమతులు జలధులై కెరల పూరింపవా
సరసగుణాబ్ధివై జన్మాబ్ధిఁ తరణివై నిరతము గీతముల కీర్తి బరపి సారింపవా
5. వరశంఖచక్రాదిపరమాయుధములతో వైజయంతీకౌస్తుభములను తేజరిలుభూషలతో
వరలుహరివిగోపతరుణుశుభతత్త్వముతో బరపెదవా కృష్ణలీల సరసభావలతో
6. వేదమను కొండకొనమీఁదసత్యప్రభల వెలసు చిత్సూర్యునివలె సౌఖ్య మొసగవా
ఆ దుగ్ధవార్ధిపై అల శేషశయ్యపై అలరు లక్ష్మీచిహ్నగల మేన నెసగవా
7. సిరితో వెలయుకృష్ణ సురలింద్రుడు మ్రొక్క వరపాదాబ్జసేవ కరుణతో నించవా
మరి నందనందన గురుయోగులు మెచ్చ వరనారాయణతీర్థు పరత వహించవా

సీ. సకలచేతనకోటి సారమై వసే - చెంత సుపార్శ్వుడై సేవ గొనగ
గానవాద్యంబుల కరతాళ విన్యాస - దాస్య విలాసమే దాస్యమగుట
ధన్యులై దివ్యమా తాటంక భూషణా - లంకార వైభవ లక్షణముల
కువలయేక్షణలైన గోపికల్ స్వేచ్ఛపై - భవ్యతరావృత్తి భజనసేయ
తే. గీ. రమ్య బృందావనముపైన రాజమాన - వరవిమానాళిపై దేవవనితలెల్ల
నంబరప్రదక్షిణముల నభినుతించి - కృష్ణు గోగోపికాలంకరిష్ణుఁ గనిరి 16

5 వ కీర్తన

ప. గోపికల నలరించు గోవిందుఁ గనరే
శ్రీపతిని మోదమున సేవింతు మనరే
1. కలువ కన్నుల గోపికల చంద్రుడౌనే
కులతిలక మఖిలజనముల బంధు వౌనే
దొలకు పరిమళ గంధములది సిరితోనే
కలిగించి మేల్, దయకు కడలియౌ తానే
2. సరసమౌ గానమున సల్లాపమున నే
విరియు సాధుల చింత వేణురవమున నే
సిరి మదనగోపాలు శృంగారమున నే
కరుణించు భక్తులందర మోదమున నే
3. అతివల ముఖాబ్జముల కళులౌ కనుల నే
చతురనటనల కళ లెసంగు ప్రోవుల నే
అతిశుభ మొసగి కాచు నఖిలజగముల నే
వ్యతిరేకి హరి సురల వైరుల యెడల నే

4. వల్లవీమాణిక్యమణియుగళఖేలం
మరకతమణిచ్ఛాయమదనగోపాలం
మల్లికాజాజిచంపకాదిసుమభారం
మహనీయలావణ్యలలితతరపూరం

5. స్ఫురదధరకలితమురళీనాదసుధయా
సురసుందరీగణం కర్షయతి కృపయా
గురుకరుణయారచిత మేత దతిలలితం
నారాయణానందతీర్థసముదితం

శ్లో॥ ధ్రువమఠముఖముఖైస్తాళభేదైర్నటంత్యో
వనభువి వరనార్యో రాసగోష్ఠీగరిష్ఠాః,
అలఘులఘుపదాదిన్యాసభేదైశ్చ నాట్యైః
సరసమభినయంత్యో నందసూనుం భజంతే. 17

శ్లో॥ ముహురపి సురనార్యో రాసలీలావిలాసం
జగురితి దివి దివ్యస్యందనానందవత్యః,
అభినయమపి తాసాం వల్లవీనాం మురారే
రధికమభినయంత్యః పుష్పవృష్ట్యార్చయంత్యః. 18

6 నాటరాగము - ధ్రువతాళము

1. ధ్రువమండలమండితవధూజనమండలమహోన్నతం
భవసాగరతారకగిరాం పరిభావుకసులక్షితం

2. ద్రుత మధ్యమమంధరగతిం అవలోకనసుందరం
కృతపుణ్యఫలాత్మకస్పృహారిం పరిపశ్యత వ్రజౌకసాం

3. త్రిపతాకపతాకసుకరైః కటకాముఖశిలీముఖైః
పరభావరసోత్కటపరై రపి వీక్షణసుక్షితైః

4. తనుమధ్యనియోజితకరై రపి నాట్యరసోత్కటాః
నారాయణతీర్థకృతం హరి రితి యతిజనతోషం

4. ఇరుదెసల కెంపులన తరుణులతోనే
మరకతపు మణి యనగ మధ్యగా తానే
విరిమల్లె జాజి సంపెంగ సరులతోనే
వరలు మృదువైన లావణ్యంబుతోనే

5. కదలు పెదవిఁ వేణుగానామృతమునే
సదయుఁడై మన కొసగు హృదయ మోదమునే
ఇది గురుకటాక్షమున నెనయు మధురమునే
ఒదవు నారాయణయోగి రచనమునే

మ. ధ్రువ మత్యాది విభేద తాళములతో తోడా పదన్యాసముల్
కవగా లఘ్వలఘు ప్రముఖ్యవిధముల్ కల్పించు నాట్యంబుతో
సువిలాసాభినయంబుతో సరసముల్ శోభిల్ల గోపాంగనల్
భువిపై రాససభాగరిష్ఠత హరిన్ పూజించి సేవింపగన్. 17

మ. దివిపై భవ్యవిమానరంగములపై దేవాంగనల్ రాసవై
భవ గోపీగణ కృష్ణలీలల మతిన్ భక్తిఁ విలోకింపుచున్
సువిలాసాభినయానులీల గొనుచుఁ సూన ప్రవర్షంబులఁ
భువిపై రాససుగోష్ఠిపై గురియుచున్ పూజించి రాకృష్ణునిన్.

6 వ కీర్తన. [రాసలీల]

1. ధ్రువమండలమున సువిదల మధ్యను వివరముగా నున్నతముగా
భవతారకమా పాటలు మాటలు భావింపంగా సులభముగా

2. ద్రుత మధ్యమ మందర గతి నృత్యము తోరముగా సువిలాసముగా
అరివా! కాంతుము నృహరి గోపపతి నాత్మపుణ్యములు సఫలముగా

3. పతాక త్రిపతాక కటక శిఖీ ముఖము లను చిత్ర హస్తములన్
చతురత భావ రసాభినయములన్ సక్రమాభ్యాస విధములఁ

4. సుతనుమధ్యముల కరములు వెలయన్ శుభనృత్యము లుత్సాహ
ములన్, యతులే సరియన వచించె నారాయణతీర్థ లీగానములన్

తాంతకకిణతధిమితకిటతఝుణుతకిటత – తకధరికిటఝుణుతాహతధణ
ధిమిధిమినుతకిటతధిమితకిటతక – ఝుణుతాకిటతకధణతా – తకధ
ణాంతకిట ఝుంతరికిటతకఝుం – ణంతరికిటతక – దణం తకిటత
ఝుంతకిట – ధిగ్ధుదుత్థైయ్యత్తక – ధాకిటతకఝుం – తరికిటతక
ధళంగుతకఝుంతకిట – తకతధిమితకిట ధణధిమిధరితక – తతకిట
తకతకఝుణుతధణతద్ధిమి – తకదధిగిణథోం

7 మధ్యమావతీరాగము - మఠ్యతాళము

1. జగతీశం పశ్యత సురవనితా
 వ్రజాంగనాభి రిహ నవనవమణిదివ్య
 కుండలతరణినిచయశశిగణసంజాత
 శ్రీజితసత్యలోకవిచిత్రభూతి రయం
2. లీలామయదివ్యసుందరమదన
 కోటివిలసితతను ర్వసుధాసుధారాశి ర్నృత్యతి భువి
 నిజదాసవర్గసుఖ కరకృపాంబురాశి రేనం

తకధీనుతజకకిణణకధిధణకిణణకధకితధిమిత – ఝుణుతద్దణతద్దిమితకిట
తకతోం – ధరికిటదింధిగ్ధుదుత్థైయ్యతదధీనుతధీ – తకణకఝుం
తరికుంతరి – తకిటఝుంతతకధణంతరికిట – ధాకిటతకఝుంతరికిట
తకతాహతధికితక – తధిమితకిట – తకఝుణుతక – ధిమితధిమిత
తకదధిగిణదోం

8 తోడీ [ముఖారీ] రాగము - రూపకతాళము

1. నిత్యానంద మిహ పశ్యత నరసింహం
 వ్రజవధూభి రఖిలాస్యకృతం
2. భక్తానా మభయదం – భవబంధనవిదళనం
 మునివర్యమోక్షైకఫలవేదవిదితం
3. ఇంగితలింగిదయాసుధయా పరిమితముదా
 గోపీజనమనసిజానేకరూపధర మిహ
 పరిపాలితనిజజనం నిరవధికకరుణారసం

తాంతకకిణతధిమితకిటతఝుణుతకిటత - తకధరికిటఝుణుతాహతధణ
ధిమిధిమినుతకిటతధిమితకిటతక - ఝుణుతాకిటతకధణతా - తక
ధణాంతకిట ఝుంతరికిటతకఝుం - ణంతరికిటతక - దణంతకిటత
ఝుంతకిట - ధిర్గుడుతద్ధైయ్యత్తక - ధాకిటతకఝుం - తరికిటతక
ధళంగుతకఝుంతకిట - తకతధిమితకిట ధణధిమిధరితక - తతకిట
తకతకఝుణుతధణతద్ధిమి - తకదధిగిణథోం

7 వ కీర్తన.

1. చూడరే ! జగదీశు సురకాంతలార!
ఆడు గోపికలతో అలరు కుండలమణులు
పోడిమి నిన చంద్ర పుంజమ్ములన్ గెల్చు
ఈడె సత్యలోక మీ ప్రభావముతోడ
2. అందమైన లీల అల మన్మథుని చాల
చందంబులను మించు సరస నృత్యము నించు
ఇందె భక్తుల కానంద మిచ్చు దయాబ్ధి ఈ కృష్ణుఁగాంచు

తకధీనుతజకకిణణకధిధణకిణణకధికితధిమిత - ఝుణుతద్దణతద్దిమితకిట
తకతోం - ధరికిటదింధిర్గుడుతగ్ధయ్యతదధీనుతధీ - తకణకఝుంత
రికుంతరి - తకిటఝుంతతకధణంతరికిట - ధాకిటతక ఝుంతరికిట
తకతాహంతధికితక - తధిమితకిట - తకఝుణుతక - ధిమితధిమిత
తకదధిగిణదోం

8 వ కీర్తన.

1. నిత్యానందు గనరే నృసింహునే
నృత్య మొనయించు వ్రేత నెలతలలోనే
2. భక్తుల కభయ మొసగి భవబంధములఁ దీర్చున్
ముక్తి బల్కు శ్రుతిసూక్తి మునులకుఁ గూర్చున్
3. యుక్తముగా దయనొనరు మోదము పేర్చున్
భక్తరాండ్రు గోరు ప్రతిరూపము తనర్చున్
సక్తిగొను దాసులపై సదయామృతము చేర్చున్

తఝుంతకఝుణుతక - తధిమితకిటధణధిమితకధగికిటఝుణు - తఝుం
తధీ - తకగధిమిత - కిణఝుంతరిధణతా - ఝుణుతాహత తధిమి
తకిటఝుణు - ధికితకధణధిమితరితధణతతధిమితకిటధాణుంధణరతధ
ణతఝుణుంతకఝుంతరి - తద్ధళంగుతకఝుణు - తకధిమితతకిటతక
తకఝుణుత - తధిమితకిటధినుత - ధణధిమితకదధిగణధోం

9 పంతువరాళీ [వరాళీ] రాగము - జంపెతాళము

1. సురలోకవనితా స్సమవలోకయుత దేవ
మఖిలలోకాధార మధికతరలీలం
2. శరణాగతత్రాణకలితసంకల్ప మిహ
వనభువి మహోల్లాసరాసరసరసికం
3. వ్రజపురవధూకలితవివిధతాళమృదంగ
సంగీతరసవిజ్ఞ మఖిలసారజ్ఞం
4. ఉదయవిలయాతీతరసఘన మచింత్యం
సదయహృదయాలోకకలితకైవల్యం
5. అధికతరసాహసోత్సాహగాంభీర్యం
విధిముఖవిమృగ్యపదవిమలవిజ్ఞానం
6. కనకకటిసూత్రవలయాంగదపటీరం
కలితకౌస్తుభశోభికమనీయకంఠం
7. శ్రీవత్సలక్షణ మశేషసురరక్షం
శ్రేయసా మాస్పద మశేషభువనానాం

తందిరినాదిరినాద్రింద్రింనుతక - తధిమితకిటతకఝుణం - తగణంతద్ధి
క్కిటతకనంధిక్కిటతక - ధింధింతత్తాది - తత్తారి - గిణగణాం
కిణ తోదిగిదిగి - ధాదుగుదుగుజంజంతజం - తద్ధిమితఝుంతరిత
ధణాం - ధాణుధణఝుణుతాహంత - తధిమితకిటఝుంతకఝుం -
జణుతాహతజంతరి తధిమితకిటతక- ధణధిమిఝుణుతకదధిగిణధోం

తఝంతకఝుణుతక - తధిమితకిటధణధిమితకధగికిటఝుణు - తఝంతధీ
తకగధిమిత - కిణఝంతరిధణతా - ఝణుతాహాత తధిమితకిట
ఝణు-ధికితకధణధిమితరిత ధణతతధిమితకిటధాణుం ధణంతధణంత
ఝణుంతక ఝంతరి -తద్ధళంగుతకఝుణు - తకధిమిత తకిటతకతక
ఝణుత - తధిమితకిటధినుత - ధణధిమితక దధిగణధోం

9 వ కీర్తన.

1. సురకాంతలార! దేవాధిదేవు చూడరారే భాగ
నెరవు మేలాలీల నిఖిలాధారము గాగ
2. శరణొందు కాంతలు సంతసమును పొంద
సరస రాసకేళి సలువు వనభువియుంద
3. తరుణుల మద్దెలల్ తాళముల్ గలియంగ
నెరి సంగీతమునం దెనయుసారముపొంగ
4. ఉదయులయములు రసమం దూహాకు మీరగ
మది కైవల్యము చూపి మహిమ దయ చేకూరగ
5. ఘన సాహస ముత్సాహము గాంభీర్య మొనర
తనధిషణ బ్రహ్మకందని ఘనత దనర
6. బంగారు మొలత్రాడు హంగొ భూషణములు
రంగొ మెడ కౌస్తుభ రత్నంపు కిరణములు
7. శ్రీవత్స మమరుల సేమంబు బెంచును
శ్రీవరుకు జగముల శ్రేయస్సు నించును

తందిరినాదిరినాద్రింద్రింనుతక - తధిమితకిటతకఝణం - తగణం
తద్ధిక్కిటతకనంధిక్కిటతక - ధింధింతత్తాది - తత్తారి - గిణగణాం
కిణ తోదిగిదిగీ - ధాదుగుదుగుజంజంతజం - తద్ధిమితఝం
తరితధణాం - ధాణుధణఝణుతాహంత - తధిమితకిటఝంతక
ఝం - జణుతాహతజంతరి తధిమితకిటతక - ధణధిమిఝణుతక
దధిగిణధోం

10 శ్రీరాగము - త్రిపుటతాళము

1. గోపాల మాకలయ సఖి హే గోపికాయుతమండలీ
చండభానుసమాగ్రమండల నియత దేవనిత్యబోధ
2. మఖిలసారమాది దేవత మతులలీల మమరగీత
మప్రమేయపరాక్రమనిత్యశుద్ధసుఖైకవిగ్రహ మచ్యుతం

తతగ్ధీధినుత - ఝుంతరితధిమితకిట - తధిమితఝుం - తఝుంధణాం
ఝణుంధణాంధిమితధీధణతక తధిమితకిటఝణుతతకిట - ధికితక
ఝణు-ధణధిమి-తధిమితతకధణత - ఝణుతాహ తధిమితజణుత -
తకధరికిటజణుతద్ధిమితకిట-ధికితకజణుతకతకతధిగణధోం

11 ఆనందభైరవిరాగము - విళంబతాళము.

1. కలయతసురవనితామదనగోపాల
మనుపమలావణ్యసరిదేకనాథం
2. వనభువిరవితనయాతటినీతట
హరిచందనలవంగతాదివిలసితం
3. నిరుపమరాగరసోల్లసితవల్లవ
యువతీజనమానసకుముదపూర్ణేందుం
4. మృగమదతిలకకలితఫాలసుందర
శ్రమజలకణముక్తాఫలజాలగసం
5. చరణకమలగతమణిమయనూపుర
మధుకరమదనిచయశిఞ్జాగురుం
6. మంద్రమధ్యమలఘుతరగతిభేద
సుందరలాస్యనందితయువతీబృందం
7. హరిచందనతులసీకమలకేతకీకుంద
కుముదపారిజాతాదికుసుమసుగంధిం

తాం-తక్కిణకిణతకజం - తకజంతకుం తరి-తద్దణాంతద్ధణాంతద్ధినుత -
ధణతద్ధిమితకజంత - తకజంత తద్ధణాంతధిమితక - తాహుజం
తరిధణాంజణుతా - తకిటజంతకజంతధిమితక - జణుతధణధిమి -
తజంతకిటతకజంకిణజం - తకధిత్త కజం-జణుతాహత-ధణధినుత -
తజణంతతధణత-తద్ధిమితకిటతకజణుతక రేతకద ధిగిణధోం.

10 వ కీర్తన

1. చెలులారా! గోపాలుఁగనరే! చెలువౌ గోపీమండలిఁ
వెలుగు సూర్యుని వలె జ్ఞానమునకు నెలవౌ బోధాగ్రకుండలిన్
2. సర్వార్థసారమౌ సర్వేశుగానంబు స్వర్గసంగీతముల మించున్
సర్వోన్నతుండైన సత్యవిక్రము నిత్యసౌందర్య మెల్లర నలరించున్

తతధ్గిధినుత - ఝుంతరితధిమితకిట - తధిమితఝుం - తఝుంధణాం
ఝుణుంధణాందిమితధీధణతకతధిమితకిటఝుణు తతకిట - ధికితక
ఝుణు-ధణధిమి-తధిమితతకధణత - ఝుణు తాహాతధిమితజణుత -
తకధరికిటజణుతతద్ధిమితకిట-ధికితకజణుతకతకతధిగణధోం

11 వ కీర్తన

1. మదనగోపాలు సుర మానినులార! కనుడీ!
ఇదె; సొగసుల పెన్నిధి ఇతడే యనుడీ
2. కాళిందీ తీరమునగల వనమందున
సోలు లవంగ గంధపు పూల తీవెలందున
3. రాగరసము పెంచు రే రాజు ఠీవి తాఁ దనరు
ఆ గోపీ మానసకుముదము లలరి వికాసమున నొనరు
4. కోమరౌ కస్తూరి బొట్టున నొనబౌ నెన్నుదుటియందు
శ్రమజలకణముల్ ముత్తెములన చెలువొందు
5. పాదకమలముల భూషల భవ్యమణులను తుమ్మెదలకు,
తా దక్షత గురువౌ తాండవానుస్వనములకు
6. మంద్ర మధ్య లఘు గతుల మహిత లాస్యమ్మున
చంద్రవదనల మెప్పించును చాల మోదమ్మున
7. తులసీ హరిచందనము తోయజములు మొల్లలు
కలువలు పారిజాతములు లలి పరిమళములు కొల్లలు

తాం-తక్కిణకిణతకజం-తకజంతెకుం తరి - తద్దణంతద్ధణాంతద్ధినుత -
ధణతద్ధిమితకజంత - తకజంత తద్దణాంతధిమితక - తాహాజం
తరిధణాంజణుతా - తకిటజంతకజంతధిమితక - జణుతధణధిమి -
తజంతకిటతకజంకిణజం-తకధిత్తకజం - జణుతాహాత - ధణధినుత -
తజణంతతధణత-తద్ధిమితకిటతకజణుతక రేతకదధిగిణధోం

12 సౌరాష్ట్రరాగము - ఏకతాళము

1. కలయత వనభువి కమలేక్షణ మిహ
   కలితలలితమురళీకలనినదం
2. కల్పితబహువిధ కామవిశేషం
   కరుణారసఘనమనుపమవేషం
3. శ్రీగోపాలక రాసక్రీడా
   సిద్ధమహోత్సవవర్ణన మధునా
4. శివనారాయణతీర్థసుఘటితం
   సూరాదిక మితి హరిగురుకృపయా

తకజం - తకధీధినుతజం - తద్ధిమితక్కిట - జణుధణతాం - తకణకి
జంతరి - ధణధిమితధిమిత - తకధరికిటజణుతద్ధిమితద్ధిన్నాంతక
జణుతతకిటత ధిమిత - ధికితకజణు తాహతధిమితకిటజంతరి - తక
జణుతకతకదధిగణధ్గోం

శ్లో॥ అఙ్గప్రత్యంగహారస్ఫుటసమవిషమ
   వ్యంజకవ్యక్తిసిద్ధైః
శృంగారాద్యైరనింద్యైరధికమభినయం
   వ్యంజయంత్యో యువత్యః,
రాసక్రీడావిలాసై ర్వనభువి నితరాం
   మాధవం తోషయంత్యః
తుష్టాః స్వైరం రమంతే చిర మిహ గురుణా
   శ్రీధరేణాప్తకామాః

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణరాసక్రీడావర్ణనం నామ సప్తమతరఙ్గః.

12 వ కీర్తన

వనజేక్షణు నిదె వని సేవించరె
అనువౌ మురళీస్వన మదె యెంచరె

కైకొను నెన్నో కామరూపముల
చేకొను కడు దయ చిత్ర వేషముల
రాసకేళిని శ్రీ రాజగోపాలు
భాసిలు నుత్సవ ఫణితి వినబోలు

హరిగురు దలతు సూళాదిక గీతము
మరి నారాయణ వరయతి ఫణితము

కజం – తకధీధిమితజం – తద్ధిమితక్కిట – జణుధణతాం – తకణకి
జంతరి – ధణధిమితధిమిత – తకధరికిటజణుతద్ధిమితద్ధిన్నాంతక
జణుతతకిటతధిమిత – ధికితకజణుతాహతధిమితకిటజంతరి – తక
జణుతకతకదధిగణధోం

ప్రత్యంగలీలచే భవ్యాంగహేలచే - గౌణ స్ఫుటా ద్యనుక్రమము దనర
సమపాదగతిచే విషమచార ఫణితిచే - రక్తిమై వ్యంజక వ్యక్త గుదుర
నిర్మలోక్తులచే ననింద్య ప్రసక్తిచే - శృంగార ముఖ రస సిద్ధి వెలయ
వరరాసకేళిచే పరతత్త్వహేళిచే - నాప్తకామార్థ సంప్రాప్తి గలుగ
గానవృత్త్యాభినయమహాకౌశలమున-మాధవున్ కృష్ణు ప్రియతమున్ శ్రీధరుగురు
పరమభక్తిగో సంతోషపరచి రపుడు-తరుణు లెల్లరు గూడి బృందావనమున. 19

ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి
యందు శ్రీకృష్ణరాసక్రీడావర్ణనమను సప్తమతరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ-సంస్కృతము

అష్టమతరఙ్గము.



—♦ కథాసంగ్రహము ♦—

శ్లో॥ అష్టమే గోపికాగీతం అదరే ణాభినీయతే,
గోపీభిస్సహ కృష్ణస్య రహస్యాగమనం వనే, 1

అంతర్ధానం చ కృష్ణస్య తతో గోపీప్రలాపనమ్,
కృష్ణస్యాన్వేషణ భూయ స్తాసాం శ్రీకృష్ణదర్శనమ్,
ఏతచ్చరిత్ర మధునా సంగృహీతం హరేః కృతమ్. 2

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి - తెనుగు

అష్టమతరఙ్గము



—♦ తోహరలు ♦—

అభిధానము గోపికా గీతమని యష్టమ తరంగమునకుఁ
శుభముగవత్తురు కృష్ణుడు గోపీసుందరులున్ వనమునకుఁ 1

అంతర్ధానము కృష్ణుడు కాగా నంగన లాలాపించన్
అంత వేడి ప్రార్థించు వారలకు చెంతనె హరి గనిపించున్
ఈకథ సంగ్రహముగ వర్ణించితి మిది హరిసన్నిధి జేర్చుఁ
శ్రీకృష్ణునిదయ గల్గురసికులకు చిత్తరంజనముఁ గూర్చున్. 2

— గోపికాగీతలు —

శ్లో॥ ఆనద్ధం నద్ధయత్తం హృదయగత మవిద్యాశ్రయం నాదగమ్యం
ప్రాణాదీన్ షోడశారాన్వితరథచరణ స్యార్పితా న్నాభిదేశే,
ఆకాశాదీంశ్చ సర్వాన్నిజపరికలయా జృంభితాన్మాయయాతం
గోపీమధ్యే ముకుందం వ్రజపుర వనితా కాపి గాయ త్యుదారం

1 ఆహిరీరాగము - ఆదితాళము.

ప. భావయే సఖి శ్రీశం
భావయే సఖి భాదృశ మీశం
అ. మధురిపు మిహ రాస భువి విహరంతం
మాంధన మింద్రియాదిషు వసంతం
1. దినకరమండలగం నుతవంతం
విశ్వాఖ్యనుం విషయాదిషు సంతం
2. సకలవిషయ మనుభవతి య దేకం
యత్ర తినా నిజ మేతి సదా కం
3. పవనగతి మఖిల కారణ మాదిం
ప్రాణాత్మానం పరి పీత మనాదిం
4. య మవధి లయ మనుయాతి తు తారం
తం పర మవ్యయ మాగమసారం
5. అర మివ రథచరణస్య పినద్ధం
యత్ర కలానియమేన సుసిద్ధం
6. నిగమవిచార జనిత మతిగమ్యం
జన్మలయాదివిహీన మతిరమ్యం
7. అభినవజలధరసుందరదేహం
వారితగోపసఖీజన మోహం
8. హరికుసుమజన హృదయవినోదం
నారాయణతీర్థ ఫణిత సుమోదం

సీ. ఆది నవిద్యాశ్రయాధారపథమందు - ప్రాణాది వాయునిర్మాణమందు
పదియు నారాకుల భవ్యచక్రమునందు - వేదమూలంబైన నాదమందు
వాడికౌకూటమౌ నాభిదేశమునందు - జఠరాంతరావకాశంబునందు
ప్రకృతిలో బుట్టిన పంచభూతములందు - హృదయమం దాత్మలో సదనమందు
గీ. మలపియన్నిటిన్ ప్రేరేపు పవనమునందు-నలరు నానందముగు వేదనాదమునందు
మానితోదారు గోపికామధ్యమందు - గానమున నొక వ్రజపురకాంతయందు 3

1 వ కీర్తన.

ప. భావింతునే! చెలియా!
భావింతు; చెలియా! ప్రభుని జ్ఞాననేత్రుని
అ. ఈవని రాస కేళీ విలాసముఁ జూపు
శ్రీవరు డింద్రియభావములకు ప్రాపు
1. విశ్వమై సర్వవిషయమ్ములనిండు
విశ్వమలర రవి విమల మండలి నుండు
2. ఒకడై యన్నింటిలోనొందు ననుభవ మొందు
సకియ! యితనిఁ గొలువ సత్యానంద మందు
3. గాలినుండి సకల కారణుడై తొల్లి
ఏలు ప్రాణులలో నెల్ల తా వర్ధిల్లి
4. ఇతని మేరలోన నెనసి "ఓం" లయమౌను
ఇత డవ్యయుడు పరము డెంచ వేదసార మౌను
5. పదునా రాకులచక్రము భ్రమము మధ్యనొనరి
పదునారు జ్ఞానకళల ప్రక్రియ నెరవు దనరి
6. శ్రుతులఁ దరచి చూచి ఇతనిం జెందఁదగును
ఇతడు జన్మ లయము లేని అతిరమ్యుడగును
7. తొలిమబ్బు నెమ్మేన వెలయు నందమువాడు
చెలుల యజ్ఞానమ్ము తొలగించినవాడు
8. హరియు గురువర్యులు పరిజనుల్ మదిపొంగ
వరనారాయణతీర్థులువిరచించె మే లెసంగ

శ్లో॥ సర్వప్రత్యంచమేకం ప్రకృతి మఖిలభావం స్వయంభాసయన్తం
నిత్యానందస్వభావం సకలహృదయగం వ్యోమవన్నిర్వికారం,
ఆచార్యస్య ప్రసాదాద్విదు రిహ మునయో వేదభాగే ముకున్దం
స్మృత్యంతీ గాయతీతి వ్రజపురవనితా భక్తసంకల్పసిద్ధమ్. 4

2 సుఖారీ (వరాళీ) రాగము - ఆదితాళము.

ప. శ్రీనిలయం సఖి శ్రీనిలయం
దినమిహ గోపీ మానసనిలయం

1. గగనపవనముఖభూతనిధానం
ప్రియతమ నిగమమృగిత మహిమానం

2. యదభిసృజతి జగ దవతి పునాతి
గ్రసతి చిదాత్మతయా సువిభాతి

3. దివ్యతను మజర మమర మసంగం
అంత ర్బహ్యాతతం జగదంగం

4. అనుకలిత శ్రుతివాచ మధీశం
దినకరశశధరలోచన దేశం

5. విశ్వహృదయ మవనీపద మాదిం
ప్రాణతయా పరిపీత మనాదిం

6. విశ్వనగరవరరాజ మరాజం
వివిధకలాకృత జీవసమాజం

7. ముహు రపరపరం బృంహితభావం
నిజకలయాపరిహృతభవభావం

8. వ్రజయువతీజనకృతపరిహాసం
వనభువి మునివరహృదయనివాసం

9. బుధజనమానసమండనభూతం
ఇద మిహ నారాయణతీర్థగీతం

సీ. అఖిలేశుడౌ ప్రత్యగాత్మస్వరూపుని-లోకోత్తర ప్రభావైకమహిము
ప్రకృతిభావము నెల్ల భాసిల్లగాఁ జేయు - కొంటుని భక్తసంకల్పసిద్ధ
సకలవ్యాప్తుఁడయ్యు నకలంక నిర్వికా - రత నాకసము బోలె ప్రబలువాని
నిత్యశుద్ధజ్ఞాన నిర్మలానందుని - కోమల మోహన శ్యామనవ్యు
గీ. మునులె యాచార్యకరుణచేఁ గని తరింత్రు - వేదవిదులు సర్వ విశ్వమయుఁత;
ఆ ముకుందుని వినుతించె నాటపాట - లలరు నేర్పున వ్రేపల్లె లలన యొకతె.

2 వ కీర్తన.

ప. శ్రీనిలయున్ చెలి శ్రీనిలయున్
ధ్యానింతము, హరి మన మనసుల నెలయున్

1. పంచ భూతముల ప్రాపై మించున్
ఎంచ వేదవేద్యుడిట ప్రేమ నించున్

2. కల్పించు జగముల గాచు చిచ్ఛక్తిన్
నిల్పు పవిత్రదీప్తి నొల్పు విముక్తిన్

3. సంగమ్ము మొదిమి సమయుట లేకే
పొంగి మేనా జగతిన్ పూరించు లోకే

4. ఎనయు శ్రుతివచన వినుతి దనరునే
ఇనుడో శశియో యనుకనుల నొనరునే

5. ఇల పద ముఖలము హృదయ మనాదిగ
కలయుగొను ప్రాణశ్వాసల నెల్ల నాదిగ

6. చెలి: తనకళకా జీవులె ప్రజలన
అలరు జగమె పురి యన, రారాజన

7. మరి పై పై తన మహిమము జూపును
ధర భవభయమును తనకిళిఁ బాపును

8. పరిహాసము వ్రజ భామలచేఁ గను
వరవని ముని హృద్వాసమునుం గొను

9. ప్రవిమల మిది మదిభవ్యులు మెచ్చన్
శివనారాయణు సిద్ధియు హెచ్చన్

శ్లో॥ ఇతి గోప్యః పరానందం గాయంత్య స్తాః పృథక్ పృథక్,
అపరాః శ్రుతయో భూయోభూయ స్తత్రైవ సంగతాః. 5

—♦ శ్రీకృష్ణుని యంతర్ధానము ♦—

శ్లో॥ కదాచి ద్గోవిందే గతపతి పరానందసదనం
నిరాకారం ధామ స్వకమితి చ విజ్ఞాపయతి తాః,
తదాకారం సాక్షాత్పర మధిగతాః కృష్ణరసికాః
పునస్తం గాయంత్యో రహసి మృగయంతి ప్రియతమమ్. 6

—♦ కృష్ణాన్వేషణము ♦—

8 శంకరాభరణం (కాంభోదీ) రాగము - అటతాళము

ప. మృగయత రాధామాధవం ముహు రిహానిగమవనేధవం

1. అనుపద మఖిలఫలప్రదశాఖిషు మృగిత మదృష్ట మనంతం
క్వచిదపిగూఢతయా నిజధామ నికృతసుకృతైరనుభూతం
2. యదఖిలదూరతరేపి యదంతిక మాత్మతయా వియదాదిం
అనుగత మధిగత మాగమపార మనన్యమనోభి రనాదిం
3. స్వయమనగతిరవ గంతృనియంతృయ దఖిలజనస్య నిరీహం
శ్రవణనయనవచనాదిదురాప మపుణ్యవతాతిదురూహం
4. యదనుమనసిపరిధావతిధావతి దూరత యేహ దురంతం
విభుతర మఖిలజనాంతర బాహ్యమఖండచిదాత్మతయా తం
5. యదఖిలభూతనిదాన మనైతి తదాత్మత యాత్మని సర్వం
సతరతి శోకమహోదధిమాశు వివర్జితమానమగర్వం
6. చలతి జగతియదచంచలమాతత ముపవినిహితజగదండం
ప్రభవతి భవతి పినద్ధ మిదం నిజ మాయికమేక మఖండం
7. అసురధియామతిదుర్గమమప్రియ మాత్మహానో హి పరం తే
ఇతి విగమా జగు రేన మపార సుఖైకరసం న భజంతే
8. కువలయదళరుచిరాకృతి మన్య మనోభిరుపాహృతదేహం
గురుకృపయాహృతగోపవధూజనశోక మపాకృతమోహం

కం. పరమానందుని కృష్ణున్
వరదున్ మఱిమఱియు గోపవనితలు వినుతిన్
నెరయించి గానసరణి న
పర వేదములనగ నందె ప్రబలిరి భక్తిన్. 5

గీ. తనదు నెలవు నిరాకారమని తెలుపనో?
హరి పరానందమున లీను డయ్యె నపుడు
కృష్ణసాకారరసికలు కృష్ణు వెదకి
ప్రియతమున్ చాటుపాటలో పిలిచికొనిరి. 6

3 వ కీర్తన

ప. రాధామాధవు గనుగొనరే రమణునికై శ్రుతివనిఁ జనరే
(అ. రాధిక దొరకిన మాధవునే రయమున పట్టగనో ననరే)

1. ఫలముల శాఖల పథఁబథ వెదకిన కొలదిగ గఁపడ డెందున్
నిలుచుడాగి తన నెలవున నెక్కడో నెరి ధన్యుఁల గొను నందున్
2. చాలదూరమై సరగున డాయును గాలి నింగియొ యనంగఁ
జేల! వేరుమఱియేల! నిగమముల నేలు ననాద్యు గనంగన్
3. ఏరినికోరడు కోరుట కోరిక కోరువారిలో నున్నన్
దూరమౌ గనగ చేరిపల్కు విన దొరకడు సుకృతులు గాకున్నఁ.
4. మనసును మించియు చనుచను దవ్వుగ కొనలేకే పరువెత్తున్
తన సత్తున చిత్తున వెలిలోనై జను లెల్లర పై పై హత్తున్
5. అన్నిభూతముల కాప్రుడితండని ఆత్మల కాత్మ యటంచున్
ఎన్నుచు గర్వము నన్నిట వదలిన ఈ వెతలెల్ల నశించున్
6. జగము చలించిన చంచలమొందడు జగమెల్లను తా నిండున్
తగి కల్పించియు తానట వెలసియుదాగి యఖండుండై యుండున్
7. అందడు అప్రియు డౌగద ఖలులకు నాత్మవంచకులు వారెల్లన్
చెందరు పరమానంద స్మని శ్రుతి సిద్ధ శాస్త్రములు ఘోషిల్లన్
8. దళముల నీలిమ దనరు కల్వజిగి లలి నెమ్మోయి విలసిల్లఁ
లలనలకుఁ భ్రాంతులు వెతలుడుగన్ వెలయు గుడుదయవహిల్లన్

9. శ్రుతిశిరసామను భూషణమద్వయ మాత్మరతిప్రియ శేషం
మురరిపుభావ రసికవర నారాయణతీర్థ ఫణిత మదోషం

శ్లో॥ ఇత్థం గోపీజనా శ్శౌరేః పరభావవిదః పునః,
భువి శిక్షాం వితన్వంత్యో మృగయంత్యాదికారణమ్. 7

శ్లో॥ సర్వాంతఃకరణాంతఃస్థం మాధవం ప్రాణవల్లభమ్
మృగయంతీ ర్వనే పుష్పైః హసంత ఇవ పాదపాః. 8

శ్లో॥ మల్లికాదిలతా స్తద్వదోషధ్యో న్యాశ్చ తద్వనే,
సంబోధ్య నామభి స్తేషాం తానాహుర్వల్లవాంగనాః. 9

4 కాంభోజి ([illegible]) రాగము - ఆదితాళము

స. మాధవం దర్శయ హే! మందార మాధవం దర్శయ
అ. మాధవమిహ రాధా కారాధితమాథ సాధకజనఫల సాధకమధునా

1. రే రే మందార సంతాన కల్పక పారిజాత చందన
రే రే చంపక నాగ పున్నాగ శ్రీ పూగ పనస నారికేళ రసాల

2. సరసకదంబ కదంబక పలాశ కురవక వటసమూహా
విలస దశోక కపిత్థ కదళీవన లలిత దేవదారు బృంద పిచుమంద

3. బృందే బృందా వనచర మహర్నిశం నందనందన మతులం [లం
కుంద లవంగలతే కుటిలాలక మిందుసుందరానన మీశమతిబ

4. ఫుల్లకుసుమ మల్లికే జాతి మాలతి వల్లి వనజలతికే [లితే
కల్హారశ్రీ కమల కేతకీ కుముద కల్హారాది కుసుమచయపంక్తిల

5. శుక కోకిల శారికా బృంద శకుంత శోభన హంసకుల
ప్రకటాకాశానిలానల జలధరణి సకలదేవగణ సరసగుణగణ

6. సకలనిగమ గూఢ మఖిలలోకా ధారమచ్యుత మఖిలగురుం
సరసగోపీగణ పరిగీత మనుశివ నారాయణతీర్థ ఫణితముదారం

9. సారమై యుపనిషద్వ్యాఖ్యానమై సముద్రై యాత్మల నేలున్
వేరున్నే? మురవైరి దయన్ గన నారాయణతీర్థుల మేలున్

కం. పరమాత్ముండని గోపీ
తరుణు లెఱిగి ధరణి కృష్ణతత్త్వముఁ దెలుపన్
హరి నాదికారణున్ వెద
కిరి మఱి లక్ష్యముగఁ గొనుచు కృష్ణప్రేమన్. 7

గీ. "అఖిల చేతన హృదయాళి నలరువాఁడు
తమకు ప్రాణవల్లభుఁడు మాధవుఁడు మదిని
గలుగ, వనముల వెదుకగావలెనె!" యనుచు
అలరు నవ్వుల తరుల తలప హసించె

కం. వల్లవకామిను లాపై
మల్లిక మొదలైన లతల మఱి వృక్షములన్
తెల్లముగ పేరు పేరున
నల్లన వనిఁ బిలిచి పిలిచి యడిగిరి హరికై. 9

4. సంకీర్తన.

ప. మాధవుని జూపవే! మందారమా! మాధవుని జూపవే

అ. మాధవునిజూపు రాధ గొంపోవనోపు సాధకులుసత్ఫలము సాధించుటకుప్రాపు

1. ఓరీ! మందారమా! సంతానమా కల్పకమా! పారిజాతమా! చందనమా!
కేరీ! చంపకమా! పున్నాగమా! నాగమా! ఓరసాలమపనస నారికేళమా! శ్రీపూగమా

2. వరలు కదంబకమా! పలాశ తరురాజమా! కురువకమా! వట సమూహమా!
ఇరవొంద కదళీవనమా! కపిత్థమా! అశోకమ సరి దేవదారుబృందమా! ముకుందవృక్షమా

3. తులసీ! మీలో పగలురేయి వెలయు నందనూను కౌనా
అలరుమున్ జలపాలఅబ్జాస్యునాథుబాలుని తెలిసి మొల్లలవంగ తెలుపవదిసరియే నా

4. నిరజాజి! మాలతి! మల్లీ! వనలతలారా విరినవ్వు నాకేల?
సరసిజమా! మొగలీ! కల్వలార! హరిమీలో గలచో అకల్లోల సేల?

5. శుకమా! గోరువంకా! పికమా! హరియేదీ! సాంపౌహంసలార! సుందరు జూచీ!
సకలదేవతలార! సర్వతత్త్వములార! సదయులై తెల్పరే శౌరి యేడో!

6. వేదరహస్యమై విశ్వాధారుండౌ విష్ణు సర్వగురుని కలియన్
ఆదరమ్మున గోపికాళి పాటల వేడ అలరించె శివనారాయణమూని తెలియన్

202. శ్రీకృష్ణలీలాతరఙ్గిణి, అష్టమతరఙ్గము, సంస్కృతము

శ్లో॥ గోపీషు విస్మృగయంతీషు వనే గోపాలనందనం,
ఆత్మానం దర్శయామాస చికీర్షు ర్నూర్యమాగ్రహమ్. 10

గ. అథ ఖలు వల్లవయువతీ[illegible]వల్లభవిరహసంతాపజనితదురంత చింతా సంతాపమందీకృత బాహ్యవిషయవివేకవృత్తిమచ్చిత్తవత్యో ముహుర్ముహు స్తదీయలీలావినోద నవరసావిష్కరణ ప్రవీణాః గోపాంగ ప్రత్యంగగుణగణ సమవిషమబలాబల సమబలవిలాసవిలసిత గ్రీవాశిరఃకంప త్రిభంగీలలిత దివ్యగాత్ర భ్రూనేత్రహస్తవిశేషా ద్యావిష్కృతనవరసాలంకారాలంకృత వివిధలాస్యవిశేషం స్ఫురదధరమణిపరిమిళిత మురళీకలరవసుధావర్షీరితసురసుధాఖండమండలం స్మారంస్మారం స్వస్వాంతఃకరణానపాయేన సర్వాంతరంగం మదనశతకోటి సుందరాంగం ధ్యాయంత్యో మనసా ప్రణమంత్య శ్శిరసా వచసా చ పురః స్థిత మివ సంబోధ్య ప్రత్యేకం గోపాల మగాయంత.

శ్లో॥ మదనశతకోటివేషం మాధవ మాధాయ మామకే మనసి,
విదళితసురరిపుబృందం విష్ణుం గాయామి విశ్వభర్తారమ్. 11

5 సౌరాష్ట్రి (మోహన) రాగము – ఆదితాళము

ప. నందనందన శ్రీగోపాల జయ నవనీతచోరగోపాల

1. కందర్పశతకోటిసుందర సుఖకర మందహాస శ్రీగోపాల

2. బృందావనగో బృందఘనానంద చంద్రానన శ్రీగోపాల

3. లీలామానుష బాలకవేష బలానుజవిగ్రహగోపాల

4. మురళీధర ముని బృందవిచింతిత ముక్తజనాశ్రయ గోపాల

5. నందసునందాది వందితచరణార విందమహోన్నతగోపాల

కం. తను నడవి వెదకు గోపీ
జనముపయిఁ బరమకరుణ సారింపుచు నె
మ్మనములలో నొసఁగెఁ ద
ర్శనమున్ గోపాలసుతుడు రమ్యాకృతితో. 10

వ. అంత గోపకాంత లెట్లుండిరన; తమకు ప్రభువౌ శ్రీకృష్ణుని యెడబాటుచే మిగుల చింతించువారై, సంతాపముచే బాహ్యప్రపంచవిషయములందు విరక్తి గలిగినమనస్సులు గలవారై, మరియు మరియు ఆ శ్రీకృష్ణునియొక్క లీలలను వినోదములను తలంచుచు నవరసములయందు చెందు మనసుల ప్రవీణతగలవారై, శ్రీకృష్ణుడు తనయొక్క అవయవములచేతను గుణసమూహముచేతను సమము వ్యత్యస్తము అగు సత్వముయొక్క విలాసమును ప్రదర్శించుట నెంచువారై, స్వామివారి శిరస్సుయొక్క కంఠముయొక్క కదలికచేత తెల్పబడు త్రిభంగి అను సొంపుచే వెలయు దివ్యశరీరము కనుబొమ్మలు, నేత్రములు, హస్తములు వీనిచే చూపబడిన వర్ణనకు మీరిన నవరసాలంకారములుగల లాస్యతాండవమును తలంచువారై, కదలునట్టిదియు, పరిమళించునట్టిదియు, మణివలె ఎఱ్ఱనైనట్టిదియు, అగు స్వామివారి పెదవిచే [illegible]యింపబడు మురళీగానమను అమృతమును, దేవతల అమృతము[illegible]చు మాధుర్యముగలదానిని, తమ అంతఃకరణములచే గ్రోలువారై, సర్వ[illegible]ముల అంతరంగములందుండువాడునై నూరుకోట్లమన్మథుల [illegible] రూపమునఁ వెలయు స్వామిని మనస్సులలో ధ్యానించువారై శిరస్సులచే నమస్కరించువారై, వాక్కులచే ఆస్వామిని తమచుండ్లనున్నట్టు పిలిచి ప్రత్యేకముగ శ్రీగోపాలకృష్ణునిస్మరించి ఆగోపికలు గానముచేసిరి.

గీ. దేవవైరులమూకల తెరలఁద్రోసి
విశ్వభర్తమై విలసిల్లు విష్ణు కృష్ణ
మాధవుని నుతించెదము మా మనసులందు
కోటిశతమన్మథ విలాసు పాటలందు. 11

5 వ కీర్తన.

ప. నందనందనుడవు గోపాలా! వెన్న గొంగువ చాటుగ? జయ గోపాల!
1. అందమా చిఱునవ్వు అలరించు మించురా అతను శతకోటిసాటి గోపాల!
2. శశిబోలు మోమె సంగ బృందావని పశువుల నలరింపవా? గోపాల!
3. బలరాముని తమ్ముడో బాలుని యట్లు ఇల నవలీల నేలవ? గోపాల!
4. మురళీగానమును మునులెల్లగ్రోలి ముక్తులై కొల్వరె? గోపాల!
5. భవ్యమా పదాబ్జముల ప్రణతి సునందాదులు భక్తులు సల్పరె? గోపాల!

6. బాధితరిపుబృంద బోధరసానంద సాధితజగదండ గోపాల
7. గోపీమన్మథ గోపరిపాలక గోవర్ధనోద్ధర గోపాల
8. రాసమండలనట దాసజనావన వాసవాదినుత గోపాల
9. మూలకారణ మోహవారకలక్ష్మీ పాల పరాధీశ గోపాల
10. ఘోరభవార్ణవతారక పాలిత నారాయణతీర్థ గోపాల

శ్లో॥ మాధవచరణసరోజే వనభువి సికతాసు రేఖయా నుమితే,
దృష్ట్వా తదను చ తన్వ్యాశ్చరణౌ కస్యాఇతీతరాః ప్రాహుః 12

శ్లో॥ కాచి ద్గోపీ కనకలతికాకాంతి రంతాదిహీనం
కాంతం స్వాంతఃస్థిత మనుగతం కామకామాశ్రయంతీ,
లక్ష్మీకృత్య శ్రుతి రివ పరానందమూర్తిం ప్రగల్భా
నృత్యంతీ గాయతీతి ప్రకృతిపరతరంమృగ్యమాణే ముకుందే.13

6 కేదారగౌళరాగము - ఆదితాళము

ప. నందముకుందే పరమానందే వయమిహకిముమృగయామః
1. విహరతి గోపే గతభవతాపే కా మనుసరతి దురాపే
క్వచి దపి సీతే వ్రాతనవనీతే నిజకలయా సువిభాతే
2. అమృతకలాయామతివిమలాయా మచలవిభూతినిదానే
స్వసుఖరతాయా మతితరళాయా మనుపదమహనుమమానే
3. కృతజగదండే సుఖచిదఖండే సకలజగత్ప్రతిభానే
శ్రుతిపరిగీతే మహదనుభూతే నిజసుఖసాధితమానే
4. నభసి సదంతే మనసి చిదంతే పశ్యతి వితత మశేషం
ప్రకృతికృతాదిం రథతురగాదిం శ్భానుసదృశకృతవేషం
5. మనసి విలీనే గతపతి మానే కలయతి రతి మిహ దేవే
నిజపదగతయా సుకృదఖిమతయా సహగతనిజపరభావే

6. బ్రహ్మాండము చేర్చి ప్రబలు ఖలులఁ దీర్చి పరమా నందము గూర్చవ? గోపాల!
7. గోవర్ధన మెత్తి? గోవులఁ గావవ? గోపికల ప్రేమ నేలవ? గోపాల
8. దానురాం ద్రుడు నెగడఁ దనరి యింద్రుడుపొగడ రాసక్రీడఁ జేలవ? గోపాల!
9. పరమపదమున లక్ష్మీపతివి తొలి దైవమవు భ్రాంతులఁ దీర్పవ? గోపాల!
10. ఘోరమా భవజలధి తీరమ్ము జూపవ? నారాయణతీర్థులను గోపాల!

—♦ గోపికలు స్వామివారి జాడల పోల్చుట ♦—

ఆ. వె. మంచి రేఖలుండుట మాధవు పదములో!
యనగ జాడ వెంట నతివ జాడ
నిసుక జాళ్ళ పోల్చి "యెవ్వతో" యని వని
నితరగోపికాళి యెంచి యెంచి. 12

ఉ. హేమలతాభ ధీర యొకయింతి ముకుందుని కై చరింపుచున్
స్వామిని శాశ్వతున్ హృదయసంస్థి భక్తజనానుగమ్యునిన్
తామరిఁగోరి యాప్రకృతిదాటిన మోదము రూపుజూపు నా
శ్రీమయు వేదలక్ష్యముగఁ జేసెను నృత్య సుగీత సన్నుతుల్. 13

6 వ కీర్తన

ప. వంచునిబాలు నా   నందలోలునె ఇందరయా మన కేల? చాలు నే

1. మనలోఁ దిరుగున్   మమతల తఱుగున్ మఱి తా దనితోనో యరుగున్
కను నింతే మఱుగున్   గొను వెన్న పెరుగున్ తనరించున్ దన మెఱుగున్

2. కలలమృతముల టె   కడు విమలముల టె నెలకొను వైభవముల టే
లలి తను రతుల టె   నొలకు సుఖముల టె చెలి! యనుమానము లికటే

3. జగ మొనగూర్చునో?   సౌఖ్యమమర్చునో సకలము వెల్ల నొనర్చునో?
నిగమ మెలర్చునో?   నిండి తనర్చునో? తగి స్వసుఖమున నె పేర్చునో?

4. తానె గగనమై   జ్ఞానము మనమై భానుదీప్తికి సమానమై
చాన! సాధనమై   జగమె వాహనమై చన నెల్లంగను లీనమై

6. మనసు గొనెనో? యభి   మాన మేల యనెనో మాధవు ప్రేమలఁ గనెనో
తన సుకృతమునో   ధవు పదభజననో? తాఁ జను హరిభావననో

6. అపగతకామే జగదభిరామే జడజనమ స్తవిరామే
అనుకృతవామే విగళితభీమే భీతపవనరవిసోమే

7. వ్యవహృతిహీనే మహదభిధానే బోధలయాదిసమానే
ప్రణవతురీయే శివపదమేయే నాదలయావధిమానే

8. విగతకళంకే పరిహృతశంకే గళితపరాపరభేదే
వినిహతశోకే కృతపరిపాకే గోపవధూజనమోదే

9. సదసదతీతం సతతవిభాతం కేశవపరతరవాదం
అనుపరిగీతం నిగమసమేతం నారాయణతీర్థే నేదం

శ్లో॥ పాణావాధాయపాణిం వ్రజపురవనితా కాపి కస్యాః ప్రగల్భా
గ్రాహ్యం కృష్ణాంతర్బహిరపి వితతంస్వానుభూతిప్రసిద్ధం,
సిద్ధం వేదాగ్రభాగే తదనుగుణనయైః బ్రహ్మవిత్సు ప్రసిద్ధం
నృత్యంతీ గాయతీతి ప్రకృతిపరతరం మానతో దర్శయంతీ. 14

7 మధ్యమావతీరాగము - అటతాళము

ప. దేవదేవం త్వేతి తం మృగయామ వయమిహ

1. దృశ్యవస్తుషు దృక్తయా సతతం సతి ప్రతిభాతి
ప్రత్యగాత్మ యాపి బుద్ధిషు నిత్యమేవ పునాతి వయమిహ

2. ప్రాణబుద్ధిలయోదయా దపి భాసయ త్యమలేన
స్వప్రకాశ సుఖాత్మనోదయ హానిధీరహి తేన వయమిహ

3. యేన విశ్వపదాభిధాన ఇహైకతా మనుయాతి
తత్ర సర్వసుఖైకరసే పరాత్మని భాతి వయ మిహ

4. చింత్యదే యదచింత్యరూప తమైవ యోగివరేణ
సంతతం హృద యాంతరం సఖి భాతిధీరవరేణవయమిహ

5. నందయ త్యఖిలం జనం నిజనిత్య బోధసుఖేన
ఛందసా మఖిలాగ్రభాగవి నిశ్చితేన సమేన వయ మిహ

6. పౌరజానప దానుగోరమతే నృపో హి యథైవ
ప్రాణబుద్ధ్యనుగ స్తథావికృతిం విభాతి విన్నైవ వయ మిహ

6. అజ్ఞత మాన్పున్ అశలడంచున్ అభిరమ్యత నెటనించున్
ఆజ్ఞ నూర్య నించున్ అనిలుచంద్రు నడిపించున్ ఆమె నేలేయనుసరించున్?
7. పలు పేర్ల వాడే పనిలేకపోడే తొలి సృష్టి లయము సమమూ నాడే
చెలి! 'ఓమ్' వీడే శివునికి తోడే లిలినాద లయముపై నాడే
8. నెరసే లేకే మరి శంకయేదే నిజ పర భేదము లేదే
నెరి మేలు గాదే నిందు వెత పోదే నెలతల నలరింప రాదే
9. ఇహామహిను దాటన్ ఎపు డెనయు చోటన్ ఈవె కేశవుడను మాటన్
మహి నిదియె చాటన్ మఱి శ్రుతుల తేటన్ మా నారాయణతీర్థు పాటన్

మ. కలలన్ మేన మదిన్ సుఖానుభవముల్ కల్పించి గైకొంచు వి
జ్ఞులు వేదాంతములందు నెంచు గుణముల్ శోభిల్లగా నీభవం
బుల మాయావధిపై వరుండగుహరిన్ పూజింపుచున్ చేయి నె
చ్చెలిచేనుంచి ప్రగల్భ యొక్కసతి తీర్చెన్ గాననృత్యంబులన్.

7 వ కీర్తన.

ప. దేవదేవు నీక నెందే తెలియనా మన మిందే
1. ఏ వస్తువు నెపుడు జూచిన నెనయు సాక్షిగ నందే
భావన లన్నింట వెలయు ప్రత్యగాత్మను మన మిందే
2. జ్ఞాన ప్రాణము లేకమైన స్వప్రకాశమ్మున నెందే
హాని వృద్ధియు లేక శుభుడై యలరువాని మన మిందే
3. విశ్వమను పేరున నెవరు వెలసి యిహమున నెందే
శాశ్వత పరమత్వ మెనయు సానందు మన మిందే
4. మది సూహ మించు నెవని మహిమ యోగు లెంతు రెందే
హృదయముల ధీరులకు నెప్పు డెనయువాని మన మిందే
5. జనులకెల్ల తననిత్య సత్యబోధ గూర్చు నెందే
తన గమత నుపనిషత్తుల మెనయువాని మన మిందే
6. పౌరులన్ పల్లెవారల ప్రభువున న్లొలి యెందే
తీరుగ జ్ఞానుల ప్రాణుల తీర్చువాని మన మిందే

7. రాజవత్ఫలమాత్రభోగి తయాతనా సువిభాతి
బాలవద్విగతానురాగత యాపి మోనవిభేతివయమిహ

8. గోపనీయత యాపిగోప వధూభి రాభిరమాని
శ్రీమదాత్మక భావభావన యాసఏవ భవానివయమిహ

9. వేదభాగవిచారజాతమ తి ప్రియ ప్రణయేన
వర్ణితం శివరామతీర్థప దాంబుజభ్రమరేణవయమిహ

శ్లో॥ మూర్తామూర్తే యదనువితతే మాయయా యస్య రూపే
సచ్ఛ త్యచ్ఛే త్యభ యరస ఇత్యాగమోక్తో య ఆత్మా,
నేతీ త్యేవం యదవధి జగ ద్బాధ్యతే యస్య దృష్ట్యా
నర్వోత్కృష్టం తమిహ మృగయంత్యాహ గోపీముకుందమ్. 15

8 కాంభోజీ (హుసేని) రాగము - అది (అట) తాళము

ప. సహచరి సమరస మిహ మృగయంతే

అ. సజ్జనసంగర తా మునయో భువి నిగమశిరస్సుఖదం తే

1. గిరితరుసాగర సరిదపరాత్మత యా సతి భాతి ముకుందం
సురనరఖగమృగరూపతయాపి వి భాతి చిరం సుఖ కందం

2. ఇహ మధుమాధవ ముఖస్తువత్సర రూపతయాపి విభాతి
దినకర తారనిశాకరపావక భూజల భావ ముపైతి

3. గగనమరుద్వివి ధాత్మతయాపి పరాత్మని సర్వదృ గంశే
అహమహమిత్యను భూతివిశేషణ భూతతయానుభవాంశే

4. ఇదమిహదృశ్యమ దృశ్యతయాత్మని భాసయతిస్వవిభాతే
అపహతశోకభయే గగనోపమ దేహాతియాఖిల భూతే

5. జగదుపమర్దిత మాగమభాగ విచారధియాపునరేతం
చిర మవివేకసమర్పిత మాత్మని యత్రజనై రనుభూతం

6. ధనపశుపుత్ర కళత్ర ఫలాని య దర్థతయా భువిసంతతి
స్వాయ మపహోతుత యా సకలస్య మహా త్యుపలబ్ధిరిభాతి

7. ఫలయోగ్యతను గాంచి ప్రతిజీవి నేలు నెందే
లలి శిశువో యన భయము రాగము నొలయనివాని నిందే

8. చనువు పెంపున గోపికలతో చాలవేడ్కల సల్పెనిందె
మనల తనకు సమైక్యభావన గనువాని మన మిందే

9. ప్రేమతో శ్రుతులరయుచుఁ శివ రామతీర్థుల పాదమందే
నోము నారాయణతీర్థుని స్వామినిఁ మన మిందే

సీ. ఎవని మూర్తులు రూపులెనయు సాకారముల్ - క్రమ వైభవమున గానుపించు
నెవని యమూర్తులౌ నెల్ల నిరాకార - ములు తనమాయచే వెలయు చుండు
నగ్ని భూమియు నీరు నను మూడు "సత్త"న - నాకాశ వాయువుల్ "త్యత్త"నంగ
ఉభయముల్ కూర్చియు నొనరు పరాత్ముగా - నెవ్వని వేదోక్తు లెంచి పొగడు

గీ. ఎవని దృష్టిపర్యంతమం దీజగంబు - "నేతి" కాదన నవధిలో నెరవు తగ్గు
నట్టి సర్వోన్నతు ముకుందు నా వనమున - వెదకి యిట్లొక్క గోపిక వినుతి నేసె

8 వ కీర్తన

ప. చెలి! సర్వసము నిందే శ్రీకృష్ణు నెమకెదరే

అ. ఇల నుపనిషత్సౌఖ్యఫల మందు మునులతో అల సజ్జనులతో వదరే

1. మరగేనో! హరి లీనత తరువుల గిరులలో వరనదులఁ కడలిలోనే
ఇరవానో! సుఖమై సురలలో నరులలో ఉపక్షిమృగములలోనే

2. చెలగునో! ఋతువుల చిత్ర వసంతముల నెలలవర్షములలోనే
మెలగునో! రవిచంద్రులలో తారకలలో జలముల భువి నగ్నిలోనే

3. అందునో! అంశమై అంతమై గాలిలో ఆకాశాదులలోనే
చెందునో! నే నంచు శేషభూతుల నెల్లరందు ననుభవములోనే

4. దాగెనో! యిందే తా నెల్ల గాంచుచుఁ దనరించు తన వెల్గులోనే
ఆగెనో! వెతదీర్ప నభయమ్మువశాశమై అన్నింట దేహములలోనే

5. చాటెనో! అజ్ఞాన సరణి సంసారమును చాలగొను నాత్మలలోనే
తేటనో! మతుల సుధీమంతులకు వేద ధీర విచారణలోనే

6. గైకొనునో! ధనకాంతా సంతానాదులుగల మోద మాత్మలలోనే
చేకొనునో! సుఫలసిద్ధు లితరులవల్ల సాకల్యముగ జగతిలోనే

7. సకలజగన్మథు నిస్వయ మవ్యయ బోధతనయా సువిభాతే
అమృత త్రైజగ తివ్యయమేతిస దాత్మతయాప్యను భాతే
8. వ్రజయువతీజన వల్లభ భావ ముపేయుషి ఘనజలదాభే
నవరసశాలిని శుభవనమాలిని కామిని కనకలతాభే
9. మురరిపుభావ రసాభినివేశ జనాంతరభూషణ భూతం
అధిగతబోధనిదాన మిదం శివ నారాయణయతిగీతం

శ్లో॥ మధుత్వేన చ యత్సిద్ధం భూతభౌతికవర్గయోః,
సోయం సాక్షాత్పరానందం సహచర్యానువర్తతే. 16

—♦ రాధాకృష్ణసంవాదము ♦—

అథ రాధామాధవసంవాదః కథ్యతే—

9 మధ్యమావతీ (నాదనామక్రియా) రాగము - జంపెతాళము

1. రాధా. కలభగతి కలిత మన కాలమేఘాభ
కలయ మమ రహసి కుతు కాని సుబహూని
2. కృష్ణః. కలహంసగామిని తథైవ కరవాణి
కథయసి యథా సపది కథయ పర మద్య
3. రాధా. విమలకల్యాణగుణ వివిధవిశ్వాత్మన్
విగళితదుకూల మథ రచయ మమ సుదృఢం
4. కృష్ణః. బాఢ మబలే తవ దృఢం విరచయామి
హాటకదుకూల మాయాహి తరుమూలం
5. రాధా. రచయ మృగమదతిలక మతిలలిత మద్య
కుచకలశయుతమపి సకుంకుమవిలేపం
6. కృష్ణః. రచయామి తిలకమపి తవ లలితఫాలే
కుచకుంభ యుగళేపి కుంకుమవిలేపం

7. కూర్చునో! జగతికికొఱంతలేని ముదము గురుదీప్తి బోధలలోనే
తీర్చునో! జనులకు తెగుచుంటిమనుభ్రాంతి ధిషణనించిమతులలోనే

8. తనరునో! నునుమబ్బు నెనరున గోపీవనితల మెఱపులలోనే
ఒనరునో! వనమాలమొనయు సారస్యమున కనకాంగినీప్రేమలోనే

9. అగునో! భూషణ మిది హరిభక్తిభావన నభిమానులా వారిలోనే
తగునో యీరచనాబోధన నారాయణతీర్థుతత్త్వనిర్ణయములలోనే

—♦ గోపికలిట్లు వెదకుచుండగా సమీపమున మరియొకచోట ♦—

గీ. భూతభౌతిక వర్గపుం బుష్పములకు
మధువు సాక్షాత్ పరానందు మాధవు నటఁ
గూడి చనఁజాలు ధన్యయై గురుత నెనసె
గోపికామణి రాధికా కోమలాంగి. 16

వ. అంతట రాధామాధవసంవాదము చెప్పఁబడును—

9 వ కీర్తన

1. రాధ. ఏనుగుగున్న లీవి నే తెమ్మ్మ; కృష్ణ!
నానోము పుబ్బువన్నె మేన దీర్చు కృష్ణ!
2. కృష్ణుడు. జాణా కలహంస లీవి సరగఁ బల్కు రాధ!
చాన! కోర్కె లీడేర్తు చనవు లిమ్మ్మ; రాధ!
3. రాధ. సరసశుభము లెఱుగు ప్రోడ జగము నేలు వాడ
చెరగు వదులవ్యె సరిగ సరదవ? నావాడ!
4. కృష్ణుడు. సరిగెచీర నెమ్మేన సర్దెదనె, చాన!
తరువుమొదటిచాటునాతో తాళవ? నాదాన!
5. రాధ. సరగున కస్తూరిబొట్టు సవరింపవోయి!
నెరి నలదు కుంకుమము నిండుచనుల నోయి!
6. కృష్ణుడు. తరుణి నెన్నుదుట బొట్టు సరిచేసినానే!
గురుకుచముల కుంకుమము మరి పూసినానే!

7. రాధా. గళితకచనిచయ మథ ఘటయ మమ కృష్ణ
గమయ మామిహ రహసి కేశవ కృపాళో
8. కృష్ణః. ఏహి మమ హృదయ కుతుకం కలయ రాధే
ఇహ సముపవిశ రహసి దేహి ముద మద్య
9. రాధా. కుసుమనిచయాపచయ మద్య కురు కృష్ణ
కుంతలభరం ఘటయ మమ కుసుమ భార్త్రైః
10. కృష్ణః. మమ రమణి కుసుమ భార్త్రై రలంకుర్వే
సుమశరశరాసన సమం తు కచనిచయం
11. రాధా. సరసవరగంధి సుర సాలఫలవర్గం
నిరవధిసుఖం దేహి నియత మపవర్గం
2. కృష్ణః నిరుపమఫలాని చ గృహాణ సరసాని
నిర్విశంకం విహార మమ హృదయరమణి
13. రాధా. పానీయ మానీయ తాం త్వయా మహ్యాం
పాతుం పిపాసా హి భూయసీ మమ భో
14. కృష్ణః. మధురం పయః పిబ మధూని సుబహూని
మమ వల్లభే తృప్తి రస్తు తవ సుతరాం
15. రాధా. అధరసుధయా మమ మనోరథపయోధిం
అధిక మిహ పూరయ కృపాపారజలధే
16. కృష్ణః. కలయ వరవర్ణిని తథైవ కలయామి
మిళతు తవ హృదయం మదీయహృదయేన
17. రాధా. కథ మనుసరామి వనభూమిషు భవంతం
కథయ సుభగావహ మబలాతీవ శాంతం
18. కృష్ణః. అహ మిహ వహామి తు రమామి చ సుశీలే
విహితసరసాలాప గతమదనతాపే
ఇతికలిత మిహ రాధికాకృష్ణచరితం
రహసి శివనారాయ ణానందరచితం

7. రాధ. ఘనవేణి ముడివీడె   నెనరు దీర్చు కృష్ణ!
నను దయనేచాటునకో   గొనిపోర కృష్ణ!

8. కృష్ణుడు. చనెద మిందు పవళించు   చాటుచోటు రాధ!
అనువైన దిందు నా   మనసుఁ దీర్చు రాధ!

9. రాధ. పూల గుత్తు లవియె చూడు   పోయి తెచ్చెదవా?
మేలుగ నా వేణిపైన   లీల గ్రుచ్చెదవా?

10. కృష్ణుడు. మేలిరంగు పరిమళముల   పూలు దెచ్చినానె
పూలవేణి మారునారి   పోల్చి మెచ్చనౌనె

11. రాధ. పరిమళించు నవె మామిడి   పండ్లు కోయఁగలవ
కొరతలేని ముదము సుఖము   నెరయింపఁగలవ

12. కృష్ణుడు. సరిలేని ఫలములివె   సరసమైనవేన?
తరుణి శంకయేల? గ్రోలు   ఒరగు ఎదపైన

13. రాధ. నే నెంతో దప్పి గొంటి   నీరు తెచ్చెదవ?
పానయోగ్య మేనీరొ   దాని నిచ్చెదవ?

14. కృష్ణుడు. పానీయ మీనీరు   బాగున్న దాన?
తేనె లెన్నొ దెచ్చినాను   తృప్తిఁ గ్రోలు చాన!

15. రాధ. అధరసుధఁ గ్రోలరార   అదియె తృప్తిగదర!
అధిక మది మనోరథమ్ము   నందు దయఁగదర!

16. కృష్ణుడు. మధురవాణీ మేల్ మేలు!   సుధను మించును గదే
అధికరక్తి హృదయమందు   నలరు హృదయము గదె

17. రాధ. వనమం దింకెందు నన్ను   గొనిపోదువు కృష్ణ!
నెనరైన నోపిక యిం   కను గాన కృష్ణ!

18. కృష్ణుడు. నను కూర్మిమై అను   గొని రావె రాధ!
నను సరసాలాపములఁ   దనువు దీవె! రాధ
తనరి రాధాకృష్ణు   లొనరఁ బల్కు ప్రేమన్
గొనెదరు శివనారాయణ   ముని రచన నోమన్

—♦ గోపికలు కృష్ణునిగూర్చి రాధ నడుగుట ♦—

గ. కదాచిదథ బృందావనే శారదచంద్రచంద్రికా ధవళితకాళిందీ పులిననళిననాభ చరణ నళినాంక రమణీయభాగే విస్మృతపతి పుత్రబాంధవా స్తత్ర గాయంగాయం సంచరంత్యో మధుక రాఇవ మాధవ మభిలషంత్యో విలపంత్యశ్చ రహస్యారాధి తమాధవాం రాధాం క్వాప్యుపకుంజం మాధవవిరహావ్యాకు లాంతరయా చోన్మాదావస్థాయాం స్థితాం సర్వా గోపయువత్యో దదృశుః, ఇత్థం చ తాం పప్రచ్ఛుః. 17

10 కల్యాణీ (ఆహిరీ) రాగము - అటతాళము

ప. కథయ కథయ మాధవం - హే రాధే
కథయ కథయ మాధవం

అ. అథ సఖి కథయ శ్రీ మధుసూదన మశేష
విధినా వర్ణితవీర్య మమితవిభవం

1. వనభువి రహసి స మారాధితో భగవా
ననవద్య సుందరాంగి హే రాధే
ఘనజఘనయా త్వయా ఘననీలకుంతలశ్రీ
వనమాలీ పీతవాసా వసతి క్వవా జగతి

2. మృగమదకలిత తిలకఫాలసుందరం
అగణితసుగుణ మణిరత్నాకరం
విగతమోహ మఖిల వేదభాగవిదితం
భగవంత మాశ్రిత భావుకవిధాతారం

3. సరస హాసన సరళ తరళ
మురళీమిళిత గోపవధూజనం
అరవిందలోచన మరివర్గసూదనం
వరనారాయణతీర్థ వాంఛితఫలనిదానం

ఆటు పిమ్మట

వ. ఒకానొకప్పుడు అంతబృందావనమున, శరత్కాలపుచంద్రుని వెన్నెలలో తెల్లవైన కాళిందిదరి యిసుకతిన్నెలందున్న స్వామివారి పాదపద్మముల, అడుగుజాడలు, మెచ్చుకొనుచు గోపికలు తమ పతులను, పుత్రులను, బంధువులను మఱచి, ఆజాడలవెంట పాటలఁపాడుచు తిరుగుచు, తుమ్మెదలు మాధవుడను పేరుగల వసంతఋతువును కోరునట్లు ఆర్తితో స్వామిని కోరువారై, ఒకచోట ఒకానొక పొదరింటిలో స్వామివారి రహస్యసేవసలిపి తర్వాత స్వామివారియెడబాటుచే వ్యాకులమైనమనస్సుగల శ్రీరాధాదేవిని ప్రేమభక్తియను ఉన్మాదావస్థలోనున్నదానిని గోపికలందఱుచూచి యిట్లు ఆమెను ప్రశ్నించిరి.

10 వ కీర్తన.

ప. పలుకు పల్కవె రాధా! మాధవు కథల

పలుకు పల్కవె రాధా

అ. పలుకు చెలి! మధుసూదను ప్రతిభల మాకెల్ల

నలువ పొగడిన ధీరబలుని వైభవములెల్ల

1. నెనరై కటిదాటి వ్రేలు నీలకుంతల శ్రీల

వనితా! నీ సొంపు లింతన లేముగా చాల

వనమాలిని పీతవసను వవములో నేదో మూల

తనియఁ గొల్చిన దేవు దాచి తెచ్చుట జగతి లీల?

2. తిలకముగ కస్తూరి గల నెన్నొసలివాని

వెలయు సద్గుణరత్నముల కడలియగు వాని

తొలగ భ్రాంతులు శ్రుతుల నలరు కీర్తిగల వాని

చెలి! యెందుంచితివే భక్తుల దైవమగువాని?

3. సరసమగు చిఱునవ్వున మురళీగానమ్మున

తరుణీ! మనలో వెలయు వరదు నయమ్మున

అరివర్గము నడగించు నజ్ఞాతు నీసొమ్మున

వరనారాయణతీర్థపరు దాచి తేయిమ్మున?

శ్లో॥ అథ చిరపరిభుక్తా శౌరిణా ఖండరూపా
నిజసుఖపరితృప్తా బ్రహ్మవిద్యేవ గోపీ,
వ్రజయువతిభి రుచ్చైః ప్రార్థితా సాభిలాషం
హరిపరతరభావం దర్శయంతీదమాహ. 18

—♦ రాధ గోపికలకు శ్రీకృష్ణుని పరతత్త్వముం జెప్పుట ♦—

11 రేగుప్తి (ధన్యాసీ) రాగము - అటతాళము.

ప. హరి మేక రసా కృతి మధునా అవధారయ తాగమవిధినా

1. చిరతరపురుషం ప్రతిభావపుషం పర మిహ వియ దాతతం
ప్రశమితకలుషంభవరోగభయముషం ప్రత్యగభేదమనంతం

2. ఇద మితి సకలం జగ దతిచపలం మాయిక మధునాతనం
పరిణతివికలం ఫల మివ విపులం కలయత పరిశోధనం

3. విలసిత మఖిలం గురుతరలీలం యద్వ దబోధవిధం
క్షణ మిహ విదితం సత్పున రుదితం పశ్యత పురతో హితం

4. అనుదయవిలయం ప్రియతమమభయం జగదుదయాదిదృశం
యదవధివిదితం సకల మభిహితం నియత మబోధవశం

5. అసుకృతదురితం ఫలయుగరహితం కేవలబోధాత్మకం
చిర మిహ మృగితం మునిజనవిదితం నిరవధికసుఖాత్మకం

6. యదపృథ గఖిలం నిగమభాగఫలం భాతి హి పరదైవతం
నభవతి భూతం నచభావి సతతం సుకృతిభి రభిభావితం

7. నిరవధివిభవం నియతానుభవం భూమపదే నేరితం
ఫల మివ కరగం సకలహృదయగం తత్త్వధియాఖండితం

8. అవచన మమతిం గతలోభరతిం నిరతనిరస్తాఖిలం
వ్రజపురవనితా! గతతనుమమతాః స్వాత్మతయైవామలం

9. ఇద మిహ భణితం నిగమైరనుగతం కృష్ణరసై కాత్మనా
హరిగురుకృపయా నిగమజసుధియా నారాయణతీర్థేన

—♦ మత్తకోకిల ♦—

అంత రాధిక శౌరిచే ప్రణయానుభోగ సుతృప్తి గా
నెంతొ శోభిలి బ్రహ్మవిద్యగ నింపుగా నభిలాషగా
చెంతగూడిన గోపకాంతలు చెల్మిమై గడుఁ గోరగా
కాంతు శ్రీపరతత్త్వభావముఁ గాంచఁజేయగ నిట్లనున్. 18

11 వ కీర్తన

ప. హరిప్రేమాకృతు లందరవగునే ఆగమసూక్తుల నరయఁగఁ దగునే
1. తొలిమగటిమితో నలరు ప్రతిభతో నొలయు పరాకాశముతో
కలుష మడగ జన్మగల భయ ముడుగన్ పలురూపుల సమ మహిమముతో
2. ఇది యను జగమే ఎల్ల చపలమే ఇంతయు మాయాబలమే
అది విపులమొ? యన తుద శోధించిన నాదవు నహితమా ఫలమే
3. వెలసి యెల్లెడల విపుల శీల గల విధ మిది తెలియగ లేమే
తెలియు క్షణములో దీని నిజము లో దలఁచి మేలు గనరే మే?
4. జగతి పుట్టిచన సాక్షిగ దయఁగన సతతిము మనప్రియము డెనయుచున్
తగు పరిమితిగల జగతి నియమముల నెగడ వినుతుడై మునయుచున్
5. పాపపుణ్యముల ఫలముల కావల ప్రవిమల బోధన దనరున్
తాపసులు మతుల తరచి కనిన కల తానై సుఖాప్తి నొనరున్
6. ఇరా కాదని వేదాంత మితని విశ్వపరత్వము నెంచున్
చేరదు తీరను తెరినతతి కని సిద్ధజనము భావించున్
7. కనమున ఫలమన పరతత్త్వవిదు లన వరహృదయముల గనంగన్
నెరవైభవమున నిజ శుభ భావన నెగడున్ "భూః" యనంగన్
8. వరలు సమతపై వాఙ్మనసులపై హరి సర్వ్వతిపై నెపుడున్
తరుణులార! తనుపరత విహితనను దొరకు శుభాత్ముల కపుడున్
9. హరిగురు దయగొని ఆగమపథిఁ గని ఆత్మ కృష్ణునం గల్గెన్
స్థిరమైన ధిషణ శివనారాయణ తీర్థ లిది గూర్చ నెల్లన్

శ్లో॥ ఏవం గోప్య స్తతః శ్రుత్వా సమాధాయ పరాత్మని,
కృష్ణే చిత్తం తదాకారాకారితం మాన మాస్థితాః. 19

శ్లో॥ విస్మరంత్యః స్వకం దేహ మాత్మమాత్రావశేషితం
బాలోన్మత్తాదయో యద్వ దాత్మన్యేవ సమాహితాః 20

శ్లో॥ కృతకృత్యా స్తదా దృష్ట్వా సర్వయోగేశ్వరో హరిః,
తాసాం తు పురతః కుర్వన్నా స్తే మాయావిడంబనమ్ 21

శ్లో॥ ముగ్ధాః స్నిగ్ధాంతరంగా మురనరకరిపుం మూర్తిమత్తార్తిహాంతం
కామానాం కమరూపం కలితనవరసం కాలమేఘాభిరామం,
దృష్ట్వా హృష్టాసుపుష్టా ఝటితి మురభిదం వేష్టయన్త్యోయథేష్టం
ఆలింగన్త్యోఽనురక్తా శ్రుతయఇవ పరబ్రహ్మ గోప్యో జగుస్తం.

12 కాంభోదిరాగము - ఆదితాళము

ప. నాథనాథ మా కలయ నందనందనం

అ. మాధవ మఖిలగోపీ మదనకోటిమోహనం

1. పాదపల్లవకలిత పద్మకులిశాదిరేఖం
వేదవేదాంతవిదితం విపులసుఖదం
సాదర మఖిలలోక సాధకతయా భువన
నాథ మమరేంద్ర వంద్య నటనవినోదం

2. బృందావనభువి గోపీ బృందానందసందోహశ్రీ
కుందసుందరరదన మందహాసనం
ఇందిరాసేవ్యపాదార విందభక్తిమకరంద
నందితామరభూసుర నందనందనం-సఖ

కం. విని యిది కాంతలు పరమా
త్మని కృష్ణుని నిల్పి హృదయములలో భక్తిన్
వనజేక్షణు దివ్యాకృతి
గనుచున్ మానంబుఁ గొనిరి కడు మోదమునన్. 19

కం. తరుణులు మేనుల మఱచియు
హరి గను నాత్మల నెమిగిలి యర్భకులవలెన్
గురుకొనునున్మత్తులవలె
వరలిరి పరతత్త్వమగ్నవరచేతనలై. 20

గీ. వారి కృతకృత్యభావంబు వారిభక్తి
సర్వయోగీశ్వరుండైన శౌరి యెఱిగి
ఆత్మమాయావిడంబనం బంతవరల
మోహనాకృతి కృష్ణుడై ముందు వెలసె. 21

చ. మురనళకాళినైరి నఘమూలము ద్రుంచిన కాలమేఘభా
స్వరవరవర్ణునిన్ నవరసప్రదు మన్మథమన్మథుఁ మనో
హరుఁ గని ముగ్ధగోపసుత లా పరమాత్ము శ్రుతుల్ నుతించు న
ట్లిరవుగఁ జుట్టి పల్కిరి యథేచ్ఛ ముదా ప్తతఁ గౌగిలింపుచున్.

12 వ కీర్తన

ప. నందనందను నాథుల-నాథుని చెలులార! గనరే

అ. ఇందు మదనకోటిమోహను డితడు గోపీమాధవు డనరే

1. పాద పల్లవముల పద్మాంకుశాది రేఖల
వేదవిదు లింద్రాదులు వినుతింప నృత్యముల
ఆదరమ్మున దీర్చి అఖిలలోకమ్ముల
మోదమున గూర్చి యేలు మోహనకృష్ణ లీలల

2. బృందావనమున మనమందఱ మింపొందు సిరుల
పొందగా మొల్లలపలుజిగి మందహాసమ్ముల
ఇందిర గొల్చు పాదాబ్జమందు భక్తి తేనెల
నందు సురల భూసురుల నలరజేయు సొంపుల

3. కుటిలాలక శైవాల భ్రుకుటిభుజగనయనశఫరి
   పటుతరలావణ్యరస తటినీనాయకం
   నిటలసుందరకస్తూరీ చటులతిలకనందితశ్రీ
   ఘటితనారాయణతీర్థ ఘనపరిపాలకం

శ్లో॥ ఉరసా మనసా దృష్ట్యా పరిష్వజ్య ముహుర్ముహుః,
   కృతకృత్యాస్తదాత్మానం కృష్ణం మత్వా సమాస్థితాః. 23

శ్లో॥ ఆత్మారామోపి భగవాన్ ఆత్మానం దర్శయన్పరం,
   తతః ప్రభాతే గోపీభిః సహ గోకుల మాగతః.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
రాసక్రీడావర్ణనం నామ అష్టమతరఙ్గః.

3. జల లతలో! ముంగురులు లలి నాగులో! కనుబొమలు
అలమీనులో కన్నులన - అందకత్తెలు మనమే నదులు
జలధి తా పతి; మృగమదతిలక మెనయు నుదుటిసిరులు
జలద మను శివనారాయణ-సాధకుని కందించు రసములు

ఆ. వె. ఎదను మదిని చూడ్కి ముదితలు మఱిమఱి
నోదివికొనుచు కృష్ణు ముదముఁ గనుచు
అతడు తాము నొక్క టౌనంచు గుర్తించి
నిత్య సత్య సుకృత కృత్యలైరి. 23


గీ. అంత వేణువతఱి గోపికాళి చేరి
అనుసరింప నాత్మా రాము డఖిలభక్త
తారకంబైన తన దివ్యదర్శనంబు
వెలయ వేంచేసె గోకుల నిలయమునకు. 24

ఇది శ్రీ నారాయణతీర్థులవారిచే రచింపబడిన-శ్రీకృష్ణలీలాతరంగిణి
యందు రాసక్రీడావర్ణనమను ఎనిమిదవ తరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ-సంస్కృతము

నవమతరఙ్గము.



—♦ కథాసంగ్రహము ♦—

శ్రీకృష్ణలీలా మధురా ప్రవేశాఖ్యాత్ర వర్ణ్యతే.

శ్లో॥ కంసస్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోః.
బృందావనేఽథ శ్రీరామకృష్ణయోస్తదనంతరం, 1
నారదాగమనం పశ్చాదక్రూరాగమనం తతః.
కంసస్యానుజ్ఞయాఽక్రూరాగమనం కృష్ణసన్నిధౌ, 2
శ్రీకృష్ణదర్శనం తస్య విశ్వరూప ప్రదర్శనమ్.
మధురాయాం ప్రవేశశ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః. 3

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ - తెనుగు

నవమతరఙ్గము



తోహరలు

శ్రీకృష్ణుని మధురాపుర గమనము చెలువొ వర్ణనలొందుర్
ఆకంసుం డట దేవకి వసుదేవాదులు వచ్చెద రిందుర్ 1
శ్రీరహిఁ బృందావని బలరాముఁడు శ్రీకృష్ణుండ లరుటయున్
నారదునివలన విని కంసుం డక్రూరుని రప్పించుటయున్
కంసాజ్ఞల నక్రూరుడు గోకులగతుఁడై కృష్ణు గనుటయున్
శంసింపుచు కృష్ణుం డక్రూరుని సమ్మతి దయఁ గాంచుటయున్. 2
విశ్వరూపమును జూపి కృష్ణు డట నెడలి మధురకు జనుటయున్.
శాశ్వతమోదము నవమతరంగ మొసంగును భక్తివినుటయున్. 3

—♦ కంసాక్రూర సంవాదము ♦ —

కంసాగమనమ్ - నారదాగమనమ్.

శ్లో॥ అథ నివసతి తస్మిన్ గోకులే వాసుదేవే
వ్రజయువతిచకోరీబృందరాకాశశాంకే,
ఇతి కథయతి కంసం నారదే కృష్ణవృత్తం
భయవికలితచేతాః ప్రాహ కంసోపి దూతాన్. 4

శ్లో॥ మంత్రిభి ర్మంత్రయిత్వాథ ధనుర్యాగ చికీర్షయా,
అక్రూరం చోదయామాస కంస స్త్వానయనే తయోః. 5

అక్రూరాగమనమ్—

—♦ నాదనామక్రియారాగము - ఆటతాళము ♦—

ఏకాంతభక్తిసంయుక్తః శ్రీకాంతే దేవకీసుతే
లోకానుగ్రహాయ సర్వ లోకాక్రూరో విరాజతే

అథ అక్రూరం ప్రతి కంసవచనమ్—

శ్లో॥ మయి ద్వేషో దోషః జగతి తేషాం ఖలజుషాం
మహాక్రోధో మేఽద్య ప్రసరతి సర త్వం తు ఝటితి,
ధనుర్యాగవ్యాజా దథ మధురిపుం రామసహితం
నయాస్మత్సందేశా దిహ మమ సఖే క్రూర సుమతే. 6

అథ కంసంప్రతి అక్రూరవచనమ్—

శ్లో॥ మహారాజ శ్రీమన్ జగతి మహిమా తే విజయతే
తథా కుర్వేహం త్వం వదసి తు మహారాజతనయ,
అమోఘం తద్వీర్యం బల మపి చ లోకే సువిదితం
విధే స్సంకల్పః కిం ఫలయతి న జానే త్వయి పరమ్. 7

అథ అక్రూరం ప్రతి కంసవచనమ్—

శ్లో॥ అక్రూర త్వరయా గత్వా రామకృష్ణౌ విహాసయ,
బృందావనం ధనుర్యాగ చ్ఛలేన మమ తౌ రిపూ. 8

—♦ కంసునిప్రవేశము - నారదునిప్రవేశము ♦—

గీ. సరస గోపీచకోరాళి చంద్రుఁడైన
వాసుదేవుండు గోకులావాసుఁడైన
కథను నారదుఁ డెఱిగింప కంసుడంత
కలఁగి మది భీతి దూతల వలనఁ బిలిచి. 4

కం. మంత్రులతో చింతించిన
మంత్రముగా ధనువుపేరి మఖమను నీతా
తంత్రం బౌనని కంసుడు
యంత్రం బక్రూరుపిలుపె యని రప్పింపన్. 5

1 వ కీర్తన

వ. అక్రూరుని ప్రవేశము.

ఏకాంత భక్తుఁ డక్రూరుడు   లోకమంత ప్రేమించునతఁడు
శ్రీకాంతుని దేవకీసుతుని   చిత్తమందునఁ గొల్చు సౌమ్యుఁ.

వ. అంత అక్రూరునితో కంసుని వచనము.

శా. అక్రూరా! హితా! హంత లీజగతిపై నారామకృష్ణుల్ గడుం
వక్రత్వంబుగ నుందురా గెడపెదఁ వారిన్; ధనుర్యాగ మా
యా క్రీడన్ వడినేగి వారల నిదే వ్యాజంబుపై దెమ్ము; మా
పై క్రోధంబున నున్నవారు సుమతీ! భంజింపనౌ ద్వేషులన్. 6

వ. అంత కంసునితో అక్రూరుని వచనము

గీ. జగతి నో మహారాజ మీజయము నిండు,
సెలవొసంగినయట్లు నే సేయువాఁడ,
కాని వారు వీర్యఖ్యాతి ఘనులుగాన
నెఱుగ విధికల్పఫలమేమొ యీవె యాన. 7

వ. అంత అక్రూరునితో కంసుని వచనము.

కం. జాగొనరింపక యిప్పుడె
యేగుము బృందావనమునకీ వక్రూరా!
వేగము నా రిపుల ధను
ర్యాగ మిషఁ దెమ్ము మోస మందెద రిందున్. 8

శ్లో॥ అక్రూరో గోకులం గచ్ఛన్ మధ్యేమార్గం ముహుః స్మరన్
కృష్ణస్య గుణరత్నాని గాయంగాయం యయా వితి. 9

—♦ అక్రూరుఁడు బృందావనమున కేతెంచుట ♦—

2 మధ్యమావతీరాగము - ఆదితాళము

ప. ద్రక్ష్యామి గోకులనిలయం	గోపీమాధవం
అ. ప్రక్షీణకల్మషయోగి	ప్రత్యక్షద్వైతం-నూనం
1. పాతకారణ్యకుఠార	పాదపంకజం - శుద్ధ
పాదజసలిలపూత	భక్తసమాజం
కేతకీచంపకతులసీ	లలితవారిజం - శ్రిత
కేవలానందైకభావం	గళితమోహాజం - నూనం
2. పక్షిమృగబృంద మిహ	యాంతి దక్షిణే - పథి
పశ్యామి పూర్ణకలశం	భద్రలక్షణం
అక్షీణశంఖవీణాది -	నాదమోక్షణం - పర
మద్వైవ శృణోమి మధుర	మఖిలరక్షణం - నూనం
3. చంద్రవదనసుందరం	మందహాసనం - చారు
చంపకనాస మరుణార	విందలోచనం
నందనందన మమరరచిత	వందనం - భూరి
నందితనారాయణతీర్థ	నందరసఘనం - నూనం

శ్లో॥ గత్వాథ యమునాం తస్యాః పులినం దదృశే ముదా
శ్రీహరే శ్చరణాంభోజ ధ్వజవజ్రాదిచిహ్నితమ్. 10

శ్లో॥ కళిందకన్యాలహరీసాధన్యా కళిందజాయాః పులినంచధన్యాం
మిళన్ముకుందస్య పదారవింద ప్రసారభాగ్యోదయతః ప్రసన్నః 11

కం. అని వెడలి గోకులమునకు
చనుచో నక్రూరు డెన్నొసార్లు స్మరణన్
దనివి గొన కృష్ణుసద్గుణ
మనన మొనయు పాటలందు మార్గంబందున్. 9

— అక్రూరుడు బృందావనము సమీపించి ఇట్లు గానముచేసెను —

2 వ కీర్తన.

ప. కనెదనా! గోకులమందు గోపికల గోవిందు
అ. చనగా కలుషము వీగి జనులకు ప్రత్యక్షమెందు
1. అడవిని గొడ్డళ్ళన అఘముం దీర్చు పదముల
అడుగుదమ్ముల నీట శుద్ధు లౌ భక్త సంఘముల
దోడరి సంపంగి మొగలి తులసి తమ్మి పూవుల
తురీయానందుడై తొలగించు భ్రాంతుల
2. ఎడమనుండి కుడికై యేగు మృగపక్షులు
ఎదురౌ పూర్ణకలశ మివి శుభ శకునములు
అదరి శంఖవీణాదుల ఆ నిస్వనములు
అవె వినవొ; దర్శింతు నఖిలగతుని పదములు
3. నందనందనుని కట ఇందువదన మట
మందహాసము కను లర విందములవంటి వట
పొందౌ నాస సంపెంగ పువ్వట ఆనంద మట
అంది మ్రొక్క సురలు నారా యణతీర్థు మెచ్చురట

గీ. వగి యతండాయమున చెంత నిసుకదరుల
మోదమున గాంచి "శ్రీకృష్ణు పాదయుగము
కంజ వజ్ర ధ్వజాది రేఖలను వెలసె
సోకె నీ భూమి" యనుచు సంస్తుతి యొనర్చె. 10

గీ. శౌరి పాదారవింద ప్రసార భాగ్య
భవ్య సంస్పర్శమాటచే పావనంబు
లీ కళింద కన్యా లహరీ కదంబ
చుంబన ప్రసన్నత పులినంబు లనుచు. 11

శ్లో॥ అహం చ ధన్యో యమిబృందమాన్యో
యదూద్వహస్యాంఘ్రి సరోజచిహ్నమ్.
పశ్యామి యస్మా దితి తత్త్వదర్శి
గాయత్యథాక్రూర పదాభిధేయః. 12

3 పంతువరాళీరాగము - అటతాళము

ప. ధన్యధన్యోహం ధరణీతలే ధన్య ధన్యోహం

అ. ధన్య ధన్యేయం కాళిందీ ధన్యం కాళిందీపులినం

1. శ్రీహరిచరణాంభోజ శ్రీవిలసిత మతులం
దేహధారిణా మతీవ దృష్టిరమణీయం
గేహబాంధవపశ్వాది గేహినీపుత్రధనాదా
మోహపాపవినాశనం ముహు రపి దృశ్యతే

2. గోపగోపీజనబృందం గోకులజంతుకదంబం
పాపతాపాదివిహీనం పరమపావనం
శ్రీపతిదృగ్విలాసితం శ్రేయసా మమితాస్పదం
రూపయౌవనసంయుతం రుచిర మిహ పశ్యామి

3. శంఖచక్ర వజ్రపద్మ చారుపతాకాది రే
ఖాంకితాని భువి దృశ్యం తే అద్య నూనం
పంకజనాభస్య యదు పుంగవస్య చిహ్నాని
శంకరనారాయణతీర్థ శంసితం హరిగురుకృపయా

శ్లో॥ శ్రీహరిచరణసరోజే హృదయసరోజే నిధాయభూయోఽపి,
గాయతి నందకుమారం సంబోధ్యానన్యభక్తియుక్తాత్మా. 13

4 బిలహరీరాగము - ఆదితాళము.

ప. భావయే హృదయారవిందే తావకపాదారవిందే

అ. దేవగంధర్వాదిబృంద సేవిత మా మవ ముకుంద

కం. యదువరుని పాదపద్మము
లిదె తీర్చిన చిన్నె లరయు నే ధన్యుండన్
గద మానిబృందమాన్యుడ
గద యని యక్రూరు డెసగి గానము సేసెన్. 12

3 వ కీర్తన.

ప. ధన్యుండ ధన్యుండ ధరణీస్థలిలో ధన్యుడ నేను ధన్యులలో
అ. ధన్యయౌ కాళిందిపుణ్యనదులలో ధన్యమౌ నిసుక లీమాన్యమౌ

1. అలరు నిందు శ్రీ హరిపాదచిహ్నములు [దరిలో
ఇల జీవకోటికౌ పులకు రమ్యములు
లలన గృహము బంధు వులు సుతులు పశు ధనములు
పలు మోహబంధములని తొలగించు నిచటిసేవలు
2. శ్రీపతి కటాక్ష మను శ్రేయస్సుల గాంచి
గోప గోపీ జనులు గోవులు గోకుల జీవులు మించి
రూపము యౌవనము గల్గి చూపులకు సొంపు వహించి
పాపతాపము లేకుందురు పావనత్వ మొసయించి
3. జలజము శంఖము వజ్రము చక్రము పతాక యన
ఇలపై శుభ రేఖ లొప్ప నివె కన్పడె నిందున
జలజనాభు యదుపుంగవు చరణచిహ్నము లౌను గావున
అల నారాయణతీర్థు హరిగురుకృప గూర్చు మ్రొక్కన

కం. శ్రీహరిపదసరసిజముల
తా, హృదయసరసిజమందు తప్పక నిడి యు
త్సాహమున కృష్ణుఁ బిలుచుచు
మోహనగానంబు భక్తిమొనయగ సల్పెన్. 13

4 వ కీర్తన

ప. సేవింతు! హృదయాబ్జమున నీవరపాదాబ్జమున
అ. దేవగంధర్వాదుల సేవన కై వడిన్ నను నోము కరుణ

1. సకలలోకనాయక సాధుజనతారక
మకరకేతుజనక మాయాధారక
వికటారివిదారక వేదసముద్ధారక
వికృతభయవారక విపులసుఖదాయక

2. కనకమయదుకూల కలితకల్యాణజాల
మునిమానసానుకూల మురళీలోల
వినయాదిగుణశీల వేదపురాణాదిమూల
వీరవిజయగోపాల విగతశోకాదిమూల

3. కాళిందీతటవిహార కరుణారససాగర
మేళితగోపీనికర మేరుసమధీర
కాళీయమదహర కంసాదిభయంకర
గోకులశ్రీమందార కోటికామసుందర

4. భక్తజనసంరక్ష పరమకరుణావీక్ష
సక్తజనసుశిక్ష సాధుజనపక్ష
రక్తకమలపత్రాక్ష రమణీయచరణదక్ష
భక్తనారాయణతీర్థ భవబంధనమోక్ష

—♦ అక్రూరుడు కృష్ణుని సేవించుట ♦—

శ్లో॥ బృందావనే గవాం మధ్యే గోపమండలమధ్యగం,
దృష్ట్వాక్రూరః ప్రణమ్యాథ భక్త్యా ప్రార్థయతే హరిమ్. 14

శ్లో॥ శ్రీనందగోపతనయాఖిలవిశ్వమూర్తే
శ్రీమద్యశోదతనయాధవ కృష్ణమూర్తే
ఆనందయాఖిల మశేషజగన్నివాస
మీనాంక కోటిసమసుందర శుద్ధకీర్తే. 15

1. జగము లన్నిటి నియమించ సౌమ్యు లెల్లరు తరించ
తగు మాయ వెలయించ దర్పకుని గాంచ
నిగమముల నుద్ధరించ తెగడి వైరుల నొంచ
నగడేదా భయము వారించ నెరి సౌఖ్యము నించ

2. సరిగె వల్వలు దనరార పగమ శుభము లొనరార
మురళీరవ మింపు మీఱ మును లలరార
సరసవినయ మొప్పార శాస్త్రముల కాది చేకూర
వెరపు వెతలు దీర్చు వీర విజయగోపాలుడ వార

3. చనెదు యమునా తీరమున జలధివి దయా రసమున
మినుక జేతువు కంసుని మొన మేరు ధైర్యమున
అణచి కాళీయు హ్రదమున గనెదు గోపికల ప్రియమున
ఘనవరదుడవు గోకులమున కామకోటి రూపమున

4. భక్తులా జనుల నేల పరమమహా కరుణం దేల
సక్తుల భ్రాంతులు ప్రీల సాధుల మ్రోల
రక్తిం గనులబ్జములం బోల రాజిలు పాదముల లీల
ముక్త నారాయణాతీర్థ మునిపాల గూర్చ వేల?

కం. బృందావనమున గోవుల
మందలమధ్యమున గోపమండలమందున్
నందకుమారుని దర్శన
మంది వినుతి సేసె భక్తి నక్రూరు డటన్. 14

— మత్తకోకిల —

శ్రీమనోహర! నాథ! కృష్ణ! యశేషమండలవర్తివై
భూమి నందకుమారరూపున బ్రోచు నిర్మలకీర్తివై
శ్యామసుందర! కోటిమన్మథ సౌమ్యపావనమూర్తివై
ప్రేమం శాశ్వతమోద మీంగదె! విశ్వపావనపూర్తివై. 15

5 కాంభోజీరాగము - ఆదితాళము

ప. నందగోపబాల కృష్ణ నంద యాఖిలం శ్రీ

అ. చందనకుంకుమతులసీ చాంపేయాదిసుగంధితాంగ

1. అజయ్యరమణీయలోక ఆగమబృందమానక
భజదార్తినివారక భద్రదాయక
అజిత లోకనాయక ఆదిత్యాదిశాసక
విజితాసుర నాయక విశ్వమంగళదాయక

2. గోపాంగనామండల గోగోపపరిపాల
తాపసజనలోల తారకాగమమూల
శ్రీపతేఽనంతలీల శృంగారకృపాలవాల
శ్రీవత్సచిహ్నాదిమూల సృష్టికారణజాల

3. అతులకరుణాసార అఖిలజగదాధార
ధృతదివ్యపీతాంబర దివ్యసుందర
హృతనవనీతోదార హృదయనిహితేందిర
శ్రితభక్తమందార శ్రీలసత్కౌస్తుభోదార

4. సంతతానందకర సాధుజననికర
చింతితార్థదోదార చిన్మయామరవీర
సత్యకామచతుర సంసారపరాపర
నిత్యనిగమశిఖర నియతవిహార

5. వ్యత్యస్తాంఘ్రికమల విమలమణికుండల
ప్రత్యస్తమోహజాల ప్రత్యక్ దృగఖిల
నిత్యముక్తనిర్మల నిఖిలనిగమమూల
భృత్యజనానుకూల భ్రాజద్గోకులలీల

5 వ కీర్తన

ప. నందగోపకుమార! సిరుల నందఱ నలరింపు కృష్ణ
అ. చందనము కుంకుమ తులసి సంపెగల ఘుమ ఘుమ మేను నింపగ

[సప్తవిధ ద్వైత్య నియమ చరణములు]

[ప్రథమము]

1. విజయరమ్యము నీలోకము వేద్యమౌ నీ కెల్ల వేదము
భజనచేఁ దొలగు శోకము ప్రబలు భద్రము
అజిత! నీదా నఖిలజగము అర్కుగతి నీ శాసనము
ప్రజల కౌ నీవల్ల శుభము పాపముఖ్యుల కపజయము

[ద్వితీయము]

2. గోపికలు చుట్టు గలవాని గోవుల గోపకుల వాని
తాపసులయెడ తారకుని తత్త్వవేదముల కాద్యుని
శ్రీపతిని శృంగారమూర్తిని సృష్టిలీలకు కారణుని
ప్రాపౌ శ్రీవత్సచిహ్నుని ప్రణుతింతు కృపాళుని

[తృతీయము]

3. తులయెలేని కరుణచే నెలనై తా జగతిచే
లలి పసిమి సేల్వచే వెలయు సొంపుచే
కలగొన్న వెన్నచే కమలాలయ గల యెదచే
నలరెడౌ కౌస్తుభముచే నాశ్రితార్థుడ వౌటచే

[చతుర్థము]

4. నాథుల సంఘములకై సదానందముఁ గూర్చుటకై
బోధ చిన్మహిమ కొఱకై పుణ్యార్థములకై
సాధన నేర్పు నిజమునకై సంసారముఁ గని తీర్చుటకై
శోధన ముపనిషత్తులకై శుద్ధవర్తన నుందు మాకై

[పంచమము]

5. పదము నటనన్ మార్చు వలన భవ్యకుండల మణుల వలన
ఒదిగిపోవు మాయ వలన ఒనరు ప్రత్యక్ దృష్టి వలన
పదిలమౌ శుభముక్త వలన మొదట గాచిన చదువు వలన
ముదము భక్తులకగు నీ వలన మొనయు గోకులలీల వలన

6. వైజయంతీశోభిత వామదేవాదిసేవిత
నిజభక్తసువిదిత నిత్యశుభచరిత
ఋజుమానసలలిత ఋగ్యజుస్సామాదిగీత
వ్రజనారీపరివృత విశ్వవిఖ్యాత
7. దేవాదికృతమోద దివ్యమురళీనాద
భావితాఖిలవేద భవ్య భక్తవరద
శ్రీవసుధావినోద శ్రితజనమోక్షప్రద
శివనారాయణతీర్థ సేవితపాద

శ్లో॥ ముహు ర్ముహు ర్నమ న్నమన్ ముకుంద పాదపద్మయోః
మహాన్ మహః మహీయసాం ప్రభో మమ ప్రబోధయ,
ఇతి స్వయంప్రభం ప్రభుం హృదా హరిం స్మరన్ గుణాన్
స గద్గదస్వరేణ తత్సమీపగోఽస్తువ న్ముదా. 16

శ్లో॥ మాయామానుషదేహీ మాధవనామాఽభివాద్య తం సబలః,
తేనాలింగితమూర్తి స్స్వరరిపువృత్తం తదుక్త మథ వేద. 17

శ్లో॥ అక్రూరో రామకృష్ణాభ్యాం న్యవస ద్గోకులే సుఖం,
అథోత్థితో రాత్రి శేషే సముత్థాపయతి స్వయమ్. 18

—♦ అక్రూరుఁడు రామకృష్ణుల మేల్కొల్పుట ♦—

6 దేశాక్షీ (మలహరి) రాగము - జంపెతాళము.

ప. హే రామ హే కృష్ణ ఇహాసముత్తిష్ఠ
అ. హే రామ హే కృష్ణ హే జగత్ప్రియంకరో
హే పుండరీకాక్ష రక్ష నిజపక్షం

1. ప్రాచీదిగంగనా పరిహసతి హే కృష్ణ!
పతియోగపరమసౌభాగ్యమహితా
ప్రాచీనగిరస్య మభినయంత్యథ సా
ప్రతీచీదిశం రామ కామముదితా

[షష్ఠము]

6. తలుకుతళ్కును వైజయంతికి అల వామదేవాదుల భక్తికి
కొలుచు దాసుల తృప్తికి నెలవౌ చరిత నియతికి
లలితమౌ మది ఋజుపథికి తొలి వేదత్రయ సమ్మతికి
వెలయు గోపికామండలికి వినతు లివె నీ విశ్వోన్నతికి

[సప్తమము]

7. సరళమౌ మురళీరవమందు సురలు గాంచు మోదమందు
వరము లొందు భక్తులందు స్వరముల వేదమ్ములందు
సిరి భువియు గల లీలలందు శిష్టభక్తుల మోక్షమందు
వరనారాయణతీర్థునందు వర్ధిల్లుము నీ సేవలందు

—♦ పంచచామరము ♦—

"మహామహేశ! బోధసేయు మాకు" నంచు సల్పుచున్
బహుప్రణామముల్ ముకుందపాదపద్మసన్నిధిన్
సుహృత్ సగద్గద స్వరాప్తి సుప్రభున్ స్వయంప్రభున్
సహానుగున్యాభంగి వేడె సంతసించి యాతఁడున్. 16

కం. ఆయక్రూరున కభినతి
మాయామానుషవిలాసి మాధవు డొనరన్
జేయుచుఁ గౌగిటఁ గొని, విని
"న్యాయ" మనియె కంసుపిలుపు హలధరుతోడన్. 17

కం. అలరాత్రిని నక్రూరుడు బలకృష్ణులతోడ గడపి ప్రముదమునన్ గో
కులమున, మఱి వేకువ మేల్ కొలిపెన్ వారలను గోపకుల నీభంగిన్

—♦ మేలుకొలుపుపాట ♦—

6 వ కీర్తన

ప. ఓరామ! ఓకృష్ణ! మీ రింక మేల్కొనరె
అ. ఓరామ! ఓకృష్ణ! ఓ జగద్గురులార!
కారుణ్యమున నమ్ముగని యేలుకొనరే!
1. పతిగ సూర్యుని పొంది ప్రాక్ దిక్కనెడు కాంత
అతిశయిలు సౌభాగ్యవతి యగుచు నంత
ప్రతిగ పడమటిదిశ స వతియనియెను! తా నింత
వితతపరిహాసమును వెలయించు, వింత!

2. నళినముకుళోదరవి దళనగళితాళయో
లలితతరగవినిహ్ను తాంధతిమిరాః
మిళిత నవ నళిన పరి మిళ బహుళమకరంద
కలనయా విచరంతి కామముఖరాః

3. దధిమథనసంజాత మధురతరసంగీత
బుధజనాగమఘోష రమ్యఘోషం
మధుమథన! సంకలయ మాధవ! విధీంద్రనుత
పదకమల పద్మా కృతాభిలాషం

4. భూపాళ దేశాక్షి దేవగాంధారిశుభ
బిలహరివసంతముఖరాగబృందం
గోపికా గాయంతి గోవింద తవ తు శుభ
గుణరత్న బృంద మానందకందం

5. కలితనవమల్లికాకుసుమాని విహసంతి
కామ మిహ తారకాబృంద మమితం
లలితవచసా క్రూరకలితమితి గురుభక్త
నారాయణానందతీర్థరచితం

—♦ శ్రీకృష్ణుఁడక్రూరునితోడ మధురాపురికి వేంచేయుట ♦—

శ్లో॥ వ్యతీతాయాం స తద్రాత్రౌ సబలం బలినాం బలం,
ఆరోప్య స్యందనే తూర్ణమక్రూరోశ్వా నచోదయత్ 19

శ్లో॥ స్యందనే వసతి నందనందనే చంద్రమండలసమాననే ఘనే
మందహాసరమణీయచంద్రికాస్సుందర-జగురిమాహిగోపికాః 29

7 కల్యాణీరాగము - ఆదితాళము.

ప. అక్రూరో గమయతి మధురా మచ్యుత మిహ సఖ సుతరాం

అ. న క్రూరో మాయావీ తస్య సాహస మథ సఖ పశ్య

1. సబలం గోపీ జనహృదయాంబుజ సవితారం సఖ సహసా
కబళితనవనీతం కలితాగమ కారణ మసురవి దారణ మిహాళం

2. నలినమిత్రుఁడు వెలయఁ దొలఁగు నిరులను బోలి
అళులు జలజముల వెలి కలఁగ రొదలోలి
తొలకు నునుతమ్మి పరిమళములను సుధగ్రోలి
లలన తేంట్లను గలియు వలపులను దేలి

3. పెరుఁగుల తరుచు ఘుమ్ము వరలు సంగీతమ్ము
గురువేదఘోషమ్ము గోరవమ్ము
సురపతి నలువ గొల్చెదరు నీ పదాబ్జమ్ము
సిరుల కిది నిలయమ్ము హరి! మధుమథన! లెమ్ము

4. దేశాక్షి భూపాల దేవగాంధారి యన
శ్రీశ! బిలహరి వసం తాశిషమున
నీ శుభగుణమ్ములన్ నెలత లిదె గానమున
కేశవా! యెన్నెదరు కృష్ణ! యింపౌ విన

5. వరలి తళతళల తెలవాఱు నీ సమయముల
విరిసి నవమల్లికలు విహసించు తారకల
సరళమతా నక్రూరు హరి మేలుకొలుపుల
వరనారాయణతీర్థ గురుసంస్మరణల

ఉ. ఈ రహి రాత్రి యేగఁగ నహీనబలాఢ్యుని కృష్ణు రాము న
క్రూరుఁడు తేరునందుఁ గొని గుఱ్ఱములన్ గదలింపఁ బోవగా
నారథమందు చంద్రముఖు నంబుదవర్ణుని గాంచి గోపికల్
తీరగు నవ్వువెన్నెలలఁ దేల్చి జయంబుగఁ బల్కి రిట్టులన్. 19–20

7 వ కీర్తన – గోపికాలాపము

ప. అక్రూరుం డిదె కొనిచను నే చెలి! మన-హరిని మధురకు, నింకేమన నే
అ. సక్రూరు డీతని సాహస మేమన నే చాలమాయావి చాన! కన నే

1. మనసులను కమలముల-మనకు బలరామునితో-డనరి సూర్యుఁ బోలువానిన్
మన వెన్నగొని జ్ఞాన-మునకు కారణమై దనుజులనొందు మనప్రభువౌ వానిన్

2. బృన్దావనచంద్రమసం నిజనిజ చన్దన మింద్రాదినుతం
నందనందన మానందితవిధిముఖ బృన్ద మనిందితస్యందననియుతం
3. సంసారార్ణవ తారకవిజయ గోపాలక ముఖ్యైకగురుం
కంసరిపుం శివనారాయణతీర్థ కలితమిదం కవిహృదయవిహారం

శ్లో॥ బలేన సహితం కృష్ణ మక్రూరస్యందనస్థితం.
మథురాభిముఖం దృష్ట్వా గోపికా కాపి గాయతి. 21

8 సావేరి [రేవగాంధారి] రాగము - అటతాళము

ప. స్వామినంవనమాలినంసఖి! కలయ స్వామినం వనమాలినం
అ. శ్రీమహోన్నత శ్రీవత్సకౌస్తుభ విమలకామద విజయగోపాలం
1. సుందరం సత్య సుఖబోధరసికం సోమవంశజల నిధిపూర్ణసోమం
నందనందనమిహపరమానంద స్యందనే నందయోగినుతంసఖి
సురనరకిన్నరవరమునిసేవిత - సరసగుణార్ణవసకలగురుం మమ
2. అధరబింబసమర్పితమురళీ మధురగీతరసామృతసరసం
మధురిపుంసఖిమాధవమిహపశ్య మాధురీభాగ్యభరమన్దహాసం
శక్రాదిసురగణసన్నుతపదమిహ-వక్రకుస్తళభారవరరత్నాభరణం
3. భద్రదండకలయసఖిబలభద్రం-భవ్యయోగదళితమోహానిద్రం
అద్రి రాజధీర మరివన్దరుద్రం-అచ్యుతేనసహితంసుఖముద్రం
శివనారాయణతీర్థసేవితమనుపమ-భవ్యముక్తామణి భవన
[విహారణం

శ్లో॥ మథురాగమనోత్సాహం మాధవం వల్లవాంగనాః,
మంగళాన్యాచరంత్యస్తం జగుస్తస్య జయేచ్ఛయా. 22

2. బృందావని చంద్రుడన-ఇంద్రాదు లెన్న మన-చందనమున దనరువానిన్
పొందౌ రథమున గొని-పోవ బ్రహ్మాదులనుతు-లందు మన నందనందనుడౌ వానిన్
3. సంసారమను కడలి - జయముగ దాటించు - సద్గురు గోపశ్రీవానిన్
కంసుని పైకట నే-కవుల సన్నుతు లట నే-కరుణ శివనారాయణు గాంచువానిన్

క. మధురాభిముఖంబగు నా
రథమం దక్రూరు వెంట రామునితోడన్
ప్రథితుండౌ శ్రీకృష్ణుని
కథ నిశ్లోక గోపకాంత గని వినుతించెన్.

8 వ కీర్తన

ప॥ [మన] స్వామి నే వన - మాలి నే - చెలి! కనవే ॥మన॥
అ॥ తన కౌస్తుభశ్రీలఁ - దనరు నున్నతవక్షు - గుణమాన్య విజయ - గోపాలు శుభు నే -మన॥
1. ఇందువంశ జలధి- కితడే పూర్ణేందు డై-హితము సత్యము మన - కెఱిగించువాని నే
నందయోగి గొల్చు మన-నందగోపునిసుతుని-అందు రథమున పరమా - నందుడౌ వాని నే
పొందౌ గుణముల నిధి యని - భువనగురువని మునులు-బృందారకులు జనులు - పొగడువాని నే ॥మన॥
2. అలరారు మురళిగల-అధరబింబమువాని-దొలఁకు నమృతమ్ముగు - చులక గానము వాని నే
లతి చిఱునవ్వుల-కలల సంపదవాని-చెలియా! మాధవుని, మ-ధుని జయించిన వాని నే
వెలరాల నగల పంపు-జులపాలవాని నింద్రా-దులుగొల్వు పాదాబ్జ - ములుకల వాని నే ॥మన॥
3. తనయోగమున మోహ - మను నిద్ర గెల్చువాని-కనరే! బలరాము శుభ - మును గూర్చువాని నే
ఘనధృతి గిరిగా నై-ఖలులపై రుద్రుం డై-కడు సుఖమై వారితోడను జనువాని నే
తనను శివనారాయణ-ముని బొగడ మంచి - మణుల మేడలలో - నెనయుచుదగు వాని నే ॥మన॥

సీ. మధుర కేగ నుత్సాహియౌ మాధవునకు
సర్వతమమైన విజయసూచనలు గాగ
మంగళాచరణముల మేల్ మధురగాన
మొనయఁజేసిరి గోపాల వనిత లెల్ల.

9 సురటిరాగము - అటతాళము

ప. విజయగోపాల తే మంగళం జయ విశ్వంభర తే మంగళం

1. నందయశోదా నందన సుందర మందస్మిత ధృతమందర
నందసునందాది వందిత పాదార వింద గోవిందజయమంగళం

2. చారుకదంబకతరుమూలాశ్రిత చంచలమణి మయకుండలం
దారుణవైరి సంహరణ పరాక్రమ దాసపోషణ తే మంగళం

3. చందన చంపక తులసీకల్పక శీతలవనసంచారిణే
వాచామగోచర చరిత సదానంద వాసుదేవాయ తే మంగళం

4. గోపీమండలగూఢ పరాయణ గోవింద గోకులనాయక
ఆపదుద్ధారక అఖిలజనాధార తాపహరణ తే మంగళం

5. వర్ధితగోబృంద వనమాలిన్ గో వర్ధనగిరిధర వామన
తీర్థీకృత శివనారాయణతీర్థ మానససారసమందిర

శ్లో॥ అక్రూరో రామకృష్ణాభ్యాం మధురాభిముఖో వ్రజన్,
ఆచరన్ యామునే స్నానం సలిలే దృష్టవాన్ హరిం. 23

శ్లో॥ ముహు రున్మజ్య స్యందనస్థం సలిలస్థం హృది స్థితం,
దృష్ట్వా సర్వాత్మకం కృష్ణం ప్రాహ చేదం సతత్త్వవిత్. 24

10 తోడీరాగము - ఆదితాళము

ప. జానే భువనసృష్టి చాతురీధురీణం
గోనికేతనం విజయ గోపాల మఖిలశరణం

1. సకల హృదయ కమల సవితృకోటిప్రకాశం
సలిలాదిభావమధ్య సంగమపూరితాశం
ప్రకట మేవ ఫణీంద్ర ప్రచురశయనదేశం
ప్రత్యగభిన్న మఖిల పరమానందనివేశం

9 వ కీర్తన.

ప. విజయగోపాల! నీకు మంగళం జయ విశ్వనేలు నీకు మంగళం

1. నందయశోద నానందించు సుందర మందహాసమునకు మంగళం
నందాకు లెన్నఁగ మంథర మెత్తిన గో వింద! నీ పాదములకు మంగళం

2. కడిమిచెట్టు మొదట, కనక మణి కుండల కాంతు లెనయు నీకు మంగళం
కడిమి వైరుల నొంచికరుణ దాసుల గాంచు కళ్యాణకరునకు మంగళం

3. తులసి సంపెఁగ చందనముల చలువ చమనుల విలసిల్లు శ్రీకృష్ణ! మంగళం
పలుక నలవిగాని కలన వసుదేవు నెప్వ డలరింపఁ గలనీకు మంగళం

4. గోకులము నేలు గోపికల పాలి గూఢమా ప్రేమకు మంగళం
మాకష్టములఁ బాపి మాతాపములఁ దీర్చి మమ్మెల్లఁ గాచునీకు మంగళం

5. గోవర్ధన మెత్తి గోవులఁ గాచిన దేవ! నీ వనమాలకు మంగళం
ఆ వామనావతార మున నారాయణుఁడై పావనఁ జేసిననీకు మంగళం

—♦ స్వామి అక్రూరునకు విశ్వరూపముచూపుట ♦—

సీ. రామకృష్ణులు విలసిల్లురథమునంత
మధురకై తోలుచున్ బోయి మార్గమందు
యమునదరి నాపి యక్రూరు డందు స్నాన
మాడుచున్ గాంచె మఱి కృష్ణు నాజలముల. 23

ఆ. వె. నీరమందు నలరి తేడునం దనరారి
హృదయ పథము నిండి యెనయుచున్న
సర్వమయుని కృష్ణు సారెసారెకుఁ గాంచి
యతఁడు తత్త్వ మెఱిఁగి యనియె నిట్లు.

10 వ కీర్తన

ప. కంటి భువనము లెల్ల కల్పించు నేర్పరిని
కంటి గోపికలను నెల్ల గాచు విజయగోపాలుని

1. హృదయాబ్జముల నెల్ల ఇనకోటి దీప్తి నుండి
కుదురై పంచభూతముల గోష్ఠితో దిక్కుల నిండి
ఒదవి ప్రత్యగాత్మగా నొనరి వేశ్వర దండి
ముదముతో శేషశయ్య మొనసెదా నానోముపండి

2. నిగమాగమసారసనిచయ నిత్యవిదితభావం
సుగుణమణిసమూహ సూత్రసత్స్వభావం
అఖిలజగదంత రాత్మాన మమితవిభవం
ఖగమృగసురనరాది ఘననామరూప మభవం

3. నందితవ్రజజనా నందఘనభాగధేయం
కందర్పశతకోటి కలితకాంతికాయం
నందితయోగినిచయం నారదాదిగేయం
బృందావనవిహారం బద్ధమాయూరవలయం

4. అవనిమండలతిలక మచ్యుత మఖిలజనకం
నవనవనీతరసికం నమదభయదాయకం
భవభయనివారకం భవ్యముక్తినాయకం
శివనారాయణతీర్థ సిద్ధానందదాయకం

— ♦ మథురాపురీవర్ణనము ♦ —

శ్లో॥ దృష్ట్వాఽథ మథురాం రామం నగరీం సురనాగరీం
ఆహా చేదం మహోత్సాహో మాధవో మధురం వచః॥ 25

11 సౌరాష్ట్రరాగము - చాపుతాళము.

ప. రామ మథురా నగరీరమ్యా హేమగోపురప్రాకారకలితా

అ. రామ రామణీయకాభిరామ రత్నకోటీర సంభారా

1. సౌధచంద్రశాలాజాల సోమరవిలీలాలోలా
మాధురీభాగ్యా మారఖేలా మహనీయభూతివిశాలా

2. నవనవమణిశ్రేణీ నాక రమణీ మనో హారిణీ
అవనీసురభారిణీ అమరపరివారిణీ

3. కాళిందీ హేళినందినీ కల్లోలాలోలపద్మినీ
మిళితహంసమాలినీ మీనాంక రాజ రాజధానీ

2. నిగమ మెఱిగిన వారి కెపుడు నీవె జ్ఞానసారమై
సుగుణములను మణులఁ గూర్పఁగ సుస్వభావమె దారమై
జగతి కంతరాత్మ వౌదువు సకల విభవాధారమై
ఖగమృగమ్ముల సురనరాదుల నెగడి జన్మకు దూరమై
3. ప్రజలకున్ బృందావనమ్మున భాగ్య మీవై మించియున్
నిజశరీరము స్మరులకోటి నెనరు నతిశయించియున్
భజనఁ యోగుల నారదాదుల పాటలన్ దయ నెంచియున్
విజయమైతివి నెమలిపింఛము వేడ్కగా ధరియించియున్
4. తిలక మీవై భువికెల్ల స్థిరమై అన్నిటిన్ పెంచుచు
కొలుచువారి కభయ మొసగుచు క్రొత్తవెన్న సంగ్రహించుచు
తొలగించి జన్మభయము తోనె ముక్తి ననుగ్రహించుచు
చెలగెగా యానందసిద్ధిగ శివనారాయణు నెంచుచు

ఆ. వె. అమరపురముఁబోలు నామధురం గాంచి
మదిని చాల మెచ్చి మాధవుండు
పలికె నన్నయైన బలరామునకు నిట్లు
మధురవాగ్విలాససుధలు గురియ, 25

11 వ కీర్తన

ప. రంగా మధురానగరము రాగా! బంగరు గోపురముల కోటఁ గనుమా
అ. హాంగా రమ్యస్థలమాను సుమా! అలరు రత్నములకోట్ల ననుమా
1. చంద్రశాలల సూర్యచంద్రులున్ సంచరింతురుగన పెద్ద మేడలున్
ఇంద్రవిభవములు స్మరభోగములున్ నెసగు మహితములు వాడవాడలున్
2. క్రొత్తక్రొత్త మణులివె వెలఁ దెచ్చున్ కొన నచ్చరల మనసులే వచ్చున్
ముత్తములై భూసురతతి హెచ్చున్ మునులా! దేవతలా! వీరనవచ్చున్
3. జలజమ్ములతో నలరేపారన్ అల కాళిందియె యాదరిఁ పారున్
కలహంసల బారులు దనరారున్ కాము సుఖ్యపట్టణమై తీరున్

4. అబ్జయోనికృతఖ్యాతితా అఖిలసంపదోపేతా
లబ్ధవిద్యావాదాధ్యుషితా లక్షితలక్షణసహితా

5. మాధవసుగీతమిదం మహితబలరామామోదం
బాధితసంసారఖేదం భవ్య నారాయణ తీర్థసుఖదం

శ్లో॥ ఉపవనవనజేషు హంసమాలాః
మునివర మానస నిస్పృహాస్తు యస్యాః,
నిరవధి సుఖమాత్ర లగ్న చిత్తాః
కథమపి బాహ్య మనుస్మరంతి నైవ. 26

శ్లో॥ అవతీర్ణో రథాత్తూర్ణ మక్రూరాధిష్ఠి తాత్ప్రభుః,
మధురా రాజమార్గేణ పద్భ్యామేవ శనైర్యయౌ. 27

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణమధురాప్రవేశవర్ణనం నామ నవమతరఙ్గః.

4. నలువ చేసిన సృష్టిని మించి కలుషముల నెల్లను సేకరించి
వెలయున్ విద్యల వాదము, మించి కళల లక్షణములను గహించి
5. అన్నగారి సంతోషము పెంపన్ ఆసువుగా కృష్ణుఁడు రచియింపన్
చెన్న కీర్తన తాపమడంపన్ శివనామములు దేశనవయింపన్

గీ. సరసవనజలజముల హంసముల జాళ్ళు
మునులవలె మానసావాసమును దలపవు
పరమసుఖలగ్నచిత్తముల్ బాహ్యభంగు
లెంచుచున్ బ్రీతితో స్మరియించు నెల్ల. 26

గీ. మధురకుఁ జని యక్రూరురథమునుదిగి
రమ్యముగ పాదచారులై రాజమార్గ
గాములై రామకృష్ణులు ఘనత నెనసి
మందమదగజగతిఁ బౌరమాన్యులైరి 27

ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపఁబడిన శ్రీకృష్ణలీలాతరంగిణి యందు శ్రీకృష్ణమధురాప్రవేశవర్ణనమను తొమ్మిదవతరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ-సంస్కృతము

దశమతరఙ్గము



—♦ కథాసంగ్రహము ♦—

శ్రీకృష్ణచరితం కంసవధాఖ్య మభినియతే.

శ్లో॥ కంసస్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోః. 1

మథురానగరీవీథ్యాం రజకాదే ర్వినిగ్రహః,

కుబ్జాద్యనుగ్రహశ్చాథ మల్లమాతంగమర్దనమ్. 2

కంసాసురవధశ్చాథ పిత్రోర్దర్శన మాదరాత్,

సంగ్రహోఽయం చరిత్రేఽస్మిన్ కథితః సావధానతః. 3

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ - తెనుగు

దశమతరఙ్గము



—♦ శోహారలు ♦—

శ్రీకృష్ణుఁడు కంసుని వధించుకథ చిత్రచరిత్ర మనంగన్
ఆ కంసుఁడు దేవకివసుదేవుని నవరోధించి యెసంగన్. 1

పురవీథుల శ్రీకృష్ణుఁడు రజకుని భూరిగర్వము నణంచున్
హరి కుబ్జను సన్మానించును కరివరమున్ పోరున మించున్. 2

శౌరి కంసు నట వధించి జననీజనకులఁ గని యలరించున్
తిరుగ వినవా దశమతరంగసుసార మిది శుభము సంచున్. 3

గ. తౌఖలు రామకృష్ణౌ-స్ఫుటతర నీలపీతసుందర పరిధానౌ - మధ్యభాగసమభివ్యక్త సరస్వతీవిలసిత సితాసితసరిద్వరసంయోగ సముల్లసితవిచిత్ర కాంతితిరస్కరణప్రవీణౌ-సత్పథపథికపరిశ్రాంతి విరామరమణీయామునివరమనోహంస శ్రేణీసమాశ్రయకరచరణ వదననయననాభిసరసీరుహసంవత్సరిద్వర కాంతి కాయౌ-తుంగ ప్రాసాదశృంగసంగతచంద్రకాంతమణిగణ శశాంక సంయోగ సముద్గళితలలిత తదామృతసంసిక్తరమణీయసైకత మథురారాజమార్గగామినౌ విచిత్ర వనమాలినౌ - మానినీజనమోహనౌ - సరళమురళీగీతసుధాసముద్బోధితసురకిన్నరాది వరవనితామనోమయ రాజహంసగణౌ-సత్యకామాదిగుణౌ - సకలలోకసంరక్షణ ప్రవీణౌ - మథురాపురీనివాసి భాగ్యపరిపాకవిశేషలక్షణౌ - సురనగరీనాగరీగురుతరగీతసుధా సమారాధనానందితౌ - దుర్మదమదపథభగ్నోద్భగ్నధైర్య వీర్యగాంభీర్యభావౌ పరిహృతగోపకుమారభావౌ-మహానుభావౌ-దృష్ట్వా ముహుర్ముహుః సంతుష్టా స్తత్ర జనా బభూవుః.

శ్లో॥ ఆయాంతం రాజమార్గేణ మథురాపురయోషితః,
ఆశ్చర్యరూపసంపన్న మాశ్చర్యం సబలం జగుః. 5

1 నాదనామక్రియ కాంభోజి (ఆనంద భైరవి) రాగము - ఆదితాళము.

ప. నందనందనం నిజభక్త చందన మాకలయ
1. నందాదిమునీంద్రభావ్యా నంద మాకలయ
2. సుందరాననచంద్రశ్రీ మందిర మాకలయ
3. శృంగారరసప్రవాహం శ్రీనిధి మాకలయ
4. భ్రూభంగకటాక్షలక్ష్య భూరికరుణ మాకలయ
5. సర్వలావణ్యాతిటినీ సాగర మాకలయ
6. కలభసుందరగమన కలితలలిత మాకలయ

వ. ఆ రామకృష్ణు లిరువు రిట్లు వెలసిరి. మిగుల ప్రకాశించుచు నీలవర్ణము (బలరాముడు), పసుపువర్ణము (శ్రీకృష్ణుడు), గల అందమైన వస్త్రములు ధరించినవారై, (తెల్లనివస్త్రములను ధరించిన అక్రూరుడు) సరస్వతీ నదిని పోలి మధ్యనుండగా నుభయులును గంగాయమునా ప్రవాహములవలె నూతనదుల యొక్క కూడికను అతిశయించు ప్రకాశముగలవారై, (మంచి) మార్గమున నడచువారి మనస్సులకు పరిశ్రాంతియు, విశ్రామము నొసగు దర్శనముకలవారై, మునివర్యులయొక్క మనస్సుల నే హంసల శ్రేణికి ఆశ్రయములౌ కరములు, చరణములు, మోములు కన్నులు నాభిప్రదేశములు అను పద్మములయొక్క వైభవముచే, ప్రకాశమానమౌ, నదుల బోలు శరీరములు గలవారై, (మధురానగరమందలి) ఎత్తైన మేడలయొక్క శిఖరములందు స్థాపించబడిన చంద్రకాంతమణులపై వెన్నెలసోకుటచే స్రవించు, మిగుల మృదువైన అమృతముచే కలాపిగా, చల్లబడిన రమ్యమైన యిసుకగల మధురాపుర రాజమార్గములందు గమనించువారై, విచిత్రమైన వనమాలలు ధరించినవారై, మానవతులైన స్త్రీలకు మోహము గలిగించువారై, మృదువైన మురళీగానము అను అమృతముచే సంతోషపెట్టబడిన దేవతలు, కిన్నరులు మొదలౌ దివ్యకాంతల మనస్సుల నే రాజహంసలయొక్క సమూహముకలవారై. సత్యసంకల్పము మొదలౌ సుగుణములుకలవారై, సకలలోకములను సంరక్షించుటయందు ప్రవీణులై, మధురాపురమునందుండు జనులు తమ భాగ్యవిశేషములని యెంచునంత శుభలక్షణములుగలవారై, దేవనగరములనుండు వనితలయొక్క గొప్ప గానమును అమృతముచే ఆరాధనగొనువారై, దుష్టులయొక్క మదమును భంగముచేయుటయందు అతిశయములైన స్థైర్యము, శౌర్యము, గాంభీర్యములుగలవారై, విశువబడిన గోపకుమార లీలాభావముగలవారైన, మహానుభావులగు శ్రీరామకృష్ణులను, సందర్శించి మఱిమఱి, మఱిమఱి, సంతోషముతో అక్కడి జనములు అలరారిరి. 4

ఆ. వె. రాజమార్గమెల్ల రాజిల్ల బలరాముఁ
గూడి యచ్చెరువులఁ గొల్పు రూప
వైభవమున వచ్చువాని కృష్ణునిఁగాంచి
వినుతి సేసి రచటి వనిత లిటుల. 5

1 వ కీర్తన

ప. నందకుమారు భక్త	చందను నదె! కనరే
1. నందాదియోగు లెంచు, నా	నందరూపు కనరే
2. హాంసా శశిమోము సిరుల	మందిరమౌ కనరే
3. శృంగారరస మను నదిని	శ్రీనిధినిఁ గనరే
4. సూంగా కన్ బోమల లీల	నా కటాక్షముఁ గనరే
5. అందగత్తె లను నదుల	ఆ సముద్రుఁ గనరే
6. అందె గజగమనమున	నడుగు ధీరుఁ గనరే

7. పరిజనరక్షణబద్ధ పరికర మాకలయ
8. విజయగోపాల మతుల విఖ్యాత మాకలయ
9. బలభద్ర భద్రదబాహు బంధ మి హాకలయ
10. మధురామానినీజన మనసిజ మాకలయ
11. శివనారాయణతీర్థసేవ్య దివ్యపద మాకలయ
— నందనందననిజభక్త చందన మాకలయ

శ్లో॥ హరంతం రాజవస్త్రాణి చరంతం చారుదర్శనం,
నిరంతరపరానందసరసం కల యాళి! తం

—♦ శ్రీకృష్ణుఁడు కుబ్జ ననుగ్రహించుట ♦—

అథ రజకనిగ్రహో వస్త్రాపహారశ్చ మాలాకారానుగ్రహః. కుబ్జాగమనమ్—

2 నాదనామక్రియారాగము - ఆదితాళము

1. కుబ్జా సమాయాతి గోవిందచిత్తా అబ్జయోనిచాతుర్యసర్వస్వ
2. ఉజ్జ్వలవిచిత్రభూషణోజ్జ్వల కజ్జలనేత్రశోభిత [భూతా
3. కస్తూరిఫాలాకరధృత కస్తూరిచందనాది సంభారా

శ్లో॥ శ్వాపి కుబ్జాం సునేత్రాఙ్గా మబ్జనాభో విలోక్య తాం,
ప్రాతిలోమ్యగిరాం సార్ధైః ప్రహాస న్నిద మాహ సః. 7

3 పంతువరాళిరాగము - అటతాళము.

ప. కామమోహిని కథయ కిన్ను నామ తే పదం
అ. కోమలాధర కరపాద పల్లవ కుముదబంధు వదనకుంతలజాలే
1. తన్వఙ్గితావక తనురియమార్ద్రవ
మతివహతిసుతరా మానన్దకారిణి
అన్యామభినవ యౌవనఘనవన
మాచరసిభువన జనమనోహారిణి

7. నిజభక్తుల రక్షపూను నెనరు సాధన వానిఁ గనరే
8. విజయగోపాలు బిరుదు వెలయువాని గనరే
9. అన్నగారిని బాహువూనెను అతడె కృష్ణుడు కనరే
10. అన్నుమిన్నుల కెల్ల నీపురి నలరు మన్మథుఁ గనరే
11. చెన్నుగా శివనారాయణు సేవఁ గొను పాదముఁగనరే
నందకుమారు భక్త చందను నదె! కనరె

కం. హరియించు కంసు దుష్టుల
చెరియించి యొసంగు దివ్యసందర్శనమున్
నిరవధిక పరానందుఁ
సరసున్ చెలులార! కనుడు జన్మ తరించుఁ. 6

వ. అంత రజకుని శిక్షించి కంసునివస్త్రములఁహరించి మాలాకారునివల్ల పుష్ప మాలలుగొని అనుగ్రహించిన శ్రీరామకృష్ణుల, సమీపమునకు కుబ్జప్రవేశించెను.

2 వ కీర్తన

1. అరుదెంచె నంత కుబ్జయను కాంత సరగ బ్రహ్మ చూపె తన చాతుర్యమంత
2. మరిచిత్రమా నగలు వరల నెంత నెరి కాటుక కనులాక వింత
3. సరి నుదుట కస్తూరి,కరమందు చందనాదులుగలిగికృష్ణునెంచుత్రివక్రయను కాంత

గీ. మించు కన్నులు కుబ్జయా మేనివికృతి
గలుగుకాంత నీమె నొకర్తఁ గాంచి కరుణ
నించి ధన్యాత్మఁ గాఁజేయ నెంచి పల్కె
నర్మవాక్కుల కృష్ణుండు నవ్వి యిటుల 7

3 వ కీర్తన.

ప. కామసుందరి! పల్కవేమే నామమేమే పదవియేమే
అ. నీ మృదు కరపదముల సౌరే మోముశశి కెంబెదవిచివురే
[నెరికురు లెంతో బారే

1. వనిత! నీరూప మెంతో నెనరు వహించునే
జను లలర యౌవన వన మని పించునే
అనిశము నీ సొగసు ఆనందము నించునే
తనరారెదా జగతి తనివి దీరఁగాంచునే

2. చన్దనమృగనాభి చంపకాదికుసుమ
గన్ధసుగన్ధిత గగనదిఙ్మండలే
కందర్పరథిరథ కల్పితశుభగాత్రి
కలహంసభాషిణి కల్యాణశీలే

3. తవరూపమన్వర్థ నామవిదితమిహ
భువి పౌరజాన పదైరపి విపులం
శివనారాయణతీర్థ శివగీతమిదమిహ
భవభయభంజన మభయద మతులం

శ్లో॥ హసంతం వదంతం సమీపే వసంతం
ముహుస్సంస్మరంతం తపః ప్రాక్తనం తత్,
పరప్రేమభక్త్యా ప్రభుం ప్రార్థయంతీ
స్వయం ప్రాహ చేదం వచ స్సాధుకుబ్జా. 8

4 సౌరాష్ట్రిరాగము - ఆటతాళము

ప. ఏహి ఏహి విజయగోపాలబాల
పాహిమా మాం పాలయ లోకపాల

1. భువనసున్దర చారువదనాబ్జ భూరికృపాలయభూమాభిధాన
సవితృమండల కోటిభాస సంసృతిదృఢపాశబంధవిదళన

2. గోపరమణీ జారరమణ గోవిందగుణమణిగణవరాభరణ
పాపాసుర బృందనివారణ పరమపావనచరిత పాతకహరణ

3. గంధమాల్యాది గృహాణ గళితభవ ఫణీంద్రగరుడవిహారణ
సున్దరమమ దేహీసురత మిహ సుఖయ మామిహ దేవమమభవశ

4. కలితకస్తూరికాతిలక కరధృతమురళీకలనాదరసిక[రణం
బలజితసుర వైరిని వహ బద్ధమాయూర పించవనజాభన

5. పరిపూర్ణానందసముద్ర పాపమహాటవీపావక రౌద్ర[యన
పరిజనకృతబహుభద్ర వరనారాయణతీర్థధృతబోధముద్ర

2. చందనము కస్తూరి సంపెంగ విరుల
పొందగు పరిమళము దివిని భువి నెల్ల దరుల
కందర్ప రథమై పెం పొందు మేని సిరుల
సుందరి! కలహంస లీల శుభమైన మరుల

3. పౌరులు పల్లెవారు పేరు రూపునుజూచి తెలియ
నీరీతి త్రివక్రత యేల? భక్తనాలయ
తీరుగా భవభయము వీడును దివ్యశుభములు గలియ
నారాయణతీర్థు పాట నవ్యమై వెలయ

— సుగంధి —

వింత వింత మాటలాడి వేడ్కమించి డాయుచున్
కాంతపూర్వపుణ్య మెంతొగా స్మరించు నాప్రభున్
స్వాంతరంగదైవ మంచు సాధువాక్యసమ్మతిన్
చెంత ప్రేమభక్తితోడ చేడె వేడె నీరహిన్. 8

4 వ కీర్తన

ప. రార! రార! విజయగోపాలబాల!
ఏర! నన్నేలర! ఎల్లలోకము నీలీల

1. జగము మెచ్చు మోముతమ్మి సొగసువాడ సిగడి భామామున కరుణనించువాడ
తగి కోటిసూర్యదీప్తిఁ దనరువాడ ఒగిఁగూలు సంసారపుకట్లఁ దెగచువాడ

2. గోపకాంతల ప్రేమ గొన్నవాఁడ గోవింద! నగసాను గుణములవాడ
పాపుల మూకల నొంచు బలిమివాడ పావనచరిత నఘము బాపువాడ

3. మాలరివే! గరుడు నెక్కు మహిమవాడ చాలగంధమిడ! శేష శయ్యపైవాడ
దేలు కేళి జన్మసక్తి దీర్చువాడ ఏలు శరణంటిని దయ నెనయువాడ

4. తిలకమ్ముగ కస్తూరిగలుగువాడ లలితములగు వేణురవములవాడ
ఖలులౌ సురవైరుల గెలుచువాడ జలజాక్షు! నెమలిపింఛ మలరువాడ

5. ఆనందమున కడలియావాడ అఘముఁబాప రుద్రునియట్టివాడ
జ్ఞానము మేల్ భక్తుల కొసంగువాడ దీన జేలు నారాయణతీర్థునివాడ

శ్లో॥ సర్వాంగసౌన్దర్య సుధావగాయా
మపారసంసారవిశోధికాయాం,
కంసద్విషస్తస్య సుఖం చరంతీ
కుబ్జామనోవృత్తి రతన్నివృత్తా. 9

శ్లో॥ ఆకర్ణ్య కుబ్జావచన మాశ్చర్యం తా మనిందితాం,
అకరోత్కరసంస్పర్శా దమరీం సుందరీం హరిః. 10

శ్లో॥ రిరంసయా తేన సాకం కుబ్జా సా కామమోహితా,
పీతాంబరధరం శ్యామం మధురం ప్రాహ మాధవం. 11

5 కాం [భైరవీ] రాగము - అటతాళము

ప. మాధవ మేరతిం దేహి-నాథనాథ మాధవ మాధవ మేరతిం దేహి

అ. మధురాధరబింబ! ధన్యేయం మాననీయా త్వయా నూనం

1. దీనజనదయాఘన దేవకీవరనందన
మానినీమానభంజన మదనమదన
మునిమనోనికేతన మోహాతిమిరనిధన
కనకమయపరిధాన కలితనిఖిలభువన

2. న త్యజామి చేలాంచలం నాథ తవ సురతిమూలం
అతినీలఘనసుందరం ఆనందలీలం
సత్య మాశాస్మి గోపాలం సత్య కామాదిగుణజాలం
భృత్యవర్గపరిపాలం బలభద్రానుజం బాలం

3. తరణికోటికిరణ తామసగుణనిర్హరణ
తారకముక్తాభరణ దాసపోషణ
దూరితదుర్జనగణ దోషరహితచరణ
వరనారాయణతీర్థ వర్ణితనిజచరణ

గీ. గాఢసంసార పాప పంకమును గడుగు
కంసరిపు దివ్యసౌందర్య గంగయందు
పూర్ణసుస్నాత విజ్ఞానపూత యగుచు
మనసాకింతయు కుబ్జకు మఱలదయ్యె. 9

కం. విని కుబ్జా వచనంబుల
గొని యాశ్చర్యంబు నామె గుణపావనియౌ
ట నెఱిగి కరసంస్పర్శ నె
వనితకు సురనారిసొంపు వరదుఁడు కూర్చెన్. 10

కం. పీతాంబరధరు మాధవు
నాతతసుశ్యామవర్ణు ననయముఁ గొలువన్
ప్రీతి మది నెసఁగ కామిని
యా తెఱగున మధురవాక్కు లెనయగ పలికెన్. 11

5 వ కీర్తన

ప. నన్ను ప్రేమ నేలర! నాథ! మాధవ! రార
అ. మన్నించి ధన్య జేసి! మధురవాక్ సుధల నీర

1. దేవకికొడుకు వని దీనుల దయ బ్రోతువని
నీవు మరుని మింతువని నెలతల మది గొందువని
తావు మునిమనసులు నీ కని తరిచెదు ఘనభ్రాంతులనని
ఠీవి జరీసేల్వవాడని తెలిసె భువనకర్త వని

2. నీలిమబ్బన తగుదువోయి నీవారిలోదాన నోయి
మేలౌ సుగుణరాసి వోయి లీల వేడ్క గాదోయి
పాలించవలె నిజము నోయి బలరాము తమ్ముడవోయి
సేలువచెంగు విడువనోయి ఏలితీరవలె నోయి

3. కోటిసూర్యుల మించి క్రూరతామస మడగించి
నీటు ముత్తపునగ ధరించి నీవారి రక్షించి
మీటిఖలుల దూరముంచి మేలిచరణసేవ నించి
పాటించు శివనారాయణు పాటల నంగీకరించి

— శ్రీకృష్ణుడు కువలయాపీడాదుల వధించుట —

శ్లో॥ ప్రార్థిత స్త్వనయా కృష్ణ స్తాం సమాధాయ సత్వరం,
బలా త్కువలయాపీడం కుంజరం నిజఘాన సః 12



శ్లో॥ హత్వా ముష్టికచాణూరౌ ధనుర్భంగం విధాయ చ,
సాగ్రజో మాతులసభాం ప్రవిష్టో గీయతేమరైః. 13

— దేవతలు కంససభం జేరిన శ్రీకృష్ణు నుతించుట —


6 శంకరాభరణరాగము - ఆటతాళము

ప. అవలోకయత శ్రీగోవిందం భోభోభూమా నవలోకయత

అ. నవజలధరశ్యామం నందితబలరామం

1. భువనసుందరాకారం భూరికరుణాకరం
అవనీభారసు రారివిదారం
నవముక్తామణిహారం నానావిధవిహారం
ధ్రువపదవిధాతారం దూరితసంసారభారం

ఆ. వె. ఆమె ప్రార్థనమున హరి సమాధానంబు
పలికి, వెడలిచనుచు, బాట నడుమ
నడరి పైకి కువలయాపీడమను నేన్గు
దార్పఁబడగ బలిమి దాని నడఁచె. 12



గీ. అంత తమపైకి వచ్చిన యమితబలుల
ముష్టికాఖ్య చాణూరుని మొనసి యడఁచి
మేటివిలుద్రుంచి యన్నతో మేనమామ
కొలువునెక్క, దివ్యుల గానములు సెలంగె. 13

6 వ కీర్తన.

ప. సేవింపుడహో! శ్రీగోవిందున్ చిత్రహాభామతో భువి చెలువొందున్
అ. భావింపుడు నవమేఘము పొంగున్ బరపున్ బలరామునితో నెందున్
1. భువనము తనసొంపు లెంచున్ భూతదయ పెంచున్
భువికి భారమౌ దివిజవైరుల నడంచున్
వివిధలీలల చరించున్ వెలయు ముప్పుపేర్ల మించున్
ధ్రువపదవి నిప్పించున్ భవబంధము విడిపించున్

2. మల్లచాణూరమథనం మత్తమాతంగనిధనం
ఫుల్లపంకజదళ సన్నిభనయనం
పల్లవాంగనామదనం వాసుదేవాభిధానం
కల్లోలసూాలిశయనం కంసేభకేసరిణం

3. ఏకాంతదైవతం యాదవాబ్ధిసముదితం
శ్రీకాకుళనగరీ శ్రీభూమిసహితం
నాకవల్లభగీతం నారాయణతీర్థరచితం
వికటమోహరహితం విజయగోపాల మసితం

శ్లో॥ అవరుహ్యాసనా ద్వీరః కంసో రంగగతః ఖలః,
యుద్ధాయ సహ కృష్ణేన స్మరన్ ప్రాగ్దేవభాషితం. 14

—♦ కంసవధ ♦—

శ్లో॥ హతః కంసారిణా కంసః సంసారభయహారిణా,
శౌరిణా హారిణా యుద్ధే జగుస్తం సురభూసురాః. 15

7 సురటి (భూపాళ) రాగము - అటతాళము.

ప. పాహిపాహిమాం పరమకృపాళో
దేహిమేత్వయి దేవసుభక్తిం

1. అసురసంహార శ్రీవిజయగోపాల
అమరసంతోషణ విజయగోపాల
వసుదేవతనయ శ్రీవిజయగోపాల
వాసవాదినుత విజయగోపాల

2. సంగీతలోల శ్రీవిజయగోపాల
సద్గుణశీల శ్రీవిజయగోపాల
శృంగారరసాకార విజయగోపాల
శ్రితజనపాల శ్రీవిజయగోపాల

2. మల్లుని చాణూరు నోర్చెన్ మత్తగజమును మదమార్చెన్
చల్లని కటాక్షముల జలజనేత్రములఁ దనర్చెన్
వల్లవల మరుడన చేర్చెన్ వాసుదేవుడన నెలర్చెన్
అల్ల క్షీరవార్ధిశయనుఁడు హరిగ కంసకరిని దీర్చెన్

3. ఏకాంతులకు సులభుడగును ఎనసి యదుకుల ముద్ధరించును
శ్రీకాకుళనగరమున శ్రీతో భువితో సేవలొసగును
ఈకీర్తన సురరాజు చేసెను హీనభావము లేక వెలయును
వీకమై శివనారాయణు విజయగోపాలుని నుతి గను

గీ. అంత దిగియు కంసుండు సింహాసనమును
చెలగి కృష్ణునితో, పోర సిద్ధుడగుచు
నెదుటి యుద్ధరంగంబున కేగుచుండి
తలఁచె మునుపటి దివ్యవాక్కులను మఱల, 14

కం. హరిచే! సంసృతిభయకరి
హరిచే నాశౌరిచేత హతుఁడై కంసా
సురుడు రణరంగమునఁ బడ
సురభూసురులెల్ల పొగడఁజొచ్చిరి కృష్ణున్. 15

7 వ కీర్తన.

ప. పాహి! దయామయ! - భవ్య! మమ్మేలుమా
"దేహి" యంటిమి భక్తి - దేవ! యొసఁగుమా

1. సంహరించి తసురు శ్రీవి - జయగోపాల
సంరక్షించి సురల, వి - జయగోపాల
సింహవీర! వాసుదేవ - శ్రీవిజయగోపాల
సేవింతు రింద్రాదులు - శ్రీవిజయగోపాల

2. వినుతుని జయగానము శ్రీ - విజయగోపాల
వెలసి సుగుణశీలమున - విజయగోపాల
జనులెన్న రసికుడ! వి - జయగోపాల
సాధుభక్తుల నేలు శ్రీవి - జయగోపాల

3. ధీరగుణాధార విజయగోపాల
ధేనుకాదిహరణ విజయగోపాల
నారదమునిగేయ విజయగోపాల
నారాయణతీర్థ విజయగోపాల

శ్లో॥ మథురాయాం హతే కంసే మాధవేన మహాత్మనా,
వవృషుః పారిజాతాది పుష్పాణ్యాకాశతస్సురాః. 16

శ్లో॥ అనంతకల్యాణగుణాభిరామా
దురస్తసంసారతమోవిరామా
నిరంతరం సంస్మరతోః స్వపిత్రో
రథాంతికం సమ్యగవాప్తవంతౌ. 17

శ్లో॥ పరిష్వజ్యాంకమారోప్య మూర్ధ్న్యవఘ్రాయ సాదరం,
దేవకీవసుదేవౌ తావాశిషం చక్రతు ర్ముదా. 18

శ్లో॥ జగతీపతిరపి భగవాన్ యదుపతిబంధు స్సుబంధు రఖిలాత్మా
హరిరథ మథురానగరీనరపతి మానందయన్ సతత్రాస్తే. 19

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
కంస నిర్హరణంనామ దశమతరఙ్గః.

3. వీరుల వీరుడవు శ్రీ - విజయగోపాల
విక్రమత ధేనుకు నొంచితి - విజయగోపాల
నారదాదుల పాటలు వి - నవా! విజయగోపాల
నారాయణతీర్థు వ - ర్ణనల విజయగోపాల

గీ. మధురలో కంసు డచ్యుతు మహిమచేత
నదె! వధింపంబడె నటంచు ముదముతోడ
పారిజాతాది సుమవృష్టి బరపి రపుడు
నంబర విమానములనుండి యమరవరులు. 16

గీ. అంత సుగుణాభిరాములై, యవధిలేని
సంసృతితమంబుఁ బాపగాఁ జాలువారు
రామకృష్ణులు తమ్ము నిరంతరంబు
నెంచు తల్లిదండ్రులను సేవించఁజనిరి. 17

కం. వచ్చిన కుమారు లిద్దఱ
మచ్చిక నెదఁజేర్చికొనుచు మాతయు పితయున్
దెచ్చికొని యొడికి శిరముల
మెచ్చున మూర్కొనిరి యిచ్చి మేల్ దీవనలన్. 18

కం. జగదధిపతి సర్వాత్ముడు
భగవంతుడు సర్వభక్తబంధువు మధురా
నగరేశు నుగ్రసేనుని
తగ ముదమున దనిపి యచట దయతో నుండెన్ 19

ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపఁబడిన - శ్రీకృష్ణలీలాతరంగిణి
యందు కంసవధయను దశమతరంగము.

శ్రీరస్తు

శ్రీకృష్ణలీలాతరఙ్గిణి-సంస్కృతము

ఏకాదశతరఙ్గము



—• కథాసంగ్రహము •—

శ్లో॥ శ్రీకృష్ణస్య ద్వారవతీప్రవేశాఖ్యం చరిత్రకం,
వర్ణ్యతేఽత్ర మహాచిత్ర మేకాదశతరంగకే. 1
ఆదౌ గోప్య స్తతః కృష్ణ స్తదనంతర ముద్ధవః,
సమాధానాయ గోపీనా ముద్ధవప్రేరణం తదా. 2
గోపికోద్ధవసంవాదః పునః కృష్ణస్య దర్శనం,
విద్యాభ్యాసశ్చ విధినా గురోర్వాంఛితపూరణం. 3



— తోహారలు —

ద్వారకలో శ్రీకృష్ణప్రవేశ మీ రమ్యచరిత మెంచన్
శ్రీరంజిలు నేకాదశతరంగ చిత్రకథన మిది గాంచన్
గోపకాంతలన్ కృష్ణుడు తలపునకున్ గొని వారల చింతన్
బాపు నమాధానమునకు నుద్ధవు బంపగ నాతం డంతన్ 1
చని వ్రజకాంతలతో సంవాదము సల్పి మరలి శ్రీకృష్ణున్
గని భక్తురాండ్ర విన్నపమంతయు వినిపించి తనుపు జిష్ణున్ 2
గురువుల కోర్కెల గామకృష్ణు లొనగూర్చి విద్యలందుటయున్
జరాసంధు రణమున గెల్చి యతనిసైన్యములన్ జెండుటయున్

జరాసంధేన సంగ్రామ స్తస్య సేనానిబర్హణం,
తతో గుహాప్రవేశశ్చ నిధనం యవనస్య చ. 4
ముచుకుందస్తుతిశ్చైవ కృపయా తత్ప్రసాదనం,
ద్వారకాయాం ప్రవేశశ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః. 5

ఉద్ధవాగమనమ్—

1 నాదనామక్రియారాగము - ఆదితాళము

ఉత్సాహం సర్వభూతానాం ఉగ్రకంసాదినిధనం
ఉచ్చైరనుగాయంగాయం ఉద్ధవోఽయం విరాజతే.

—♦ గోపికోద్ధవసంవాదము ♦—

శ్లో॥ సమాధానాయ గోపీనాం గోవిందేన ప్రచోదితః,
ఉద్ధవో గోకులజనైః పృష్టః ప్రత్యాహ కౌశలమ్. 6

శ్లో॥ నందాద్యైస్తోషిత స్తత్ర మాధవోక్తం నివేద్య చ
సంతం రహసి గోప్యస్తం ప్రాహు ర్మధుపకల్పితమ్. 7

—♦ భ్రమరగీతలు ♦—

2 కల్యాణీ (సావేరీ) రాగము - ఆదితాళము

ప. మధుప మధుప దూతం మన్యే త్వాం మాధవీయమధునా
అ. మధురాపురనారీ వదనాంబుజ
మకరన్ద మాకలయ మాయాహి యాహి యాహి
1. మధుప మధుపూరితం మాధురీవదనకమలం
మాధవభాస్కర మహితకరకలితం
అధునా యాదవకరుణా సుధయాసముల్లసితం
కథయ కథయ కిమిహ కామయ కలయ కామం

ఘనగుహ౯ కృష్ణుడు ప్రవేశించుటయు కాలయవనునిధనంబున్
గని ముచుకుందుని శ్రీకృష్ణుం డట కరుణించిన కథనంబున్. 4
ద్వారావతియను పశ్చిమవారిధి దనరు పురవరమునందుర్
శ్రీరహి కృష్ణుడు శుభప్రవేశము సేయుట తెల్పెద మిందుర్. 5

వ. ఉద్ధవుని ప్రవేశము.

1 వ కీర్తన

ఉగ్రులైన కంసాదుల వధచే - ఉత్సాహముఁ గొనె జగమెల్లన్
నిగ్రహముడుగగ నుద్ధవు డంతన్ - నెగడెన్ మఱిగోపగానము చెల్లన్
గీ. గోపికల సమాధానంబుకొఱకు శౌరి
ఆజ్ఞసేయగా నుద్ధవు డంత నేగి
గోకులంబున గురుజన గోపికలను
గాంచి కుశలవార్తలను భాషించుచుండె. 6
క. నందాదులచే సంతస
మందుచు మాధవుని వార్త లటఁ దెల్పి, యతం
డం దొక దుండినతఱి వ్రజ
సుందరు లిట్లనిరి, మధుప సూక్తగఁ వాక్కుల్. 7

2 వ కీర్తన

ప. తుమ్మెదా! తుమ్మెదా! తోనె మాకుఁ దెల్పెదా?
మాతవా! మాధవుని, నమ్మగా? - తుమ్మెదా!

అ. హమ్మ! హమ్మ! మధుకరో — పాలయుల కావిలరో
ఇమ్మైన మధువులో — నెనయు కుమారులో

1. మధుర సతులు లేరో — మధుముఖిబ్బలు గారో
మాధవుడే నూర్యుడైరో — మఱి కరిసేవకు రారో
సుధయను దయ, వారో — నగాపె, ముదము నైకోరో
కథ లవేమి తీరో — కదియు వేల మీరో!

2. భ్రమర భ్రామ్య | మకరందసంభృతేషు
పావనగోవింద | పదచిహ్నితేషు
కమనీయమధురా | కాంతారపాదపేషు
కిమపి మాధవవృత్తాంతం | కేన వాదగణీయ మిహ

3. అల మసితసఖ్యేన | స్మితభాషణే నాలం
చల చంచలస్వభావ | చంచరీక
పఠకలయ మాధవం | బహు భ్రామరగీతం
వరనారాయణతీర్థ | వరదం విజయగోపాలం

శ్లో॥ శ్రుత్వా తద్గోపికాగీతం శ్రావ్యం శ్రుతిమనోహరం,
తత్త్వమాం వేదయన్ గోపీః ప్రత్యాహోద్ధవ ఉత్సుకః. 8

3 రేగుప్తి [మోహన] రాగము – అటతాళము

ప. గోపీజనగోమధ్యచరంతం | గోపాలం విద్ధి గోపాలం
1. అంతరంగే సతతం భ్రాంతం | ఆదిమధ్యాంతవసంతం
సంతతం సత్సు చరంతం | సత్య మేకాంతం
అంతరే యోగివిచింత్యం | అనుపమసకలాగమాంతం
హంత దురంతసంసారబంధ | హంతారం విహరంతం

2. సంయోగవియోగవిహీనం | సాధుమానసజీవనం
మాహోపాధివిదళనం | మానసాసనం
కాయక్లేశాదివిహీనం | కారణమానవజన్మానం
భూమోభూమోవిచార్యైనం | భూమానంభూరిమహిమానం

3. బుద్ధివికల్పితభేదాభేదం | బోధబాధితసర్వఖేదం
సిద్ధసంభావితసిద్ధిదం | శ్రితజనబర్హివారిదం
బుద్ధముక్తసిద్ధవేదం | బోధితానందమోదం
సిద్ధనారాయణతీర్థ | సేవితశ్రీపాదం

2. పోయి తిరుగు మధురనే　　పూల చెమని చెప్లనే
ఆయన పద చిహ్నాలనే　　అలరు మధువు దొరకునే
ఈయెడ మాధవునే　　ఎంచి యాదరణనే
సేయఁ గోర కెవరినే　　చేరు మీయూరినే

3. నీలవర్ణు స్నేహముల్　　చాలు నర్మవాక్యముల్
ఏలనవ్వు? చపలముల్　　పోలునె మాజోక్యముల్
చాల దేవసంఘముల్　　సల్పు కృష్ణగానముల్
మేలు శివనారాయణు　　నేలు హరిచరితముల్

ఆ. వె. సమ్మతములు శ్రుతికి, శ్రావ్యమ్ము, లుఱ మనో
జ్ఞములు గోపికాళి భ్రమరగీత
లుత్సుకతను విన్న యుద్ధవు డెఱిఁగించె
గోపికలకు తత్త్వరూపమహిమ. 8

3 వ కీర్తన.

ప. మీలో దిరిగిన గోపాలు డఖిల　　పాలకుఁడౌగ దే భామినులార!

1. అంతరంగముల నేకాంతుఁడై　　ఆది మధ్య తుద లందు నొకండై
భ్రాంతిపై సత్యసాక్షిరూపుఁడై　　భవ్యసత్త్వపరుఁడై
ఎంతగ యోగులు చింతించువాఁడై　　ఎల్ల వేదాంతముల నెనయువాఁడై
అంతములేని సంసృతి కధికుఁడై　　ఆర్తభక్తులకుఁ దిక్కైన శుభుఁడై

2. కలవే సంయోగ వియోగములు　　నెలవౌ సాధుల మానసములు
సులువౌ మాయల ఛేదనములు　　అలరు మనసు లను పీఠములు
ఒలయు వతని మెయి క్లేశములు　　ఒందెను స్వేచ్ఛగ జన్మవిధములు
అలఘుతములౌ హరిమహిమములు తలపుడుమతిమతీత తత్త్వభావములు

3. వేరౌ కాడను నూహ లవెల్లన్　　వెతలుఱ దీరును జ్ఞానమువల్లన్
చేరు భక్తులను నెమళుల కెల్లన్　　చెలువౌ మబ్బుగ సాధుసిద్ధివహిల్లన్
వారక ముక్తులబోధరహిల్లన్　　వరహృదయములముదముశోభిల్లన్
ధీరశివనారాయణతీర్థుని ధిషణ　　శౌరి పాదములపై సంధిల్లఱ

శ్లో॥ విగళితభయశోకా విద్యయా లబ్ధతత్త్వాః
కథమపి పరత త్త్వే స్థాపయిత్వా మనాంసి,
ముహురపి పరభక్త్యా విశ్వవంద్యే ముకుందే
మధుకరపరిక్లృప్తం ప్రతిప్రాహు రిత్థమ్. 9

4 ధన్యాసీరాగము - త్రిపుటతాళము.

ప. కిము రాజతే రాజసదసి

అ. కుముదగణేషు కోటి-కోటిసంఖ్యాకేషు
కుముదబంధు రివ-కోటి మదన ఇవ

1 మధుప కుల వతంస కథయ-మధుమాధవచరితమిహ
మధురరాచారరసికో ఽథ-మాధవో విజయతే
కథ మపి కదా కిం-స్మరతి న స్వదసి రహసి
కిము కురలీ వన-మాలీ సుగుణశాలీ

2. స్మరతి కి మథ-బృందావనభువి
పరమరహసినిశి - ముదా పరయా యత్సుకృతం
సరళమురళీరవ-సుధయా సమాకృష్ట
సురవనితాగణ - సరససంగీత మిహ

3. కతి కతి సంతి న-కలహంసగతయః
తత్పరిచర్యావి-ధానైకకుశలాః
త దిహ నన స్మర తీతి - సాధు విదిత మిహ
త దల మసితసంగ - వార్తయా విఫలయా

4. మధుపానగరీనా రీ-మధురసంగీతరసికే
మాధవే వసతి-సుమధురాయాం మధురం
నందిమాగధైరధికం-గీయతే గీతం జయ హే
గోపికాజార గోపీ-నా థేతి న హి కిం

5. నృతపంచదశకలం-చంద్ర ఇవ జీవామో
ధ్రువకలయా-వయ మధునా
ఇతి మధుసూదనం-వద యాహి మాధవం
ప్రతి నారాయణతీర్థ - ప్రత్యగాత్మాన మసితం

— మత్తకోకిల —

జ్ఞానసాధన సత్యతత్త్వము చాలనందుచు నెట్టులో
మానసంబుల కృష్ణు నిల్పిరి మాని శోకభయాదులన్,
ఐన క్రమ్మర విశ్వవంతు నా ముకుందు పరత్వమున్
పూని కాంతలు భక్తి భృంగముఁ బోల్చి యిట్లని రుష్ఫున్. 9

4 వ కీర్తన.

ప. రాజసభ నెటుల రాజిలునో
అ. ఆజను లెన్నో కోట్లు-అలరు కల్యాలన
రాజై మన్మథుని-తేజమున నగరమున
1. పలుకు మింక తుమ్మెదల తేడ-అలరు కృష్ణుని చరిత లవి నేడ!
వెలయు మీపురసతులగూడ-అలివోలె మఘువు గ్రోలి వేడ
తలచునె యెప్పుడైన మాజాడ-తన నేటి లోపటి మేడ
అలరునో కుశలముగ నీడ-నల వనమాలతోడ
2. ఈ బృందావనమంచు-ఈ చోటి యాటలంచు
దోబూచి రేలంచు-దొడరిన యుత్సాహమంచు
తాఁ బరపె నటంచు-దనరు వేణుగానమంచు
వేఁ బర తెంచిరంచు-వేల్పులంచు నెపు డెంచు?
3. ఎందరెందరు లేరు - ఎనయు నంచనడకవారు
అందు తనసేవమీఱు-నలరు నేర్పుగలవారు
అందుచేత మాసారు-హరి మోల దలచితీరు
ఇందు మేము తనపేరు-నెంచ నేమి చేకూరు
4. వరలు దాసురాండ్ర గని-వారి మృదుగానము విని
హరి మధుర నేలుకొని- యలరుగాక నిద్రగొని
కెరలి వైతాళికు లతని-"కృష్ణ! గోపీజార" యని
"హరి గోపీనాథ" యని నెరపరో? మేల్కొల్పు విధిని
5. పదునైదు కళలు మాయ-అది యొక శశికళ చాయ
ఒదిగి ప్రాణములను పాయ నోపకుంటి మదనుడాయ
ఇది కృష్ణుని చెవిని వేయ-నేగు మింత మేలుసేయ
మది శివనారాయణయతి-నొదవు సామికి పాటవ్రాయ

శ్లో॥ దత్త్వోత్తరస్సమాధాయ గోపీబృందం స చోద్ధవః,
పునర్వివేశ మధురానగరీం హరిమందిరమ్. 10

—♦ ఉద్ధవుఁడు గోపికలమాటలఁ శ్రీకృష్ణున కెఱింగించుట ♦—

శ్లో॥ మధురాఘ్యం మధురాపుర నాయకం
సమధిగమ్య స చోద్ధవనామకః,
రహసి గోపవధూపరిభాషితం
మధుర మాహ మనోభవరూపితమ్. 11

కాంభోజీరాగము - ఆదితాళము.

ప. ఇతి వదతిహి గోపీ-గోపాలకృష్ణ!-ఇతివదతిహి [విహితాః

అ. నత యోనుతయఃస్మృతయఃకృతయః-ప్రతిపదమస్మాభిస్త్వయి

1. మధురం మధురానగరీనారీ-మధురంగాయతి మధుసూదవతే
అధునామాధవతవకియదస్మత్ – కృతిభిద్యుతిభిర్నతిభిఃస్మృతిభిః

2. నందముకుందం పరమానందం-మందస్మేరసుధావరనేందుం
బృందావనభువిసంతంవందే-స్మారంస్మారంవారంవారం [సంతం

3. శ్రుతయస్స్మృతయఃకథయంతిత్వాం-సుధియః స్వాంతఃకరణే
తదపి మనో మే నందకిశోరం-స్మరతిహియువతీకరిణీకలభం

4. మణినాయకమణిరపిపరమధునా-గుణయోగేనతికాచమణీనాం
మరకతమణిరపి మధ్యేఘటితో-గణనీయః కిం నహి కా చేషు

5. ఇతి గోపీజనకథితం ప్రథితం-నిజజనకథితం విదితం హరిణా
యతినారాయణతీర్థగ్రథితం-గురువరకరుణాభరితం గీతం

శ్లో॥ నిత్యసిద్ధాగమజ్ఞోపి భగవా న్సబలోఽగమత్,
విద్యార్థీ లోకశిక్షార్థం సాందీపనిమునిం గురుమ్. 12

—♦ రామకృష్ణులు సాందీపనియొద్ద విద్యాభ్యాసము సేయుట ♦—

సాందీపనే రాగమనం గీయతే—

గీ. ఉద్ధవుడు గోపికాళికి నుచితరీతి
ప్రతిసమాధానవాక్యముల్ పల్కి వెడలి
మాధవుని సన్నుతించుచు మధురకరిగి
స్వామిమందిరమున కేగె సంతసమున. 10

గీ. మధుర కథినాయకుండైన మధురిపునకు
నుద్ధవుడు మ్రొక్కి యేకాంతయుక్తవేళ
సన్నిధిని మధురోక్తుల విన్నవించె
గోపికా మనోభావనాలాపములను. 11

5 వ కీర్తన

ప. అతివల్ గోపికలిట్లనిరి, గోపాలకృష్ణ! అతివల్ గోపికలిట్లనిరి
అ. నతులన్ నుతులన్ స్మృతులన్ సుకృతులన్-ప్రతినిముసము నీపాదసంగతియే
[కోరెదము కృష్ణ

1. అతిమధురమ్ముగ నటకాంతలచే నలరు గానముల నాలించు నీచే
మతిఁ దల్పఁబడుదుమే! మఱియేల? మాచే నుతిచే నతిచే స్మృతిచే సుకృతిచే
2. నందసుతుడని యానందరూపుడవని-మందహాసముల నిందువదనుడవని
బృందావని మా పూజ గైకొంటివని వందన మిందే సేతుము వారక వారక మరిమరి
2. జ్ఞానుల్ శ్రుతులు స్మృతులుఁ సర్వాత్ముడని నిన్ను-చాలపల్కు రీతి సరిఁదూనుగాక
వినమామతులెల్ల ఆనందనూనురాక-హస్తిమేటిని హస్తినీలటు-అభిలషించునువీఁక
4. నాయకమణికడ నాణెముగానివి-నవ్యదీప్తులగొని భవ్యతలఁ గాంచును
నాయకమనదగు నాణెమైనమణి-ఏయెడ తాపిన నెన్నికతో మించును
5. ఇది గోపికల హృదయవార్త యని-యెఱుగ నుద్ధవుడు హరికి తెల్పె వారి భక్తిని
ఒదవె నిదె గురుని విదితకృపాప్తిని-మది నారాయణతీర్థు సదమల ఫణితిని

గీ. నిత్యసిద్ధమైన నిగమార్థవిజ్ఞాన
నిధియె కృష్ణుడయ్యు, నియమదీక్ష
జనులు తెలియ, గురుని సాందీపమునివర్యు
నన్నతోడ విద్య కాశ్రయించె. 12

వ. సాందీపగురుని ఆగమనము గానముచేయుబడును.

5 నాదనామక్రియారాగము - ఆదితాళము

నిష్పన్న వేదవిజ్ఞానో నిత్యం స్వాధ్యాయతత్పరః
శిష్యోపశిష్యసేవితో సాందీపని ర్విరాజతే

అథ విద్యాగ్రహణమ్—

శ్లో॥ గృహీతవిద్యో భగవాన్ బలరామసహాయవాన్,
గురుం ప్రసాద్య విధినా స తస్థౌ బ్రహ్మచారిభిః 13

—♦ అద్భుతమైన గురుదక్షిణ నిచ్చిన శ్రీకృష్ణుని సహాధ్యాయులు నుతించుట ♦—

6 సారంగ (కేదారగౌళ) రాగము - ఆదితాళము.

ప. కంసాసురసంహారణం కలయ కృష్ణ
సంసారసింధుతారణ

అ. పుంసామనన్యపురాణపురుషోత్తమ
హంసయతీశ్వరశంసితచరణ

1. పంచజనాసురపాటనకలితశ్రీ
పాంచజన్యదరపటుతరనాద
వాంఛితగురుపుత్రజీవనకారణ
మంజుళమౌక్తికమాధవధృతవేద

2. వాచామగోచర వసుదేవతనయ స
దాచారపాలక దనుజాన్తక
హే! చారుకమలవిలోచన భవపాశ
మోచన శతకోటిమన్మథమోహన

3. వారిజసంభవవందితపాదాబ్జ
భూరిదయాకరసభువననాథ
నారాయణతీర్థనతచరణాంబుజ
నానావిధలీలావినోద

5 వ కీర్తన.

ఛందస్సుల వేదజ్ఞానముతో శాస్త్రరీతి నధ్యయనముతో
సాందీపముని వెలయున్ సత్ శిష్యులతో నుపశిష్యులతో

వ. శ్రీబలరామకృష్ణుల విద్యాభ్యాసము.

క. వటువులతో రామునితో
నట కృష్ణుడు విద్యలెల్లఁగి యా గురువున కం
తట మృతసుతుడు బ్రతుకు ను
త్కటమౌదక్షిణ యొసంగె కరుణాళుండై. 13

—♦ గురుదక్షిణ యిచ్చిన స్వామిని భక్తులు స్తుతించుట ♦—

6 వ కీర్తన.

ప॥ కంసాసురు సంహరించితి వౌ, కృష్ణ!
సంసృతికడలి దాటించుము, కృష్ణ!

అ. శంసనించిన ధీరుడవు శాశ్వతుడవు ఉత్తముడవు
హంసలౌ యోగులు గొల్చు అడుగుదమ్ముల వాడవు

1. పంచజనాసురు సంహ-రించి కడలిమధ్యగ
పాంచజన్యమను శంఖము-బడసి, గురుదక్షిణగ
నెంచి గురుసుతు బ్రతి-కించి ముత్యము లెనయగ
మించి శ్రుతుల గాచి నట్లల-రించినా వెల్లర మేలుగ

2. వసుదేవతనయ!-వర్ణింపఁగలమె నిను
అసురాళి నొంచి - ఆదరింతువు సుజనులను
ఎసగి తమ్మికనుల దీర్చు-వీ జన్మబాధలను
అసమశోభ మింతువు-ఆ మరుల శతకోట్లను

3. నలువ నల్వు నీపాద-నలినముల సేవను
కొలమించు దయు నేలు-కొందు వెల్లజగమును
పలు తెరంగుల లీల-వెలయింతువు వేడ్కను
అల నారాయణతీర్థులు-గొలుతురు నీపదములను

— కాలయవనాదివధ —

శ్లో॥ జరాసంధస్య సైన్యాని హతాని హరిణాఽసకృత్,
నిహతః కాలయవనో ముచుకుందముఖాగ్నినా. 14

శ్లో॥ చిరసుప్తోత్థితస్యాస్య ముచుకుందస్య పశ్యతః,
అనుగ్రహాయ భగవా నావిర్భూతో గుహాంతరే. 15

శ్లో॥ ముచుకుందోఽపి తం దృష్ట్వా బంధహంతార మాత్మనః,
నృసింహపదసంలక్ష్యం ప్రణమన్ స్తౌతి దివ్యదృక్. 16

7 కాంభోజి [కల్యాణి] రాగము - జంపెతాళము

ప. వేదాద్రిశిఖర నరసింహమాకలయామి
విమల విద్యుజ్జ్వలితజిహ్వం

అ. వేదాంతవేద్య విమలానందవిజ్ఞాన
విదళిత దురంత భవమోహం-త్వాం నౌమి

1. పరభావ భావనాదృఢబంధహర మఖిల
సురవైరి దళన ఖర నఖరం
పరిపూర్ణ కరుణా సుధా సమాస్వాదిత
ప్రహ్లాద భయహరముదారం-త్వాం నౌమి

2. ఘోరసంసారతారక తారకాధిపతి
తరణిమండలకోటిభాసం
క్షీరగంభీరవారిధి మథనసంజాత
వరలక్ష్మికౌస్తుభోల్లాసం - త్వాం నౌమి

3. జగదణ్డ శతకోటి జననీకళత్రమిహ
జన్మమరణాదిభయ విదూరం
నిగమమయ ఖగవర్య వరయానసంచార
నియతలీలామయశరీరం-త్వాం నౌమి

గీ. ఆ జరాసంధు సేనల నణంచి తఱుచు
కృష్ణు డరినృపాలసమాజ జిష్ణుడగుచు
కాలయవనుండు తమపైన గవియ వాని
తీవ్ర ముచుకుందకోపాగ్నిఁ ద్రెళ్ళఁ జేసె. 14

కం. చిరనిద్ర నిల్లు మేల్కొని
యరయుచు ముచుకుందు డున్న నాతని యెదుటన్
పరమాత్ముడైన కృష్ణుడు
కరుణన్ దర్శనమొసంగె ఘనగుహాలోనన్. 15

ఆ. వె. దివ్యదృష్టిచేతఁ దెలిసి యా ముచుకుందు
డాత్మబంధహరుని హరిని కృష్ణు
నారసింహవిభవ వీరసంలక్ష్యుని
చేరి మ్రొక్కి వినుతి చేసె నిల్లు. 16

—♦ 7 వ కీర్తన. వేదాద్రిస్వామి స్తవము ♦—

ప. కొలుతు వేదాద్రిపై - నలరు నరసింహుని
వెలుగు విద్యుత్ దీప్తి-గల జిహ్వావానిఁ

అ. వెలయు శుభ వేదాంత-ముల జ్ఞానమా వాని
బలమౌ భవభ్రాంతిఁ - దొలగించువాని - నిను

1. పరులు మేమను భేద - భావము నడచువాని
సురరిపుని జీల్చు ఖర - తరనఖము వానిన్
పరిపూర్ణతమమైన - కరుణఁ జూపినవాని
వరభక్తు ప్రహ్లాదు - వరలించువాని - నిను

2. ఘోరమౌ సంసృతికి - తారకమ్మౌవాని
మీరి రవి శశి కోట్ల - మించు జిగివానిన్
క్షీరసాగర మథన-భార మోర్చినవాని
శ్రీరమను కౌస్తుభముఁ - జేకొన్నవాని - నిను

3. జగములకుతల్లి రమ - సతిగాఁ దనరువాని
జననమును మృతిలేని - ఘనధామువానిన్
ఖగనాథు శ్రుతిరూపు-గరుడు నెక్కినవాని
నెగడు లీలల మేని - నెనరు గలవాని-నిను

4. మణిమయ కిరీటమణి మకరకుండలకాన్తి
మథితదిగ్దశ తిమిరభారం
అణిమాదిభూతిద మనన్య శరణార్థినాం
ఆధారమఖిలసుఖసారం - త్వాం నౌమి

5. నిరవద్య గుణరత్న నిర్మలాంతఃకరణ
వరణీయవరదాన నిపుణం
ధీర శివనారాయణానన్దతీర్థయతి
గూఢపరమార్థ మతికరుణం - త్వాం నౌమి.

శ్లో॥ ఉద్ధరోద్ధర గోవిందపతితం భవసాగరే,
భీకరే శ్రీహరే కృష్ణ వృష్ణి వంశ సముద్భవ 17

శ్లో॥ ఇతి స్తువంతం ముచుకుందమాదరాత్
కృపాసుధావర్షి దృశావలోక్య సః
హితం సమాదిశ్య చ సత్వరం పునః
వివేశ శౌరి ర్మధురా మరిందమః. 18

—♦ ద్వారకానగర నిర్మాణము ♦

శ్లో॥ ద్వారకానగరీ హర్మ్యశారికా గీతసారికా,
తారకోత్కలికా మానితారకా నందపూరకా. 19
శర్మదా నిర్మలధియాం నిర్మితా విశ్వకర్మణా
తత్ర సంతం హరిం పౌరా స్తుష్టా స్తుష్టువు రీశ్వరమ్. 20

6 సావేరీ రగము - అటతాళము

ప. వయం ధన్యా వయం ధన్యా
వయం ధన్యా దేవ వసుధాతలే

అ. స్వయం వ్యక్తం పరం తత్త్వం
హరిం త్వా మవ లోకయామః

4. మకరకుండలకాంతి - మణికిరీటమువాని
ప్రకటముగ దిశలందు - ప్రభవించువానిన్
సకలసంరక్షకుని - సర్వసిద్ధులవాని
సుకరమై మూలమై - శోభిల్లువాని - నిను

5. తన శుభగుణమ్ములే - యనయము ముఖులౌ వాని
తనమదిన్ దయ వరము - లను నొసగు వానిన్
తనరు శివనారా-యణతీర్థ మునివాని
తనకృపన్ పరమార్థ - మును నించు వాని - నిను

గీ. ఉద్ధరింపుము కృష్ణ! న న్నుద్ధరింపు
మోహభీకర జన్మాబ్ధి మునుగనీకు
వృష్ణికుల ముద్ధరింపగా వెలసినావు
శ్రీహరివిగావె! గోవింద! పాహి పాహి 17

గీ. ఇటుల వినుతించు ముచుకుందు నెంచి శౌరి
ఆదరకృపామృతసుదృష్టి నతనిఁ గాంచి
హితముఁ బోధించి సత్వరం బేగి మఱల
విజయలక్ష్మితో మధురాప్రవేశ మొందె. 18

మత్తకోకిల.

శారికల్ వినిపించు పాటల సౌధముల్ పరిపాటిచే
తారలానగ మోదమొందుచు ధన్యులౌ మునికోటిచే
ధీరశాంతులు మెచ్చఁ దీర్చిన దివ్యశిల్పుల మేటిచే
ద్వారకాపురి శౌరికిందగె పౌరసన్నుతవాటిచే. 19, 20

—♦ ద్వారకాపౌరులు స్వామిని నుతించుట ♦—

8 వ కీర్తన

ప. మేమే ధన్యులము   మేమే ధన్యులము
మేమె ధన్యులము, కృష్ణ!   మేదినిమీద

అ. తామై వెలసి   దైవతత్త్వమై
స్వామివై మమ్ము   నోమఁగ గనుటచేత

1. నిఖిలలోకనిదాన — నిగమబృందైకమాన
సుఖసత్యామితజ్ఞాన — సురపాలన
మఘవదాదిపావన — మాయయా కృతభువన
అఘమూలవినాశన — అచ్యుతానంగమోహన

2. జలధిమధ్యనిర్మిత — జాంబూనదవర
కలితగోపురహర్మ్య — గణకమనీయా
జలజనాభ భావన — జనరమ్యద్వారకా
అల మధునాఽధిశ్రిత — రవలోక్యతే

3. వసుధాసుధాసాధ — వసతీకృతవాస
కుసుమబాణవిహరణ — కూలవన
వసుదేవభాగధేయ — వామదేవాదిగేయ
వసుధ నారాయణతీర్థ — వరద విజయగోపాల.

శ్లో॥ అమరదుర్లభభూతిరియం సతీ
విమలమానసహంససమాకులా,
కమలనాభరమాంతిమనోరమా
సతతమస్తు శివాద్య మహాపురీ. 21

శ్లో॥ అద్యాపి భక్తాననుకంపయన్ ముదా
హృద్యాసవద్యాం నగరీ మధిష్ఠితః,
నిరస్తశత్రుర్భగవాన్ విరాజతే
శ్రియా చ లక్ష్మ్యా సహ సర్వసంపదా. 22

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం – శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణద్వారవతీప్రవేశ వర్ణనంనామ ఏకాదశతరఙ్గః.

1. నెలవై లోకముల | నెగడి వేదముల
నిలిపి సత్యజ్ఞానముల | అలరించి సురల
అల యింద్రుని శుభముల | అఖిలజగతిని మాయల
వెలయించి, తీర్త వఘముల | చెలగెదా మరుసొంపుల

2. కడలి నడుమఁ జేర్పించి | కనకమ్మునఁ బేర్పించి
గుడుల మేడలఁ గూర్పించి | గోపురములఁ దీర్పించి
అడరు ద్వారకఁ గట్టించి | అలరెదా సిరుల నించి
తొడరి మాకుఁ జూపించి | తోయజనాభ కరుణించి

3. ధరయంత సౌధమై | స్మరుని నివాసమై
వరలు నిది యుద్యానమై | శరధిదీవి తీరమై
వరవసుదేవు ఫలమై | వామదేవు గానమై
గురునారాయణతీర్థు | వరమై గోపాలు జయమై

గీ. పరమహంసల మానససరసు లోనర
కమలనాభ! యీ పురవరం బమరులకును
మించు వైభవలక్ష్మియై మీకుఁ దగిన
నిత్యసంవాసమాన్యత నెగడుగాక. 21

గీ. అలరి శ్రీ భూ సతులు సంపదలను గూర్ప
భక్తులకు వైరులన్ బాపి పరమశోభ
నించుచున్ ద్వారకను నధిష్ఠించి శౌరి
నిండుదయ "సేవసాయించు" నేటికైన. 22


ఇది శ్రీనారాయణతీర్థులవారిచే రచింపఁబడిన-శ్రీకృష్ణలీలాతరంగిణి యందు శ్రీకృష్ణస్వామి ద్వారకను ప్రవేశించినట్టి వర్ణనమను పదునొకండవ తరంగము.

2'

శ్రీరస్తు

1 # శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ-సంస్కృతము

ద్వాదశతరఙ్గము



—♦ కథాసంగ్రహము ♦—

—♦ అథ శ్రీరుక్మిణీకల్యాణమహోత్సవవర్ణన మభినీయతే ♦—

శ్లో॥ భీష్మోథ రుక్మీ తత్పుత్రో రుక్మిణీ తత్సుతా సతీ,
వసుదేవో దేవకీ చ బలకృష్ణౌ సబాంధవౌ. 1
రుక్మిణ్యా లిఖితం పత్రం శ్రీకృష్ణాయ నివేదితమ్,
బ్రాహ్మణేన తత స్తత్ర రథే నాగమనం హరేః. 2
రాజ్ఞాం సమక్షం రుక్మిణ్యాః పాణిగ్రహణమంగళమ్,
రుక్మిణ్యా సహ కృష్ణస్య ద్వారకాయాం సమాగమః 3
రుక్మిణీకృష్ణయో స్సమ్యగ్వివాహ స్తదనంతరమ్.
అష్టపత్నీసమాహారః కథాసంగ్రహ ఈరితః. 4

శ్రీ ర స్తు

శ్రీ కృ ష్ణ లీ లా త ర ఙ్గి ణీ - తె ను గు

ద్వా ద శ త ర ఙ్గ ము



వ. శ్రీరుక్మిణీ కల్యాణ మహోత్సవ వర్ణనము అభినయింపఁబడుచున్నది.

—♦ శోభనహారతులు ♦—

శ్రీరుక్మిణీ వివాహచరిత్రము చెలువొ వర్ణన లొనరన్
ఈ రమ్యద్వాదశతరంగమున నెనయుఁ భక్తులు దనరన్ 1
విదర్భపతి భీష్మకు డాతనిసుత వెలయు రుక్మిణియనంగఁ
ఒదవిరి సూనులు రుక్మ్యాదులు, పిత ముదితకు పతిని గనంగన్
వసుదేవుడు దేవకి బలకృష్ణులు వలయు బంధువరు లొటఁ
వసుధామరు డట, రుక్మిణిలేఖను వాసుదేవు మేల్ పీటఁ 2
గొనిచని యొసగన్ కృష్ణుడు రథమున కుండినమున కరుదెంచుఁ
వనితను పాణిగ్రహణముచే నృపవైరులయెదుటనె గొంచున్
రుక్మిణితో ద్వారకకు కృష్ణుఁడట గూఢినేగి వర్ధిలుఁ
రుక్మిణీకృష్ణ శుభవివాహమును ప్రోన్నతిమై శోభిల్లున్
ఆమెతో క్రమంబుగ నెనమండ్రను హరి భార్యల గైకొనుచున్
శ్రీమంతుడు విలసిలు సంగ్రహకథ చెలువై భక్తుల మనుచున్. 4

— భీష్మకుండు సభలో రుక్మిణీకల్యాణముంగూర్చి యాలోచించుట —

తత్రాదౌ భీష్మకాగమనమ్—

1 నాద నామక్రియా రాగము - ఆదితాళము.

క్షమాయాం ఇహ శ్రీమానయం భీమపరాక్రమాన్వితః
భూమౌ విఖ్యాతమాహాత్మ్యోఽస్తి భీష్మో రాజా విరాజతే

అథ రుక్మ్యాగమనమ్—

2 నాద నామక్రియా రాగము - ఆదితాళము.

రుక్మీ రుక్మిణ్యవరజో రుచిరాంగదకుండలీ
తిగ్మాంశుసమకిరీటీ దివ్యాయుధ స్సమాయాతి

౫. అథ భీష్మకమహారాజో రుక్మిణ్యాః స్వసుతాయా వివాహ మహోత్సవాయ వర మన్విష్యన్ స్వమంత్రిభిః కులవృద్ధైశ్చ సమం పర్యాలోచ్య వాసుదేవం వరం రోచయామాస కిల. రుక్మీచ తద్వృత్తం జ్ఞాత్వా విపక్షత్వా త్సామర్ష మువాచ. అలమహో విచారేణ గోపాలవరకన్యాప్రదాన విషయేణ. అయం హి జారచోరశిఖామణిః పరతంత్రో నాస్మత్కులోచిత వర ఇతి. రాజాపి పుత్రస్నేహవశా త్తద్రోచయామాస. 5

అథ రుక్మిణ్యాగమనమ్—

3 నాద నామక్రియా రాగము - ఆదితాళము

ఆయాతి శ్రీరుక్మిణీ శనై రిహ గేయయోషిద్భి రధునా
కృష్ణమేవ చింతయంతీ సదా హృది వృష్ణివంశ సింధు చంద్రం
సౌందర్యనిందితామరీ నిరంతర చారుతరనీలకబరీ
తన్వీ స్వతనుభానునా పరాజిత తపనకిరణా తరుణీ

శ్లో॥ క్రీడాగృహం సమాయాంతీం క్రీడంతీం స్వసఖీజనైః,
ప్రత్యాహ రుక్మిణీం మాతా యద్వృత్తం భీష్మమందిరే. 6

వ. అక్కడ మొదట భీష్మకమహారాజు ప్రవేశము.

1 వ కీర్తన

శ్రీమంతుడు ధీమంతుండితడన భీమపరాక్రమవంతుడౌ నన
తా మహిమ వెలసి లోకమ్మునఁ దనరు కుండినేనుఁడు భీష్మకనృప

వ. అంతట రుక్మియొక్క ఆగమనము.

2 వ కీర్తన

సోదరుడౌగద రుక్మిణికిఁ సూర్యదీప్తి కిరీటముతో
మేదురహారకుండలాంగదములతో మెఱసివచ్చు దివ్యాయుధములతో

వ. అంతట భీష్మకమహారాజు, తన కుమార్తెయగు రుక్మిణీదేవి యొక్క వివాహమహోత్సవముకొఱకు వరుని వెదకువాడై తనమంత్రులతోడను కులవృద్ధులతోడను కూడ బాగుగనాలోచించి, వాసుదేవుడైన, శ్రీకృష్ణుని తగినవరునిగా నిర్ణయించెనుగదా! ఇంక రుక్మి (భీష్మకమహారాజుకుమారుడు) ఈసంగతివిని చేదిభూపాలుడైన శిశుపాలునియందు అభిమానముగలవాడగుటచే, కోపముతో నిట్లుపలికెను. "చాలును ఓహో! ఈఆలోచనలు. గోపాలవరునకు కన్యాప్రదానము ఏల? ఇతడు జారులలో, చోరులలో శ్రేష్ఠుడు. పరతంత్రుడు, మన కులమునకు తగినవరుడుకాడు" భీష్మకమహారాజు పుత్రస్నేహమునకు వశుడగుటచే ఆమాటలను అంగీకరించెను.

వ. అంత రుక్మిణీదేవి ప్రవేశించును.

3 వ కీర్తన.

1. శ్రీరుక్మిణీకన్య విచ్చేయు లీలతో చేరి పాటల నాటల చెలులతో
2 వారక శ్రీకృష్ణుఁదలచుననురక్తితో వలచివృష్ణికులజలధిశశిని భక్తితో
3. తారుణ్యమున దేవతరుణులు నెనరులో—దనరు సౌందర్యవతీశిరోమణి
4. తీరౌ తనమేని సోయగముతో దినమణిప్రభనుమించుశుభముతో

కం. క్రీడాగృహమున రుక్మిణి
చేడెలతో నాడుచుండ చెలియొక్కతె యా
నా డామెగూర్చి జనకుని
మేడఁ దా వినినవార్త మెల్లగఁ దెలిపెన్.

శ్లో॥ రోహిణ్యేన్యే కృష్ణో ద్వాహే రేవతీప్రాణవల్లభే
శ్రీకృష్ణస్యాథ సమయో వైవాహికమహోత్సవే 7
ఇతి ద్వారవతీపౌరాః ప్రశశంసుః పునః పునః
రుక్మీ చ రుక్మిణీం దాతుం శిశుపాలాయ రోచతే 8
పుత్రస్నేహవశా ద్రాజా తదైవ హృది నిశ్చితః,
ఏవమాలోచితం సర్వైః బంధుభిశ్చాపి మానిని! 9

శ్లో॥ ఇతి దూతీవచః శ్రుత్వా రుక్మిణీ న్యపతద్భువి
ఉపలభ్య శనైస్సంజ్ఞాం ప్రలపత్యమలాశయా. 10

—♦ రుక్మిణీ మనోనిశ్చయము ♦—

+ ఆహిరీ [ఆనందభైరవి] రాగము - ఆది [జంపె] తాళము.

ప. వీక్షే కదా దేవదేవం	గోపాలమూర్తిం
అ. సాక్షాన్మదనకోటి	సౌందర్యభావం
1. ప్రకటమృగమదతిలక	రమణీయఫాలం
సకలగుణసంపత్తి	సహిత మురుఖేలం
2. బృందావనాంత భువి	విశ్రుతవిహారం
నందనందన మఖిల	నందితాకారం
3. కాలమేఘశరీర	కలితవిద్యుద్వసనం
కేళీకలాకుతుక	కించిత్కుంచితాధరం
4. తధిమి ధిమికి ధి మితి	తాండవవిలోలం
సిద్ధజనవినుత ప్ర	సిద్ధతరశీలం
5. సరసమురళీగీత ర	సామృతలహరీ
నిరతనారాయణతీర్థ	నిర్మలమనోహంసం

శ్లో॥ నిధాయ హృది గోవిందం రుక్మిణీ రుక్మభూషితా,
మనః సంబోధ్య గోవిందే సమాధాయోద మాహతత్. 11

సీ. వినవమ్మ! రేవతీవనితయే భార్యగా నా భార్యగా నా బలరాము పెండ్లైనదియట
శ్రీకృష్ణునకు పెండ్లిసేయ సమయమాట నిన్నియ మీా పెద్ద లెన్నదగట
మఱిమఱి నీయూహ మన ప్రజల్ ద్వారకా పౌరులెంతయు మెచ్చి పల్కెదరట
శిశుపాలునకు నిన్నుఁజేర్ప నీమనసు గాదన నన్నగారౌ రుక్మి పన్నిదమట

గీ. తనయుమాట కాదనలేక తండ్రిగారు సంగాకే మరి నిశ్చయ మొందెదరట,
సర్వబంధుజనంబు లీ సంగతి విని మానిని! చింతిలుచు నెంతో ప్రమాన్పడిరట.

కం. అను తన దూతిక వచనము
విని రుక్మిణి సోలె నేల వివశిత మూర్ఛన్
వనిత లుపచర్య సల్పగ
గను లల్లన విచ్చి పలికె కలఁగి సదార్తిన్ 10

3 వ కీర్తన.

ప. సేవించు మెపుడో శ్రీకృష్ణున్ దేవతలదేవున్ గోపాలమూర్తిన్
అ. ఆ వలరాజుల కోట్ల నతిశయిల్లు సొంపువానిన్
1. సొగసౌ కస్తురిబొట్టు తగు నెన్నుదుటివానిన్
సుగుణ సంపదవానిన్ జోకౌ వేడ్కల వానిన్
2. మిగుల బృందావని సొగడఁబడు క్రీడవానిన్
నెగడి నందసుతుడై జగ మలరు రూపువానిన్
3. మేలౌ మబ్బను మేన మెఱయు సేల్వవానిన్
కేళికళ నోకింతవంపు దేలు కెంబెదవివానిన్
4. లీల తధిమి ధిమికి యని లివగా నటించువానిన్
శీలమున మిన్నయని సిద్ధు లెంచువానిన్
5. ఆ వేణురవ రసముల అమృత ంబాహిని నించువానిన్
భావన శివనారాయణు పరమహంసయౌ వానిన్

ఆ. వె. తొల్మినగల మించు మొలత రుక్మిణి యంత
మదిని కృష్ణు దివ్యమహిమ నిల్పి
యాత్మ నిటుల నెంచి యనునయంబుగఁబిల్చి
పలికె సమ్మతోక్తిఁ బరమభక్తిఁ. 11

శ్లో॥ రేరే చేతః శ్రుణు విమలహృత్పుండరీకాంతరస్థే
యస్మిన్ మాయావిలసితజగత్కోటయ స్సంతి భూమ్ని
గోపాలం తం భజ నిగమవిద్యావిలాసానుపాలం
భూపాలం తం పరిహర పునర్జన్మబంధైకమూలమ్. 12

5 సావేరీ [రేగుప్తి] రాగము - అటతాళము

ప. రే రే మానస గోపాలం భజ దూరే పరిహర భూపాలం

అ. ఆరాదంతరతర సుఖలాత్మక బోధానందఘనం బాలం

1. విమలహృదయ కమలోదారం వేదశమితవివిధ విషయాకారం
కమనీయతర కరుణాసారం సర్వ సమభావ భావ మహోదారం

2. సామాదినిగమాంత సంచారం ధీరం ధీమదనుస్మృతసుగుణాకారం
సమరసమేకమ నంతమనన్వయ మమితనిరంతర సుఖసాగరం

3. జగదండకోటిపరాకాశం సర్వ నిగమాంతవిదిత స్వప్రకాశం
అగణితగుణమణి వాగీశం దేవ మాగమరూప నిజాదేశం

4. విగళితమోహాజ భవపాశం విశ్వ మంగళకృతతను సుఖలేశం
భగవత్తమాది గురుశివమద్వయ చిద్గగనం నవనీతాశం

5. సుందరతర మురళీనాదం ముని బృందవిచింత్య సుందరపాదం
నందతనయ సుఖ లానందం శరదిందువదన మిహ గోవిందం

6. బృందావనహిత గోబృందంధృత మందర సుఖల నిగమ కందం
నందసునందాది వంద్యమనన్యకం నారాయణతీర్థ యతివరదం.

శ్లో॥ ఇతి నిశ్చిత్య సా భైష్మీ గోవిందావాప్తయే హృది,
ఆరాధయంతీ తం కృష్ణం ప్రేమభక్త్యేద మాహ చ. 13

6 కమాస్ [పంతువరాళి] రాగము - ఆదితాళము

ప. గోపాలమేవ దైవతం భజే సదా గోపాల మేవ దైవతం

1. సర్వలోక కారణం సత్యకామాదిగుణం

ఉ. ఓ మనసా! జగంబు లివి యొప్పెడు నెవ్వని మాయ పెంపుచే
నా మహనీయు హృత్కమలమందు విరాజిలు గోపసింహునిన్
బ్రేమభజింపవే, నిగమవిద్యల సత్కళ నేలు కృష్ణునిన్
భూమి పునర్భవార్థులగు భూపుల నన్యుల సంత్యజింపవే. 12

5 వ కీర్తన

ప. ఏమే! మనసా! గోపాలు సేవించు-ఇతరనృపుల మాట-లేల? దవ్వు త్యజించు
అ. స్వామి యెంగున్న-సర్వాంతర్యామియై-సానంద పరబోధ-సన్నిధ సాధించు
1. విమలమౌ హృదయ-కమలమం దలరారి-వికలత్వమును వేద విహితచేఁ బాపువాని
కమనీయతరమైన-కరుణారసము చేత-సముదైన గోగణముల సకల నేలువాని
2. సామగానమ్ముల-సకల వేదాంతముల-సంస్తుతిఁ గను ధరుల-సచ్చరితవాని
సామరస్యత నొకటై సర్వమై గూఢమై సౌఖ్యమును దరలేని జలధి నోమువాని
3. బ్రహ్మాండముల పైన-పరమాకాశమును నిండి-బహుప్రీతు లెంచు స్వయం-
[ప్రకాశమువాని
బ్రహ్మ పొగడు నెనర్చె-భవ్యగుణ మాలలో-ప్రభువై ఆప్తశేష వేద-భావమౌవాని
4. తరిగి భ్రాంతుల-నెరవౌ భవబంధముల-వరతి శుభుడై గుల్లగ-నొరగ్గునవాని
గురుడై తొలి జ్ఞాన మొసగిన-పరమేశుడై, శివుడై- నెరిచిదాకాశమై, నవ-నీతము
[గొనువాని
5. సరసముతో సంగతుల-మురళీగానముఁ బ్రోలు-సాధువులు మ్రొక్కు-పాద-జలజ
[ములవాని
వరల నెల్లరు, మానుమ-దరదించు దనవంచు-కరకుతుడౌ గోపించు-పరమాత్మ రూపవాని
6. గిరిఁ దాల్చి బృందావని-తిరిగి పెమందలగాచి-మరి వేదగానలమౌ-మహిమమ్ములవాని
స్థిరమౌ వరమొసంగి-శివనారాయణు బ్రోచి-నెరి నొకడై నందాది-గురుయోగులు
[మ్రొక్కువాని

ఆ. వె. ఇటులనిశ్చయించి హృదయమున్ శ్రీకృష్ణు
నందు ప్రేమభక్తిఁ జెందఁ జేసి
రాజతనయ యతని రమణుగాఁ గొలుచుచు
లలితవాక్యసరణిఁ పలికె నిట్లు. 13

6 వ కీర్తన

ప. గోపాలదేవు నొకనినే భజింతు నెపుడుగోపాలదేవు నొకనినే
1. ప్రాపౌ నెల్లలోకములకు రూపౌ సత్యఫలములకు

2. భక్తానుగ్రహాభివ్యక్త భవ్యమూర్తిధారిణం
3. యాదవాబ్ధిచంద్ర మిహ యతిజనమోహాపహం
4. కంసాదిశత్రువిరామ కలితదివ్యవిగ్రహం
5. గోపికాననకుముద గురుతరచంద్రోదయం
6. ఘోరసంసారకారణ వారణకేసరిణం
7. మనసాఽపి న గణయామి మాధవాదన్యదైవం
8. భవ్యనారాయణతీర్థ దివ్యదృగ్విధాయినం

గ. తతో రాజవిగ్రహధారిణే సురవిద్వేషకారిణే శిశుపాలనామ్నే స్వాం దాతుం కృతనిశ్చయం స్వజనం జ్ఞాత్వా సా రుక్మిణీ గోపరమణీమానస మానససరోవరరాజీవరాజి విరాజమాన రాజహంసం మర్దితమహాసురకంసం భక్తజనరచితప్రశంసం గోవిందం ఆత్మానందం స్మారంస్మారం విగతమానుషభోగతృష్ణా శ్రీకృష్ణైకబంధుత్వనిష్ఠా తా నిజసహచరే సాహచర్యావలంబినీ సదాఽఽస్తే.

—♦ రుక్మిణీ శ్రీకృష్ణునకుఁ బత్రిక నంపుట ♦—

శ్లో॥ బ్రాహ్మణం బ్రహ్మవిద్వర్యం బ్రహ్మణ్యైవ పరాయణమ్,
దృష్ట్వా తు లిఖితం దత్వా తమాహానయ శౌరిమ్. 15

శ్లో॥ లిఖిత్వా లిఖితం దత్తం విప్రహస్తే తు కన్యయా
గృహీత్వా లిఖితం విప్ర స్త్వరయా ద్వారకాం యయౌ. 16

శ్లో॥ స గత్వా ద్వారకాం రమ్యాం దృష్ట్వా గోపాలనందనమ్,
విజ్ఞాపయామాస వచో రుక్మిణ్యా లిఖితం ద్విజః 17

2. దాసుల ననుగ్రహింపఁ దనరు భవ్యాకారమును
3. యదుకులమ్మును కడలికి నిధి యతులకున్ భ్రాంతులను దీర్చు
4. కంసాదులౌ వైరుల ఖండించిన దివ్యమూర్తిని
5. కలువలౌ గోపికల మోముల నలరించు చంద్రోదయుని
6. ఘోరమౌ సంసారము నను కుంజరమునకు సింహమైన
7. మాధవునిగాకితర దేవుని మనసులోనైన తలంపను
8. దివ్యదృష్టిని నారాయణ తీర్థునకు ప్రసాదించిన-గోపాల దేవు,

వ. అంతట, నరరూపము ధరించిన (జన్మించిన) రాక్షసుడౌ శిశుపాలుడనువానికి తనను (రుక్మిణిని) ఇచ్చుటకొఱకు కృతనిశ్చయుల ని స్వజనులను తెలిసికొని, ఆ రుక్మిణీదేవి, గోపకాంతల మనస్సులనే మానస సరోవరకముల సమూహమునందు ప్రకాశించు రాజహంస మును, కంసుడను మహాసురుని చంపినవానిని. భక్తులచే చేయఁబడిన స్తుతికలవానిని: ఆత్మలనానందపఱచువానిని, గోవిందుని తలచి తలచి, ఐహిక సౌఖ్యములందు కోర్కెలేనట్టిదియు, పరమాత్ముడగు శ్రీకృష్ణుని యొక్క ఆత్మబంధుత్వమునందే ప్రపన్నురాలైనట్టిదియు తన చెలుల సహవాస సహాయము కోరునదియునౌ ఆసక్తిగల (రుక్మిణి) యుండి,

కం. పరమాత్మ పరవివేచను
పరతత్త్వజ్ఞను నొక్క బ్రాహ్మణు నాప్తున్
సరగఁ బిలిపించి రుక్మిణి
హరిఁ దోడ్తెమ్మనుచు లేఖ నతని కొసగెన్. 15

ఆ. వె. లేఖకత్వ మెనయ లిఖియించి ప్రథమన్య
చేతి కీయ లేఖ, నాతఁడు గొని
భక్తతోడ దాచి, బహుజాగ్రతగ వేగ
ద్వారకాపురంబుకై రహిఁ జనె 16

గీ. రమ్యమౌ ద్వారకాపురిన్ బ్రాహ్మణుండు
చేరి శ్రీకృష్ణు నేకాంతశీఘ్రముగను
బడసి, భీష్మ రాజకుమారి ప్రణయలేఖ
మాధవునకిచ్చి సంగతుల్ మనవిచేసె, 17

రుక్మిణ్యాః పత్రికాలేఖనప్రకారః—

గ. తథా హి శ్రీమతే సత్యకామ సత్యసంకల్ప సర్వకామ సర్వరస సర్వగంధ సర్వసంకల్పాదిగుణవతే, కృతాకృత మాతృమాన మేయభేదభిన్న సకల జగదాధారావభాసకాయ, నిష్ప్రత్యూహ నిరతిశయానందావస్థితి బ్రహ్మలోకానన్దాయ విశ్వస్మై విశ్వా సరూప సకలనామరూపనిర్వాహకాయ సర్వత్ర శక్తిసమన్వితాయ సర్వాంతర్యామినే దుష్టనిగ్రహ శిష్టప్రతిపాలకాయ భక్తానుకంపయా పరిగృహీత గోపకుమారభావాయ కరచరణ నలిన విలసితధ్వజవజ్రాంకుశాది రేఖాయ మహాపురుష లక్షణాయ కనకమణిమయమకరకుండలకటకకటిసూత్రాంగదాది దివ్యభూషణభూషితాయ భక్తజనకామిత కామవర్ష మహామేఘ నీల మేఘశ్యామఘన సముజ్జ్వలవిద్యుత్పుంజకల్ప దివ్యపీతాంబర ధారిణే శ్రీవత్సకౌస్తుభాదిశోభితాయ దీనదయాపరమూర్తయే శ్రీకృష్ణాయ శతకృత్వః సహస్రకృత్వశ్చ నమోనమః

శ్లో॥ త్వత్ప్రసాదం పరం కాంక్షే కృష్ణ నాన్యం తు కామయే,
మనసా వచసా నూనం మత్పాణిగ్రహణం కురు. 19

7 సావేరి [illegible] రాగము - ఆటతాళము

ప. కాంక్షే తవ ప్రసాదం గోపాలబాల కేవల మే వాహం

1. అమితభాగ్యదాతారం అతులభూరివిస్తారం
కమనీయకరుణాకరం గోపాలబాల
వినుతమునివిదారక విద్వజ్జనాధారం
శమితభూభారం సకలీకృతారినికరం

వ. శ్రీరుక్మిణీదేవి పంపినలేఖ యిట్లుండె.

"ఔ, గదా? శ్రీమంతుఁడవై, సత్యసంధ కోరదగినవాఁడ, తప్పని సంకల్ప ము నెంచి సమస్తమైన శుభవాంఛలను, సకలవిధముల భద్రాసనములను, అన్నిరీతుల, సుస్థానములందు గంధములను, సర్వసుఖముల సత్యసంకల్పములను, [illegible], ఇగివఱకుచేయఁబడిన, [illegible] చేయు [illegible] మున్న [illegible] ప్రా[illegible]ము, పర్యవసానములో భిన్నతత్త్వములయొక్క [illegible] ఆ[illegible], ప్రకాశించునది నీకొఱకు; అడ్డులేని, అతిశయములేని, ఆనందముచే, [illegible] ప్రాప్తిలో కానందముగల నీకొఱకు; విశ్వము, వైశ్వానరుఁడు మొదలగు [illegible] రూప ములు నిర్వహించు నీకొఱకు; అంతట వ్యాపించు [illegible] గూడిన నీకొఱకు; సర్వాంతర్యామివగు నీకొఱకు; దుష్టులను శిక్షించి, శిష్టులను [illegible] నీకొఱకు; భక్తులయందలి దయచే గోపకుమారుని రూపము గ్ర[illegible] నీకొఱకు; [illegible] ములయందు, హస్తపద్మముల యందు, ధ్వజము, వజ్రము, అంకుశము మొదలగు శుభమైన రేఖలువెలయు నీకొఱకు; [illegible] గల నీకొఱకు; బంగారుపోఁగవిన, [illegible]నిండిన, [illegible], [illegible], [illegible] హారాలు, బాహుపురులు మొదలగు దివ్యభూషణములచే [illegible]; [illegible] యొక్క కోరికలను, తగినవరముల [illegible] నీలమేఘమువంటి శరీరముపై ప్రకాశించు[illegible], సమానమైన, దివ్యమైన, పీతాంబరము ధరించిన నీకొఱకు; శ్రీవత్సము, [illegible] మొదలైన శుభచిహ్నములచే ప్రకాశించు నీకొఱకు; [illegible] గల నీకొఱకు; శ్రీకృష్ణా! [illegible] మున్నాను.

కం. కోరెదను మీప్రసాదమె
కోరను వేఱేది కాస, గానకొని, కృష్ణా!
కూరిమిఁగొనుము హృదయ వ
చోరూఢిగ మత్కరంబు, శుంరవ రేణ్యా! 19

7 వ కీర్తన.

ప. పావనమానిప్రేమ నెా–గోపాలబాల! కేవలము నేగో రెదగోపాలబాల

1. సిరుల నెన్నో కూర్తువు నెరి సమృద్ధిగ వరల నేర్తువు
గురుకరుణ సమకూర్తువు గోపాలబాల
మరి విమతుల మదము నార్తువు వరవిద్యాంసుల చేర్తువు
ధరకు భారమునెల్ల దీర్తువు తలకిగ యఘఖండముల పేర్తువు

2. కామదో నాన్య మహం కంసారేతిదురూహం
శ్యామసుందరవిగ్రహం గోపాలబాల
నామరూపనిర్వాహం నానాభువననివహం
త్వా మే పాత్రీకురు సాహం త్వరయానయ మహాంస్వగేహం

3. ధరణీమండలతిలక తాపసతారక
పరిజనసుఖకారక గోపాలబాల
కలవేణునాదరసిక ఘనతరమాత్రక
వరనారాయణతీర్థ వారితదుస్తరానర్థ

శ్లో॥ నాన్యం వృణే పతి మశేషగురో రనంతాత్
త్వత్తః స్వసుస్థగుణధామభి రత్యతుల్యాత్
క్షేమం సదైవ కురు దేవశిఖామణే త్వాం
యాచే త్వదంఘ్రికమలే ప్రణతాస్మి నిత్యమ్. 20

[illegible] వేరి | [illegible] | [illegible] - ఆదితాళము

ప. క్షేమం కురు సతతం గోపాల! మమ-క్షేమం కురు సతతం

అ. కామం తవపాద కమలే భ్రమరీ భవతు
శ్రీమన్మమ మానసం మధుసూదన

1. అక్షీణకగుణానిధే-ఆనందఘన ప్రక్షీణగోపతతే
శిక్షితాసురగణ రక్షితనిజజన
కుక్షిస్థితానేక కోటిలోకావన

2. ప్రహ్లాదభయవిదూర-పరమయోగి పావన భువనాధార
మోహారహితచిత్త మానిమానసహంస
సాహసహతవైరి సంఘ మహోదార

3. అజితవిజయగోపాల-అనంతలీల అద్భుతపదకమల
విజయద్వారకాపురి విమల కమలాలోల
నిజనారాయణతీర్థ నిత్యానందబాల

2. కోరను నేనింక నన్యము కొలదిగానో కంసారిమహిమము
కోరెద నీ శ్యామరూపము గోపాలబాల
పేరుపెంపుల దాల్చి భువనము లారసి తీర్తువు నటనము
ధీర! యిమ్ము ఆశ్రయము నే గతిహీన నను కావఁ దప్పము

3. తిలకమైన భూమండలమునకు దివ్య మునిగణమునకు
కొలుచు భక్తుల సేమమునకు గోపాలబాల
అలరు వేణునాదమునకు లలి మేలిముత్యమునకు
నెలవైన శివనారాయణునకు అలకు దీర్ఘము మేలునకు

మత్తకోకిల

మాన్య సద్గుణధామ మీనె సమంబు నాకని, నిన్నె గా
కన్యునిన్ పతిగా వరింప, ననంత! సర్వగుణాకరా!
ధన్యనైతిని నీకు మ్రొక్కుట స్వాత్ పదాబ్జములకొసం దాకన్
కన్యకన్ గురుదేవనాయక! కాంచి భద్రము కూర్చవే. 20

కప కీర్తన

ప. సేమమా సెలవిమ్ము! గోపాల! నా-ప్రేమనైన మీనె సుమ్ము

అ. నామది నీ పాద నళినముల తుమ్మెదై
స్వామీ! మధుసూదన! ఆ- సక్తి నేను మగలనిదై

1. అలఘుకరుణ గాంచి ఆనందమునించి అఘములఁ దొలగించి
ఖలుల శిక్షించి కరుణ భక్తుల నెంచి
లలి కుక్షిలో నుంచి వెలయ లోకకోటిఁ బెంచి

2. ఆధారమై జగతికి అభయమొసగి ప్రహ్లాదునకు ఆర్యులపావనులఁ జేసి
సాధు మానస హంసవై స్వాత్మభ్రాంతికి దూరుడవై
సాధింతువు వైరివీరుల సాహసౌదార్యుడవై

3. వెలయు నెల్లెడ, గోపాల! విజయమౌ నీలీల కొలుతు నీపాదముల
నిలుచు సిరులు నీ పాల నెమ్మి ద్వారక నేవేళ
అల నారాయణతీర్థు నలరింతువు నందబాల!

శ్లో॥ గౌరీశంకర పూజార్థం యాత్రా మే నగరా ద్బహిః
యదా తదా హ్యవసరో భవతో మత్పరిగ్రహే. 21

శ్లో॥ ఇతి సంప్రముఖా దృష్ట్వా రుక్మిణ్యా లిఖితం హరిః,
ప్రహృష్యోత్తరం లిఖిత్వాఽథ తత్ర గన్తుం మనో దధే 22

-- ♦ ఇక విదర్భలో శ్రీరుక్మిణీవిరహము. రుక్మిణీవచనము ♦ --

శ్లో॥ హే సారసాక్ష! సముల్లసద్విరహిణీసంహారదోషాదిహ
ప్రాప్తోఽసి త్వమసంగతాం, తవ శరాః పంచత్వమాపుర్ధ్రువమ్
చాపస్తే ధరణీం గతః, స్మర! నదీగామీ త్వదీయో ధ్వజః
త్వేవంకృచ్ఛ్రగతోఽపి మన్మథ! వధూహింసాగుణం నోజ్ఝసి. 23

శ్లో॥ అకళంకః కమలాప్తః సౌమ్య శ్చేత్, గృహాంస్తు సకళంకః
కమలారి రుగ్రమాళిః కథ మిందో తవాప్యహో విధునామ. 24

శ్లో॥ శ్రీకృష్ణహృదయం జ్ఞాత్వా పునరాగమనే ద్విజః
శ్రీకృష్ణాగమనోత్సాహం ప్రాహ భైష్మీం ప్రతి ప్రియమ్. 25

9 గురుకులకాంభోజిరాగము - అటతాళము.

ప. శరణం జగతా మేవ సకలాంతరాత్మా
త్వరసా వాయాతి-హరిః తేమతి మాతనుతే

కం. నగజాశంకర పూజకు
నగరము వెలి కాప్తజనులు నను గొనిచనగా
తగు నదె సమయం, బటకున్
నగధర! దయచేయవలయు నాపై దయతో. 21

గీ. రుక్మిణీరేఖ సంగతుల్ మాధిగాగ
విప్రుమాటలచే కూడ వినియు శౌరి
నగువకై యట విచ్చేయ మనసుపూని
యంపె ప్రత్యుత్తరము విప్రు నాదరించి. 22

వ. శ్రీరుక్మిణీదేవివాక్యం. మన్మథనింద.

శా. నీ సత్ చాపము నేలప్రీలె, కలిసెన్ నీటన్ ధ్వజాంకంబులున్,
వాసిన్ బాసి యనంగుఁడైతి, వలుగుల్ పంచత్వమున్ బొందె, బల్
దోసం బీ విరహాగ్నిఘూంతి; మదనా! దుష్టత్వమారా! స్మరా!
యో! మానాస్త్ర! యిక్కైన మానవుగదా! యోషాళిపై
[రోషముల్. 23

— శ్రీరుక్మిణీదేవి చంద్రుని నిందించుట —

ఆ. వె. కమలనైనవీవు, కమలాప్తుఁడా శౌరి,
యుగ్రమాళి, వాత డొనరు సౌమ్యు
డౌను, నిష్కలంకు డాతడు, నకలంకు
డీవు; విధుడవగుట యెట్లు? చంద్ర. 24

కం. శ్రీకృష్ణుని సుహృదయమును
జేకొని బ్రాహ్మణుఁడు మఱలి చెప్పె నలరుచున్
రాకన్నెకుఁ బ్రియతమమౌ
శ్రీకృష్ణాగమనవార్త సిద్ధార్థముగన్. 25

— బ్రాహ్మణుఁడు రుక్మిణీదేవికి ధైర్యము చెప్పుట —

8 వ కీర్తన.

ప. సకలాత్మలన్ దనరి జగమేలు విష్ణుండు
ఇఁక నిన్నంగీకరించి యేలెంచు కృష్ణుండు

1. వనమాలీ కిల నూనం వసుదేవాపత్యం
సనకాదిమునిహృదయ సత్కమలసంవేద్యం
2. ఘనతరేణ రథేన దారుకసారథినా
ద్వారవతీనగరా దాయాతి తవ స్వామీ
3. మా భామే! కురు చింతాం మంజుతరాలాపే!
మాధవ మేష్యసి నూనం వసుధాతలతిలకం
4. క్షేమం కురుతే తవ క్షీరాబ్ధిశాయీ
శ్రీధరా సఖిలాలత్స్మ చామీకరపరిధానీ
5. హరిచరితసుధు నారాయణ తీర్థముఖోద్గళితం
పరిజన మునివర మత్త భ్రమరైరాపీతం

శ్లో॥ ద్విజముఖసరసిజగళితం హరివచనామృతం సమాపీయ,
ఆనందానుభవాఢ్యా రుక్మిణ్యాస్తే మన స్సమాధాయ. 26

◆ రుక్మిణీస్వయంవరము ◆—

గ. అథ కోసల కురు పాంచాల మైథిల చేది మాగధ మత్స్య మాళవ వంగ కళింగ సౌరాష్ట్ర ఘూర్జర మహారాష్ట్ర సైంధవ కాశ్మీర కేరళ కొంకణ ద్రవిడ నేపాళ కర్ణాట కాది దేశాధ్యక్షా స్తారో మహాప్రభావాః, అతిరథమహారథాది పద్మ మహా పద్మసంఖ్యాక సైన్యకాః. రాజత జాంబూనద మహార్హ వజ్ర వైడూర్య మరకతాది విచిత్ర రత్న యుతానేకకోటి తటి ద్రత్న ప్రద్యోతమాన దివ్య దివ్య విమాన సమారూఢాః, ధిక్కృత సురసంపదః, మత్త మాతంగ తురంగ వాహన వాహినీశత పరివేష్టితాః, మదన మదాపహారి సౌందర్యశాలినః, సకలకలా కుశలాః, కుండిననగర వర పరిసర సముదితాః పంక్తిరథాః సమాసతే. 27

1. సనకాదుల మనసు లను | వనజముల వనమాలి
చనుదెంచు వసుదేవ | తనయుఁ డిదె నీకై బాలి
2. తీరైన రథమున | దారుకు సారథ్యమున
ద్వారకనుండి కడువడిన | దయచేయు స్వామి నినుఁగొన
3. చింతింప కో యమ్మా! | చెలగి వేడ్కగ పల్కుమమ్మా
ఇంతకు రాగలడమ్మా | ఇలకు తిలకము కృష్ణుడమ్మా
4. శ్రీమంతు డఖిలాత్ముఁడు | క్షీరసాగర శయనుడు
క్షేమముగ ని న్నేలగలడు | చెలువుగా స్వర్ణాంబరుడు
5. వరనారాయణతీర్థ | వదనాబ్జ సుధ యగును
హరి చరిత భక్తులు మునులు | అఘు లనఘ గ్రోలెదరే విను

గీ. విప్రు వదనపద్మమునుండి వెలయుచున్న
కృష్ణవచనామృతమ్మును కెరలి గ్రోలి
మది సమాధానమును రాకుమారి చెంది
యనితరానంద మొందె లేఖార్థమరసి, 26

వ. అంత కోసల కురు పాంచాల మైథిల చేది మగధ మత్స్య
మాళవ వంగ కళింగ సౌరాష్ట్ర ఘూర్జర మహారాష్ట్ర సింధు
కాశ్మీర కేరళ కొంకణ ద్రవిడ నేపాళ కర్ణాట కాదులైన దేశముల
అధిపతులై, మహాప్రభావముగలవారై, అతిరథులు మహారథులు
గల పద్మ మహాపద్మముఖ సంఖ్యలుగల సైన్యములతో కూడిన
వారై, వెండి బంగారు గొప్ప వజ్రములు వైడూర్యములు పచ్చలు
మొదలౌ విచిత్రములైన రత్నములు అనేకకోట్లు కలిగి మెఱుపుతీగల
వలె ప్రకాశించు దివ్యమైన విమానముల నెక్కినవారై, దేవతల
వైభవమును మించు సంపదలుకలవారై, మదించిన ఏనుగులు గుఱ్ఱ
ములు మొదలగు వాహనములపైన నున్న సేనాభాగముల సంఘు
లచే చుట్టబడ్డవారై, మన్మథుని గర్వమును హరించునంత అందము
గలవారై, సమస్తమైన కళలందు నేర్పరులై, (వెలసిన రాజకుమా
రులు) ఆ కుండిననగరముయొక్క సమీపప్రాంతమునందు రథముల
పంక్తులుగలవారై, కూడుకొనిరి.

శ్లో॥ త్రైలోక్య సంపత్కలయావతీర్ణా
యా రుక్మిణీ సాగర రాజకన్యా
సేయం భవానీభవభావయుక్తా
సంపూజ్య నిర్యాతి సఖీసమేతా. 28

శ్లో॥ అత్రాంతరే ద్వారవతీనగర్యా
రథేన గత్వా స రథాంగపాణిః
ఆస్తే మహీపాలమహాసభాయాం
సూర్యో యథా దీపసహస్రమధ్యే. 29

గ. తత్ర ఖలు వేత్రపాణయః నిరస్తసమస్తసమ్మర్దా రుక్మిణ్యాః పరిజనాః పరితో బభూవుః. 30

శ్లో॥ పదాంగుళిన్యస్తదృశం వ్రజన్తీం
భైష్మీం ప్రతి ప్రాహ చ దర్శయన్తి
తస్యా స్సఖీ రాజసుతాన్ క్రమేణ
వేత్రేణ విజ్ఞాపయతీవ దూతీ. 31

10 ముఖారిరాగము - అటతాళము.

1. దూతీ. కోమలాధరే! రుక్మిణి! కోసలాధిపతి రయం
కామసుందర మాకలయ కల్యాణి! రాజకన్యకే!
2. రుక్మిణీ. దూతి! మాకురు విలంబం నీతిసారజ్ఞే! సుందరి!
భాతి కిన్న తే మామకం భావుకం మానసవృత్తం
3. దూతీ. పశ్య పాంచాలమైథిలౌ పార్థివా వథ సంపన్నే!
నిశ్చలా విభూతి ర్యత్ర నీతి రప్యబ్జలోచనే!
4. రుక్మిణీ. తారకా ఇవ దృశ్యంతే శారదచంద్ర సన్నిధౌ
వారయ దూతి! పార్థివాన్ సారవివేకచతురే!
5. దూతీ. కౌరవం కలయ దేవి! కురుదేశాధిప మినం
పౌరజానపదోపేతం పద్మపత్రవిలోచనే!

గీ. ముజ్జగముల సంపత్కళల్ మొనసి భువిని
రూప మెనయు సాగరకన్య రుక్మిణి, యట
పార్వతీశుల పూజించి భక్తిభావ
మున సఖీజనయుక్తయై చనుచునుండ. 28

గీ. అంతలో ద్వారకాపురి నరద మెక్కి
చక్రపాణి కృష్ణుడు వచ్చి, సకల నృపులు
వెలయు భీష్మకనృపుసభ నలరియుండె
దీపములు వేయిపై మించు దినకరు వలె. 29

వ. అక్కడ బెత్తములు చేతులలోఁబూని జనులయొక్క సమస్త సమ్మర్దమును వారించు పరిజనులు శ్రీ రుక్మిణీదేవికి చుట్టును కాపుగ నుండిరిగదా! 30

గీ. అలరు తన పదాంగుళులఁ జూపులను బరపి
మానితాచార భీష్మకుమారి దనర
నామెసఖి వేత్రవతి దూతి యధిపసుతుల
చూపి క్రమముగఁ, జేసె విజ్ఞాపనంబు. 31

10 వ కీర్తన.

1. దూతి. రాకుమారీ! లలిపెదవుల రాజిలు కల్యాణి! రుక్మిణీ!
ఈ కోసలాధిపతి ఎనయు మరునికీవిఁ గనుమా
2. రుక్మిణి. నీకు విశదము నీతిసారము నెలత! దూతీ! ప్రాజ్ఞురాలవు
ప్రాకటము నామనోభావము భామా! జాగేల? చనుమా
3. దూతి. బహుళ సుస్థిర సంపన్నుల పాంచాల మిథిల రాజుల
విహితుల నీతిమంతుల వీరల నళినాక్షీ! కనుమా
4. రుక్మిణి. మహితుడౌ శరదిందుసన్నిధి మగువ! చుక్కలు తేజరిలునే
మహిపులేలనె? చతురవతివే మరియు విజ్ఞత ముందుచనవె
5. దూతి. పురములున్ పల్లెలు సంపద నెరయు కురుదేశమున కధిపతి
అరయుమీ వైభవవిచిత్రము విరితమ్ముల కనుల తల్లి

6. రుక్మిణీ. అత్ర కి న్ను తే విచిత్రం చిత్రచారిత్రసంపన్నే!
తత్ర త త్రాట తన్వంగి! తామసీ మా భవ దూతి!
7. దూతీ. మగధ మత్స్య మాళవ వంగ కళింగ సౌరాష్ట్ర
నగర ఘూర్జర దేశ నరపాలా నాలోకయ
8. రుక్మిణీ. సంతు రాజానో దూతికే! సఖి! సహస్రశో భువి
కిం తతో మే? చల బాలే! కీర్తి మాకలయ మయి
9. దూతీ. కేరళ నేపాళ కొంకణ ద్రవి డాన్ధ్ర కర్ణాటక
ధారిణీపాలకా నవ ధారయ రాజకన్యకే!
10. రుక్మిణీ. చర్వితచర్వణే నాలం చక్రిణం దర్శయ బాలే!
సార కమలసంకాశాక్షం శారదచంద్రసన్నిభాస్యం
11. దూతీ. సుందరం పశ్య సుందరి! నందయశోదానందనం
నందనందన మాకలయ నారాయణతీర్థ గీతం
12. రుక్మిణీ. ద్వారకాపురీపాలకం దూరితదుర్జనజాలకం
ధీర మాకలయే కృష్ణం-వసు దేవ దేవకీ తనయం

శ్లో॥ స్త్రైదర్భీవసుదేవసూను నయనా, న్యన్యోన్యవిన్యాసతో
ధన్యానా మపి ధన్యతాం విదధతే కన్యావరాణాం ధురి,
అన్యోన్యోపమితాని యాని భువి సంత్యన్యాని వస్తూని, తత్
సర్వస్యా ప్యుపమాపయం త్వితి తయోశ్చిత్తైకతాం కుర్వతే.

—♦ శ్రీకృష్ణుండు రుక్మిణిని రథముపై నిడుకొని ద్వారక కేగుట ♦—

శ్లో॥ గృహీత్వా పాణినా పాణిం రుక్మిణ్యా స్త్వరయా ప్రభుః,
ఆరోప్య స్యందనే భైష్మీం ద్వారకాం ప్రస్థితో హరిః. 33

శ్లో॥ రుక్మీ తు సమరే కృష్ణం జేతు మగ్నిం పతంగవత్
ప్రవృత్తః, స్తేన నిర్జిత్య రథే బద్ధః పశు ర్యథా. 34

6. రుక్మిణి. అరయఁ చిత్రము నీమాటయె మరి విచిత్ర మికేమికలదే
సరి సరియె ఇట తామసింపకు చాన! దూతీ! సరగ చనవే

7. దూతి. అంగ మగధ మత్స్య క- ళింగ మాళవ సౌరాష్ట్ర
బంగాళ ఘూర్జ దేశుల పరికించి తె? రాకుమారీ!

8. రుక్మిణి. అంగన! వేలకొలదిగ నధిపు లెం దలరెదరు లే
సంగతు లివి యేల? కీర్తులు చాలు మనవి మనకు లే

9. దూతి. కేర ళాంధ్ర ద్రవిడ కొంకణ ధారుణీశుల నెంచుమా
వీరు నేపాల కర్ణాట భూరమణులు, కాంచుమా

10. రుక్మిణి. నారీ! పల్కినదె పల్కకు శారదేందుడను మోమున
సారసములను కన్నులుగల చక్రి కృష్ణునిఁజూపుమిందున

11. దూతి. శూరు గంభీరు సుందరు సుందరీ! యిదె కననౌనే
నారాయణతీర్థు పాటల నందయశోదాసూనునే

12. రుక్మిణి. ద్వారకాపురి నేలునే దూరము దుష్టులఁ గోలునే
ధీరు కృష్ణునిఁ గంటినే దేవకీ వసుదేవ తనయునే

వ. అప్పుడు.

శా. అన్యోన్యం బనురాగ తారకములై యా రుక్మిణీకృష్ణ దృగ్
విన్యాసంబు లెసంగె పావనములై విశ్వోపమానంబులై
మాన్యంబౌ సమతన్ వధూవరుల సేమం బొప్ప చిత్తైక్య సం
తన్యత్వంబున లోకవర్ధకములై ధన్యాతిధన్యంబులై. ౩౨

గీ. పాణిచే శౌరి రుక్మిణీపాణిని గొని
తన రథంబున నెక్కించుకొని, ప్రభుత్వ
ఘనత మించి యశ్వంబులన్ దనరి తోలె
ద్వారకాపురికై దివ్యదర్ప మొనయ. ౩౩

గీ. రుక్మిణీదేవి యన్నయా రుక్మి యంత
నడరి కృష్ణునిపై బోరి యగ్ని నేచు
మిడుతవలె నోడె, కృష్ణుడామేటి నంత
పట్టి రథమునకుం గట్టె పశువును వలె ౩౪

శ్లో॥ రుక్మిణ్యా ప్రార్థితః కృష్ణో రుక్మిణం చ తదగ్రజమ్,
ప్రాగ్బంధా న్మోచయిత్వాఽథ ప్రహసన్ ద్వారకాంయయౌ, 35

శ్లో॥ సమగ్రసేనయా సార్థం మధ్యేమార్గం సమాహితః,
బలభద్రోఽఖిలాన్ జిత్వా పార్థివాన్ ద్వారకాం యయౌ. 36

శ్లో॥ రుక్మిణీసహితే కృష్ణే ద్వారకాపుర మాగతే.
వసుదేవాదయ స్సర్వే సంతుష్టా స్త్రాశ్చ యోషితః. 37

౫. తత్ర ఖలు ద్వారావత్యాం సకల సుర భూసుర గరుడ గంధర్వ కిన్నర విద్యాధర ప్రముఖామరసహిత సంపదధరీకృతేంద్రమహా సభాయాం, తప్తజాంబూన దానేకకోటి చంద్రరవికాంత స్ఫటిక సంఘటిత వజ్రవైడూర్యా ద్యనేకరత్న స్తంభ మంటప విరాజ మాన సురగురుస్పర్ధావర్ధితవిద్యావ ద్విబుధోన్నత సంకులాయాం, అనేకకోటి మహాకవి వంది గాయక పరిహాస కాది లక్షణ లక్షి తాయాం, ఇక్షు క్షీర దధి మధు ఘృత గుడ గోరోచన జీరక మరీచికాది మంగళద్రవ్యసంభారవత్యాం, గర్గప్రభృతయః వసు దేవానుమత్యా మహాసంకల్పపూర్వకం శ్రీరుక్మిణీకృష్ణయో ర్గాంధర్వవిధినా వైవాహిక మహోత్సవాయ లగ్నాష్టక మా రభంత.

గీ. రుక్మిణీదేవి ప్రార్థింప, రుక్మి నపుడు
ఆ మెయన్నగారని కట్లు నచటు విప్పి
వేడ్కగా నవ్వి కృష్ణుండు వేగ నేగ
ద్వారకాపురమునకును తన్వితోడ. 35

గీ. సర్వసేనతో శౌరికి సాయపడగ
వచ్చు బలరాము డరిరాజ వర్గమెల్ల
వారి నడ్డుటఁ గని వారి బారఁద్రోలి
తమ్మునిన్ గూడి నగరికై తాను మఱలె. 36

గీ. స్వామి రుక్మిణీదేవితో క్షేమముగను
ద్వారకకు నైరివిజయుఁడై తరలిరాగ
పడతులున్ వసుదేవాది బంధుజనులు
ముదముతో శుభార్థములతో నెదురుచనిరి. 37

వ. కలదుకదా ఆ ద్వారకయందు సుధర్మ యను సభ. సమస్త దేశముల బ్రాహ్మణులతో, గరుడులు గంధర్వులు విద్యాధరులు కిన్నరులు మొదలుగాగల దేవతలతో కూడినదియు, సంపదచేత ధిక్కరింపఁబడిన ఇంద్రసభ గలదియు, మేలిమిబంగారునందు అనేకములైన చంద్రకాంతములు సూర్యకాంతములు స్ఫటికములు కూర్పఁబడి, వజ్రములు వైడూర్యములు మొదలౌ అనేకరత్నములు గల స్తంభముల మంటపమందు ప్రకాశించువారై దేవగురువును ధిక్కరించి జయింప గల విద్యావంతులైనట్టి పండితులచే మిగుల సంకులమైనదియు, అనేకకోట్ల మహాకవులు స్తుతిపాఠకులు గాయకులు పరిహాసకులు కలదియు, కావుననే సమస్తమైన సభాలక్షణములతో కూడినదియు, చెఱకు పాలు పెరుగు తేనె నెయ్యి బెల్లము గోరోచనము జీలకఱ్ఱ మిరియములు మొదలగు మంగళద్రవ్యముల సామగ్రి గలదియు, నగు సభయందు గర్గుడు మొదలగు మునులు (పురోహితులు), వసుదేవుని యనుమతిచే మహాసంకల్ప పూర్వకముగా శ్రీరుక్మిణీకృష్ణులకు గాంధర్వ విధిచే వివాహమహోత్సవముకొఱకు లగ్నాష్టక మను మంగళాశాసనమును ప్రారంభించిరి.

30 — లగ్నాష్టకము —

శ్లో

శ్లో॥ సత్యజ్ఞానసుఖస్వరూప మమలం సర్వోత్తమం నిత్యదృక్
ప్రత్యక్తత్త్వ మచింత్యశక్తివిలసద్విశ్వం పరంబ్రహ్మ యత్,
లోకానుగ్రహవిగ్రహస్య జగతాం నాథస్య త స్యామరాః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 39

శ్లో॥ గంగాద్యాః సరితో గ్రహాశ్చ శుభదా గంధర్వవిద్యాధరా
దిక్పాలా ఋషయశ్చ దేవమునయో దేవ్యశ్చ గౌర్యాదయః,
శ్రీవత్సాంకితవక్షసం స్సుమనసా మద్గేసరస్య ప్రభోః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 40

శ్లో॥ యేనం గోపీనయనోత్పలైరనుపమై రారాధితో గోకులే
గోభి ర్గోపసుతై రనేకమునిభిర్భృత్యైర్మనోశాంతరే
మాయామానుషవిగ్రహస్య మరుత స్తే వాలఖిల్యాదయో
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 41

శ్లో॥ బ్రహ్మా విష్ణు రుమాపతి శ్శ్రీతిచయో వాణీరమోమాయుతా
ఆదిత్యా వసవో గణాధిపముఖా రుద్రాశ్చ భద్రప్రదాః,
కాలాంభోధరదివ్యకాంతివిలసత్కాయస్య మాయావినో
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 42

శ్లో॥ వంశీనాదవినోద నందితసునందాద్యోఽన వద్యోమహాన్
సంసార్ద్యై రభిపూజితః పరమయా భక్త్యా ముహు ర్లాలితః
యః పూర్వం కమలేక్షణస్య కమలానాథస్య త స్యామరాః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 43

సీ. సత్య నిష్ఠార్థ సార రూపము నీవు - పరమమహానందభావ మీవు
చింతావధుల దాటు చిచ్ఛక్తినిధి వీవు - విలసత్కళాపూర్ణ విశ్వ మీవు
ప్రత్యగాత్మవు పరబ్రహ్మతత్త్వము నీవు - సర్వోత్తముడు నిత్యసాక్షి వీవు
కరుణించి జగములఁ గాచు విగ్రహ మీవు - సకలలోకాధినాయకుడ వీవు

గీ. నీకు రుక్మిణీదేవికి శ్రీకరముగ - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 39

సీ. శ్రీ సతీ వాణ్యాది సీమంతినీమణుల్ - గంగాది పుణ్య విఖ్యాత నదులు
గంధర్వ కిన్నర గరుడ విద్యాధరుల్ - దేవేంద్రు డాదిగా దిగధిపతులు
విహిత కారక శుభగ్రహ దైవశక్తులు - సుర మునీశులు ఋషివరు లనఘులు
కీర్తించి సేవతాగ్రసరు నిను బ్రభు - శ్రీవత్స లాంఛ నాంచితుని విమలు

గీ. నీకు రుక్మిణీదేవికి శ్రీకరముగ - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 40

సీ. ఆ ధనముఁ గొంటి వసుపుత్రోత్పలములలో - గోపికా నేత్రముల్ గోకులమున
వెంచేసితివి లక్ష్మి వెలయు పద్మంబులో - యా మానిహృదయకోశాంతరముల
సంవేశ మొందితి సాంగ వేదమ్ములో - గురువత్సలాప్తమై గోగణముల
సమున్మాత్రి గాంచితి సారూప్యముక్తులో - తనరు గోపకులు బృందావనమున

గీ. సేయు! మాయానరాకార! వాలఖిల్య - లమరులును నీకు రుక్మిణి కనుదినంబు
లగ్న శుభ సావధాన కల్యాణ వేళ - సంతరింతురు! మంగళాశాసనములు. 41

సీ. బ్రహ్మ విష్ణు శివాఖ్యఁ బరగు వరుడవీవు-వాగ్రమోమా రూప వధువె యీమె
శ్రుతిసిద్ధయోగ్యముల్ శుభభావమంత్రముల్ - గణపతి గణములు శౌర్యధరులు
ద్వాదశాదిత్యులు తగు దీప్తికారకుల్ - వసువు లెన్మిదిమంది వరగురులు
కాలాబ్దములు భవత్కాయ భాస్వరములు-రుద్రు లేకాదశ భద్రకరులు

గీ. అగుచు, నీకు రుక్మిణికి మాయాప్రభావ! లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - సవ్యతమమైన మంగళాశాసనములు. 42

సీ. అనవద్యలౌ సునందాద్యధికుల నైన - నును వేణురవముచేఁ దనుపలేదె?
నిను ప్రేమలాలనన్ గను యశోదకు నైన - నీ పరత్వమహంబుఁ జూపలేదె?
నందాది కులవృద్ధు లందఱిచే నైన - భక్త్యాభిమతపూజఁ బడయలేదె?
కమలేక్షణుండవు కమలాపతివి నైన - వత్సగోపాలుఁడై వరలలేదె?

గీ. నీకు రుక్మిణీదేవికి శ్రీకరముగ - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 43

శ్లో॥ విద్యుత్పుంజనిభాంబరస్య విలసద్గ్రైవేయకస్య ప్రభోః
ముక్తాహారమహార్హ కౌస్తుభమణిగ్రీవస్య కృష్ణాత్మనః,
పూర్ణేందుప్రతిమాననస్య సుతరాం పూర్ణస్య భక్త్యాఽమరాః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 44

శ్లో॥ మీనాంకాధికసుందర స్సురవధూదృక్చాతకాంభోధరో
గోపీమండలమండనాంచితతను ర్య స్సుందరః పూరుషః,
త స్యాఖండసుఖాత్మకస్య విదుషా మేకాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 45

శ్లో॥ యే సత్యం ప్రవదంతి సర్వభువనే యా ధర్మశీలాః స్త్రియః
పాతివ్రత్యపరాయణా స్సురభయో మందారముఖ్యద్రుమాః,
తే సర్వే యదునాయకస్య మహత స్సర్వాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
—సులగ్నే సావధాన. 46

శ్లో॥ గన్ధర్వై ర్మునిభి స్సదామితమహాశీర్వాదవర్షాంచితో
దేవైః వ్యోమ్ని విమానమధ్యకలితై ర్దత్తప్రసూనాంజలిః
సంతుష్టామరసమ్యగాచరితభేరీనాదసంతుష్టవాన్.
రుక్మిణ్యా స్సతతం వివాహసమయే కుర్యా త్సదా మంగళమ్.
—సులగ్నే సావధాన. 47

—♦ శ్రీరుక్మిణీకల్యాణము ♦—

11 శంకరాభరణరాగము - అటతాళము

ప. శ్రీవాసుదేవ ప్రభో పాలయ మాం

1. సకలహితకర సరసగుణగణ నిగమసరసిజ నియతరసఘన
విగతభవభయ వినుతసురవర గగనసువిమల గరుడవిహరణ

సీ. మెఱయు పచ్చని మేలి వేల్మి వస్త్రముతోడ-కనక భూషణ మణికాంతితోడ
ముత్తెంపు సేరుల మొనయు కంఠముతోడ - నీలంపు మేయి నిగనిగలతోడ
మహనీయ కౌస్తుభ మణినాయకముతోడ - ప్రభుశక్తి దీపించు ప్రతిభతోడ
నిండు చందురుఁ బోలు నెమ్మోము కళతోడ-పరిపూర్ణతమ భక్తపరతతోడ
గీ. తేజరిలు నీకు రుక్మిణీదేవి కపుడు - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 44

సీ. గోపికామండలిన్ దీపించు ఘనతకాదె? - మానాంబుసాంపులని మించినావు
స్వర్గకాంతల నేత్రచాతక తృప్తికాదె? - నీలాంబుధర కాంతి నెగడినావు
అఖిలాత్మకత్వ పూర్ణానంద బోధకాదె? - ఏకాత్మక వ్యాప్తి నెసగినావు
పాండిత్య ధీరులన్ భ్రమపెట్టు ధిషణకాదె? - మారుమప్రభుశక్తి పూనినావు
గీ. నీకు రుక్మిణీదేవికి శ్రీకరముగ - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 45

సీ. ఎవ్వరు సత్యంబునే పల్కుధరులో - ఎవరు సమస్తభూతస్థ మహితులో
ఎవరు నిష్కల్మష హితధర్మశీలులో - ఎవరు పాతివ్రత్య మెసగు సతులో
ఎవరు పావన కామగవి ధేనుమాతలో - ఎవరు సర్వాత్మకు నెంచు ఘనులో
ఎవరు మందారాది దివవృక్ష ముఖ్యులో - ఎవ్వరు యదునాథునే తలతురో
గీ. వారలెల్ల నీకును రుక్మిణీరమణికి - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక యత్యంతభక్తి - సతతమున ప్రభూ! మంగళాశాసనములు 46

సీ. అర్పించినారు భవ్యాశీర్వచనరక్ష - యను కవచమును గర్గాది మునులు
వర్షించినారు దేవతలు పైనుండి ప్ర - సూనదామముల విమానచరులు
మ్రోయించినారు సమ్మోద భేరీనాద - ముఖ్య శోభన వాద్యముల నరులు
ముద మొందినారు సంపదల పెండ్లిని వేడ్క-సంతృప్తి పొందిన సకలజనులు
గీ. నీకు రుక్మిణీదేవికి శ్రీకరముగ - లగ్న శుభ సావధాన కల్యాణ వేళ
సంతరింతురుగాక నిరంతరంబు - స్వర్గవాసులు మంగళాశాసనములు. 47

11 వ కీర్తన.

ప. ప్రభూ! శ్రీవాసుదేవ! మమ్ము పాలింపుము దేవదేవ!

1. శుభ మొచట దగు - సుగుణ గణముల శ్రుతి కమలముల-సుమధు వగు తన
ప్రభల గరుడుం - పయి దివిని జన ప్రణుతి సురలిడ-భవభయము తన

2. సరసిజోదర చరణవిలసిత సరసనూపుర సాధుహితకర
తరళకుండల తాండవానన మురరిపో ఖల మోహనాభవ

3. నిరుపమధ్వని నికరపావన మురళికారవ మోహితాఖిల
సురవధూగణ సుందరానన కరివరావన కాంచనాంబర

4. దివ్యమంగళ గోపవేష దీనపాలన వీతదోష
నవ్యతర నవ నీతరసిక నరసఖా నఘ నిఖిలజనక

5. దేవకీవసు దేవ తనయ దేవరాజ వి రచితవినయ
దేవ నారా యణానంద తీర్థ విరచిత దివ్యగీత

12 కల్యాణిరాగము - అటతాళము.

ప. కల్యాణం భవతు సదా కనకాంబర! కనకాభే! భైష్మి!

1. అవలోకయ భైష్మి వదనం కృష్ణ! భువన సుందర భూశశినం
నవనీతప్రియ వదనం భైష్మి! భవభయతారక మతిశుభదం

2. సంకల్పం కురు కంసరిపో! జయ సత్యం ప్రతి ధర్మాచరణం
పంకేరుహానయ నామరనరపతి వరిషది భైష్మ్యాసహ శ్రీకృష్ణ!

3. భ్రూమధ్యం పరిసమ్మృజ్యాచ్యుత! భూషయ భైష్మీవదన మిహ
కామం యుగనిహితాంగుళి మేనాం స్నపయహరే! భైష్మీ మధునా

4. నవ్యసుందరపరిధానే నానఘ! దేవీ మధు నాచ్ఛాదయ
దివ్యకనకమణి మంగళసూత్రం దేవీకంఠే స్థాపయ భో

5. ద్వారావతీ నగరీ తన సుఖదా ధీర! హరే! రమయా భవతు
కారణనిర్భర జగతా మనురవి- దారణ! నారాయణతీర్థశరణ!

శ్లో॥ భైష్మ్యాః పాణిసరోరుహాంజలిగతా రక్తాస్తు ముక్తాః స్థితా
యా ముక్తా గళితానురాగవిమలాః కృష్ణోత్తమాఙ్గాశ్రయాః
యాతా స్తస్య యదూద్వహస్య పరమం సామ్యం విశుద్ధాత్మనః
తాః కుర్వం త్వభిత శ్శుభాని సతతం శ్రీకృష్ణవైవాహికాః. 48

2. వనజ నాభుడ! - మునుల నోము పండు గుణముల పెండ్లిగ - నెనయు పవమున
మొనయు ప్రోవుల-మోము నెల్లరఁ దనుపు నఘవా! - దనుజ శమన
3. వరలు మోమును - సరగ సేల్వను సురసుతుల గని - కరుణ బ్రోచితి
సరిగలదె మేల్ - మురళి పాటకు నరయ జగతిని - సరలఁ జేసితి
4. అలరు గోపక - లలిత శుభములు కలుష మాడగన్ - గాచి దీనుల
వెలయు క్రొత్తగు - వెన్న గొని, జగ ముల సృజంతువు - కళిసె నరు నిల
5. దేవకీ వసు - దేవ సూనుని శ్రీవివాహపు-సేవ సురపతి
భావనన్ శివ- నారాయణు ఫణితి సలిపెను - సరస మగు మతి

12 వ కీర్తన.

ప. కలుగుగాక! మీ కెపుడు-కల్యాణముల్-కనకాంగి! రుక్మిణి!-కనకాంబర! కృష్ణ!
1. అవలోకింపుము కృష్ణ! - భువనముల నిష్టై - అలరుచంద్రబింబ-మాను రుక్మిణి నిమ్మోము
నివరింపు రుక్మిణి!-భువనముల నేలు నించు-నవనీతచోరుడౌ ని-నాథుని శుభ [మోము
2. దేవేంద్రుడు తెలయు-ని వివాహపు వేదిఁ-గావింపు ధర్మమా-గార్హస్థ్యశపథంబు
ఈవిధి కంసవిజయ!-హితమా శ్రీరుక్మిణీ-దేవి సల్పుము-దీక్షా సంకల్పంబు
3. లలన కన్యామల మధ్య-తిలక నలంకరింపు-అలరింపుము రఘువు-నాసన శ్రీపై
లలితములౌ వేళ్ళ నీమె-విలిం శాస్త్రోక్తముగ-లక్షణముగ జలము-ప్రోక్షించు [సీమె పై
4. సన్ననిచీనాంబరము-చాన బాలువా నేన-సరస హారీతిగా-సవరింపు హాయలున
హొన్నవమణుల!-నొనరుమంగళసూత్రము-ఈవిద కుఁగట్టుము-ఒప్పారుకంఠమున
5. నెమ్మదిని ద్వారకలో-నీవు శ్రీరుక్మిణియు-నెలవై క్షేమనోని-యులరారవలయు
నమ్మిన జగతి నేలి-నారాయణతీర్థు నోలి-నమ్మని వారిని గద్ది-సమ్మతనిల్పవలయు

మ. అలరెన్ రుక్మిణి పాణిపద్మముల రక్తాభంబులై ముత్యముల్
వెలసెన్ కృష్ణకిరీటహీరమణులన్ వెల్గొంది శుద్ధంబులై
లలితశుద్ధాత్మకుడౌ యదూద్వహుని పోలన్ సానురాగాప్తిమై
తలఁబ్రాల్ కృష్ణవివాహశోభనకళాధన్యంబులై జారుచున్. 48

13 పున్నాగవరాళిరాగము - రూపకతాళము

ప. రుక్మిణీకల్యాణం సదా దృశ్యతాం

1. కల్యాణగోపాలం కరుణాలవాలం
మాల్యాలంకృత మీడే మదనగోపాలం

2. అమరనారీగీతం ఆగమవిదితం
అమితభాగ్యోపేత మాశ్రయేఽనంతం

3. సత్యకామాదిగుణం సకల జగత్కారణం
భృత్యసంరక్షణం భవబంధమోక్షణం

4. మురళీసగళగానం మునిబృందాధీనం
శరణాగతపాలనం శరదిందువదనం

5. భవతిమిరఘనభానుం భక్తకామధేనుం
శివనారాయణతీర్థ శీఘ్రఫలదానం

14 ఆరభి [శంకరాభరణ] రాగము - ఆది [ధవళ] తాళము

ప. జయ జయ బాలగోపాల జయ జయ మదనగోపాల
జయ జయ విజయగోపాల జయ జయ కల్యాణగోపాల

1. నిరుపమగుణరత్నాకర నిర్మలకీర్తిపూరితాశ
శరనిధిమధ్యనివేశ సారసనేత్ర లక్ష్మీశ

2. బ్రహ్మాదిసురపూజ్యపాద పాతకజాలవిభేద
బ్రహ్మణ్యదేవ ధృతవేద బలభద్రానుజ భక్తవరద

3. పరిజనహృదయప్రభావ పరిచితమురళీరావ
చరితపుణ్యైకసేవ శివనారాయణతీర్థదేవ

శ్లో॥ బ్రహ్మగ్రంథిం విధాయాగ్నిం ప్రతిష్ఠాపయ కేశవ!
కృత్వా సప్తపదం కర్మప్రధానం హోమ మాచర. 49

13 వ కీర్తన.

ప. శ్రీ రుక్మిణీ కల్యాణము సేవింతు మనయము
1. కరుణగల గోపాలుడే వరలు పెండ్లికొడుకే
విరుల దండల వాడే మరుని మించువాడే
2. అచ్చరల్ గానము సేయగ ఆగమ విధులెసగ
హెచ్చొ సిరుల్ గలుగ ఇతని సేవింతము తగ
3. సత్యసంకల్పమువాడు జగతికంతకు కారకుడు
నిత్యము దాసులనేలువాడు నెగడు జన్మవారకుడు
4. సరళ వేణురవమువాడు సాధులకు వశమావాడు
శరణన్న నేలువాడు శరదిందుడన మోమువాడు
5. భవమను చీకటికి సూర్యుడు భక్తులకు సురధేను తుల్యుడు
శివనారాయణు నేలు చెలువుడు వరవాత్సల్యుడు

14 వ కీర్తన

ప. మేలో! బాలగోపాలునకు మేలో మదనగోపాలునకు
మేలో విజయగోపాలునకు మేలో కల్యాణగోపాలునకు
1. శ్రీరమణ! పద్మాక్షు! జయమున నిరధి మధ్యధామమున
తారలో సుగుణముల నభమున తనరు దిశలన్ కీర్తి శుభమున
2. నలువ సురలు మ్రొక్కు పదముల జలముచే నఘములు వదల
తలప జ్ఞానులు గాచి శ్రుతుల పాలితమ్మడనైయుడెదో వరముల
3. దాసుడెఱుగు నీమాహాత్మ్యము తనరు నీ మురళీగానము
భాసిలు నీ పుణ్యచరితము వరనారాయణతీర్థ రచితము

సీ. బ్రహ్మ ముడిని సంధింపుము పరమపురుష!
అగ్ని నెలకొల్పి పూజింపు మమరవినుత!
సప్తపదవిధి దీర్పు కేశవ! ముకుంద!
ముఖ్యహోమము సేయుము మురహర! హరి!

శ్లో॥ లాజహోమం తతః కృత్వా ప్రవేశం హోమ మాచర
గంధర్వపూజాం కృత్వాఽథ స్థాలీపాకం సమాచర. 50

శ్లో॥ భుక్త్వాఽద్య బంధుభి స్సార్థం భక్ష్యం పాయసముత్తమమ్,
శేషహోమం కురుస్వామిన్! తతో నాకబలిం కురు. 51

శ్లో॥ పుష్పశయ్యాం సమారూఢో రుక్మిణ్యా రమయా సహ,
భుంక్త్వాఽఖండసుఖం స త్వం భూమాఖ్యం కృష్ణ! కేవలమ్. 52

14 కేదారగౌళరాగము - ఆదితాళము

ప. బ్రహ్మగ్రంథిం కురు కృష్ణ! త్వం,
పరిహర మాయాకృతబంధం
బ్రహ్మసభాయా మిహ వైవాహిక
పావక మిహ సంస్థాపయ భో

1. సప్తపద స్త్వం తవ మాయాకృత
సప్తపదాఖ్యం విహితం కర్మ
క్లుప్తం తత్ర ప్రధానహోమం
కృష్ణ! కురు త్వం కృతకృత్యోఽసి

2. లాజహోమ మథ కురు కృష్ణ! త్వం
లక్షణ లక్షిత మిహ లక్ష్మ్యై
శ్రీజానేఽథ ప్రవేశహోమం
శ్రేయస్కర మాచర శ్రీకృష్ణ!

గీ. లాజహోమంబు సేయింపు లక్షణముగ
నట ప్రవేశహోమము సేయు మర్హరీతి
సలుపు గంధర్వపూజను శాస్త్రభంగి
నాచరింపు స్థాలీపాక మాగమవిధి. 50

ఆ. వె. భక్ష్యపాయ సాధ్య పంక్తి భోజనముల
నాప్తజనులఁ గూడి యారగించి
శేషహోమ మంత చేసి యామీఁదట
నాకబలినిఁ దీర్పు నందతనయ. 51

గీ. పూరుషోత్తమ! శోభనపుష్పశయ్య
నలరి రుక్మిణీదేవితో నంతరంగ
పూర్ణతమ శాశ్వతానంద భోగభావ
లీల ననురక్తి భూమాఖ్య నేలు కృష్ణ! 52

15 వ అష్టవిధ ద్వ్యంత్యప్రాసలుగల - కీర్తన.

—♦ సంబోధనాంత్యప్రాస ♦—

ప. బ్రహ్మముడి నిప్పు - పావనచరిత!
పరిహరింపు మాయా - బంధము నచ్యుత!
బ్రహ్మణ్యుల సభ - పరమమునినుత!
పావకుఁ గొల్వుము - భక్తజననత!

—♦ ప్రథమావిభ ద్వ్యంత్యప్రాస ♦—

1. నెరయు మహాయుప్ర - సి గుప్తపదము
వరహితకర్మ ద - నరు సప్తపదము
పరగు నింకపై - ప్రధానహోమము
హరి! కృతకృత్యత - నమరున్ మోదము

—♦ ద్వితీయావిభ ద్వ్యంత్యప్రాస ♦—

2. భోజనతఁ దీర్పుము - లాజహోమమును
యోజింపుము శా - స్త్రోక్తలక్ష్యమును
వే జరుపుము ప్ర - వేశహోమమును
శ్రీజాని! కనుము - శ్రేయశ్శుభమును

3. గంధర్వం సం పూజ్య చ విధినా
గరుడధ్వజ! కేశవ! కృష్ణ!
కురు విధినా స్థాలీపాకాఖ్యం
కర్మ చ కరుణా రస జలధే!

4. ఇష్టతమం పాయస మతిమృష్టం
పిష్టక మతిసంతుష్టమనా
ఇష్టజనైస్సహ భుంక్త్వ యథేష్టం
తుష్టిం పుష్టిం కురు జగతాం భో

5. శేషశయన! లీలామయ విగ్రహ!
శేషహవన మిహ కురు కృష్ణ!
గోపరహిత! కురు నాకబలిం భువి
భూపమయ భైష్మ్య మిహ భూమన్!

6. లక్షణాశయుక్త మధిపూర్ణ మేవ
లక్ష్మీస్త్రల సహా భవ ఫలనాధ్య
లక్ష్యసుఖ మనుభవ నిగమాంత
లక్షణసంబోధిత మనులం భో

7. శ్రీకల్యాణ గోపాలక
రుక్మిణ్యాః కల్యాణ మిహ
శ్రీకర మిహ నారాయణ
ప్రకటిత మితి యతివరసుఖదం

శ్లో॥ ఆచార్యవచనా త్సర్వ ముకరో ద్యదునందనః
వాచా మనోచరాత్మాఽపి వాసుదేవ స్స్వమాయయా. 58

—♦ తృతీయావిధ క్త్యంత్యప్రాస ♦—

3. కరుణ కృష్ణ! పూజించు – గంధర్వుల నతిచే
సరియౌ నేమము – సక్రమవిధిచే
నెరవు స్థాలీపాకము – నిష్ఠసుగతిచే
గరుడధ్వజ! కేశవ! – కర్మానుమరతిచే

—♦ చతుర్థివిధ క్త్యంత్యప్రాస ♦—

4. నన పాయసములు – జనుల సంతృప్తికై
ఎనయు వంటలను – హితుల తుష్టికై
తనరు పంక్తి భో – జనము ప్రజలకై
కొని తనర్తు లీ – లను జగములకై

—♦ పంచమీవిధ క్త్యంత్యప్రాస ♦—

5. ఉరగశయన! శేష – హోమమువలన
మరియు నాకబలిని – నెరపుటవలన
వరమణిభూషల – వధూటివలన
వరలు కొలుతలేని – సరసతవలన

—♦ షష్ఠీవిధ క్త్యంత్యప్రాస ♦—

6. అవని వెలయు సిరి – యౌ రుక్మిణికి
ప్రవిమలమై తగు – భవ్య వసతికి
నవప వేదాంత – సౌఖ్యోన్నతికి
ధవుడవై, వెలయుము – ధర్మానుగతికి

—♦ సప్తమీవిధ క్త్యంత్యప్రాస ♦—

7. శ్రీరుక్మిణీకృష్ణ – శ్రీకల్యాణమున
శ్రీరమ్యమై చెలు – వార శ్రేయమున
నారాయణతీర్థ – నంద గానమున
పారి మొనయు ముని – జనుల మోదమున

కం. వాచామగోచరుండగు
నా చక్రియె వాసుదేవుడై నిజమాయన్.
ఆచార్య వచన ధోరణి
నాచరణము సందసూను డట నెరవేర్చెన్.

—♦ శ్రీకృష్ణుఁడు జాంబవతి మున్నగువారలఁ బెండ్లియాడుట ♦—

శ్లో॥ రైక్మిణీ జాంబవతీ భామా సత్యా భద్రా చ లక్షణా
కాళిందీ మిత్రవిందా చ మహిష్యోఽష్టాఽభవన్ హరేః. 54

శ్లో॥ ద్వారకా నగరీమధ్యే సహస్రస్తంభమంటపే
రత్నసింహాసనారూఢం సకళత్రం జగుస్సురాః. 55

16 కాంభోజీరాగము - ఆదితాళము.

ప. ఆలోకయే శ్రీరుక్మిణీ కల్యాణగోపాలం

అ. నీలమేఘనిభాకారం బాలార్కసమానచేలం
నీలాంబరానుజం గో పాలం నీలాలకాంతం

1. ద్వారకాపురమంటపే ద్వాదశాదిత్యసన్నిభే
భూరిరత్నసింహాసనే భూసురఘనే
వీరాసనే సమాసీనం వికసితాంబుజాననం
ధీరయోగిసేవ్యమానం దేవకీవసుదేవసూనుం

2. శంఖదుందుభినాదితే శతశో గంధర్వాదిగీతే
పుంఖానుపుంఖ నిగమ బుధజనావృతే
పంకజేక్షణరంభాది పటునటన వినోదితే
కుంకుమకేసరవర్షితే కోమలాకారచరితే

3. దివ్యకిరీటకుండలం దీప్తపీతాంబరధరం
నవ్యముక్తామణిహారం నానావిహారం
అవ్యయభూతివిస్తారం అమరనారీసురాధారం
భవ్యకౌస్తుభకంధరం భక్తమానససంచారం

4. అష్టమహిషీసమేతం అమరనారీసుసేవితం
తుష్టపుష్టజనావృతం తుంబురుగీతం
ఇష్టజనసమాశ్రితం ఈశ్వర మపరాజితం
దృష్టసర్వలోకజాతం దేవరాజాదివినుతం

గీ. అయ్యె రుక్మిణి కృష్ణున కగ్రమహిషి
మీదటన్ జాంబవతి సత్య మిత్రవింద
భద్ర లక్షణ కాళింది భామ యనగ
మాన్య లెనమండ్రు శౌరికి మహిషులైరి. 54

గీ. ద్వారకానగరము మధ్యఁ దనరు వేయి
కంబముల మండపమ్మున ఘనత రత్న
సింహపీఠి భార్యలతోడ సేవ్యమానుఁ
డైన శ్రీకృష్ణు వినుతించి రమరు లిల్లు. 55

16 వ కీర్తన.

ప. కాంచితిరే! శ్రీరుక్మిణీ కల్యాణ గోపాలుని

అ. మించు నీలిమబ్బు మేన మెఱయు లేమెండ సేల్వాన
మంచినిగ్గుల నలకముల మాన్యుని బలరాము తమ్ముని

1. ద్వారకాపురిమండపమున ద్వాదశాదిత్యులకు సమ మన
తీరామణిసింహాసనమున ద్విజవరులలోన
పేరులు గూర్చుండువిధమున విరితమ్మినిబోలు మోమున
ధీరయోగులకోల్వున నున్న దేవకీవసుదేవసూనుని

2. శంఖముల దుందుభుల ధ్వనులు గీతములు గంధర్వుల పాటలు
సాంకముగ వేదాంతులు చాలమంది పండితులు
పంకజాక్షులు రంభాదులు భవ్యనృత్య వినోదములు
కుంకుమపూలజాలరులు కొమరౌ సభలో నలరువాని


3. దివ్యకుండలముల్ కిరీటము దీపించు పీతాంబరము
నవ్యముల్ ముత్తములసరములు నవనవములౌ సద్భూషములు
అవ్యయములౌ వైభవములు అమరకాంతల సురల సేవలు
భవ్య గళ కౌస్తుభ శోభలు ప్రబల భక్తుల నేలువాని

4. అష్టమహిషీ కల్యాణములు అప్సరసలచే నృత్యములు
తుష్టి పుష్టి గలుగు ప్రజలు తుంబురుని మేల్ గానములు
శిష్టులైన భక్తజనులు సిరులును దిగ్విజయములు
దృష్టి విలసిలు సర్వజగములు దొడర నింద్రుడు పొగడువాని.

5. హేమముక్తామణిఛత్రం హీరరత్నకటిసూత్రం
చామరవ్యజనావృతం శరదిందువక్త్రం
కామకోటిసమగాత్రం కనకాంగదాదివిచిత్రం
శ్యామసుందరం పవిత్రం శరణాగతోద్ధారగోత్రం

6. చంద్రానన భైష్మీ భామా జాంబవతీ సత్యా మిత్ర
విందా భద్రా లక్షణా కా - ళిందీ నాయకం
నందనందన మాశ్రిత బృంద బృందారక వంద్యం
నందిత నారాయణతీర్థ నందన మానందకందం


యాదవ పాండవ కౌరవాది బంధువులఁ గూడి
తండ్రిగారిచే యజ్ఞము చేయించు శ్రీకృష్ణస్వామి



5. ముత్తముల బంగారుగొడుగులు
మొనయు నడుము పట్టీరవ్వలు
మొత్తములు వింజామరలు
మోమున చంద్రకళలు
చిత్తజుం డన మేని ఠీవులు
చెలువు తలిరు నంగదములు
క్రొత్త నిగ్గుల శ్యామలతలు
గొనబౌ భక్తకులోద్ధారకుని

6. శ్రీరుక్మిణీ శ్రీసత్యా
శ్రీమిత్రవిందా శ్రీకాళిందీ
శ్రీజాంబవతీ శ్రీలక్ష్మణా
శ్రీనాగ్నజితీ శ్రీభద్రలు
దారలౌ నందకుమారు
ధీరు దేవమందారు
నారాయణతీర్థుల నేలు
శౌరి నానందగోపాలు

—♦ స్వామివారి అష్టభార్యలు, ద్రౌపదీ బంధు మిత్ర దేవీమణులు ♦—



శ్లో॥ శ్రీగోపాలఘనా దపార కరుణా పీయూష ధారా సృతా
యానారాయణతీర్థభూధరపరిక్షిప్తా సమస్తా తదా
సంభూయాఽచ్యుతభక్తభూమిషు వహం త్యానందయంతీ జగత్
పాతిత్యం విధునోతు కృష్ణవిలసల్లీలాతరంగి ణ్యసౌ. 56

—♦ ఫలశ్రుతి ♦—

శ్లో॥ కామదా కామినా మేషా ముముక్షూణాం చ మోహదా
శృణ్వతాం గాయతాం భక్త్యా కృష్ణలీలాతరంగిణీ. 57

శ్లో॥ సకలభువననాథం సంతతానంద యుక్తం
నిగమ విదిత నిత్యైకైక చైతన్య రూపం
నిరుపమ గుణదీప్త్యా వీత మోహాంధకారం
పరమ పురుష వేషం తం స్మరామి ప్రపూర్ణం.

శ్లో॥ స్మర హృదయ మదీయం జీవనాధార మేకం
మునిజనగణవంద్యం వేదవాక్య ప్రమాణం
తిమిర హరణ దీప్తం దీనసంసార పారం
సకల జగదతీతం సచ్చిదానంద రూపం.

శ్లో॥ మరకతమణిమాల్యాలంకృతాత్యంతశోభం
శతమదన సమానం శ్యామమేఘాభిరామం
వ్రజవిహారణలోలం వంశవాద్యానురాగం (మోదం)
స్మర హృదయ! నితాంతం శ్రీ యశోదా కుమారం.

— శ్రీ లలితాదేవి.

సీ. ప్రభవించె తొలుతన్ గృపారసస్ఫూర్తిపై - తనరు శ్రీగోపాలఘనమునుండి
స్రవియించి నెలకొనె భువిని నారాయణ - తీర్థ భూధరమందు సార్థకముగ
ప్రవహించె సరస సంభావార్ద్రి సంభూయ - భూతి నచ్యుతభక్త భూములందు
ఒనరించె నందనందనలీల నానంద - సంవ్యాపనంబుగా జగతినంత

గీ. స్వామికరుణాసుధాధార సకలలోక - సేవనము దాసజన మనః పావనంబు
పాపవారక మత్యంత భద్రదంబు - రమ్యతమ కృష్ణలీలాతరంగిణి యిది. 56

గీ. ఐహిక సుఖార్థులగువారి కవి రొసంగు
మోక్ష మొనగూర్పజాలు ముముక్షువులకు
గాన మొనరించినను భక్తి గలిగి వినిన
రమ్యతమ కృష్ణలీలాతరంగిణి యిది. 57

సీ. కాళ భీకరరాత్రి కారాగృహమ్మున తల్లి తాఁ గన్న సౌందర్యనిధిని
యమునదీ పరిసర వ్రజవాటికలయందు పశుపక్షులాలోన వంశీధరుని
కుంజకుటీరాల గోపగోపికలెల్ల [illegible]ంచి కొలిచి కొంతెప్పుడయు
ప్రణయవారిధియందు పరవశమ్ముగ దేలి రాధ సేవించిన ప్రమదకాని

గీ. సమర [illegible]మ్మునన్ ధనంజయుడు గనిన
విశ్వసమ్మోహనాకార విగ్రహమును
దివ్యమంగళమూర్తిని దేవదేవు
నుదయసంధ్యల నే వేళ మదిఁ దలంతు.

* * * * *

గీ. నవ వినీల నీరద లవని నింపి, సురుచిర కృపాస్త పరః [illegible]ను గురిసి
యౌవనవిలాసదేహవిన్యాస మొప్ప, విరిసి మెఱసి, మమ్ముల మఱపించు [illegible]?

— శ్రీ లలితాదేవి.

మంగళము

శ్లో॥ స్వామిన్ ! సర్వజగన్నివాస ! రచితాం డోలాం సురేంద్రాదిభిః
వజ్రస్తంభవిచిత్రరత్నఖచితస్వర్ణస్థలే మంటపే,
అరుహ్యామరవర్యగీతమునిభి ర్ధ్యేయాత్మమూర్తే. హరే!
లావణ్యామృతవారిధే! విహార సత్కీర్తిం సువిస్తారయ. 58

17 గౌరీరాగము - ఆదితాళము

ప. జయమంగళం - నిత్యశుభమంగళం

1. మంగళం రుక్మిణీ రమణాయ శ్రీమతే
మంగళం రమణీయ మూర్తయే తే
మంగళం శ్రీవత్సభూషాయ శార్ఙ్గిణే
మంగళం నందగోపాత్మజాయ

2. పూతనాకంసాదిపుణ్యజనహారిణే
పురుహూతముఖ దేవహితకరాయ
నూతాయ విజయస్య సుందరముఖాబ్జాయ
శీతకిరణాదికులభూషణాయ

3. కాళీయమౌళిమణిరంజితపదాబ్జాయ
కాలాంబుదశ్యామ దివ్యతనవే
కారుణ్యరసవర్షినయనారవిందాయ
కల్యాణగుణరత్న వారినిధయే

4. నవనీత చోరాయ నందాదిగోపగో
రక్షిణే గోపికావల్లభాయ
నారదమునిప్రస్తుతనామధేయాయ తే
నారాయణానందతీర్థగురవే

మంగళహారతి

సీ. తీర్పించినారు ప్రదీప్త వజ్రస్తంభ - దివ్యమంటప మిందు దేవరాజు
రచియించినారు చిత్రస్వర్ణ కంబళి - రమణీయ సుస్థల మమరవరులు
వెలయించినారు నిర్మల హంసతూలికా - శయ్యాకలిత డోల నసురవరులు
స్తుతిచేయుచున్నారు జోలపాటల నిన్ను - పరమ పతివ్రతల్ భవ్యమునులు

గీ. ఆర్తిమూర్తి! లావణ్యామృతాంబుధి! హరి!-స్వామి! సర్వజగన్నివాసా! ముకుంద!
దివ్యడోల నారోహించి దేవమునుల-కీర్తనలు విని పెంపొందు కీర్తిగొనుము 58

17 వ కీర్తన

ప. జయ! మంగళము ఎపుడు సన్మంగళము

1. మంగళము రుక్మిణీ మానినీ రమణునకు
మంగళము శార్ఙ్గధనువుం గలుగు శ్రీశునకు
మంగళము శ్రీవత్స శృంగార మాన్యునకు
మంగళము నందుని కుమారునకు కృష్ణునకు ||జయ||

2. పూతనన్ కంసునిన్ పొరిగొన్న శౌరికి
ప్రీతి నింద్రుని సురలఁ బెంచు సొంపరికి
మాతులజ పార్థునకు నీతిఁ జెప్పిన నారికి
శీతాంశు కులనృపుల శ్రీల పెన్నిధికి ||జయ||

3. కాళీయు తలమణుల నేలు పదపద్మముల
కాలమేఘముఁ బోలు ఘనతమునకు
చాలదయ వర్షించు జలజమ్ములను కనుల
శ్రీల గుణరత్నముల సింధువునకు ||జయ||

4. నవనీత రసికునకు నందనందనునకు
ఉవిదలను గోవులను నోము రక్షకునకు
స్తవములను నారదుడు సల్పు నామమునకు
శివనారాయణతీర్థ సేవఁగొను గురువునకు ||జయ||

18 మధ్యమావతీరాగము - ఆదితాళము

ప. మదనగోపాల! తే మంగళం మందరధర! తే మంగళం

1. శ్రీరమణీకుచకుంకుమపంకవిలిప్త విశాలభుజాంతర!
వారిజలోచన! వల్లవయువతీ జార! సదా తే మంగళం

2. కుండలయుగళీమండితమృదుతర గండస్థల! తే మంగళం
భండనసముదితచండపురాసుర ఖండనచరణ! తే మంగళం

3. రంగదభంగ పరాక్రమ! సంగత గంగాధర తే మంగళం
అంగజజనక! తుంగతరంగ భు జంగశయన! తే మంగళం

4. దినకరమండలమధ్యగ! సంతత వినతామర! తే మంగళం
వనజభవార్చితపాదసరోరుహ! మునిజనహిత! తే మంగళం

5. సామజపోషణ! శత్రువిభీషణ! సంభృతకౌస్తుభభూషణ!
కామితదాయక! కమలానాయక! సోమాన్వయ! తే మంగళం

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీరుక్మిణీకృష్ణ కల్యాణమహోత్సవ వర్ణనం నామ
ద్వాదశతరఙ్గః.

18 వ కీర్తన

ప. మదనగోపాల! నీకు మంగళం మందరధర! నీకు మంగళం
1. శ్రీరుక్మిణి మేని కుంకుమ దనరారు చెలువౌవక్షమునకుమంగళం
వారిజాక్షుడవై వల్లవ యువతుల గోరు నీ లీలకు మంగళం
2. ఒనరు నీచెక్కిళ్లమణులకుండలముల దనరారు జంటకు మంగళం
ఘనమా రణమందు దనుజులనెల్ల గెలిచి-మొనయు నీబాణమునకు [మంగళం
3. రంగైన శౌర్య మెసంగు ధీర! నీగంగాధరు మైత్రికి మంగళం
అంగజతండ్రి! పాల్కడలి నలల శే - షాహి శయ్య నలరు నీకు [మంగళం
4. రవిమండలముమధ్యరాజిల్లిసురలుగొల్వ-రమణీయుడౌనీకుమంగళం
భువనకర్త బ్రహ్మపూజించు నీపదముల-పొగడు మునుల నేలునీకు [మంగళం
5. కరినిసంరక్షించిఖలులనుశిక్షించి-కౌస్తుభమునదనరు నీకు మంగళం
వరముల నిప్పించి సిరికి పతివై మించి - వరచంద్ర వంశ మేలు [వరద! నీకు మంగళం

ఇది శ్రీనారాయణతీర్థయతీంద్రులచే రచింపఁబడిన శ్రీకృష్ణలీలా
తరంగిణియందు శ్రీ రుక్మిణీకృష్ణ కల్యాణ మహోత్సవమను
పండ్రెండవ తరంగము.

ఆ. వె. కష్టసమయమందుఁ గాంచి న న్నేలిన
పార్వతీశు సదయు భక్తిఁ గొలిచి,
వర్తమానదశకు వరలు సత్ప్రభుడైన
బుధునిమండలేంద్రు పూజ సేతు.

చ. సమరథులన్ మహారథుల సైన్యములన్ దగఁ గూర్చి కౌరవుల్
సమరమునన్ బెనంగొనఁగ శక్రతనూజునకు న్నియంతవై
క్రమమున శత్రులన్ దునిమి రాజ్యము ధర్మజుఁ జేర్చినట్టి నె
య్యము గణియింప శక్యమె దయామృత నీరధి! పార్థసారథీ!

-- పార్థసారథి శతకము.



చ. జయ జయ దేవదేవ జలజాత భవార్చిత పాదపంకజా
జయ జయ వామదేవ శరజన్మ ముఖామరజాలసంస్తుతా
జయ జయ వాసుదేవ నవసారసపత్ర విశాల లోచనా
జయ జయ శారదాభ్ర సురపాల యశోనిధి! పార్థసారథీ!

— పార్థసారథి శతకము



స్వస్తి శ్రీ తారణసంవత్సర పుష్య శు ౧౧ సోమవారము ది 25-12-1944
శ్రీవైకుంఠైకాదశీ పర్వదినము ఉదయమున జరిగిన గరుడోత్సవమందు
ద్వార దర్శనసమయమున నూజవీడు కోటకు అధిదైవమైన

శ్రీ గోపాలస్వామివారికి సమర్పింపఁబడిన
నివేదిక

కం. శ్రీమన్నారాయణు డిల - ప్రేమన్ భక్తులకు హితము పెంపగ కృష్ణుం
డై మహిమ దనర్చిన కథ - శ్రీమద్భాగవతమున విశిష్టత నెనయున్. 1

గీ. అందెనయు దశమస్కంధ మాదిభాష-నలరుకీర్తనలున్ శ్లోకములుగ సులభ
భంగి శ్రీకృష్ణలీలాతరంగిణి యన - ధిషణఁగూర్చె నారాయణ తీర్థయోగి. 2

సీ. మును శ్రీశు నవతారమునకు కారణమును - దనరారు శ్రీకృష్ణ జననకథయు
బాలగోపాలునిలీల యౌవనకేళి - దుష్టశిక్షణమును శిష్టరక్ష
పరమమౌ వేదాంత భావనాబోధంబు - సంగీత సాహిత్య సరసగరిమ
లలిత వాక్చాతురీ సులభశైలి విధంబు - కృష్ణ సంబోధనా కీర్తనంబు

గీ. పరవశత్వ సమంచిత భక్తి మహిమ - రమ్యతమ భువనత్రయ రంజనంబు
రహి నెనయు కృష్ణలీలాతరంగిణి యిది - పరలు నారాయణమునీంద్ర విరచితమ్ము. 3

కం. శ్రీకృష్ణానుగ్రహమున - నీకావ్యము నాంధ్రభాష నెనయ రచింపన్
నాకొదవె మహాభాగ్యము - శ్రీకరమౌఁగాక యిది విశేషశుభదమై! 4

చ. తెనుఁగా! యనంగ నర్థములు తీరగు - సంస్కృత కీర్తనంబులన్
తెనుఁగొనరించు టేల? యన - దివ్యవచోరచనానురమ్యతన్
దనరు వరార్థభావములఁ దద్గతి - తేటతెనుంగు మాటలం
దనువగు పాటలం దనయు - హాయి నెలర్పఁగ సంతరించితిన్. 5

గీ. "దేశభాషలఁగడు లెస్స తెనుఁగ" యనఁగ - తగు పురాణకావ్యము లెన్నొ తనరుచున్న
మా తెనుఁగునందు, కృష్ణలీలాతరంగ - భంగి భక్తతోషకమౌట భావ్యమె కద! 6

గీ. వెలయు జయదేవు గీతగోవింద మేను - గొల్చి యష్టపదుల తెల్గు కూర్చినట్లె
కృష్ణలీల నాంధ్రతరంగ కీర్తనలుగఁ - దీర్పఁదగదె నారాయణతీర్థుఁదలఁచి! 7

గీ. మరియు నీప్రమేయమ్మున మాన్యమైన - కృష్ణనామ కథానుసంకీర్తనంబు
పరమతత్త్వార్థమహిమానుభావనంబు - శుభలమ వ్యాపనం బలవడెఁ గద!

సీ. శ్రీవేణుగోపాలు సేవించునప్పుడు - ఈశ్వరోపాసనము సేయుచునపుడు
వ్యవహారములు సభల్ వివరించునప్పుడు - పురములన్ పెద్దల నరయునపుడు
యంత్రయానములలో నరుగుచున్నప్పుడు - స్వారిగుఱ్ఱపుదౌడు సాగునపుడు
దినచర్య వరుసగా తీర్చుచున్నప్పుడు - నిదురపై మెలకువ మెదలునపుడు
గీ. తనువు తద్ధర్మచర్యలన్ దనరునపుడు - మనసు ధారగ జాపగ "కృష్ణ! వ ంధ: ." యని
కవనధారణిహరిపాద కమలమందుఁ - బరగుచుండుట మత్ పుణ్యఫలముగాదె! 9

ఉ. ఎంతటి వింతలో ఘటన లెంతటి తీవ్రసమస్య లెంత లో
శాంతివిఘాతముల్ మదిని చాల పరీక్ష యొనర్చుచున్న, శ్రీ
కాంతుని కృష్ణుసత్కథలు గల్గిన యీ వరకావ్యసక్తియే
సంతత మంతరంగమున సాధుసుధీరత నింపి పెంచగన్. 10

కం. ఇంతకుఁ గారణమై శ్రీ-కాంతు కరుణ, పార్వతీశు కరుణయు, వాణీ
కాంతుకరుణ, ఖేచరభా-స్వంతులు గ్రహపురుషవరుల సత్కరుణ తగన్. 11

గీ. కావ్యములలోన తమవంశఘనత కవులు - తెలుపుపద్ధతి తగుఁగాన తెలుపుచుంటి
తిరిగి, ఆంధ్రాష్టపది తుదిన్ దీర్చినట్లె - అస్మదీయ వంశీయ భవ్యప్రశంస. 12

[శ్రీ మేకా బసవదండనాథులు]



సీ. కాకతిగణనాథ ఘన సైన్యసేనాని
బసవకుమారులు మాకు ప్రాథమికులు
విజయాప్పరా యాధివీరులు గోల్కొండ
దళవాయి సప్తమాంతరమువారు
ఏలూరు గడి దివి లీల నేలిన రామ
చంద్రు లా మీద వంశప్రథితులు
గూల్బర్గ రణసర్గ గురువైభవులు జగ
న్నాథు లా తరువాత యోధవరులు
ధర్మాప్పరాయాఖ్యు దనరు వేంకటనర
సింహాప్పరావు వంశీయఘనులు
తే.గీ. నరస సింహ వరద తిరుమల సంజీవ
శోభనాద్రి నారయాభినుతుల
ప్రబలు నూజవీటి ప్రభువు లెందఱో కల్గ
అప్పరాయ నామ కాన్వయమున. 18

[శ్రీ రాజా విజయాప్పారాయణింగారు]



సీ.|కన్నారు|నన్ను వేంకటరంగరాయప్రా
[illegible]యాలు నారయమ్మకైనిర్మల విభవులు
రాజ రంగయప్పరాయ బహదరు చెల్ల
యమ్మ ప్రేమను పెంచి రధిపదవికి
ధీరతా శౌర్యతా ధీయుతాసారంబు
లానగూడె గురుదయాఘనత కలన
ఉయ్యూరు మొదలెన్నొ యూళ్ళ మా నైతులు
మత్ప్రాభవా సమ్మతులు హితులు
గీ. వంశవర్ధనుల్ సుతులను వరతనయల
నేలు గృహవర్తి వేణుగోపాలమూర్తి
వేంకటాద్ర్యప్పరాయండ విశ్వసుజన
హిత విధేయుండ వైష్ణవమతపరుండ.

నివేదిక

[శ్రీ రాజా రంగయ్యాప్పారాయణింగారు]



[అస్మజ్జాతకచక్రవర్ణనము]

సీ. దీపించె నుచ్ఛస్థితిన్ సూర్యభగవానుఁ,
డనువర్తనన్ వెల్గె నమరగురువు,
అనువొందె నాతృతీయమున నే శుక్రుండు,
సాహచర్యము గాంచె రాహు వందె,
పరివర్తన కుజుండుఁ బడసె నాల్గవ కేంద్ర
మెనసె వాగ్భావమందున బుధుండు,
అతనిన్ గనెన్ లగ్నపతి శని సమదృష్టి,
మొనసె భాగ్యస్థానమున విధుండు,
గీ. అచటి కేతు వాతని వీడి యరుగుచుండె,
కుంభలగ్న చిత్రా తార కుజదశ యను.
రమ్య వైశాఖ శుభచతుర్దశిని, నిశిని,
విజయ వత్సర శుభజన్మ వెలసె నాఁడు.

[జన్మస్థానవర్ణనము]

సీ. శివ కేశవ బ్రహ్మ సేవాభిమత విప్ర
వర్యాగ్రహారమ్ము వరలుచోట
రాము తమ్ముని పేర రహి తమ్మిలేరు మేల్
పంటలిచ్చుచు చెంతఁ బారుచోట
తాతగారికి పెదతాత ధర్మప్పరా
యలు కొల్వు నెలకొల్పినట్టిచోట
వారికి కోడలౌ పాపగామ్మారావు
సంతానపాలనన్ సలుపునాఁట
గీ. మాన్య గౌతమీకృష్ణాఖ్య మండలముల
మధ్యమైన హేలాపురి కలిత వీట
జన్మ నాకు వైభవపూర్తి జరుగు చోట
పాటిలెన్ శనివారపుపేట కోటఁ. 16

గీ. అంత కాల వయోవృత్తు లగుగు కొలఁది
గురుకృపన్ జ్ఞాన లత మొనగూడు కొలఁది
పెద్దలన్ గొల్చి వినయంబు పెరుగు కొలఁది
ఆంధ్ర భారతీ సేవనం బలరె కొలఁది. 17

సీ. తొలుతగా లఘు కావ్యములను గీతములుగా
ద్విపదలన్ లలి కథల్ దీర్చినాఁడ
చారిత్రక పురాణ శాస్త్ర సంగతు లంత
నాటకములుగ నొనర్చినాఁడ
కాకతి రుద్రాంబ కథ యక్షగాన ప్ర
బంధశోభల పొందుపరచినాఁడ
సులభబోధనకుఁగా జ్యోతిష సంగీత
విషయ జంత్రికలఁ గావించినాఁడ
గీ. ఐదువేలను నలువదైదవ కలిఁ
తారణాబ్ద మదీయ వర్ధంతి పూజ
గాగ నా నెల్లుతల్లి కీ కావ్య మేను
శౌరి దయతోడ సందింపఁ జాలినాఁడ. 18

కం. ఈ కావ్యము ప్రకృతమ్మున
లోకోత్తరములు నడచి లోకహితముగా
శ్రీకరమై తారకమై
శ్రీకృష్ణప్రేమ వెలయఁ జేయుత శుభమై. 19

శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల, రాజమండ్రి.